




మనసులో
# మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 210: ఆదివారం 29 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## మీరు రావద్దు, మీ పదవి పోతుందన్నారు

నొయిడా సెంటిమెంట్‌ను తుడిచిపెట్టాం..
మూఢనమ్మకాలతో అభివృద్ధిని గాలికొదిలేశారు
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ


4

ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా శనివారం నొయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గత పాలకుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న 'నొయిడా సెంటిమెంట్' కారణంగానే గత నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.

## మొజ్తబా ఖమేనీ మృతి?

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
తదుపరి లక్ష్యం క్యూబా అంటూ హెచ్చరికలు

4





అయోధ్య యజ్ఞశాలలో
## భారీ అగ్నిప్రమాదం

2

అగ్నికి ఆహుతి అయిన పందిళ్లు
ప్రమాదంలో ప్రాణనష్టం లేదని వివరణ



## 'లాక్‌డౌన్' ప్రసక్తే లేదు

వదంతులు నమ్మొద్దు
కేంద్రం స్పష్టీకరణ!

2

# ఇక అమరావతి ప్రజా రాజధాని

## విభజన సమయంలో బస్సులో నుంచి పాలన



9 నెలల కాలంలో సచివాలయం, అసెంబ్లీ నిర్మాణం
భూములు ఇచ్చిన రైతులకు శిరసు వంచి నమస్కారం
అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ఉద్వేగ ప్రసంగం
అమరావతి రాజధాని కోసం ఏకగ్రీవ తీర్మానం ఆమోదం

**అమరావతి, మార్చి 28(మనసులో మాట):** ప్రజా రాజధాని అమరావతి అని.. తీర్మానం ఆమోదం తర్వాత కేంద్రానికి పంపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇకపై రాజధాని అమరావతికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. శాతవాహనులు అమరావతి నుంచే పాలన సాగించారని గుర్తుచేశారు. ఆ కాలం నాటి అమరావతి విశేషాలను బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరిచారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలుగువారిని గతంలో 'మదరాసీలు' అని పిలిచేవారని.. టీడీపీ ఆవిర్భావం తర్వాత మదరాసీ అనే ముద్ర పోయిందని చంద్రబాబు గుర్తు చేశారు.

మిగతా 2 లో

## అమరావతి రాజధానిపై చట్టబద్ధత బిల్లు

ఇది చారిత్రక సన్నివేశం అన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు
ఈ సమావేశానికి ఎంతో ప్రాధాన్యం ఉందని వ్యాఖ్య





## జగన్ జవాబు చెప్పాలి

అమరావతికి అనుకూలమా? వ్యతిరేకమా?
- అసెంబ్లీలో మంత్రి లోకేష్ నిలదీత

**అమరావతి, మార్చి 28 (మనసులో మాట):** "అమరావతికి, ఆంధ్రప్రదేశ్ కు జగన్మోహన్ రెడ్డి అనుకూలమో, వ్యతిరేకమో సమాధానం చెప్పాలి. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఇంతటి కీలకమైన సమావేశం జరుగుతుంటే ఆయన బెంగళూరులో ఏం చేస్తున్నారు?" అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిలదీశారు. శనివారం అమరావతి తీర్మానంపై అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన అత్యంత ఉద్వేగభరితంగా ప్రసంగించారు. అమరావతి అనేది కేవలం భూమి కాదని, అది 5 కోట్ల ఆంధ్రుల ఎమోషన్ అని, రైతుల త్యాగాలతో నిర్మితమైన చారిత్రక సాక్ష్యమని కొనియాడారు.

మిగతా 2 లో

## జగన్‌కు అధికార యావ తప్ప మరోటి లేదు

- నమ్మిన సిద్ధాంతం కోసం చంద్రబాబు ఆరాటం
- అమరావతి కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డ బాబు
- ఆర్థికమంత్రి పయ్యావుల

2





## అమరావతిని అవమానించిన ఘనుడు జగన్

ఇస్రో
అమరావతి రైతుల సుదీర్ఘ పోరాటం మరువలేనిది
అసెంబ్లీలో హోంమంత్రి అనిత ఆవేదన

.. వివరాలు 2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని..
## అది అమరావతి

గతంలో మూడు రాజధానుల పేరిట వైసిపి నాటకాలు
భూములు ఇచ్చిన రైతులను కేసులో హింసించారు
బలమైన నాయకుడు చంద్రబాబు వల్లనే అభివృద్ధి సాధ్యం
అందుకే కూటమి కట్టి ఎన్నికల్లో పోటీ చేశాం
అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం

3



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు.



# జగన్‌కు అధికార యావ తప్ప మరోటి లేదు

**నమ్మిన సిద్ధాంతం కోసం చంద్రబాబు ఆరాటం**

**అమరావతి కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డ బాబు**

**ఉమ్మడి ఎపిలోనూ మొక్కవోని ధైర్యంతో పని**

**అసెంబ్లీలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్**

**అమరావతి, మార్చి 28:** వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాటలు మోసం, కుట్ర, నయవంచనకు ప్రతిరూపంగా కనిపిస్తున్నాయని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జగన్‌కు అధికారం తప్ప ప్రజల ఆకాంక్షలు కనిపించవంటూ మండిపడ్డారు. తెలుగుజాతికి చరిత్రలో ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. రాష్ట్ర విభజన జరుగుతున్న సమయంలో తమలాంటి వారు ఆ సభలో ఉన్నారని, తెలుగుజాతి బాగుండాలని చంద్రబాబు పడిన తపన తాము చూశామని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఎప్పుడూ నిబ్బరం కోల్పోలేదని తెలిపారు. సీఎంగా ఉండి కూడా బస్సులో పడుకున్నారు. ఈ కార్యాలయాన్ని సీఎం కార్యాలయంగా చేసుకుని పని చేశారు. 53 సంవత్సరాలు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న వ్యక్తి చంద్రబాబు. అవతల వైపు ఎంతమంది మారినా.. ఇటువైపు చంద్రబాబు ఒక్కరే నిలబడ్డారు. రాష్ట్రం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. 1995-2004 మధ్య చంద్రబాబు తెచ్చిన 63 ప్రాజెక్టుల్లో.. 2004 తర్వాత వైఎస్ 62 ప్రాజెక్టులను కొనసాగించారు. కానీ, జగన్ మాత్రం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలన్నింటినీ తిరగదోడారని మండిపడ్డారు. జగన్ సొంతంగా ఒక్క ప్రాజెక్టు తెచ్చింది లేదు. ఒక్క ఇటుక పెట్టి పని చేసింది లేదు. రాష్ట్రం ఒక్కటిగా ఉండాలని ప్రజలు చేసిన పోరాటం మా కళ్ల ముందు ఉంది. విభజన కష్టాలతో ఉన్న సమయంలో నమ్మి ఓట్లేసిన ప్రజల కోసం మేం పని చేశాం. కానీ జగన్ మాత్రం ఎలా ఆలోచించారో ఈ వీడియోల ద్వారా ప్రజలు చూశారు. జగన్ 3 రాజధానులకు అప్పటి సభ్యులు చప్పట్లు కొట్టారు. కేవలం బటన్ నొక్కడంతోనే ప్రజల బతుకులు సాగాలని జగన్ కోరుకున్నారు. సింగపూర్ మాస్టర్ ఎ÷-లాన్‌తో లక్షన్నర ఉద్యోగాలు వస్తాయి. జగన్ మాత్రం పురిట్లో బిడ్డను చంపినట్లు అమరావతిని చంపాలని చూశారని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ అమరావతిని నిలబెట్టేందుకు కృషి చేశారు. వైసీపీ నేతలు ఓ వైపు రాజదాని కావాలంటారు.. మరోవైపు అమరావతిలోనే ఖర్చు చేస్తున్నారని ప్రచారం చేస్తారు. రాజధాని అంటే కేవలం నాలుగు భవనాలు కాదు. రాజధాని గ్రోత్ ఇంజిన్‌లా ఉండాలని చంద్రబాబు భావించారు. హైదరాబాద్ విషయంలో ఇదే విషయం రుజువైంది. అదే తరహా నగరం ఏపీ రాజధానిగా ఉండాలని చంద్రబాబు భావించారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలోని యువకులకు సైతం మాకు మంచి రాజధాని ఉందనుకునేలా చేశారు. రెండున్నరేళ్లపాటు అమరావతి నిర్మాణ పనులు పరుగులు తీశాయని అన్నారు.

# కేంద్రానికి అమరావతి తీర్మానం

**ఏకగ్రీవ తీర్మానాన్ని పంపిన ప్రభుత్వం**

**అమరావతి, మార్చి 28:** రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆమోదించిన ఏకగ్రీవ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి పంపించింది. కేంద్ర హోం శాఖ మంత్రి, రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌కు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీర్మానాన్ని పంపించారు. అలాగే కేంద్ర హోం శాఖ కార్యదర్శి, ఏపీ చీఫ్ సెక్రటరీకి తీర్మానం కాపీని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పంపారు. ఈ తీర్మానాన్ని మెయిల్ ద్వారా పంపడంతో పాటు, నేరుగా ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారి ద్వారా ఢిల్లీకి పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాయంత్రానికి ఢిల్లీకి తీర్మానాన్ని పంపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడమే కాకుండా భవిష్యత్తులో ఎవరు వచ్చినా కూడా అమరావతిని మార్చే అవకాశం లేకుండా చేసే ఉద్దేశంతోనే 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని సవరిస్తూ ఏపీ శాసనసభ ఈరోజు ఏకగ్రీవ తీర్మానం చేసింది.

# జగన్ సమాధానం చెప్పాలి

మొదటి పేజీ తరువాయి

రాజధాని కోసం 35 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చిన రైతులకు సభ తరపున శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేస్తూ లోకేష్ తీవ్ర స్థాయి-ంలో విరుచుకుపడ్డారు. "రాజధాని ఇక్కడే ఉంటుందని అబద్ధం చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, తర్వాత మూడుముక్కలాట ఆడారు. అమరావతిని నాశనం చేయడమే కాకుండా, కనీసం విశాఖలో గానీ, కర్నూలులో గానీ ఒక్క అభివృద్ధి పని చేయలేదు. కేవలం తన కోసం 700 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారు" అని మండిపడ్డారు. అమరావతి ఉద్యమ సమయంలో మహిళలను బూటు కాళ్లతో తన్నారని, దళిత రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.



జగన్ చేసిన ఈ దారుణాలకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, అమరావతి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధిని పరుగులు తీయిస్తోందని మంత్రి వివరించారు. "అభివృద్ధి వికేంద్రీకరణ అంటే మూడు రాజధానులు కాదు.. ప్రతి జిల్లాలోనూ పరిశ్రమలు రావడం. అనంతపురాన్ని ఆటోమోటివ్ హబ్ గా, ఉత్తరాంధ్రను స్టీల్ మరియు ఐటీ హబ్ గా, రాయలసీమను సోలార్ మరియు ఎలక్ట్రానిక్స్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం" అని చెప్పారు. భారతదేశంలో వచ్చే ప్రతి 100 రూపాయల పెట్టుబడిలో 25 రూపాయలు ఏపీకి వస్తున్నాయని, జగన్ అడ్డంకులు సృష్టించకపోయి ఉంటే అది 50 రూపాయలు దాటేదని అన్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్ పవర్**

కేంద్రం అమరావతి కోసం 16 వేల కోట్ల గ్రాంటు ఇచ్చిందని, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కలసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని లోకేష్ పేర్కొన్నారు. గూగుల్ డేటా సెంటర్ వంటి దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి తేవడానికి అర్ధరాత్రి పూట కూడా సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో చర్చలు జరుపుతున్నారని కొనియాడారు. "ఈరోజు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఇకపై ఏ తుగ్లక్ వచ్చినా అమరావతిని మార్చలేరు" అని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఏపీ దక్షిణ భారతదేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని స్పష్టం చేస్తూ, అమరావతి తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నట్లు మంత్రి లోకేష్ ప్రకటించారు.

# ఇక అమరావతి ప్రజా రాజధాని

మొదటి పేజీ తరువాయి

జాతీయ స్థాయిలో ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. విభజన సమయంలో సమన్యాయం కోసం తాము కోరినట్లు చంద్రబాబు చెప్పారు. ఆనాడు పార్లమెంట్‌లో జగన్ కనిపించకుండా దాక్కున్నారని విమర్శించారు. విభజన తర్వాత ఏపీలో కార్యాలయాలు లేవని, బస్సులో ఉండి పరిపాలన చేశామని ఆయన వెల్లడించారు. అమరావతిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలను కేవలం 9 నెలల్లోనే పూర్తి చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.సింగపూర్ సహకారంతో ఆ స్థాయిలో రాజధాని నిర్మాణం కోసం ప్రణాళికలు ఇవ్వాలని కోరామని సీఎం తెలిపారు. 'ముందు దేశం బాగుండాలి.. అలా ఉండాలంటే మన జాతి బాగుండాలి. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి' అని అన్నారు. తెలుగు వాళ్లకు చెందిన హైదరాబాద్, అమరావతి తొలి రెండుస్థానాల్లో ఉండాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు. విజయవాడ- గుంటూరు



మధ్య రాజధాని పెట్టాలని 46 శాతం మంది కోరుకున్నట్టు శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పిందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ వివిధ జాతీయ స్థాయి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి రాజధాని అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తామని చెప్పారని.. కానీ రోజుకో మాట మార్చేసి ఊసరవెల్లి రాజకీయాలు చేశారని సీఎం విమర్శించారు. టెక్నాలజీ అందుబాటులో ఉన్న రోజుల్లోనూ రాజకీయ విన్యాసాలు చేశారన్నారు. వంద ఎకరాలు తీసుకుని భవనాలు కట్టేసి రాజధాని అని చెప్పేయవచ్చని.. కానీ రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూరేలా ఓ ప్రాంతం ఉండాలని ఆలోచించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులను సంప్రదించగా 58 రోజుల్లో 34 వేల ఎకరాలను రాజధాని కోసం ఇచ్చేశారన్నారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని సీఎం తెలిపారు. రాజధాని పట్ల కుట్రలు చేసిన కొందరు వక్తులు తోటలకు నిప్పు పెట్టారని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకుకు ఈమెయిళ్లు పెట్టారని ఫైర్ అయ్యారు. కానీ పవిత్రమైన మట్టి, నీరుతో ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని... అందుకే ఇది శాశ్వతంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# అమరావతి రాజధానిపై చట్టబద్ధత బిల్లు

**ఇది చారిత్రక సన్నివేశం అన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**ఈ సమావేశానికి ఎంతో ప్రాధాన్యం ఉందని వ్యాఖ్య**

**అమరావతి, మార్చి 28:** ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం శనివారం ఉదయం ప్రారంభమైంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లును ప్రవేశపెట్టారు. ఉదయం సరిగ్గా 11 గంటల 11 నిమిషాలకు శాసనసభలో ఈ బిల్లును సీఎం ప్రవేశపెట్టడంతో తీర్మానంపై చర్చ మొదలైంది. తీర్మానంపై 20 మందికి పైగా సభ్యులు మాట్లాడారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ చర్చలో పాల్గొన్నాన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ.. ఈ శాసనసభ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యం ఉందన్నారు. రాష్ట్ర ప్రగతికి ఎదురయ్యే సవాళ్లను అధిగమించే యజ్ఞం ఈ సమావేశంతో మొదలవుతోందని స్పీకర్ అన్నారు. 2014లో నడిసంద్రంలో చుక్కాని లేని నావలా ఆంధ్రప్రదేశ్ ఉందని.. అలాంటి సమయంలో దార్శనికుడు చంద్రబాబుకు రాష్ట్రాన్ని ప్రజలు అప్పగించారని తెలిపారు. చంద్రబాబు ప్రగతి బాటలో నడిపించాలని ప్రణాళికలు



రూపొందించారన్నారు. అందరి సంప్రదింపులతో అమరావతిని రాజధానిగా ఖరారు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలోని రైతులు తమ ప్రాణప్రదమైన భూములను రాజధాని కోసం విరాళంగా ఇచ్చారని తెలిపారు. అన్నదాతల అండతోనే రాజధానికి భూమి లభించిందని... అమరావతి రాజధాని పనులు వేగంగా ముందుకు సాగాయని స్పీకర్ తెలిపారు. 2019లో అమరావతికి అడ్డంకులు ఎదురయ్యాయన్నారు స్పీకర్. మూడు రాజధానుల పేరిట తప్పుడు నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత నిర్ణయాలు కొనసాగించాలనే సూత్రానికి విరుద్ధంగా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. చేతికి కొబ్బరికాయ చిక్కినట్లు ప్రవర్తించి, అప్రజాస్వామిక విధానాలతో రాష్ట్రం 50 ఏళ్లు వెనక్కు వెళ్లిందని వ్యాఖ్యానించారు. పాలకులు కూడా విధ్వంసానికి పాల్పడవచ్చని ఈ సంఘటనలు నిరూపించాయని స్పీకర్ వెల్లడించారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అమరావతిని శాశ్వత రాజధానిగా చేస్తున్నారని స్పీకర్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ధృడ సంకల్పం ఫలితంగా దీనికి కేంద్ర ప్రభుత్వం సమ్మతించిందన్నారు. ఈ మేరకు అమరావతి రాజధానిగా తీర్మానం చేసేందుకు అవకాశం వచ్చిందని తెలిపారు. తెలుగు ప్రజలు గర్వించదగ్గ రోజు ఇది అని చెప్పుకొచ్చారు. ఈ చరిత్రాత్మక సమావేశానికి 11 మంది వస్తారని అనుకున్నామని... చేసిన తప్పును ఒప్పుకునే ధైర్యం వారికి లేదని తెలిసిపోయిందన్నారు. అమరావతి తీర్మానంపై జరిగే చర్చ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. 'ఇలాంటి చరిత్రాత్మక సందర్భంలో మాట్లాడే అవకాశం మీ అదృష్టం. అందరూ అర్థవంతంగా చర్చలో పాల్గొని మాట్లాడాలి' అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని.. అది అమరావతి

- గతంలో మూడు రాజధానుల పేరిట వైసిపి నాటకాలు
- భూములు ఇచ్చిన రైతులను కేసులో హింసించారు
- బలమైన నాయకుడు చంద్రబాబు వల్లనే అభివృద్ధి సాధ్యం
- అందుకే కూటమి కట్టి ఎన్నికల్లో పోటీ చేశాం
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం

**అమరావతి, మార్చి 28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిపై చర్చలో శనివారం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ



లేదు. తెలుగునేల అనేదొక్కటే మా భావన. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా మనం ఇంకా కొట్టుకుంటూనే ఉన్నాం. ఏపీ నేలపై ప్రేమతోనే ఎలాంటి షరతులు లేకుండా టీడీపీతో కలిశాం. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కూటమిగా ఏర్పడ్డాం. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకమే. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మహిళలు భయపడేవారు. ప్రశ్నించిన అందరిపైనా దాడులు చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించ లేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవని, చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి.. కార్యాలయాలు లేకపోయినా టెంట్ వేసుకొనైనా పని చేద్దామని ఆశించారన్నారు. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా.. ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలచుకుంటే బాధేస్తోంది. అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక.. అమరావతిపై కక్ష కట్టారు. అమరావతి రైతులకు మద్దతుగా నేను వెళ్తే.. ముళ్ల కంచెలు వేశారు. వైకాపా హయాంలో శాసనసభ్యులకే రక్షణ లేకపోతే.. రైతులకు ఎలా ఉంటుంది? రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైకాపా హయాంలో హింసించారు. వైకాపా హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేశారు. రాజధాని సమస్యను పరిష్కరించకపోగా.. కఠినం చేశారు. వైకాపా మళ్లీ వస్తే.. పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైకాపా మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతుల కోసం మనమంతా ఒకే మాటపై ఉండాలని అన్నారు. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు..దీనికి కట్టుబడి ఉన్నాం. చట్టసభల్లో కూర్చొని దాడులు చేస్తామంటే.. చూస్తూ ఊరుకోం అన్నారు. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉంటేనే.. పెట్టుబడులు వస్తాయి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేటప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారు. ప్రపంచబ్యాంకుతో కుమ్మక్కయ్యారని ఆరోపించేవాళ్లు. రాజకీయ నేత ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. దార్శనికుడు ఒక తరం గురించి ఆలోచిస్తాడని పవన్ అన్నారు.

# అమరావతిని అవమానించిన ఘనుడు జగన్

**రాజధాని మహిళా రైతులపై కేసులు**

**ఆనాటి పాపాలను ఇంకా ఎలా మరచిపోగలం**

**అమరావతి రైతుల సుదీర్ఘ పోరాటం మరువలేనిది**

**అసెంబ్లీలో హోంమంత్రి అనిత ఆవేదన**

**అమరావతి, మార్చి 28:** అమరావతి శాతకర్ణి పాలనలో మహిళలకు ఎంతో గౌరవం దక్కిందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాసనసభలో హోంమంత్రి మాట్లాడుతూ... అమరావతిని వైసీపీ వారు 'వేశ్యల రాజధాని' అని అవమానకరంగా వ్యాఖ్యానించడం ఎంతో బాధించిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా అమరావతి రైతులు 1631 రోజుల పాటు పోరాడారని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఇది అత్యంత సుదీర్ఘ కాలం జరిగిన పోరాటం అని వివరించారు. ఈ ఉద్యమంలో చంటి బిడ్డలను ఎత్తుకుని, గర్భిణిలు, వృద్ధ మహిళలు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాడారని హోంమంత్రి గుర్తు చేశారు. ఆనాటి రైతులు చేసిన ఆ మహా పోరాటాన్ని కొనసాగించేలా ఈనాటి అసెంబ్లీ తీర్మానం ఉంటుందని అనిత అన్నారు. అమరావతిని కాపాడుకున్న ఈ చరిత్ర భావితరాలకు తెలియాలన్నారు. ఉద్యమ సమయంలో మహిళలపై పోలీసులు దాడి చేశారని, వారిని కొట్టారని, జుట్టు పట్టుకుని లాక్కెళ్లారని, బూటుకాళ్లతో తన్నారని హోంమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తున్నప్పటికీ పోలీసులు అడ్డుకుని ఇబ్బందులు పెట్టారని తెలిపారు. మహిళలు కట్టుకున్న చీరలపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని అనిత ఆరోపించారు. మహిళల పోరాటానికి మద్దతు ఇచ్చిన వారి ఆర్థిక మూలాలను దెబ్బతీశారని హోంమంత్రి మండిపడ్డారు. రైతులు పాదయాత్రలో భోజనం చేసే సమయంలో టెంట్లు కూల్చివేశారన్నారు. దీంతో మట్టిలో, రోడ్లపై కూర్చుని రైతులు అన్నం తినాల్సిన దారుణ పరిస్థితులు సృష్టించారని విమర్శించారు. ఇలాంటి అనేక దారుణాల నుంచి అమరావతిని మళ్లీ సాధించుకున్నామన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు కూడా అమరావతికి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళా రైతుల ఉద్యమాన్ని గుర్తు చేసుకుని ఈరోజు అసెంబ్లీలో అమరావతి తీర్మానానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





# ‘ఆర్డీటీ’పై మాట నిలబెట్టున్నాం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి :** అనంతపురంలోని రూరల్ డవలప్ మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ)ను పునరుద్ధరిస్తూ మాట నిలబెట్టుకున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆర్డీటీ విదేశీ నిధుల రెన్యూవల్ కు సహకరించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. అసెంబ్లీ ఆవరణలో ఉన్న మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి, బంగారు శ్రావణితో కలిసి ఆమె మాట్లాడారు. 60 ఏళ్ల నుంచి ఆ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో  బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆపద్బాంధవిలా నిలుస్తూ, సామాజిక సేవలు అందిస్తోందన్నారు. స్పెయిన్ నుంచి వచ్చిన విన్సెంట్ ఫెర్రర్, ఆన్ ఫెర్రర్ దంపతులు అనంతపురంలోని వెనుకబడిన ప్రాంతాలను చూసి చలించిపోయారన్నారు. ఆర్డీటీ సంస్థను స్థాపించి పేదలకు విద్య, వైద్య సేవలు అందించారన్నారు. ఇళ్లు లేని వేలాది మందికి గృహ సదుపాయం కల్పించారని, మరికొందరు పేదలకు వ్యవసాయం కోసం భూములిచ్చారని, ఆధునిక పనిముట్లు అందిస్తూ రైతులకు తోడుగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందజేశారని, ఎందరో అనంతపురం క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలున్నాయన్నారు. ఆర్డీటీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో ఎందరో పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు.  అత్యవసర చికిత్స కోసం బెంగళూరుకో, హైదరాబాద్‌కో వెళ్లాల్సిన అవసరం తప్పిందన్నారు. ముఖ్యంగా గర్భిణులకు ఈ ఆసుపత్రి ఓ వరమన్నారు. వేలాది మంది పేద బిడ్డలను చదివించి ఆ సంస్థ ప్రయోజకులను చేసిందని మంత్రి కొనియాడారు.

# ఆరోగ్యశ్రీ సేవలు అధ్వాన్నం

## పేదల ఆరోగ్యంతో చెలగాటం

## రూ.3వేల కోట్ల బకాయిలు సత్వరమే చెల్లించాలి

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**అమరావతి:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం దారుణ స్థితికి చేరుకుందని, పేదల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 1 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ (ఆశ) తీసుకున్న నిర్ణయం అత్యంత ఆందోళనకరమని తెలిపారు. దాదాపు రూ.3వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా చంద్రబాబు ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. బకాయిల చెల్లింపుల కోసం ఆస్పత్రులు పలుమార్లు ప్రభుత్వాన్ని విన్నవించినప్పటికీ స్పందన లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ బీమా కంపెనీలకు లాభం చేకూర్చే దిశగా ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా బకాయిల కోసం ఆస్పత్రులు హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల నెట్‌వర్క్ ఆస్పత్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఆస్పత్రులకు వెళ్లిన పేద రోగులను తిరస్కరించి వెనక్కు పంపిస్తున్న దయనీయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.3వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. బీమా కంపెనీల ఎంపిక కోసం టెండర్లు పిలవడాన్ని సీపీఐతో పాటు ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుత వైద్య ఖర్చులకు అనుగుణంగా ప్రొసీజర్ రేట్లు పెంచాలని ఆస్పత్రుల యజమానులు చేస్తున్న డిమాండ్లు సముచితమని అభిప్రాయపడ్డారు. వైద్యశాఖ అధికారులతో చర్చలు జరిపినప్పటికీ బకాయిల చెల్లింపుపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సూచిస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా విధానంగా మార్చడం ద్వారా పేదల వైద్యాన్ని వ్యాపారంగా మలచాలనే ప్రయత్నం కొనసాగుతోందన్నారు. ఏప్రిల్ 1లోగా బకాయిలు చెల్లించకపోతే,  రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని, దాంతో పేదల వైద్య పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుందని హెచ్చరించారు. పేదల ప్రాణాలతో ఆటలాడటం మానుకుని,  తక్షణమే ఆరోగ్యశ్రీ వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నప్పటికీ ఆస్పత్రుల్లో బెడ్లు లేవని చెప్పి రోగులను తిరస్కరిస్తున్న పరిస్థితులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. బీమా విధానం అమలు ద్వారా ప్రైవేట్ సంస్థల దయాదాక్షిణ్యాలపై పేదల ప్రాణాలను ఆధారపరచే పరిస్థితి తీసుకురావడం ప్రమాదకరమని, తక్షణమే దానిని విరమించాలన్నారు, నెట్ వర్క్ ఆస్పత్రులకు బకాయి పడిన రూ.3వేల కోట్లను చెల్లించి, ఆరోగ్యశ్రీ సేవలు సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులకు ప్రశ్నించే స్వేచ్ఛను కల్పించాం..

## అభివృద్ధికి మీడియా సహకరించాలి

## ఐజేయూ ప్లీనరీలో సీఎం చంద్రబాబు

**విజయవాడ:** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (×జీఖ) 11వ ప్లీనరీ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని గుర్తు చేసుకున్న ఆయన, తన ప్రభుత్వం ఎప్పుడూ జర్నలిస్ట్ ఫ్రెండ్లీగానే ఉంటుందని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తాము ఐటీ రంగంలో చేసిన కృషి వల్ల నేడు హైదరాబాద్‌లో కనిపిస్తున్న ఫలితాలను ఐజేయూ ప్రతినిధులు ప్రశంసించడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రతిరోజూ మీడియాలో వచ్చే వార్తాంశాలను తాము నిశితంగా పరిశీలిస్తున్నామని, ప్రజా సమస్యలపై వచ్చే కథనాలపై తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని, మీడియాకు తమ ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత ఇదేనని వివరించారు. అయితే, ప్రస్తుత కాలంలో మీడియా పోకడలు ఆందోళనకరంగా మారుతున్నాయని, వాస్తవాలను పక్కన పెట్టి అబద్ధాలను చిత్రీకరించే ధోరణి పెరిగిపోయిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ వివేకా



మరణాన్ని గుండెపోటుగా చిత్రీకరించి, ఆ తర్వాత నిజాన్ని కప్పిపుచ్చేందుకు తనపై ‘నారాసుర రక్త చరిత్ర’ అంటూ సాక్షిలో అవాస్తవ కథనాలు వండి వార్చారని ధ్వజమెత్తారు. ఇటువంటి విపరీత పోకడలు ప్రజాస్వామ్యానికి, సమాజానికి మంచిది కాదని హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో నంబర్ 2430 వంటి అణచివేత చర్యలను తాము వ్యతిరేకిస్తామని, జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో ప్రశ్నించే స్వేచ్ఛను కల్పించామని పేర్కొన్నారు. మండల రిపోర్టర్లకు అక్రిడిటేషన్లు ఇవ్వడంతో పాటు, జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేశామని, విలేకరులపై దాడులు జరిగితే ఎస్పీ స్థాయి అధికారితో విచారణ చేయిస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు సమాచారం ఇప్పుడు పెద్ద సమస్యగా మారిందని, దీన్ని నియంత్రించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. విలువలు, సిద్ధాంతాలు పడిపోతున్న తరుణంలో వాటిని పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. కేవలం పాజిటివ్ న్యూస్ మాత్రమే ఇవ్వాలని తాను కోరడం లేదని, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేలా ‘ప్రోగ్రెసివ్ న్యూస్’ (పురోగతి వార్తలు) అందించాలని విజ్ఞప్తి చేశారు. అద్భుతమైన ఫ్యూచర్ సిటీగా మారుతున్న అమరావతికి చట్టబద్ధత కోరుతూ నేడే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామని, రాబోయే ఐదేళ్లలో అమరావతిలో జరిగే అద్భుత అభివృద్ధిని మీడియానే ప్రపంచానికి చాటిచెప్పాలని కోరారు. అమరావతిలో ఐజేయూ కార్యాలయానికి స్థలం ఇచ్చే అంశాన్ని పరిశీలించేందుకు సబ్ కమిటీకి అప్పగిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# అమరావతికి చట్టబద్ధతతో భావితరాలకు భరోసా

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి :** ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయించడం అభినందించదగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని  రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 33 వేల ఎకరాలు సేకరించడం చరిత్రలో మొట్టమొదటిసారన్నారు. ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యమని కొనియాడారు.  అమరావతికి స్వాగతిస్తున్నానని, ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని మభ్యపెట్టి, అధికార గర్వంతో మూడు ముక్కలాట ఆడుతూ ప్రజలను భయభ్రాంతులకు, గందరగోళాలకు గురిచేశారని జగన్ పై మంత్రి సవిత మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధతకు శనివారం నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తీర్మానానికి మద్దతుగా ఆమె మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత అప్పులతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు ప్రమాణా స్వీకారం చేసిన రోజున లోటు బడ్జెట్ తో పాటు కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా లేవన్నారు. సమర్థవంతమైన నాయకత్వంలో ఏపీ 2014-19 మధ్య కాలంలో అభివృద్ధి పథం వైపు దూసుకెళ్లిందన్నారు. సీమాంధ్ర ప్రజల నూతన రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు ఎంపిక చేసినప్పుడు ప్రపంచం నలుమూలల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయన్నారు. సీఎం చంద్రబాబు పిలుపునకు స్పందిస్తూ...రాజధాని నిర్మాణానికి ఆ ప్రాంత రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు అందజేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ లో భూములు సేకరించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. చరిత్రలో ఎక్కడా ఇలా ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూములు సేకరించిన



దాఖలాల్లేవన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా అమరావతికి శంకుస్థాపన జరిగిందన్నారు. ఆయన దేశంలో ముఖ్యమైన నదుల్లో జలాలు, పుణ్యక్షేత్రాలకు చెందిన మట్టిని అందజేసి అమరావతి నిర్మాణానికి అందజేసి దీవెనలు అందజేశారన్నారు.

### తీర్మానంతో భావితరాలకు భరోసా

అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీ తీర్మానం అభినందించదగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని మంత్రి సవిత తెలిపారు. నవ్యాంధ్ర ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందని, ముఖ్యంగా పెట్టుబడిదారుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. అమరావతి నిర్మాణంపై మాట చెప్పడమే చేసి చూపుతున్నారు సీఎం చంద్రబాబును కొనియాడారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి ప్రాణ త్యాగాలు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహాన్ని ఇటీవల ఆవిష్కరించుకున్నామని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉండేలా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నారని తెలిపారు. ఒకవైపు అమరావతి రాజధానిని నిర్మిస్తూనే, మరో వైపు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలను కూడా సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రాంతాల వారీగా హార్టీకల్చర్ హబ్, సిరికల్చర్ హబ్, పారిశ్రామిక హబ్, టెక్స్ టైల్స్ హబ్, లాజిస్టిక్స్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాజధాని ప్రాంతం సంపద సృష్టించడమే కాకుండా ఉద్యోగాల కల్పనకు కీలకం కానుందన్నారు.

### జగన్ మూడు ముక్కలాటతో సర్వనాశనం

30 వేల ఎకరాల్లో అమరావతి రాజధాని ఉండాలని ఇదే అసెంబ్లీలో ప్రతిపక్షంలో కూర్చొన్న జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారని మంత్ర సవిత గుర్తు చేశారు. ‘అమరావతిని నేను స్వాగతిస్తున్నాను... నేను ఒప్పుకుంటున్నాను... ఇల్లు కూడా కట్టుకున్నాను’ అని ప్రజలను నమ్మించారన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఎక్కడ సభ జరిగినా ఇదే మాట చెపుకుంటూ వచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన అమరావతిపై మాటతప్పి, మూడు ముక్కలాట ఆట ఆడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. జగన్ తీరును ఎండగడుతూ ఆనాడు టీడీపీ, బీజేపీ, జనసేన, ప్రజా సంఘాలతో రాజధాని ప్రాంత రైతుల పెద్ద ఎత్తున నిరసన తెలిపారన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాకతో మరోసారి సుందర అమరావతి నిర్మాణ పనులు ఊపందుకున్నాయన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేయడం ద్వారా భవిష్యత్తుల్లో మరెవరూ రాజధాని కదపడానికి అవకాశం ఉండదన్నారు. తీర్మానం ప్రవేశపెట్టినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.

# యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచారం

**విజయవాడ:** దేశవ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతూనే ఉన్నాయి. ప్రతి రోజూ ఏదో ఒక చోట వారిపై కామాంధులు లైంగిక దాడులకు పాల్పడుతూనే ఉన్నారు. చిన్న, పెద్ద, వృద్ధులు అనే తేడా లేకుండా కామవాంఛలు తీర్చుకుంటూ రెచ్చిపోతున్నారు. ఒంటరిగా చిక్కితే పాపం.. అత్యాచారాలకు తెగపడుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి విజయవాడలో జరిగింది. ఆటో ఎక్కిన యువతిపై డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. యువతి వెళ్లాల్సిన ప్రాంతానికి కాకుండా బలవంతంగా కృష్ణలంక వైపునకు తీసుకెళ్లాడు కామాంధుడు. భయభ్రాంతులకు గురి చేసి ఎవరూ లేని ప్రదేశానికి లాక్కెళ్లాడు. అనంతరం యువతిపై అత్యాచారానికి



ఒడికట్టాడు. ఆ తర్వాత ఆమెను అక్కడే వదిలిపెట్టి ఆటోతో సహా పరారయ్యాడు. ఏడుస్తూ ఇంటికి వెళ్లిన బాధితురాలు జరిగిన విషయం తల్లికి చెప్పింది. షాక్‌కు గురైన బాధిత కుటుంబం మాచవరం పోలీసులను ఆశ్రయించారు. తనపై జరిగిన లైంగిక దాడి గురించి పోలీసులకు ఫిర్యాదు చేసింది సదరు యువతి. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆటో డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. కాగా, మహిళలపై లైంగిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను నగర వాసులు కోరుతున్నారు. కఠిన శిక్షలు వేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ‘మరి వైజాగ్‌లో ఐటీ కంపెనీలకు ఎలా అనుమతిస్తున్నారు?’

**కాకినాడ:** పదకొండేళ్ల క్రితం హైదరాబాద్‌ను వదిలేసి వచ్చి అమరావతి రాజధాని అని చంద్రబాబు చెప్పుకొచ్చారని, ఇప్పుడు మళ్ళీ ఎవరిని మభ్య పెట్టడానికి అసెంబ్లీ లో అమరావతే ఏకైక రాజధాని అని తీర్మానం చేయడం వెనుక కారణాలు ఏంటని వైఎస్సార్‌సీపీ నేత కురసాల కన్నబాబు ప్రశ్నించారు. అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్లు ఇంత వరకు ఇవ్వలేదని, ఇప్పుడు అమరావతి పేరుతో కట్టు కథలు చెప్పి రానున్న మూడేళ్ళ గడిపేయడానికి ఈ డ్రామా అని ధ్వజమెత్తారు కురసాల. మీరు మళ్ళీ అధికారంలో ఉంటామన్న నమ్మకం మీకు లేదా?, రైతులకు ఒక్క రిటన్ బుల్ ఫ్లాట్ ఇచ్చారా?, రాజధాని రైతు చనిపోతే కనీసం మీరు పరామర్శించారా?, చారిత్రాత్మక రాజధాని అని మీరు చెప్పినప్పుడు సమిధలు అవుతున్న రైతులను పరామర్శించరా?, ఇప్పటికీ రాజధానికి సరైన కనెక్టింగ్ రోడ్డులు ఉన్నాయా?, కనీసం ఆస్తులు ఉండీ అమ్ముకునే దుస్థితి అమరావతి రైతులకు లేదు. రాజధానికి అప్పులు ఎక్కడ నుండి తెస్తున్నారో తెలియదు. రాజధాని భవనాలకు అడుగు నిర్మాణానికి రూ. 11 వేలు అవినీతి కాదా?, డిజైన్లకు కొత్తగా రూ.400 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇడ్లీ పాత్ర..ఉప్మా గిన్నెల్లా భవనాలను డిజైన్ చేయించారు.రాష్ట్రాన్ని గాలికి వదిలేశారు. ఎలాంటి అభివృద్ధి లేదు. అమరావతిని సెల్ఫ్ ఫైనాన్స్ నగరం అని చెప్పి ఇప్పటి వరకు నిధులు ఏమైనా సమీకరించారా?, రాజధాని లో ఇవాళ్టికి భూములు తుప్పలుగా ..పరలు పరలుగా కనిపిస్తున్నాయి.హైపర్ లూప్, ఒలింపిక్స్ అంటూ అమరావతిని బాగా మార్కెటింగ్ చేస్తున్నారు. అమరావతి ని ఒక మహ నగరంగా తీర్చిదిద్దుతారన్న నమ్మకం ఎవరికీ లేదు.

### అప్పుడు సునామీలన్నారు.. ఇప్పుడు ఐటీ కంపెనీలకు అనుమతి ఎలా?

రాష్ట్రంలో అతి పెద్ద సిటీ వైజాగ్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. మరి వైజాగ్‌ను పరిపాలన రాజధాని చేస్తానంటే.. సునామీలు వస్తాయని టీడీపీ తన అనుకూల మీడియాతో దుష్ప్రచారం చేయించింది. మరీ వైజాగ్‌లో ఇప్పుడు ఐటీ కంపెనీలకు ఏలా అనుమతి ఇస్తున్నారు.



అమరావతి మీరు క్రియేట్ చేసిన ఇల్యూజన్‌లా కనిపిస్తుంది.అమరావతిని ఎవరికి స్వర్గంలా చేసేందుకు నిర్మిస్తున్నారు. అమరావతి లో పేదలకు చోటు లేదా? ఎవరి కోసం నిర్మాణం’ అని ప్రశ్నించారు.


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# ట్రంప్‌ను నిలువరించేదెవరు?

పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలు ఆరేలా లేవు. పరస్పర దాడులతో మరింత ఉద్రిక్తంగా మారుతోంది. దీంతో ప్రపంచ దేశాలు ఏమీ చేయలేని దుస్థితిలో ఉండిపోయాయి. అమెరికాను నిలువరించే పరిస్థితి ఏ దేశానికి లేకుండా పోయింది. సుంకాలు విధించినా చైనా, భారత్ లాంటి దేశాలు సైతం కిమ్మనకుండా మిన్నకుండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పుడు చమురు సంక్షోభం నేపథ్యంలోనూ అమెరికాను కట్టడి చేయగల శక్తి ఎవరికీ లేకుండా పోయింది. ట్రంప్ కూడా ఆయుధ బలంతో రెచ్చిపోతున్నాడు. ఇది ప్రపంచ వినాశనానికి కంకణం కట్టుకున్నట్టుగా ఉంది. ఇంతటితోనే ఇది ఆగుతుందనుకోవడానికి లేదు. ఇక భూతలదాడులు జరిగితే నష్టం మరింత తీవ్రంగా ఉంటుంది. ఇరాన్‌లో భూతల దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వస్తున్న వార్తలు ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఈ దాడులను అడ్డుకొనేందుకు ఇరాన్ కూడా సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అందులోభాగంగా 10లక్షల మందికి పైగా సైన్యాన్ని సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సైనికాధికారులను ఉటంకిస్తూ ఆ దేశ మీడియా ఈ విషయాన్ని ఇప్పటికే వెల్లడించింది. ఓ వైపు చర్చలు కొనసాగుతున్నాయంటూనే.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియాలో తన సైనిక ఉనికిని విస్తరిస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో తీవ్ర సంక్షోభం నెలకొన్నా పట్టించుకోవడం లేదు. ఆర్థికంగా దెబ్బతింటున్న పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే బసిజ్ ఫోర్స్, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్‌తో సహా అనేక విభాగాలు తక్షణమే కదనరంగంలోకి వచ్చేవిధంగా దళాలను బలోపేతం చేస్తున్నట్లు ఇరాన్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. ఇరాన్ నేలపై అమెరికా సైన్యం అడుగుపెడితే.. వారికి నరకం చూపించేందుకు తమ యోధులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించాయి. స్వచ్ఛందంగా సైన్యంలో చేరతామని బసిజ్ ఫోర్స్, ఐఆర్‌జీసీలకు యువకుల నుంచి పెద్దఎత్తున అభ్యర్థనలు వస్తున్నట్లు వెల్లడించాయి. ఇదిలాఉండగా.. ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో యుద్ధంలో పాల్గొనేందుకు అర్హత వయసును కూడా ఇరాన్ తగ్గించినట్లు తెలుస్తోంది. 12 ఏళ్ల పిల్లలను సైతం యుద్ధంలో పాల్గొనేందుకు అనుమతివ్వాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీనికి 'ఫర్ ఇరాన్' అని పేరు పెట్టినట్లు వెల్లడించాయి. పెట్రోలింగ్, చెక్ పాయింట్ల దగ్గర వీరిని ఉంచనున్నారు. ఇరాన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ సైనిక కొరతను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అవసరమైన దానికంటే 12వేల మంది తగ్గినట్లు సైనికాధికారులు ప్రభుత్వానికి వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ కొరత కారణంగా ఐడీఎఫ్ కూలిపోయే ప్రమాదం ఉందని.. ఆ సంస్థ చీఫ్ ఆఫ్ స్టాఫ్, లెఫ్టినెంట్ జనరల్ ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇకపోతే హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ సాగిస్తున్న దిగ్బంధనంతో నౌకాయానం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభానికి ఇది కారణమైంది. ఇప్పుడు మరో జలసంధికి ముప్పు ముంచుకొచ్చింది. తమ ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే బాబ్ అల్ మాండెబ్ జలసంధిని అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించడమే ఇందుకు కారణం. ఆ నౌకామార్గమూ మూసుకుపోతే ప్రపంచానికి మరిన్ని కష్టాలు తప్పవంటున్నారు. అరేబియా ద్వీపకల్పానికి పశ్చిమాన మరో జలమార్గమే బాబ్ అల్ మాండెబ్ జలసంధి. అరబిక్ భాషలో బాబ్ అల్ మాండెబ్ అంటే 'కన్నీటి ద్వారం' లేదా 'విషాద ద్వారం' అని అర్థం. అక్కడ ప్రతికూల పరిస్థితుల కారణంగా అనేక నౌకలు ప్రమాదానికి లోనయ్యాయి. అందువల్లే ఈ మార్గానికి ఆ పేరు వచ్చింది. 1869లో సూయజ్ కాలువను తెరిచాక మాండెబ్ జలసంధికి ప్రాముఖ్యత పెరిగింది. ఇది మధ్యధరా సముద్రం, హిందుమహాసముద్రానికి మధ్య కీలక లంకెగా మారింది. మాండెబ్ జలసంధికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఇది యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తోంది. సూయెజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక నడవాగా మారింది. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌కు మధ్య ద్వారంలా వ్యవహరిస్తోంది. దీని వెడల్పు 30 మీటర్లు మాత్రమే.ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకల మధ్య మాండెబ్ జలసంధి ఒక గేట్‌వేలా పనిచేస్తోంది. నిత్యం ఈ మార్గంలో 45 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా అవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యం లో 10-12 శాతం దీని గుండానే పయనిస్తోంది. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు మాండెబ్ జలసంధి గుండా రవాణా అవుతున్నట్లు అంచనా. తన అజమాయిషీలో పనిచేసే హూతీలను ఇప్పటికే మాండెబ్ మార్గంలో ఇరాన్ మోహరించింది. యెమెన్‌లోని ఈ ముఠా.. ఎర్ర సముద్ర తీరంలోని కొన్ని భాగాలను నియంత్రిస్తోంది. సముద్రంలోని లక్ష్యాలపై దాడి చేసే సామర్థ్యం ఈ ముఠాకు ఉంది. 2023 అక్టోబరు 7న గాజా యుద్ధం చెలరేగాక.. పాలస్తీనావాసులకు సంఘీభావంగా హూతీలు రంగంలోకి దిగారు. ఇరాన్, చైనాలు అందించిన డ్రోన్లు, నౌకా విధ్వంసక క్షిపణులు, విస్ఫోటక బోట్లతో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకున్నాయి. దీంతో ప్రధాన నౌకాయాన కంపెనీలు వేరే మార్గంలో పయనించాల్సి వచ్చింది. 2 నెలల కాలంలో 134 నౌకలపై దాడి చేశారు. ఫలితంగా ఎర్ర సముద్ర వర్తక నడవాలో అంతర్జాతీయ వాణిజ్యం 60 శాతానికిపైగా తగ్గింది. ఇందులో చాలావరకూ పశ్చిమ దేశాలతో ముడిపడినవే. నాలుగు నౌకలు మునిగిపోయాయి. మాండెబ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధిస్తే సరకు రవాణా నౌకలు ఆఫ్రికాలోని దక్షిణ భాగం నుంచి పయనించాల్సి వస్తుంది. దీనివల్ల ప్రయాణ సమయంతోపాటు ఖర్చులూ పెరుగుతాయి. ఇది అంతిమంగా చమురు ధరల పెరుగుదలకు, ఇంధన మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీయవచ్చు. అయితే ఈ జలసంధి దిగ్బంధనానికి ప్రయత్నిస్తే అమెరికా గట్టిగా ప్రతిఘటించవచ్చు. మాండెబ్ జలసంధిలో జిబౌటి వైపున అగ్రరాజ్యానికి భారీ సైనిక స్థావరం ఉంది.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# మొజ్తబా ఖమేనీ మృతి?



**వాషింగ్టన్, మార్చి 28:** పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కలకలం రేపుతున్నాయి. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా భావిస్తున్న మొజ్తబా ఖమేనీ మరణించి ఉండొచ్చని ట్రంప్ పేర్కొన్నారు. మయామిలో జరిగిన ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ సమ్మిట్‌లో మాట్లాడిన ట్రంప్, అమెరికా సైనిక దాడులు ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని పూర్తిగా దెబ్బతీశాయని చెప్పారు. “ఇరాన్ నౌకాదళం అంతమైపోయింది, వైమానిక దళం నిర్వీర్యమైంది, వారి రక్షణ వ్యవస్థలు పూర్తిగా కూలిపోయాయి” అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని అంచనాలకు మించి దెబ్బతీశామని, క్షిపణి, డ్రోన్ కర్మాగారాలను ధ్వంసం చేశామని తెలిపారు. అయితే ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలను ఇరాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా ధ్రువీకరించలేదు. సాధారణంగా అయతొల్లా అలీ ఖమేనీ కుటుంబానికి సంబంధించిన విషయాలను ఇరాన్ అత్యంత గోప్యంగా ఉంచుతుందన్నది తెలిసిందే. ఇరాన్, వెనిజులా తర్వాత తమ తదుపరి లక్ష్యం క్యూబా కావచ్చని ట్రంప్ హెచ్చరించారు. అవసరమైతే సైనిక చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. “కొన్నిసార్లు సైన్యాన్ని ఉపయోగించాల్సి వస్తుంది.. తర్వాతి వంతు క్యూబాదే” అని వ్యాఖ్యానించారు. అయితే వెంటనే ఆ వ్యాఖ్యలను కొంత సర్దిచెప్పే ప్రయత్నం కూడా చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్ కానెల్ అమెరికాతో చర్చలు జరుపుతున్నట్టు అంగీకరించారు. భవిష్యత్తులో ఉద్రిక్తతలు పెరగకుండా చూడాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కాగా, ట్రంప్ వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకవైపు పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కొనసాగుతుండగా, మరోవైపు క్యూబాపై సైనిక చర్యల సూచనలు రావడం అంతర్జాతీయ ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశముంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచ దేశాలు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి. పరిస్థితి మరింత దిగజారకుండా రాజనీతిక పరిష్కారాలే మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.

# ‘లాక్‌డౌన్’ ప్రసక్తే లేదు..


- వదంతులు నమ్మొద్దు : కేంద్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాల నేపథ్యంలో దేశవ్యాప్తంగా మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ స్పష్టం చేస్తూ, దేశంలో ఇంధన కొరత ఏర్పడవచ్చనే ఆందోళనలతో ప్రజలను గందరగోళానికి గురిచేసే వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్న భయంతో పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు బారులు తీరుతున్న తరుణంలో, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజ్యసభలో ఆర్థిక బిల్లు 2026పై సమాధానం ఇస్తూ దేశంలో లాక్‌డౌన్ విధించే ఆలోచన గానీ అలాంటి ప్రతిపాదన గానీ ప్రభుత్వం వద్ద లేదని తేల్చి చెప్పారు. అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్న మాట నిజమేనని, అయితే ఎనర్జీ సప్లై చైన్, నిత్యావసరాల రవాణాను ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తోందని ఆమె భరోసా ఇచ్చారు. గత నెల రోజుల్లో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి ఏకంగా 122 డాలర్లకు చేరినప్పటికీ, సామాన్యులపై భారం పడకుండా ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని నిర్మలమ్మ వివరించారు. దీనిలో భాగంగా పెట్రోల్‌పై అదనపు ఎక్సైజ్ సుంకాన్ని రూ. 13 నుంచి రూ. 3కు తగ్గించడమే కాకుండా, డీజిల్‌పై ఉన్న రూ. 10 సుంకాన్ని పూర్తిగా ఎత్తివేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం తగ్గినప్పటికీ, చమురు కంపెనీలకు మరియు సామాన్య ప్రజలకు భారీ ఊరట లభించనుంది. అంతర్జాతీయంగా పెట్రోల్ ధరలు 20 నుంచి 50 శాతం పెరిగినా, భారత్‌లో ప్రజలకు రక్షణ కల్పించేందుకే ఈ ఎక్సైజ్ సుంకాల తగ్గింపు నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. దేశంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, అసత్య ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దని కేంద్రం మరోసారి విజ్ఞప్తి చేసింది.

# మారనున్న ఆస్కార్ వేడుకల వేదిక

## 2029 నుంచి పీకాక్ థియేటర్‌లోకి మార్పు



లాస్‌ఏంజిల్స్, మార్చి 28 : ప్రపంచ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'అకాడమీ అవార్డ్స్' ఆస్కార్ ఒక చారిత్రాత్మక మార్పునకు సిద్ధమవుతోంది. దశాబ్దాలుగా హాలీవుడ్ వేదికగా జరుగుతున్న ఈ వేడుకలు, 2029 నుంచి లాస్ ఏంజిల్స్ డౌన్‌టౌన్‌లోని కొత్త వేదికకు మారనున్నాయి. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ప్రకటించిన వివరాల ప్రకారం, 2029 నుంచి 2039 వరకు పదేళ్ల పాటు ఈ వేడుకలు లాస్ ఏంజిల్స్ లైవ్ కాంప్లెక్స్‌లోని 'పీకాక్ థియేటర్'లో జరగనున్నాయి. ఇందుకోసం ప్రముఖ వినోద సంస్థ తో అకాడమీ ఒప్పందం కుదుర్చుకుంది. 2001 నుంచి ఆస్కార్ వేడుకలకు ఆతిథ్యం ఇస్తున్న హాలీవుడ్ బౌలేవార్డ్ లోని 'డాల్బీ థియేటర్' యుగం, 2028లో జరగబోయే 100వ వార్షికోత్సవ వేడుకలతో ముగియనుంది. అప్పటివరకు ఈ వేడుకలు ఎబిసి ఛానల్‌లోనే ప్రసారమవుతాయి. అయితే, 2029 నుంచి 2033 వరకు జరిగే ఆస్కార్ వేడుకల ప్రసార హక్కులను యూట్యూబ్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. దీనివల్ల రెడ్ కార్పెట్, తెరవెనుక విశేషాలు మరియు ప్రధాన వేడుక వంటివన్నీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినిమా అభిమానులు యూట్యూబ్‌లో ఉచితంగా వీక్షించే అవకాశం కలగనుంది. అత్యాధునిక సాంకేతికత కలిగిన వేదికపై సినిమా పండుగను ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడానికి ఈ మార్పు ఎంతో దోహదపడుతుందని అకాడమీ ప్రతినిధులు పేర్కొన్నారు.

# అయోధ్య యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం

## అగ్నికి ఆహుతి అయిన పందిళ్లు

## ప్రమాదంలో ప్రాణనష్టం లేదని వివరణ



**అయోధ్య,మార్చి 28:** అయోధ్యలోని యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజ్‌ఘాట్‌లో బటి బాబా ఆశ్రమం సమీపంలో ఉన్న మహాలక్ష్మి నారాయణ యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. పెద్ద పెద్ద పందిళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. 10 అగ్నిమాపక వాహనాలు రెండు గంటల్లోనే మంటలను అదుపులోకి తెచ్చాయి. అగ్ని ప్రమాదంలో ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని ఉత్తర ప్రదేశ్ రవాణా శాఖ మంత్రి దయాశంకర్ సింగ్ అన్నారు. మార్చి 20 నుంచి మార్చి 28 వరకు యజ్ఞం జరిగిందని.. తొమ్మిది రోజుల పాటు జరిగిన మహాయజ్ఞం ముగిశాక ఈ అగ్నిప్రమాదం జరిగిందని వెల్లడించారు. యజ్ఞశాల ఖాళీగా ఉన్న సమయంలో ఈ ఘటన జరిగిందని.. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. కానీ లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు చెప్పారు. దాదాపు ఎకరం విస్తీర్ణంలో ఉన్న యజ్ఞశాల నిమిషాల వ్యవధిలోనే బూడిదైపోయింది. ఈ భారీ అగ్నిప్రమాదం రామ మందిరానికి కేవలం 800 మీటర్ల దూరంలో జరిగింది. శనివారం ఉదయం సుమారు 11:30 గంటలకు పూర్ణాహుతితో యజ్ఞం ముగియగానే.. భక్తులు ఇళ్లకు వెళ్లిపోయారు. మధ్యాహ్నం తర్వాత ఈ ప్రమాదం జరిగింది. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణం ఇంకా స్పష్టంగా తెలియరాలేదని, దర్యాప్తు చేసేందుకు ఒక సాంకేతిక బృందాన్ని పంపుతామని మంత్రి తెలిపారు. యంత్రాంగం ఈ విషయంపై దర్యాప్తు చేస్తోందని, అసలు కారణం త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉందన్నారు.

# రావద్దన్నారు.. పదవి పోతుందన్నారు

## నొయిడా సెంటిమెంట్‌ను తుడిచిపెట్టాం..

## మూఢనమ్మకాలతో అభివృద్ధిని గాలికొదిలేశారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ







**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా శనివారం నొయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గత పాలకుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ‘నొయిడా సెంటిమెంట్’ కారణంగానే గత నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. నొయిడాలో పర్యటిస్తే పదవి కోల్పోతామనే భయంతో, మూఢనమ్మకాలతో పాలకులు ఇక్కడకు రావడమే మానేశారని, అయితే తాను మాత్రం ప్రజా ఆశీర్వాదమే ప్రధానమని నమ్మి ఈ అపశకున ప్రచారానికి స్వస్తి పలికానని మోదీ స్పష్టం చేశారు. ఒకప్పుడు నాయకులు వదిలేసిన ఈ ప్రాంతమే ఇప్పుడు ప్రపంచ స్థాయి విమానాశ్రయంతో ‘నిర్భర భారత్’కు గర్వకారణంగా నిలిచిందని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా తనకు ఎదురైన ఒక ఆసక్తికర అనుభవాన్ని ప్రధాని పంచుకున్నారు. గతంలో సమాజ్‌వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాను నొయిడా పర్యటనకు సిద్ధమవ్వగా, అప్పటి ముఖ్యమంత్రి స్వయంగా ఫోన్ చేసి రావద్దని వారించారని వెల్లడించారు. “మోదీజీ.. మీరు ఇప్పుడే ప్రధానమంత్రి అయ్యారు, నొయిడా వెళ్లకండి.. వెళ్తే మీ పదవి పోతుంది” అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారని, దానికి స్పందనగా తాను మాత్రం నొయిడా ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తానని, అదే తనకు దీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశం ఇస్తుందని బదులిచ్చానని మోదీ గుర్తు చేసుకున్నారు. మూఢనమ్మకాల కంటే ప్రజల ప్రయోజనాలే మిన్న అని చాటిచెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. నొయిడా శాపం పేరిట గత మూడు దశాబ్దాలుగా యూపీ రాజకీయాల్లో ఒక భయం తాలూకు నీడలు ఉన్నాయి. 1988లో వీర బహదూర్ సింగ్ నుంచి మొదలుకొని ఎన్డీ తివారీ, ములాయం సింగ్ యాదవ్, మాయావతి, కల్యాణ్ సింగ్ వంటి దిగ్గజ నాయకులు నొయిడా పర్యటన తర్వాత పదవులు కోల్పోవడంతో ఈ సెంటిమెంట్ బలపడింది. రాజ్‌నాథ్ సింగ్ వంటి వారు కూడా ఫ్లైఓవర్‌ను ఢిల్లీ వైపు నుంచే ప్రారంభించి జాగ్రత్త పడ్డారు. అయితే, ప్రస్తుత ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పదేపదే నొయిడా పర్యటనలు చేస్తూ, తిరిగి రెండోసారి కూడా అధికారంలోకి వచ్చి ఈ మూఢనమ్మకాలకు ఎట్టకేలకు బ్రేక్ వేశారని ప్రధాని కొనియాడారు. నేడు ప్రారంభమైన ఈ విమానాశ్రయం ఉత్తరప్రదేశ్‌ను అంతర్జాతీయ పటంలో సరికొత్త స్థాయికి తీసుకెళ్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు
పల్నాడు | బాపట్ల | ప్రకాశం
ఆదివారం 29 మార్చి 2026 




## నియోజకవర్గాలపై...

# 'యువ' కర్చీఫ్!




- అర్థ,అంగ బలంలో బరిలోకి దిగుతోన్న నేతలు
- ఇప్పటి నుంచే అందరితో సన్నిహితంగా మెలుగుతోన్నవైనం
- రాజకీయ కుటుంబాల వచ్చినవారే అధికం
- రంగంలో యువ పారిశ్రామిక నేతలు
- మహిళకు రిజర్వు అయితే..రంగంలోకి భార్యలు
- వ్యూహాత్మక ఎత్తుగడలతో ద్వితీయశ్రేణి నేతలు
- కొత్తగా వచ్చే 87 సీట్లలో యువనేతలు, మహిళలకు చాన్సు

## పల్నాడులో పునర్విభజన ప్రభావంతో బరిలోకి కొత్త వారసులు!

**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

కూత నేర్చుకుంటున్న కోళ్ళు ముందే కూసినట్లు..ఇప్పుడిప్పుడే రాజకీయంలోకి రావాలకుంటున్న నేతలు ఎమ్మెఎల్యే పదవి కోసం ముందే నియోజకవర్గాలలో కర్చీపులు వేస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన ఖాయం కానున్న నేపథ్యంలో వచ్చిన అవకాశాన్ని జార విడవకుండా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాన్నారు. రాష్ట్రంలో టిడిపి. వైసిపి, జనసేన కాంగ్రెస్ వామపక్ష పార్టీలు ఉన్నాయి. ముఖ్యంగా వైసిపి, టిడిపి, జనసేన పైన నేతల దృష్టి ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే 263 నియోజకవర్గాలలో పోటీ చేయాలంటే బలమైన సామాజిక వర్గంతోపాటుగా డబ్బు విచ్చల విడిగా ఖర్చు నేతలు కావాల్సి ఉంది. ప్రధాన పార్టీలు కూడా వీటినే పరిగణలోకి తీసుకుంటాయి. గతంలో ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం రెండుగా మారే అవకాశం ఉంది. దీంతో ఆయా నియోజకవర్గాలలో పోటీ చేసేందుకు ఆయా పార్టీల ద్వితీయవ్రేణి నాయకత్వంతోపాటుగా, యువ పారిశ్రామిక వేత్తలు, ఎమ్మెల్యేల కుమారులు,మున్సిఫల్ ఛైర్మన్లు, వారి కుమారులు రంగంలోకి దిగుతున్నారు. తమకు ఏ నియోజకవర్గం అయితే గెలుపుబాట ఉంటుందో ఆయా నియోజకవర్గాలను ముందుగానే కర్చీఫ్‌లు వేస్తున్నారు. పోటీ అధికంగా ఉన్న నియోజకవర్గాలను పరిశీలించిన నేపథ్యంలో నియోజకవర్గాల భౌగోళిక స్వరూపం. ఓటర్లు, పునర్విభన కారణంగా అది ఏ పార్టీకీ అనుకూలంగా ఉంటుందనే అంశాలను పరిగణలోకి తీసుకుని కొందరు సీనియర్ల అభిప్రాయాలతో రోజుకొక జిల్లాను కంచర్ల మీడియా గ్రూపు 'మనసులోమాట' పాఠకులకు అందించేందుకు ప్రయత్నిస్తాం. ఈ నేపథ్యంలో తొలిగా పల్నాడు జిల్లాలో జరుగుతోన్న,జరగనున్న రాజకీయ పరిస్థితులు ఇలావున్నాయి.

**నరసరావుపేట పార్లమెంట్ రాజకీయ నేపథ్యం:**

రాజకీయ చైతన్యం మెండుగా ఉన్న నర్సరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో సుమారు 2011 సెన్సెస్ ప్రకారం 20.41 లక్షల ఓటర్లు ఉన్నారు.ఏడు నియోజక వర్గాలతో సువిశాలంగా ఉన్న నర్సరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పాసయితే 33 రిజర్వేషన్ ప్రాతిపదికన ఇది మహిళలకు కేటయించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తునాయి. ఇదిఇలావుండగా, చిలకలూరిపేట(2.32 లక్షల ఓటర్లు), నర్సరావుపేట(2.26లక్షలు), వినుకొండ2.64 లక్షలు), మాచర్ల(2.62 లక్షలు) గురజాల(2.74 లక్షలు),సత్తెనపల్లి(2.42 లక్షలీ), పెదకూరపాడు(2.32 లక్షలు) ఉన్నాయి. వీటిలో గురజాల, మాచర్ల , వినుకొండ నియోజకవర్గాలలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.కాగా, మాచర్ల నియోజకవర్గం చుట్టూ సుగాలిలు ఎక్కువగా ఉన్నారు. పునర్విభజన ఎప్పుడొస్తుందా అని ఎదురు చూసే నేతలకు ఇది శుభవార్తగా భావించవచ్చు. దీనికి తోడు ఏన్నో ఏళ్ళుగా టిడిపికి ప్రతినిద్యం లేకుండా పోయింది. అధిక శాతం వైసిపికి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో ఈ నియోజకవర్గాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి టిడిపి వ్యూహాత్మకంగా వెలుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇక వినుకొండ విషయానికి వస్తే .. కమ్మ సామాజిక ఓటర్లు అధికంగా ఉన్నాయి. ఆతర్వాత యాదవ సామాజిక వర్గం కూడా ఇంచుమించు అదే రీతిలో ఉన్నాయి.ఈ నియోజకవర్గం కూడా రెండు నియోజకవర్గాలుగా అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈనేపథ్యంలో కమ్మ సామాజిక వర్గం నుంచి ఔత్సాహికులు ముందుకు రావచ్చుఉ. అయితే గ్రంధాయసంస్థ ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావును టిడిపి బరిలో నిలిపే అవకాశం ఉంది.వైసిపికి బొల్లా బ్రహ్మనాయుడు కీ రోల్ పాటిస్తారని భావిస్తున్నారు.

**సార్..గురజాలపై నేను పోటీ చేస్తా..!**

పల్నాడు జిల్లాఓలోనే గురజాలకు ప్రత్యేక స్థానం ఉంది.వామపక్ష భావజాలంతో రాజకీయ చైతన్యం మెండుగా ఉన్న ఈ నియోజకవర్గంలో చిత్ర వైచిత్యాలు జరుతుంటాయి. సుమారు 2011 సెన్సెస్ ప్రకారం 2.74 లక్షల ఓటర్లు ఉన్నారు.రెండు నుంచి మూడు వేల మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. జిల్లాలోనే అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గం గురజాల. ఈ నియోజకవర్గం కచ్చితంగా రెండు అవుతాయని భావిస్తున్నారు. గురజాల, పిడుగురాళ్ళ నియోజకవర్గాలుగా మారుతోన్న నేపథ్యంలో పోటీ చేయాలని భావిస్తున్న వైసిపి ద్వితీయశ్రేణి నేతలు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డితో మాట్లాడినట్లు పుకార్లు వ్యాపించాయి. సార్..రాక రాక అవకాశం వస్తుంది.. గురజాల సెగ్మెంట్‌పై మేము పోటీ చేస్తామని చెప్పి రంగంలోకి దిగారు. ఇప్పటికే తమ అనుకూలంగా వారితో మాట్లాడి రంగంలోకి దిగుతున్నట్లుగా చెపుతున్నారు. కమ్మ, కాపు, ఎస్సీ సామాజిక ఓటర్లు అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఆది నుంచి కమ్మ,కాపు రెడ్డి సామాజిక నేతలే పోటీ చేస్తునారు. 1999, 2004లో మాత్రం బీసీ సామాజిక వర్గం కు చెందిన జంగా కృష్ణమూర్తికి అవకాశం వచ్చింది. ఇది ఇలావుండగా, మారుతోన్న సామాజిక సమీకరణాలు, నియోజకవర్గం సరిహద్దులు, మండలాల మార్పుతో గురజాల నియోజకవర్గం రాజకీయ సమీకఱణలు మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఏ పార్టీకీ , ఏ సామాజిక కులానికి ప్లస్ అవుతుందోనన్న ఆందోళన ఉంది. ఈనేపథ్యంలో ఇవన్నీ పరిగణలోకి తీసుకోకుండా తాము ఎన్నికల్లో పోటీ చేయాల్సిందేనన్న భావనతో కొందరు యువనేతలు ముందుకు వస్తున్నారు. ఈ నేథధ్యంలో సుధీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న మాజీ ఎమ్మెల్యే మందపాటి నాగిరెడ్డి వంశం నుంచి మందపాటి రమేష్‌రెడ్డి బరిలోకి దిగుతున్నారు. అదే విధంగా నాలుగు దశాబ్దాలుగా రాజకీయంలో ఉన్న దాచేపల్లి మున్ఫిల్ ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య కుమారుడు విద్యావంతుడు, వ్యాపార వేత్త కొప్పుల రవి గురజాల బరిలో నిలవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాపు సామాజిక వర్గంకు చెందిన వారు కావడంతో కొంత కలిసొచ్చే అవకాశం ఉంది. అదే విధంగా కమ్మ సామాజిక వర్గంకు చెందిన కొమ్మినేని వెంకట్శ్వేర్లు కూడా రంగంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ఇదిలావుండగా, టిడిపి చెందిన నేతలు ఎవరు ఇంత వరకు బయటకు రాలేదు. ఒకవేళ నియోజకవర్గ మహిళలకు రిజర్వ్ అయిన పక్షంలో తమ భార్యలను బరిలో నిలపాలన ఈ విషయంలో ఉన్నారు. మొత్తం మీద పోటీ చేయటం ఖాయంగా చెప్పుకొస్తున్నారు.



హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణను

## మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పల్నాడు, మార్చి 28, (మనసులో మాట):** ఏపి అసెంబ్లీ ఆవరణంలో హిందూపురం నియోజకవర్గ శాసనసభ్యులు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ, తెలుగు సినీ రంగంలో అద్భుతమైన నటనతో పాటు ప్రజాసేవలోనూ విశేష కృషి చేస్తున్న బాలకృష్ణ గారు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కళారంగంలోనే కాకుండా ప్రజా ప్రతినిధిగా కూడా తన ప్రత్యేక ముద్రను వేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. సుదీర్ఘ కాలంగా సినీ, సామాజిక సేవలలో చేసిన కృషికి గుర్తింపుగా లభించిన ఈ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఆయన ప్రతిభకు, అంకితభావానికి నిదర్శనమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో గౌరవాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# అమరావతి గెజిట్‌తోనే గెయిన్ అవుతుందా..

- నిధులు హక్కుగా కేంద్రం ఇవ్వాల్సిందేనని తీర్మానం చేయండి
- అసెంబ్లీ తీర్మాణం హర్షణీయం
- పిసిసి చీఫ్ షర్మిలా



**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట):**

అమరావతి గెజిట్‌తోనే అమరావతి గెయిన్ అవుతుందా అని పిసిసి చీఫ్ షర్మిల అమరావతి చట్టబద్దతకు అసెంబ్లీ తీర్మాణం హర్షణీయమేనని పిసిసి ఛీఫ్ షర్మిల అన్నారు.ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అమరావతి బద్దత కోసం కేంద్రం సానుకూలంగా స్పందించడం మంచి పరిణామంగా ఆమె వ్యాఖ్యానించారు. సెక్షన్ 5 సవరణ కోసం కేంద్రాన్ని కోరటం న్యాయ బద్దమేనన్నారు చట్ట సవరణ లేకపోతే జగన్ లాంటి వాళ్ళు అధికారంలో మళ్ళీ మొదటికే వస్తుందని షర్మిలా అన్నారు. అమరావతికి చట్బద్దత తీసుకురావాలనుకోవడం మీ ముందు చూపుకు నిదర్శనంగా ఉందని టిడిపి అధినేత చంద్రబాబును పొగిడారు.అయితే రాజదాని కోసం విభన చట్టంలో పెట్టినసెక్షన్ 94(3) సంగతేంటని ప్రశ్నించారు. సెక్షన్ 94(3) అమరావతి ఫండ్స్ ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. అమరావతి గెజిట్‌తోనే గెయిన్ అవతుందా అని ప్రశ్నించారు. కేంద్రం నిధుల విషయంలో చేస్తున్న మోసంపై కూడా అసెంబ్లీలో తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.విభజన చట్టానికి కేంద్ర తూట్లు పొడుస్తుంటే అసెంబ్లీ వేదికగా తీర్మాణం చేయాని సూచించారు.అదే విధంగా మోడి ఇచ్చిన చెంబు నీళ్ళు, తట్టెడు మట్టితోనే సరిపెట్టుకుందామా అని ప్రశ్నించారు.



పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి

## మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలి

- పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికాశుక్లా

**పల్నాడు, మార్చి 28, (మనసులో మాట):** పల్నాడు జిల్లా నరసరావుపేట లోని బాబా పేట లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రజలందరూ అన్ని రకాల వైద్య సేవలను వినియోగించుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో ఉంటారని, 65 రకాల బ్లడ్ టెస్ట్ లు ఇచ్చే ల్యాబ్ ఉన్నది అని, అలాగే ఈరోజు పల్నాడు జిల్లాలోనీ నరసరావుపేటలో గల జర్నలిస్టులందరికీ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని, ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన వారికి పలు రకాల టెస్టులు చేసి వైద్యులు మందులను పంపిణీ చేసారు. అలాగే జర్నలిస్టు మిత్రులకు గతంలో 330 అక్రిడేషన్లు ఇస్తే ఇప్పుడు 400 పైగా జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చాము అని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే అప్లై చేసుకోవాలని, అలాగే ప్రతినెల మీటింగ్ నిర్వహించి ఆ మీటింగ్ లో అవసరమైన పాత్రికేయులకు అప్లికేషన్లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతిక శుక్లా తెలియజేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక


# డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీదే
# తొలి విజయం



**హైదరాబాద్, మార్చి 28, (మనసులో మాట):** ఎం.చిన్నస్వామి స్టేడియం వేదికగా సన్రైజర్స్ హైదరాబాద్ జరిగిన మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగిన ఆర్సీబీ విజేతగా నిలిచింది. తొలుత టాస్ గెలిచిన ఆర్సీబీ బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్కు దిగిన హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 201 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 15.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది.

**రాణించిన కోహ్లి, దేవత్ పడిక్కల్..**

ఆర్సీబీ బ్యాటర్లలో విరాట్ కోహ్లి (69; 38 బంతుల్లో, 5 ఫోర్లు, 5 సిక్సు), దేవత్ పడిక్కల్ (61; 26 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సు) రాణించారు. రజత్ పటీదార్ (31; 12 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సు ఫర్వాలేదనిపించాడు. సన్రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో డేవిడ్ పేన్ 2, జయదేవ్ ఉనద్కత్, హర్ష్ దుబె తలో వికెట్ తీసుకున్నారు.

**ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీ వృథా..**

అంతకు ముందు సన్రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్ లో ఇషాన్ కిషన్ 38 బంతుల్లో 80 పరుగులతో రాణించాడు. హైదరాబాద్కు కెప్టెన్గా ఆడిన మొదటి మ్యాచ్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అయితే అతడి హాఫ్ సెంచరీ వృథా అయింది. హెన్రిచ్ క్లాసెన్ 22 బంతుల్లో 31 పరుగులు చేశాడు. చివర్లో అనికేత్ వర్మ తుపాన్ ఇన్నింగ్స్ ఆడాడు. 18 బంతుల్లో 43 పరుగులకు ఔటయ్యాడు. హైదరాబాద్ స్కోర్ 200 మార్క్ దాటడంలో తనవంతు పాత్ర పోషించాడు. ఆర్సీబీ బౌలర్లలో జాకబ్ డఫీ, రొమారియో షెఫర్డ్ 3, భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, సుయాశ్ శర్మ తలో వికెట్ తీసుకున్నారు.



## బాలల హక్కుల అమలుపరచడంలో
# పాత్రికేయుల పాత్ర

**పల్నాడు, మార్చి 28, (మనసులో మాట):** అమరావతి మండల కేంద్రమైన గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, బాలల హక్కుల అమలులో మీడియా ప్రాముఖ్యత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అమరావతి మండలంలోని బాలల పార్లమెంట్, మీడియా మధ్య సమూహ చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సిస్టర్ యాంటో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి మండలంలోని పాత్రికేయులు పాల్గొని బాలల రక్షణకై బాలల హక్కుల అమలుపరిచే విధంగా మీడియా పాత్ర పోషిస్తుందని అలాగే బాలల పార్లమెంటుకు అండగా నిలుస్తుందని తెలియజేశారు. బాలలకు నాయకత్వ లక్షణాలు గురించి నిర్ణయాలు తీసుకునే అధికారం గురించి సమస్యను పరిష్కరించుకునే విధానాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరావతి మండలం జూపూడి, జిడుగు, ఎండ్రాయి బాలల పార్లమెంట్ పిల్లలు పాల్గొని బాలల రక్షణ సంరక్షణ గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలల పార్లమెంట్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని అమరావతి మండలంలోని ప్రజలందరికీ తెలిసే విధంగా మీడియా పాత్ర పోషించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిస్టర్ డియానా మాట్లాడుతూ మన బాలల పార్లమెంటు ద్వారా మన గ్రామాలు మన పాఠశాలలో మన మండలం ఉన్నత స్థితికి ఎదిగేలా బాలల పార్లమెంట్ పనిచేయాలని తెలియజేశారు. గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది లక్ష్మణ్, దిలీప్ కుమార్,విమల, పవన్ కుమార్,శ్రావణి,సిస్టర్ స్మిత,మరియు బాల బాలికలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన సత్తెనపల్లి రూరల్ సిఐ కిరణ్



**పల్నాడు, మార్చి 28, (మనసులో మాట):** పోలీసులు అంటే కేవలం రక్షణ కల్పించడమే కాదు మానవత్వాన్ని కూడా చాటుతారు.ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ సత్తెనపల్లి రూరల్ సీఐ కిరణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థుడిని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటారు.పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం,అనుపాలెం వద్ద ఆటో బోల్తాపడటంతో తీవ్రంగా గాయపడ్డ విద్యార్థుడని పదో తరగతి పరీక్షలు ముగించుకొని అటుగా వెళుతున్న విద్యార్థులు అతనిని బయటకు తీసి సహాయక చర్యలు చేపడుతున్న క్రమంలో అటువైపుగా వస్తున్న సత్తెనపల్లి రూరల్ సీఐ కిరణ్ హుటాహుటిన సంఘటన ప్రాంతానికి వచ్చి తన పోలీసు వాహనంలో సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విద్యార్థి బంధువులకు సమాచారం అందించారు.వారి కుటుంబ సభ్యులు స్థానికులు సిఐ కు ధన్యవాదాలు తెలిపారు.



# వీఆర్‌కు దాచేపల్లి సిఐ భాస్కర్

- ప్రతిపక్షాలు రాకూడదని స్టేషన్‌కు బేడీలు వేసిన వైనం
- విధుల నిర్వాహణలో పలు ఆరోపణలు

**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)..** దాచేపల్లిలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పోన్నూరు భాస్కర్‌ను పోలీస్ ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపించారు. గురజాల నియోజవర్గం గురజాలలో సిఐగా విధులు నిర్వహించిన సిఐ భాస్కర్‌ను దాచేపల్లికి ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఆతరువాత దాచేపల్లి సిఐ పూర్తి స్థాయిలో నియమించారు. దాచేపల్లి మండలం తంగెడకు చెందిన ఊప్పుతోళ్ళ హరిక్రిష్ణను 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పెట్రో బాంబు విషయమై పిలిపించి విపరీతంగా కొట్టిన్నారు. ఈ విషయంలో తరచు హరికృష్ణ ను వారి కుటంబ సభ్యుల సమక్షంలో కొట్టినట్లు ఆరోపించారు. ఈవిషయమై రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఆందోళన చేసింది. సిఐపై మానవహక్కుల కమీషన్‌కు కూడా ఫిర్యాదు చేసింది. ఇదిలావుండగా, మాచవరం మండలం పిన్నెల్లిలో జరిగిన సాల్మన్‌ను టిడిపి నేతలు కొట్టిన నేపథ్యంలో ఆయన చికిత్స పొందుతూ మీతి చెందారు. దీంతో ఆయ మీతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్ళకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈవిషయంలో సైతం సిఐ నిర్లక్ష్యంగా వ్యవహరించారని వైసిపి నేతలు ఆరోపించారు. ఈఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అవటం, వైసిపి అధినేత సైతం ఆగ్రహం వ్యక్తం చేయటం జరిగింది. ఈ విషయంలో కూడా సిఐ భాస్కర్‌పై అనేక ఆరోపణలు వెల్లు వెత్తాయి. కాగా,సిఐపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారులు డిపార్టుమెంట్ విచారణ చేసినట్లుగా తెలుస్తోంది. దీంతో ఆయనను వీఆర్‌కు బదిలీ చేసినట్లుగా భావిస్తున్నారు. అదే విధంగా అధికార పార్టీ చెప్పిన విధంగా వైసిపి నేతలను టార్గెట్ చేసి వారిపై అక్రమ కేసులు బనాయించినట్లుగా గతంలో అనేక మార్లు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా ఆయనపై పలు ఆరోపణలు ,ఫిర్యాదులు రావటం కారణంగా ఆయనను వీఆర్‌కు పంపించినట్లు భావిస్తున్నారు.

# గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పరిశీలన





**గుంటూరు (మనసులో మాట) మార్చి 28:** గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శనివారం పరిశీలించారు. మస్తాన్ దర్గా వెనుక ఉన్న గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని, ఏటి అగ్రహారం 13వ లైన్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలను సిఎస్ఆర్ నిధులతో ఆధునికరించడం జరిగింది. మస్తాన్ దర్గా వెనుక ఉన్న వసతి గృహంలో వంద మంది విద్యార్థులు, ఏటి అగ్రహారంలో ఉన్న వసతి గృహంలో 75 మంది విద్యార్థులు ఉన్నారు. వసతి గృహాల్లో బీటెక్, బి ఫార్మసీ, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ వంటి కోర్సులను చదువుతున్న విద్యార్థులు ఉంటున్నారు. వసతి గృహాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించారు. వంట గదులను, డార్మిటరీలను తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతపై ఆరా తీశారు. మెనూ అమలు చేస్తున్న తీరును అడిగారు. వసతి గృహ సంక్షేమ అధికారులు మెనూ వివరాలను తెలియజేశారు. గిరిజన విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరుగుతుందని, సంస్కరణలు తీసుకొని రావడం జరుగుతుందని, ప్రతి ఒక్కరికి ప్రయోజనం చేకూరే విధంగా ఉందని వాటిని అందిపుచ్చుకోవాలని అన్నారు. కష్టపడి చదివితే ఫలితాలు ఉంటాయని సూచించారు. భవిష్యత్తులో ఏమి కావాలో ముందుగా నిర్దేశించుకోవాలని తేనగుణంగా విజువలైజేషన్ చేసుకోవడం ద్వారా వాటిని అందిపుచ్చుకోగలరని చెప్పారు. లక్ష్యాలను అందుకోవడానికి ప్రతి క్షణం ఆలోచించాలని అన్నారు. ఆశయాల సాధనకు అనుగుణంగా కృషి అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## వాహనదారులు, పాదాచారులు చలివేంద్రం ద్వారా
# దాహార్తి తీర్చుకోవచ్చు

### - జీడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్



**పల్నాడు, మార్చి 28 ,( మనసులో మాట):**వాహనదారులు, పాదాచారులు చలివేంద్రం ద్వారా దాహార్తి తీర్చుకోవచ్చని వేసవికాలం దృష్ట్యా మట్టి కుండలతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్, పెదకూరపాడు మాజీ ఎంపీపీ ఎన్ వి వి ఎస్ వరప్రసాద్ అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట వెంకట సుబ్బారావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవికాలంలో జన చైతన్య సమితి ప్రతినిధులు చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారన్నారు. స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని మహిళలు, వృద్ధులు,చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.పెదకూరపాడు ఆర్ అండ్ బి రోడ్డు పక్కన సత్తెనపల్లి నుండి అమరావతి వెళ్లే వాహనదారులకు, పాదాచారులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దాసరి విజయ్ బెన్నిబాబు,కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ చలివేంద్రం ద్వారా తాగునీరు అందించటం పాటు మజ్జిగ, నిమ్మరసం,ద్రాక్ష రసం, రాగిజావతో పాటు వారానికి మూడు సార్లు వాహనదారులకు, పాదాచారులకు, వలస కూలీలకు,ప్రయాణికులకు పంపిణీ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,కొర్రపాటి వెంకటేశ్వర్లు,షేక్ సుభాని, కొర్లకుంట శ్రీనివాసరావు, బెజ్జం నాగేశ్వరరావు, స్వరూప్,దారా ఫ్రాన్సిస్ తదితరులు ఉన్నారు.

## దాచేపల్లి మండలం
# పేకాటపై పోలీసుల రైడ్

### - 7 గురు పట్టివేత



**దాచేపల్లి, మార్చి 28, (మనసులో మాట):** దాచేపల్లి మండలంలోని సారంగపల్లి అగ్రహారం మరియు కొత్తూరు గ్రామాల మధ్య ఉన్న పొలాలలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు కొంత మంది ద్వారా విశ్వసనీయ సమాచారం అందినది. పై సమాచారం మేరకు దాచేపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారులు తక్షణమే స్పందించి, ఈ రోజు మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి రైడ్ నిర్వహించారు. రైడ్ సందర్భంగా పేకాట ఆడుతున్న 7 మంది వ్యక్తులను పోలీసులు పట్టుకొని, వారి వద్ద నుండి సుమారు ₹7,520/- నగదు మరియు పేకాట సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఘటనపై సంబంధిత నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయబడుచున్నది.

పోలీసుల హెచ్చరిక: పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పోలీసు అధికారులు హెచ్చరించారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 29 - 03 - 2026


# పోలవరం జిల్లా తొలి కలెక్టర్ గా కె.దినేష్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**రంపచోడవరం , మార్చి 28 (మనసులో మాట) :** పోలవరం జిల్లా రంపచోడవరం వి.ఎం.ఆర్.సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం ఉదయం కె. దినేష్ కుమార్ పోలవరం జిల్లా తొలి జిల్లా కలెక్టర్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో చారిత్రాత్మక ప్రాజెక్ట్ అయిన పోలవరం పేరుతో ఏర్పాటు చేసిన కొత్త జిల్లాకు తొలి కలెక్టర్‌గా సేవలందించడం గౌరవంగా, గర్వంగా భావిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ "పీపుల్ ఫస్ట్ " విధానంలో ప్రజలకు సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తామని కలెక్టర్ తెలిపారు. కొత్త జిల్లాగా ఏర్పడిన పోలవరం జిల్లాలో అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, అభివృద్ధికి అపార అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రజా శ్రేయస్సు కోసం వ్యక్తిగత



బాధ్యతతో పనిచేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు, ముఖ్యంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పారదర్శకంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు.గిరిజనుల ఆకాంక్షల మేరకు ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ ఉంచినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ సమస్యలను అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులతో కలిసి పనిచేస్తూ ప్రజల సమస్యలపై అవగాహన పెంపొందించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పోలవరం జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో మరింత మెరుగ్గా పౌర సేవలు అందించే క్రమంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులు అందరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు కలెక్టర్ కె. దినేష్



కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలవరం జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, ఎక్సైజ్ సూపర్డెంట్ సిహెచ్ లావణ్య, ఎస్ డి సి పి అంబేద్కర్,ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, బియ్యం అండ్ హెచ్ ఓ పి సరిత, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్,జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్కే దిల్షాద్, ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు , ఐసీడీఎస్ పీడీకే ఉమా, ఎడ్యుకేటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, డి ఎల్ పి ఓ టీజీ రామకృష్ణ, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ పి ప్రియాంక, ఎడి ఫిషరీస్ ఎస్ కే నజీర్,డిపిఆర్ఓ లక్ష్మణాచార్యులు, ఏఎస్ఓ విజయ భాస్కర్, జిల్లా ఖజానా శాఖ అధికారి ప్రసన్న కుమార్, తాసిల్దారులు బాలాజీ, సిహెచ్ శ్రీనివాసరావు, కరక సత్యనారాయణ, అమ్మాజీ,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు నూతన జిల్లా కలెక్టర్ వారికి మర్యాదకు పూర్వకంగా అభినందనలు తెలియజేశారు.

# అమరావతి రాజధాని బిల్లుకు జనసేన పార్టీ మద్దతు

## చరిత్ర లో నిలిచేలా ఈ శాసన సభా సమావేశ తీర్మానం : అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ

**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 28 (మనసులో మాట) :** ఈ శాసనసభా సమావేశం చరిత్ర లో నిలుస్తుం దని అనకాపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం శాసనసభలో అమరావతి రాజధాని తీర్మానాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు జనసేన పార్టీ తరుపున రాజధాని బిల్లు కు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. వైకుంఠపాళి లా మారి మద్రాస్ నుంచి రావడం, తర్వాత రాజధాని లేకుండా హైదరాబాద్ ను కోల్పోవడం జరిగిందన్నారు. అయినా పైకి రాగలిగే నాయకత్వం ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుధీర్ఘ అనుభవం,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, కేంద్రం సాయంతో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రజాస్వామ్యం తలదించుకునేలా గతంలో రాష్ట్రంలో పరిణామాలు చోటుచేసుకున్నా యన్నారు. ప్రజాస్వామ్య విలువలకు అర్థం తెలియని ప్రతిపక్షం రాష్ట్రంలో ఉందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షం లో ఒక మాట చెప్పి అధికారంలోకి వచ్చాక రాజధాని స్మశాసం అని మాట్లాడిన విధానాన్ని గుర్తు చేశారు. ల్యాండ్ పూలింగ్ లో రైతులు ఎక్కడా ఇన్ని వేల ఎకరాలు ఇవ్వలేదన్నారు. రైతులు సర్వస్వం కోల్పోయినా కానీ ఐదేళ్లు నిలబడి జీవితాలను పణంగా పెట్టి రాష్ట్రం కోసం నిలబడ్డారని ఆయన అన్నారు. 2014 లో విభజన చట్టాన్ని శాసనసభ వ్యతిరేకించినా అనాటి కేంద్రం విభజన చేసిందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందని విమర్శించారు. ప్రజలు తెలుసుకుని అనుభవం ఉన్న చంద్రబాబు కు అవకాశం ఇచ్చారన్నారు. 20 నెలల్లో దశ దిశ నిర్ణయించి అన్ని ప్రాంతాలను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారన్నారు. ఎవరూ ఊహించని విధంగా పరిశ్రమలు వస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్



ను కాపాడుకుంటూ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ను తీసుకొచ్చారని ఆయన అన్నారు. అయినా ఆ ప్లాంట్ తానే తెచ్చానని జగన్ చెప్పుకుంటున్నారు. జగన్ కు ఇంకా బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. ఈ సమావేశాలకు వస్తే అనుభవం ఉన్న చంద్రబాబును చూసి నేర్చుకునేవారని అన్నారు. రాక్షస ప్రవృత్తి ఉన్న పార్టీ వైసీపీ అని వాళ్లకు నీతి నియమాలు లేవని విమర్శించారు. నీతిగా ఉన్నవాళ్లు ఏదైనా సాధిస్తారని సిఎం చంద్రబాబు నాయుడు నిరూపించారని ఎమ్మెల్యే రామకృష్ణ అన్నారు.

# బిన్నిడి గ్రామం ఆదర్శప్రాయం

**- లాభాదాయక పంటల దిశగా రైతులు మొగ్గు చూపాలి**
**- గ్రామ ముస్తాబు' ఉత్సవంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి వెల్లడి**



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 28 :** మండలంలోని గుమ్మడివలస పంచాయతీ పరిధిలో గల మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్నప్పటికీ, ఐకమత్యంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్న బిన్నిడి గ్రామస్తుల కృషి మరెన్నో గ్రామాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి కొనియాడారు. గ్రామంలో వినూత్నంగా నిర్వహించిన 'గ్రామ ముస్తాబు' ఉత్సవంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సాధారణంగా పండుగలు, పెళ్లిళ్లకే పరిమితమయ్యే అలంకరణను, ఒక ఉత్సవంలా గ్రామమంతా నిర్వహించడం అభినందనీయమ అని అన్నారు. గత రెండు నెలలుగా గ్రామస్తులందరూ శ్రమించి, వీధులన్నీ శుభ్రం చేసుకుని, చెక్-లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పూర్తి చేయడం వల్ల బిన్నిడి నేడు సుందరంగా తీర్చిదిద్దబడిందని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మలేరియా రహిత గ్రామంగా బిన్నిడి అవతరించడం గర్వకారణమన్నారు. రోడ్లకు ఇరువైపులా అందమైన మొక్కలు, భవిష్యత్తు ఆదాయం కోసం కొబ్బరి చెట్లు నాటడం గ్రామస్తుల దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. సహజసిద్ధమైన వెదురుతో కాంపౌండ్ వాల్స్ నిర్మించి గ్రామానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చారని, మారుమూల ప్రాంతంలో ఉన్నప్పటికీ, యువత భవిష్యత్తు కోసం పోటీ పరీక్షల పుస్తకాలతో కూడిన లైబ్రరీని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ లైబ్రరీ ద్వారా గ్రామం నుంచి ఎంతోమంది ఉన్నత ఉద్యోగస్థులుగా ఎదగాలని



వారు ఆకాంక్షించారు. గ్రామ యువత ఉపాధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ, మరియు అగ్నివీర్ వంటి ఉద్యోగాలకు దరఖాస్తు చేయించి, వారికి కావాల్సిన ఫిజికల్ మరియు రిటన్ టెస్ట్ శిక్షణను ప్రభుత్వం తరపున అందిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రధాన పంటైన జీడి మామిడి తోటలు కాలక్రమేణా దిగుబడి తగ్గిపోతున్నాయని, రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో 'కటింగ్' మరియు 'రీజువనేషన్' (పునరుజ్జీవనం) చేయడం ద్వారా తిరిగి అధిక ఆదాయాన్ని పొందవచ్చని కలెక్టర్ సూచించారు. ఒకటి రెండు ఏళ్లు దిగుబడి తగ్గినప్పటికీ, ఆ తర్వాత చెట్లు కొత్త శక్తితో మరిన్ని కాయలు కాస్తాయని ఆయన వివరించారు. ప్రతి గ్రామంలో రైతులకు సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా అగ్రికల్చర్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. ఈ గ్రామంలో సాయికిరణ్ అనే అసిస్టెంట్ అందుబాటులో ఉన్నారని, రైతులు తమ పొలాల్లో ఎలాంటి పంటలు వేయాలి, అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం ఎలా పొందాలి అనే విషయాలపై వారిని సంప్రదించి లబ్ధి పొందాలని కోరారు. అంతకుముందు గ్రామస్తుల సాంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, వాయిద్యాలను స్వయంగా వాయించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, ఐటీడిఏ ఈఈ ఏ.మణిరాజ్, గ్రామ సర్పంచ్, ఇతర జిల్లాస్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అమరావతి శాశ్వత రాజధాని తీర్మానం చారిత్రాత్మకం

**- రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర**



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 28 (మనసులో మాట) :** అమరావతి శాశ్వత రాజధాని గా చట్ట బద్ధత కల్పించాలన్న చారిత్రాత్మక తీర్మానం పై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయని, అటువంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు తో రాష్ట్ర భవిష్యత్తు కోసం అమరావతి రైతులు ఏకంగా 34 వేల ఎకరాలను త్యాగం చేశారన్నారు. అయితే గత పాలకులు రాజధాని ని 'మూడు ముక్కలాట' లా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. రైతుల అసమాన త్యాగంతో నిర్మితమవుతున్న అమరావతి శాశ్వత రాజధాని గా ప్రవేశపెట్టిన తీర్మానం చారిత్రాత్మకమైందన్నారు. కాగా గత వైసీపీ రాజకీయ స్వార్థం కోసం మూడు రాజధానులు అంటూ ప్రజల మనోభావాలతో మూడు ముక్కలాట ఆడుకుందని ఎద్దేవా చేశారు. ఏదేమైనా ఎన్డీఏ ప్రభుత్వంలో శాశ్వత రాజధానిగా అమరావతి పై చట్టబద్ధత కల్పించాలని శాసనసభ లో తీర్మానం చేయడం పైన కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బంగారు కుటుంబాలకు ఏడాది పూర్తి

## సంబరాలు ఘనంగా నిర్వహించాలి.. ముఖ్యమంత్రితో వర్చువల్ విధానంలో ముఖాముఖి : జిల్లా కలెక్టర్ డా॥ఎన్. ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 28 :** బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం ప్రారంభించిన సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈనెల 30న స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ డా॥ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. శనివారం జిల్లాలోని ఎంపీడీఓ తో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి ఎంపీడీఓలు ఏర్పాట్లు చేయాలన్నారు. మండల, నియో



జకవర్గ స్థాయిలో స్థానిక శాసన సభ్యులు పాల్గొనేలా వారిని ఆహ్వానించాలని అన్నారు. కార్యక్రమం నిర్వహించే ప్రదేశంలో తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు తాగునీరు, కుర్చీలు, పార్కింగ్, భద్రత తదితర ఏర్పాట్లు ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామ సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ స్థాయి అధికారులతో సమ న్వయం చేసుకుని కార్య క్రమం విజయ వంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా కు సంబందించి బంగారు కుటుంబాలతో ముఖ్య మంత్రి వర్చువల్ ద్వారా ముఖాముఖి చర్చించే అవకాశం ఉన్నందున ప్రతీ మండలంలోని ఎంపీ డీఓలు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, ఎంపీడీఓలు, సాలూరు పుర పాలక సంఘ కమీషనర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అనకాపల్లి రోటరీ క్లబ్ నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ

**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 28 (మనసులో మాట) :** అనకాపల్లి న్యూకాలనీలో రోటరీ కళ్యాణ మండప ప్రాంగణంలో రోటరీ క్లబ్ అధ్వర్యంలో శనివారం నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ద శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యులు సేకరించిన పాత బట్టలను 300 మంది నిరుపేదలకు పంపిణీ చేసి, నారాయణ సేవ చేశామన్నారు. ప్రతి నెల సేవా కార్యక్రమాలలో భాగంగా ఈనెలవస్త్రాలు, నారాయణ సేవ కార్యక్రమం చేపట్టమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం



రోటరీ క్లబ్ కోశాధికారి బి. సర్వారావు, క్లబ్ సభ్యులు బుద్ధ సత్యనారాయణ, సాన త్రినాథ్, కాండ్రేగుల జగన్నాథం, విన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు లావణ్య, సెక్రెటరీ ఉమా మహేష్, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ వాహన తనిఖీలు : జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 28 :** విజయనగరం జిల్లాలో గంజాయి, మద్యం, నాటుసారా, పశువుల అక్రమ రవాణ, రహదారి ప్రమాదాలు నియంత్రించుటలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ మరియు ఆకస్మిక వాహన తనిఖీలను నిరంతర ప్రక్రియగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో చేపడుతున్నామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ శనివారం తెలిపారు. నేరాలను నియంత్రించుటకు, గంజాయి, మద్యం, నాటుసారా, పశువుల అక్రమ రవాణను అరికట్టుటకు, రహదారి ప్రమాదాలు నియంత్రించుటలో ప్రతీ రోజూ జిల్లా వ్యాప్తంగా 10 ప్రాంతాల్లో వాహన తనిఖీలను నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ అన్నారు. తనిఖీల్లో ఎసఐ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆకస్మికంగా వివిధ ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టామన్నారు. వీటితోపాటు ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో విజిబుల్ పోలీసింగు నిర్వహిస్తూ, వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఈ తనిఖీల్లో వాహనదారులకు, ప్రజలకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ, ప్రజలకి భరోసా కల్పిస్తున్నామన్నారు. రహదారి భద్రతతో పాటు ప్రజలకు వివిధ చట్టాలు, సైబరు మోసాలు, మహిళల భద్రతతకు చేపట్టాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, నేరాలను అదుపు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. వాహన తనిఖీల్లో మోటారు వాహన చట్టం నిబంధనలు అతిక్రమించిన వారికి ఈ- చలానాలను విధిస్తున్నామని తెలియజేశారు.

# మత్తు రహిత, పర్యావరణ హిత ఆదర్శ గ్రామంగా తడిగిరి

## జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ

**హుకుంపేట , మార్చి 28 (మనసులో మాట) :** జిల్లాలో హుకుంపేట మండలంలో తడిగిరి గ్రామంలో జరిగిన గ్రామసభలో, సమాజంలో మార్పు క్షేత్రస్థాయి నుండే ప్రారంభం కావాలని, తడిగిరి గ్రామాన్ని మత్తు పదార్థాల రహిత మరియు పర్యావరణ హిత ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ పేర్కొన్నారు. శనివారం ఉదయం తడిగిరిలో స్వర్ణ గ్రామ , స్వర్ణ అవార్డు జిల్లా నోడల్ అధికారి, డిఎల్‌పిఓ పిఎస్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆమె పాల్గొని పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్



మాట్లాడుతూ ఈ నాటి బాల బావి పౌరులు రేపటి మార్గదర్శకులుగా ఎదగాలని చెపుతూ మత్తు పానీయాలకు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని ముందుగా గ్రామస్తులం దరితో అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహెబ్ తో కలసి ప్రతిజ్ఞ చేయించిన ఇంచార్జి జాయింట్ కలెక్టర్. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామాన్ని "మత్తు రహిత గ్రామం"గా ప్రకటించేలా గ్రామ సభలో తీర్మానం చేశారు.

అదేవిదంగా ప్లాస్టిక్ నిషేధం పై పర్యావరణ పరిరక్షణలో భాగంగా "సింగిల్ యూస్ ప్లాస్టిక్"ను గ్రామంలో పూర్తిగా నిషేధించాలని చూచించారు. సౌర విద్యుత్ వినియోగంపై విద్యుత్ ఆదా కోసం ప్రతి ప్రభుత్వ కార్యాలయంపై మరియు గ్రామంలోని ఆర్.సి.సి స్లాబ్ ఇళ్లపై సోలార్ పలకలను అమర్చుకోవాలని, దీని ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించాలని సూచించారు.ఉక్కుంపేట గిరిజన బాలికల ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను సందర్శించిన అక్కడ ఉత్పన్నమయ్యే వ్యర్థాలను, చెత్త నిర్వహణ తీరును పరిశీలించారు. పాఠశాలలు, కార్యాలయాలు మరియు గ్రామాలు "జీరో వేస్ట్" లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వినియోగంలో భాగంగా స్కూలలో తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా మార్చుకోని, వాటిని మొక్కలకు వినియోగించుకోవాలన్నారు. పొడి చెత్తను 'స్వచ్ఛ రథం' ద్వారా వస్తువు మార్పిడి పద్ధతిలో విక్రయించుకోవాని తెపారు. ప్రమాదకర చెత్తని వీటిని శాస్త్రీ యంగా వేరు చేసి పారవేయాలని పిలుపునిచ్చారు.తనిగిరి ఆదర్శ గ్రామం లో స్వచ్ఛత కార్యక్రమం లో చురుగ్గా పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లను జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్ చేతులమీదుగా దుశ్శాలువాలతో జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఏ గ్రామమైనా అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆమె ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ కె సాహెత్, డి ఎల్ పి ఓ పి ఎస్ కుమార్,స్థానిక గ్రామ సర్పంచ్ రంజిత్, ఎంపిటిసి భీమలింగేశ్వరరావు, ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్స్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విశ్రాంతి బల్లల ఏర్పాటు



**గూడెం / సీలేరు , మార్చి 28 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి మరియు చర్చి ఆవరణల్లో కీర్తిశేషులు మాదిరి జోగినాదం, నూకలమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు మాదిరి చంటిబాబు ఆధ్వర్యంలో విశ్రాంతి బల్లలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మిత్రులు, శ్రేయోభిలాషులు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్ ఇమ్మానియేల్, గ్రామ పెద్దలు పనసల చిట్టిబాబు, గెమ్మెల సుబ్బారావు, మర్రి సుబ్బారావు, గ్రామ యువత అచ్చిబాబు, వసుపరి బాబా కిరణ్ (లాయర్), ఈశ్వరరావు, కృష్ణ, రవి, దినకరన్ తదితరులు పాల్గొన్నారు.విశ్రాంతి బల్లల ఏర్పాటు ద్వారా గ్రామ ప్రజలకు, భక్తులకు సౌకర్యం కలుగుతుందని, ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు మాదిరి చంటిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# నాతవరంలో జనవాణి కార్యక్రమం..7 వినతులు స్వీకరణ

**నాతవరం , మార్చి 28 (మనసులో మాట) :** నాతవరం మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జనవాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 7 వినతులు అందినట్లు వీరసూర్యచంద్ర తెలిపారు. భూ వివాదాలు, పింఛన్లు, విద్యుత్ సరఫరా తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. అలాగే మండలంలోని ఇతర గ్రామాల నుంచి పింఛన్ల మంజూరు, విద్యుత్ సరఫరా లోపాలు వంటి సమస్యలపై కూడా వినతులు అందినట్లు తెలిపారు. సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని అన్నారు.



జనవాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు న్యాయం చేయడం తమ లక్ష్యమని, జనసేన పార్టీ అధ్యక్షుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సూర్యచంద్ర పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు నూరి శేఖర్, మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల చైతన్యంతోనే నాణ్యమైన జీవనం : కలెక్టర్

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 28 :** వినియోగదారుల్లో చైతన్యం పెంపొందితేనే నాణ్యమైన జీవితం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. శనివారం గిరిమిత్ర భవనంలో మహిళా సాధికారత లక్ష్యంగా నిర్వహించిన 'షైన్' అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో కేవలం ధర లేదా అందుబాటును మాత్రమే ఆధారంగా తీసుకోకుండా, వాటి నాణ్యత, బ్రాండ్, ప్రమాణాలపై పరిశీలన అవసరమని కలెక్టర్ సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో వినియోగదారుల హక్కుల గురించి మహిళల్లో చైతన్యం పెంచుతాయన్నారు. సదస్సులో ప్రతినిధులు, మహిళల మధ్య నిత్యం వాడే సబ్బుల నాణ్యతపై ముఖాముఖి చర్చ నిర్వహించారు. చాలా మంది మహిళలు బ్రాండ్ ఆధారంగా వస్తువులను






ఎంచుకుంటున్నారని, కొందరు 'మైసూర్ శాండల్' వంటి స్వదేశీ ఉత్పత్తులను ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపింది. వస్తువుల రంగు, రూపం, ప్రకటనలు చూసి కొనుగోలు చేయ కుండా, వాటిలో పేర్కొన్న ప్రమాణాలు, నాణ్యత వివరాలు పరిశీలించడం వల్లే వినియోగదారులకు నిజమైన లాభం కలుగుతుందని నిపుణులు వివరించారు.. వినియోగదారుల హక్కులు, వస్తువుల నాణ్యత గుర్తింపు వంటి అంశాల్లో మహిళలు, ప్రజాసంఘాలు చైతన్యవంతులు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, పల్లంపాటి లావణ్య దీప్తి బి ఐ ఎస్ రిసోర్స్ పర్సన్ అధ్యక్షతన మెప్మా పీడీ నాగభూషణరావు గారు మరియు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షురాలు పి నాగమణి, టీ .జోగారావు లీగల్ సర్వీస్ సభ్యులు ,పి సూర్య రావు మరియు అధిక సంఖ్యలో మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పద్ధతులపై పట్టణ ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

## అనకాపల్లి జీవీఎంసీ జోన్ కమిషనర్ కె చక్రవర్తి

**అనకాపల్లి రూరల్ , మార్చి 28 (మనసులో మాట) :** అనకాపల్లి జోన్ పరిధిలో ఉన్న ప్రజలు తప్ప నిసరిగా పారిశుధ్య పద్ధతు లపై అవగాహన కలిగి ఉండాలని అనకాపల్లి జీవీఎం సీ జోన్ కమిషనర్ కె చక్ర వర్తి పిలుపు నిచ్చారు. శనివారం పట్టణంలో సుడిగాలి పర్యటన చేసి స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర కార్య క్రమం నిర్వహించారు. అనకా పల్లి అర్బన్ పరిధిలో మహా విశాఖ నగర పాలక సంస్థ, అనకాపల్లి జోన్ లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర (శూ న్య వ్యర్థ సంస్థలు) కార్య క్రమం ఉద్దేశించి కమిషనర్ మాట్లా డారు. 83వ వార్డులో స్థానిక వేల్పుల వీధి సర్వకా మదాంబ పార్క్ కూడలి లో అవగాహన



కార్యక్రమము ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కొత్త గైడ్లెన్స్ ప్రకారము చెత్తను నాలుగు రకములు తడి, పొడి, హానికర మరియు ఈ – వ్యర్థములుగా విభజించి అందజేయాలన్నారు. జోనల్ పరిధిలో వున్న వర్తకులు, వ్యాపారస్తులు, ట్రేడర్లు అందరు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల ప్లాస్టిక్ కాలుష్య పెరగడంతో వాటిని నిషేధించమన్నారు. పర్యావరణానికి హాని కలిగించే వస్తువులను వాడవద్దని ఆయన పిలుపునిచ్చారు. సింగల్ యుజ్ ప్లాస్టిక్ సంచులు, గ్లాస్ లు, స్పూన్లు, ప్లేట్స్ బదులుగా గుడ్డ సంచులు, నార సంచులు, పేపర్ ప్లేట్ లు , పేపర్ గ్లాసులు, ఇతర చెట్ల తో చేసిన వాటిని వాడాలని చక్రవర్తి కోరారు. జోన్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి లక్ష్మి తులసి మాట్లాడుతూ రానున్న కాలంలో స్వచ్ఛ్ సర్వేక్షన్ -2026 జి వి యం సి ని దేశములో మొదటి స్థానానికి తీసుకు రావాలంటే ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఆమె వివరించారు. అనంతరం " స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర (సా సా) " ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమములో శానిటరీ సూపర్వైజర్ రత్తాపు రవి కుమార్, ఎస్ ఐ మాడుగుల అప్పారావు, దాడి భాస్కరరావు, సెక్రెటరీలు సనివాడ అప్పారావు, దుర్గారావు, లోవ, మోహిని, శిరీష,పబ్లిక్ హెల్త్ సిబ్బంది, జి వి యం సి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# కిసాన్ కాంగ్రెస్ పార్టీఎగ్జిక్యూటివ్ సమావేశానికి పి గంగాధర్ హాజరు

**అరకులోయ , మార్చి 28 (మనసులో మాట) :** విజయవాడ ఆంధ్ర పవన్ లో ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ సమావేశానికి అల్లూరి సీతారామరాజు జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ సమస్యతో పాటు కాఫీ రైతులే ఎదుర్కొంటున్న మిరియాలు పసుపు చింతపండు పలు రకాల అటవీ ఉత్పత్తులను మద్దతు ధర ప్రకటించాలని ఈ సమావేశంలో ఆ జెండాగా పెట్టడం జరిగిందని గంగాధర్ అరకులోయ మనసులో మాట విలేఖరికి ఫోన్ ద్వారా తెలియజేశారు.



## ఆయన పిలుపు ఒక ప్రభంజనం..తెలుగు సినీ కళామతల్లి ముద్దుబిడ్డ.. రాజకీయానికి భాష్యం చెప్పిన మహానుభావుడు..ఆయనే

# నందమూరి తారక రామారావు

*( తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం )*

**మల్కాపురం , మార్చి 28 (మనసులో మాట) :** తెలుగు సినీ కళామతల్లి ముద్దుబిడ్డలలో మొదటి వరుసలో ఉన్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే కేవలం ( ఎన్టీఆర్) విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అనే చెప్పవచ్చు, ఆయన సినీ ప్రస్థానం సినీ విలాకాశంలో మిల మీల మెరిసిపోయి ఒక ధ్రువతార. సినీ పరిశ్రమలో ఒక పెద్ద తరహా మనిషిగా ఆయన నటన చాతుర్యం, ధైర్యం, నడ వడిక, నేటి సినీ తరానికి ఒక ఆదర్శంగా నిలిచాయి అని చెప్పవచ్చు

**రాజకీయ రంగ ప్రవేశం..**

నందమూరి తారక రామారావు పిలుపుమేరకు తెలుగు ప్రజల ఒక ఉప్పెనల ప్రభంజనం సృష్టించి రాజకీయంలో సినీ నటుడు నందమూరి తారక రామారావు. 1982 వ సంవత్సరం మార్చి 29వ తారీఖున తెలుగుదేశం పార్టీ గా అవతరించిన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పవచ్చు, అప్పటికే దేశంలో జాతీయ పార్టీ కాంగ్రెస్ దేశమంతటా తన హవా కొనసాగిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న కొన్ని ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వ్యతిరేకిస్తూ నందమూరి తారకరామారావు ఒక కఠోరమైన నిర్ణయం తీసుకొని తెలుగువాడి ఆత్మవిశ్వాసాన్ని తాకట్టు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి సరియైన గుణపాఠం చెప్పాలని ఒక మంచి ఉద్దేశంతో రాజకీయానికి నాంది పల కడం జరిగింది. దీనిలో భాగంగానే ప్రజల వద్దకే పాలన అనే విధంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు నుంచి ఇటు ఇచ్చాపురం వరకు తన ప్రచారాన్ని సాగిస్తూ ప్రజల మధ్యకు వెళ్లి తెలుగువాడి ఆత్మవిశ్వాసాన్ని గుర్తుచేస్తూ ఏ జిల్లాలో అడుగుపెడితే చాలు ఆయా జిల్లాలలో నందమూరి తారక రామారావుకు జేజేలు కొట్టి ప్రజలు మంగళ హారతులు పట్టడం జరిగింది. ఆయన పిలుపు ఒక మహా ప్రభంజనంలా సముద్ర కెరటాలు ఉవ్వెత్తున లెగిసే విధంగా ఆయన ప్రసంగాలు తెలుగు రాష్ట్ర ప్రజల ఆశలు చిగురెత్తే విధంగా ఆయన ప్రజలతో




మమేకమై ప్రాంతీయ పార్టీ అయినటువంటి తెలుగుదేశం పార్టీకి ప్రజలు నీరాజనాలు పట్టారు. "సైకిల్ గుర్తు" కు ఓటు వేయాలని ఆయన ఇచ్చిన పిలుపు కోట్లాది ఆంధ్రుల గుండెల్లో నేటికీ ఈ సైకిల్ గుర్తు చిరస్థాయిగా నిలిచి పోయింది. కేవలం 9 నెలల వ్యవధిలోనే 1983 వ సంవత్సరంలో వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించి 294 స్థానాల్లో పోటీ చేసి 202 స్థానాలలో గెలుపు విజయ దంకా మోగించి ప్రభంజనం సృష్టించి ఎన్టీఆర్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. అప్పటికే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకతతో ఉన్న ప్రజలు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీకి కేవలం 60 స్థానాలకే పరిమితం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న హేమా హేమీలే ఓటమి చవి చూడక తప్పలేదు. ఇలా తెలుగుదేశం పార్టీ వరుస విజయాలతో ప్రభంజనం సృష్టించిన సమయంలో కాంగ్రెస్ పార్టీ దొంగ దారిని ఎంచుకొని, తెలుగుదేశం పార్టీని బర్తరఫ్ చేస్తూ అప్పటి కాంగ్రెస్ నాయకుడు నాదెండ్ల భాస్కరరావు సహాయంతో తెలుగుదేశం పార్టీని దెబ్బతీయడం జరిగింది. అయినా కూడా నందమూరి తారక రామారావు ఎక్కడ పార్టీ బలాన్ని నిర్వీర్యం కాకుండా కాపాడుకుంటూ వచ్చారు.

1994 సంవత్సరంలో మరల సార్వత్రిక ఎన్నికల్లో అతి భారీగా 216 స్థానాలలో విజయ దంకా మోగించి మరల రెండవసారి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒక పెద్ద అన్నగా నిలిచి, సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కూడు, గుడ్డ, ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో కేవలం రెండు రూపాయికే కిలో బియ్యం ప్రతి పేదవాడికి ఇల్లు, ఉండాలని ఉద్దేశంతో ఇల్లు కట్టించి ఇవ్వడంతో పాటు పలు సంక్షేమ పథకాలతో పాటు, వృద్ధులకు, వికలాంగులకు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 45 రూపాయలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**వెనుక బడి తరగతులకు పెద్ద పీట...**

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కింది. అంతేకాకుండా తన మంత్రి వర్గంలో కూడా ఎంతో నిస్వార్థంతో పనిచేసిన బీసీల కు పెద్దపీట వేస్తూ, రాష్ట్రం నలుమూలల నుంచి అన్ని వర్గాలకు చెందిన వారు అయినటు వంటి ప్రతిభ భారతి, పల్లా సింహాచలం, పెతకం శెట్టి అప్పలనరసింహం, యనమల రామకృష్ణుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, అశోక్ గజపతి రాజు, బాలయోగి, నాగం జనార్దన్ రెడ్డి, మాధవ రెడ్డి, ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది తెలుగు దేశం పార్టీకి కట్టుబడి ఉన్న నాయకులను రాజకీయ తెరపైకి తీసుకువచ్చినది ఎన్టీఆర్ అనే చెప్పాలి. దీంతోపాటు లోక్ సభా స్పీకర్ గా బాలయోగిని, శాసనసభ స్పీకర్ గా ప్రతిభ భారతిని పరిచయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. ఇలా తెలుగు రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగానిలిచిపోయిన ఘనత నందమూరి తారక రామారావు కు దక్కింది. ఇలా రాజకీయంలో ఆయన చరిత్ర సృష్టించి చివరకు 1996 జనవరి 18 తారీఖున ఎన్టీఆర్ గుండెపోటుతో మరణించడం జరిగింది.

**తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడు సారథ్యం..**

నాటి నుంచి నేటి వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీకి సారథ్యం వహిస్తూ నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా పార్టీని మరింత ముందుకు వెళ్లే విధంగా నేడు ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి, ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను నేటికీ కొనసాగిస్తూ ముందుకు సాగుతూ ఉండడంతో తెలుగుదేశం పార్టీకి ప్రజల ఆదరాభిమానాలు నేటికీ కొనసాగుతూనే ఉన్న?

# బాలారం సర్పంచ్‌కు అరుదైన గౌరవం

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో ముఖ్యమంత్రితో కలిసి వేదికలో పాల్గొనే అవకాశం



**కొయ్యూరు , మార్చి 28 (మనసులో మాట) :** అల్లూరి సీతా రామ రాజు జిల్లా కొయ్యూరు మండలం లోని బాలారం పంచాయితీ సర్పంచ్ అప్పన అప్పల నర్స కు అరుదైన గౌరవం దక్కింది. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఆమెకు లభించింది.ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే పార్టీ ఆవిర్భావ వేడుకలను ఈసారి కూడా విశేషంగా నిర్వహించేందుకు టీడీపీ ఏర్పాట్లు చేస్తోంది. "పార్టీ కార్యకర్తే అధినేత" అనే నినాదంతో ముందుకు సాగుతున్న పార్టీ, ఈ ఏడాది వేడుకలను కార్యకర్తలతో కలిసి నిర్వహించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి విశేష సేవలు అందించిన 19 మంది కార్యకర్తలను ఎంపిక చేసి, వారిని అధినేతతో పాటు వేదికపై కూర్చోబెట్టి, రోజంతా కార్యక్రమంలో భాగస్వామ్యం కల్పించాలని నిర్ణయించింది.

ఈ ఎంపికలో భాగంగా, పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలో కొనసాగుతూ మూడుసార్లు సర్పంచ్‌గా ఎన్నికైన బాలారం సర్పంచ్ అప్పన అప్పలనర్సను పార్టీ గుర్తించింది. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి అధికారిక సమాచారం అందినట్లు తెలిసింది.అప్పలనర్స కుటుంబానికి పార్టీతో ఉన్న అనుబంధం విశేషం. ఆమె కుమారుడు అప్పన శ్రీరాములు కూడా టీడీపీ నియోజకవర్గ నాయకుడిగా గుర్తింపు పొందారు. బాలారం సర్పంచ్ గా సేవలందిస్తూ కరోనా సమయంలో ఆయన మరణించారు.మండల స్థాయి నాయకురాలైన అప్పలనర్సకు ఈ గౌరవం దక్కడంపై కొయ్యూరు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మాతా,శిశు ఆరోగ్య శ్రేయస్సే ధ్యేయంగా కృషి చేయాలి : డిఎంహెచ్ఓ డా.భాస్కరరావు

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 28 :** గర్భిణీ,బాలింత,శిశు వు లకు మెరుగైన వైద్య సేవలందించి మాతా,శిశు మరణాలు లేకుండా కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. జిల్లా ఆరోగ్య కార్యాలయంలో ఆశా నోడల్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులతో కలిసి డిఎంహెచ్ఓ పాల్గొని కీలక సూచనలు చేశారు. గర్భిణీ స్త్రీలను నమోదు చేసినప్పుడు, అభ ఐడి క్రియేట్ చేసి శతశాతం అయ్యేవిధంగా చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని, ఎక్కడైనా గుర్తిస్తే నిబంధనల ప్రకారము పోలీస్ మరియు ఐ.సి.డి.ఎస్ శాఖలకు వెంటనే తెలియజేయాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు మరియు చిన్నపిల్లల నమోదు తక్కువగా జరిగిన పీహెచ్సిల ను సమీక్ష చేసి,అందుకు గల కారణాలపై వివరణ అడగడం జరిగింది. టీకాలు కార్యక్రమంలో తక్కువ ప్రగతి చూపిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిని ఆరా తీశారు.మాతా శిశు సంరక్షణ కార్డును పూర్తిస్థాయిలో నమోదు



చేయాలి. కలెక్టర్ గారు ఆదేశాల మేరకు పి.హెచ్.సి ముస్తాబు కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ,అన్ని రకాల వసతులు కల్పించి, త్రాగునీరు, టాయిలెట్ల నిర్వహణ ఉండాలని,ఆస్పత్రి ఆవరణలో పచ్చదనం కల్పించాలన్నారు.

అర్హులైన బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ 100% చేయించాలని ఆదేశించారు.ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా వడదెబ్బలు రాకుండా ముందు జాగ్రత్తగా అవగాహన సదస్సు లు నిర్వహించి, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేసి అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ వై. విజయమోహన్, ఆర్.బి.ఎస్.కె జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు , ప్రోగ్రామ్ అధికారి డాక్టర్. సూర్య కౌశిక్, డిపిఓ లీలారాణి, ఇంఛార్జి డి.పి.హెచ్.ఎన్ఓ. విజయలక్ష్మి, డిసిఎం విజయలత, డెమో ప్రసాద్, గిరిబాబు లు పాల్గొన్నారు.

# ఘనంగా పుట్టపర్తి నారాయణచార్యులు జయంతి వేడుకలు

**శ్రీకాకుళం , మార్చి 28 (మనసులో మాట) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ప్రముఖ పండితుడు, సాహిత్యవేత్త పుట్టపర్తి నారాయణచార్యులు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపిఎస్ పాల్గొని, నారాయణచార్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పుట్టపర్తి నారాయణచార్యులు తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు, వారి విశిష్ట పాండిత్యం, సమాజానికి అందించిన మార్గదర్శకత్వం ఎంతో గొప్పదని తెలిపారు. వారి ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు .తెలుగు సాహిత్యానికి, ప్రాచీన అధ్యయనాలకు ఆయన చేసిన అపారమైన సేవలకు గౌరవ సూచకంగా ప్రతి



సంవత్సరం మార్చి 28న ఆయన జయంతిని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి. రమణ, డీఎస్పీ శేషాద్రి, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని పుట్టపర్తి నారాయణ చార్యులుకి నివాళులు అర్పించారు.



## రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అడుగుజాడల్లోనే
# ఉత్తరాంధ్ర నుంచి బిజెపిలోకి భారీ చేరికలు

**- సంఘ సేవకులు, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు**
**- ఎం.వి.ఆర్ రాకతో కిక్కిరిసిన అనకాపల్లి పార్టీ కార్యాలయం**



**అనకావల్లి రూరల్ , మార్చి 28 (మనసులో మాట) :** ప్రపంచ నాయకుడు, దేశ ప్రధాని నరేంద్ర మోడీజీ స్ఫూర్తితో, పివిఎన్ మాధవ్ అడుగుజాడల్లో నడుస్తానని ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకుడు ముత్యాల వెంకటేశ్వ రరావు పేర్కొన్నారు. శనివారం ఆయన తన ముఖ్య అనుచరులతో కలిసి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా భారతమాత, దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వరరావు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు బిజెపిలో చేరడంతో జిల్లాలో మంచి ఊపు వచ్చిందన్నారు. ఆయనకు మండలాల్లోనూ గ్రామీణ ప్రాంతాల్లో మంచి పట్టు, అనుచరగనం ఉందని పార్టీ అభివృద్ధికిదోహదపడతాయన్నారు. ఆయన రాకతో అనేకమంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. గతంలో ఆడారి ఆనంద్ చేరినప్పుడు భారీగా చేరికలు జరిగాయని ఆయన గుర్తు చేశారు.బిజెపి పార్టీ రాజకీయ పార్టీ కాకుండా క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ దేశం కోసం, సంస్కృతి సంప్రదాయాల కోసం కృషి చేసే పార్టీ అని, ఇటువంటి మంచి పార్టీలోకి మంచి ఆదర్శం భావాలు గల వ్యక్తి చేరడం ఆనందం గా ఉందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ముత్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి పార్టీ అంటే ఇష్టమని, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ను ఆదర్శంగా తీసుకొని పార్టీలో చేరానన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, స్థానిక ఎంపీ సీఎం రమేష్, జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావుతో కలిసి ముందుకువెళతానన్నారు. ఉత్తరాంధ్ర నుంచి పార్టీలోకి భారీగా చేరుకుని ఉంటాయని బిజెపి అంతే ఏమిటోచూపిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తానని, పదవులు ముఖ్యం కాదని సిద్ధాంతం మాత్రమే ముఖ్యమని ఆయన తెలిపారు. కేంద్రంలో మోడీజీ నాయకత్వన బలమైన ప్రభుత్వం ఉందని, దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళ్తున్నారని, మనమంతా వారికి అండగా నిలవాలని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. అభిమానుల హర్షద్వానాలు, కేరింతలు మధ్య ద్వారపరెడ్డి పరమేశ్వరరావుకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో వాయుబోయిన నర్సింగ్ యాదవ్, సంతోషిమాత దేవస్థానం చైర్మన్ మారిశెట్టి భాస్కరరావు, కర్రి రామకృష్ణ,జి భానుమతి, గేదెల స్వరూప్, గైపూరి రాజు, గుడాల సత్యనారాయణ ముదిరాజ్, బోయిన రమణాజీ, బిజెపి నాయకులు, ఎంవిఆర్ యువసేన సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయితీ కేంద్రంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించండి

**- అరకులోయ తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు ఎల్ మహాదేవ్**



**అరకులోయ , మార్చి 28 (మనసులో మాట) :** నేడు జరిగేతెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అరకులోయ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్మహ దేవ్అన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అరకు లోయ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఏపీఎస్ఆర్టిసి విజయనగరం జోనల్ చైర్మన్ సియ్యారి. దొన్ను దొర సూచనలతో అరకులోయ మండలం 14 గ్రామ పంచాయితీ లలో గల అరకు లోయ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, పంచాయితీ అధ్యక్షు లు, కార్యదర్శులు,ఉపాధ్యక్షులు ,పంచాయితీ నాయ కులు ప్రస్తుత మరియు మాజీ తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పంచాయితీ నాయకులు వార్డు మెంబర్లు క్లస్టర్లు క్లస్టర్ ఇన్చార్జీలు యూనిట్ ఇన్చార్జీలు, బూత్ ,యూనిట్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయా పంచాయితీల్లో ఆదివారం ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి జెండా ఆయా పంచాయితీ లలో తెలుగుదేశం పార్టీ జెండా తప్పక ఎగర వేయాలని మహదేవ్ కోరారు.

# గాంధీనగర్‌లో మెగా మెడికల్ క్యాంప్, బ్లడ్ క్యాంప్

**- గాంధీనగర్ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం**
**- శిబిరములో 80 మంది రక్తదానం**
**- 300 మందికి పైగా వైద్య పరీక్షలు**



**అనకాపల్లి టౌన్ , మార్చి 28 (మనసులో మాట) :** అనకాపల్లి గాంధీనగర్ అంజయ్య కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి చక్రవర్తి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు బ్లడ్ క్యాంప్ సంయుక్త కళాశాల సహకారం తో ఆ ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ అపోలో హాస్పిటల్స్ సౌజన్యంతో ఈ ఉచిత మెడికల్ క్యాంపు , ఫస్ట్ బ్లడ్ బ్యాంక్ వారి నిర్వహణలో బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేసామన్నారు. ఈ క్యాంపులో కార్డియో, గ్యాస్ట్రో, ఆర్తో, జనరల్, గైనిక్,క్యాన్సర్, ఫిజియోథెరపీ, వారితో పాటు ఆయుర్వేదిక్, హోమియోపతి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ శిబిరంలో బిపి, షుగర్, ఈసీజీ, మెమో గ్రామ్ , పాప్స్మి యర్, వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించామన్నారు. ఎమ్మారై, సిటీ స్కాన్, యబ్డామిన్ స్కాన్ తగు వైద్య పరీక్షలు 50% రాయితీతో ఈ శిబిరంలో పాల్గొన్నవారికి డాక్టర్ ప్రిస్కిషన్ పై డాక్టర్ ఎలైట్,సూర్య తేజ, డయాగ్నన్ సెంటర్స్ లో చేయబడుతుందన్నారు. రక్తదాన శిబిరంలో సుమారు 80 మంది రక్తదానం చేశారని తెలిపారు. వైద్య శిబిరంలో విరివిగా స్థానిక ప్రజలు పాల్గొని వైద్య సేవలు అందుకున్నారు అన్న ఈ వైద్య శిబిరానికి ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సహకారం మరువలెనిధన్నారు. అపోలో డాక్టర్స్ ఎస్ మనోహర్ కార్డియో, గైనకాలజిస్ట్ పావని, ఆర్థోపెడిక్ డాక్టర్ శివసింగ్, ఫిజియోథెరపిస్ట్ విమల, ఆయుర్వేద వైద్యులు అగస్య, హోమియోపతి కే పావన స్వప్నిక, కంటి వైద్యులు ప్రసన్న వైద్య సేవలు అందించారు. వీరితో పాటు రక్త పరీక్షల నిమిత్తం అపోలో స్టాప్ పి ఆర్ రాజేష్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో రెజెటీ శ్రీరామ్, శ్రీనివాస్, టి. ఓబులు రెడ్డి, కడిమిశెట్టి సత్యనారాయణ, వాసు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం భక్త బృందం, అభయాంజనేయ స్వామి స్వామి యూత్, ఎలైట్ డయాగ్నస్టిస్ అధినేత రాఘవేంద్రరావు, సూరి తేజ డయాగ్నిక్ సెంటర్ బి. మాణిక్యరత్నం, గ్రామీణ వైద్యుల జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ కే. వీరభద్రరావు, జోనల్ ప్రెసిడెంట్ అలకరాజు, సెక్రటరీ శివకోటి, సలహాదారులు రమణారావు, జాయింట్ సెక్రెటరీ మహేష్,నీలిమ, తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతంలో ఇటుకల పండగ ఉత్సాహంగా ప్రారంభం

**- రోడ్డు వద్దకు కర్రలతో గెట్టు వేసి తాంన్ చెర్" అడుగుగుతున్న మహిళలు**



**హుకుంపేట , మార్చి 28 (మనసులో మాట) :** ఏజెన్సీ ప్రాంతంలో సంవత్సరానికి ఒకేసారి జరుగు ఇటుకల పండగ మార్చి నెల చివర్లో ప్రారంభమై ఏప్రిల్ వరకు ఉత్సాహభరితంగా కొనసాగుతుంది. ఈ పండగ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. ఇటుకల పండగ సందర్భంగా మహిళలు అందరూ కలిసి రోడ్లపైకి వచ్చి కర్రతో తడులతో గేట్లు ఏర్పాటు చేసి ప్రయాణికులను ఆపుతారు. "తాంన్ చెర్" అంటూ సరదాగా డబ్బులు కోరుతారు. వాహనదారులకు బొట్లు పెట్టి ఆశీర్వదిస్తూ, కొంత విరాళం తీసుకుంటారు. ఇదే సమయంలో రంగు నీళ్లు పోసి పండగను మరింత సందడిగా మార్చుతారు. వాహనాలను ఆపి డబ్బులు తీసుకున్న అనంతరం, వారిని కూడా ఈ ఆనందోత్సవంలో భాగస్వాములను చేస్తూ హర్షాతిరేకంతో ఆహ్వానిస్తారు. ఏడాదికి ఒకేసారి వచ్చే ఈ పండగను గ్రామస్తులు ఎంతో ఆనందంగా, ఐక్యతతో జరుపుకుంటారు. ఈ ఇటుకల పండగ గిరిజనుల ఆచారాలు, ఆనంద జీవన విధానాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

## కూటమి పాలనలో ఆదివాసిలకు రక్షణలేదు : కిల్లో రాజన్



**గూడెం / సీలేరు , మార్చి 28 (మనసులో మాట) :** ఒకపక్కా దాడులు మరోపక్కా అవమానం,జరుగుతుంటే కనీసం ఆదివాసి లపక్షం మట్లాడే నాదు దుకరు వయ్యారు ,ఓట్లేసి గెలిపిశీచిన నాయకులేమో ఇంటిగుమ్మం దాటడశీలేధు అసెంబ్లీ గుమ్మం తొక్కక్కటం లేదు,ఇక అమయక ఆధివాసి బిడ్డల బ్రతుకు,ఆత్మ గౌరవమం కాపాడే దేవరు,ఎమ్మెల్యే అశోక్ కి ఒకటే హెచ్చారికా బేసరత్ గా క్షమాపణచెప్పాలి..ఎస్టీ కమీ షన్ధస్టికి థీసుకోవెలతాం,అట్రాసిటీకేసు నమోధుచేయాలని డిమాండ్చేస్తున్నాం.అదుగడుగుణ ఆదివాసిలాను నమ్మించి వాంచిశీచి ఆత్మగౌరవాన్ని చంపు తున్నారు, వివక్షత చూపడం విద్దూరశీ,అట్రాసిటీ చట్టం ఎవరికి చుట్టంకాదు,యెంతటిపెద్ద నాయకుడైన శిక్ష పడాల్సిందెనాని అన్నారు,మాట్లాడెటప్పుడు ఒళ్ళధగ్గరపెట్టు కోని మాట్లాడాలని,ఆదివాసి జాతిని కించపరిచే వాక్యాలు ఎవరుచేసినఉపేక్షించెధి లేదని హెచ్చారించారు.

## మెల్లిపాక శ్రీ వెంకటేశ్వర స్వామికి వెండి కిరీటం అందజేత



**మునగపాక , మార్చి 28 (మనసులో మాట) :** మండలంలోని మెల్లిపాక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామ, రాధాకృష్ణ సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారికి మునగపాక గ్రామస్తులు పెంటకోట భాస్కరరావు మనుమరాలు పెతకం శెట్టి రమేష్ బాబు ఆయన సతీమణి సంతోష్ జానకి వెండి కిరీటాన్ని దేవాలయ ప్రధాన అర్చకులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాసరావు, పి సాయికుమార్, జి రమణ, జి అప్పలరాజు, సూరిశెట్టి సుధారాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 30న సంత వేలంపాట

**డుంబ్రిగుడ , మార్చి 28 (మనసులో మాట) :** అరుకు మేజర్ పంచాయతీ సంతబయలు అభివృద్ధి ఏటా నిర్వహిస్తున్న సంత వేలంపాట ఈనెల 30న నిర్వహించనున్నామని పంచాయతీ కార్యదర్శి గుణలక్ష్మి తెలిపారు. వేలంపాటలో పాల్గొనే అభ్యర్థులు దరఖాస్తు ఫీజు రూ. 2వేలు చెల్లించి పాల్గొన వచ్చన్నారు. రూ.6.17 లక్షలతో వేలంపాట నిర్వహించనున్నా మన్నారు.

ఉదయం పది గంటలకు సంత వేలంపాట నిర్వహిస్తున్నా మని ఆమె పేర్కొన్నారు వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయంతో సంత అభివృద్ధికి చర్యలు చేపట్టేందుకు ప్రతిఏటా చర్యలు చేపడుతున్నామని ఆమె తెలిపారు

# చరిత్ర గుర్తింపు..చింతపల్లి నియోజకవర్గంగా పూర్వ వైభవం

**బీజేపీ సామాన్య కార్యకర్త బొండ్ల చిరంజీవి**

**చింతపల్లి , మార్చి 28 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంత ముఖద్వారాలు గూడెం కొత్తవీధి. కొయ్యూరు. చింతపల్లి. బ్రిటిష్ వారికి ముచ్చెమటలు పట్టించిన అల్లూరి ఉద్యమానికి కేంద్రంచింతపల్లి. అల్లూరి సీతారామరాజు పితూరు సమయంలో పోరాటాల పురిటి గడ్డగా. ఉద్యమాల కన్నతల్లిగా ముతా గా. గూడెం కొత్త వీధి కొనసాగితే. స్వతంత్రం తర్వాత 1955 నుండి 1961 వరకు తాలూకా గా చింతపల్లి గుర్తింపు పొందింది.ఆంధ్ర రాష్ట్ర ఏర్పడి. 1962 లో నియోజక వర్గం గా పరిపాలనకు నియోజకవర్గ కేంద్రం అయ్యింది.2004 వరకు కొనసాగిన సెగ్మెంట్. విభజనలో భాగంగా 2008 లో పాడేరులో విలీనం చేశారు. చింతపల్లి నియోజక వర్గ చరిత్రను ఒకసారి గుర్తుచేసుకుంటే .1962 నుండి 2004 మధ్యకాలంలో పదిసార్లు ఎన్నికలు జరిగాయి. అప్పటి పరిస్థితుల దృశ్య కాంగ్రెస్ పార్టీ 5 పర్యాయాలు. టీడీపీ మూడుసార్లు. సీపీఐ రెండుసార్లు విజయం సాధించాయి. తదుపరి ఆనాటి నియోజక వర్గాల విభజన ప్రక్రియలో చింతపల్లి నియోజకవర్గానికి మరియు అభివృద్ధికి అలాగే సామాజిక రాజకీయ న్యాయానికి దూరం అయ్యింది. చింతపల్లి నియోజకవర్గానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర దాగివుంది. బ్రిటిష్ వారి హయంలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు రాజు . కొయ్యూరు గూడెం చింతపల్లి మండలాలు ఒక కేంద్రంగానే చేసుకుని తన ఉద్యమాని నిర్మించారు. తొలి సాయుధ పోరాటంలో గూడెం. చింతపల్లి.రాజవొమ్మంగి స్టేషన్లలో ఒకే సారి మూకుమ్మడిగా దాడి చేసి తుపాకులు ఎత్తుకు వెళ్లడంలో అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం అయ్యింది. స్వతంత్రం అనంతరం 1953 లో ఆంధ్ర రాష్ట్రంగా గుర్తింపు కలిగి 1956 లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో చేపట్టిన డిలిమిటేషన్ అనంతరం చింతపల్లి కేంద్రంగా 1962 లో మొదటి సారి శాసనసభ నియోజక వర్గం ఏర్పాటు కబడ్డది. దాదాపు 55 ఏళ్ల తర్వాత 2007 - 2008 నియోజక వర్గాల విభజనలో చింతపల్లి స్థానాన్ని రద్దు చేశారు 2004 ఎన్నికలే చింతపల్లి నియోజక వర్గానికి చివరి ఎన్నికలు 2009 ఎన్నికల నుండి పాడేరు సెగ్మెంట్ గా నియోజక వర్గం కొనసాగుతుంది. అప్పటి నుండి కలిసిఉండేడి గొలుగొండ సరుగుడు ప్రాంతాలు మైదాన ప్రాంతంలో కలిసిపోయాయి. ఆనాటి నుండి ఎటుకాకుం డా. చింతపల్లి. గుండెం. కొయ్యూరు మండలాలు సామాజిక అభివృద్ధికి. రాజకీయ సామాన్యాయనికి నోచుకోకుండా మిగిలిపోయాయి.



ఇప్పటి పాడేరు నియోజకవర్గం ఇ మూడు మండలాలు రాజకీయ శాసనాలకు ఓటుబ్యాంకు గానే పరిగణించడం గెలిచిన mla.mp .zptc లు ఇక్కడి సమస్యలు పట్టించుకోవడం లేదు. ఇప్పటి వరకు ఉమ్మడి పాడేరు లో చింతపల్లి. కొయ్యూరు. గూడెం కొత్తవీధి మండలాల నాయకులకు సరైనా గుర్తింపు దక్కలేదు. కూటమి ఏర్పడిన తర్వాత కనీసం ఒకరిద్దరి నామినేటెడ్ అవకాశాలు వచ్చాయి. ఇన్నాళు ఇక్కడ నాయకత్వ లోపమా! అణచివేత శాపమా. తెలియదు కాని గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ తీసుకువచ్చిన లోక్ సభ. శాసన సభ. డిలిమిటేషన్ బిల్లు ద్వారా చరిత్ర పుటల్లో నిలిచిన చింతపల్లి కి నియోజక వర్గం తో పూర్వ వైభవం రానుంది. అని బీజేపీ నాయకులు బొండ్ల చిరంజీవి ఆశాభావం వ్యక్త పరిచారు. కుల గణాంకాలు ద్వారా కాకుండా. జనగణన ద్వారా నియోజక వర్గం ఏర్పాటు చెయ్యాలని అందరూ కలిసి ప్రభుత్వానికి సిఫార్సులు చెయ్యాలని బీజేపీ నాయకులు కోరారు. డీలిమిటేషన్ ద్వారా పంచాయతీలు దానికి అనుగుణంగా మండలాల విభజన జరిగితే. గూడెం కొత్త వీధి దారకొండ రెండు మండలాలుగా. చింతపల్లి .అన్నవరం .తాజంగి మూడు మండలాలుగా . కొయ్యూరు రెండు మండలాలుగా. అక్కడున్న జనసాంద్రత . సుదూర ప్రాంతము. పరిపాలన ఆనుగుణంగా ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా డీలిమిటేషన్ కమిషన్ ఎక్సర్సైజ్ చేసి విభజన జరిగితే చింతపల్లి నియోజకవర్గం 2029 నాటికి ఏడు మండలాలతో చింతపల్లి నియోజకవర్గంగా పూర్వ వైభవ స్థితితో సంతరించుకొనుంది. నియోజకవర్గ విషయంలో గతంలో జిమాడుగులగా నోటిఫికేషన్ చూపెట్టబడింది. అది సరైన నిర్ణయం కాదని అందరూ అభిప్రాయాలు తెలియజేశారు. పాడేరుకు జిమాడుగులకు 18 నుంచి 20 కిలోమీటర్ల అతి తక్కువ దూరం మాత్రమే ఉంటుంది. అలాంటప్పుడు పాడేరు జిమాడుగుల ఒకే దగ్గర ఉండడంలో కొంతమందికి. మళ్లీ జిమాడుగులనే వార్త నిరాశపరిచింది. కానీ ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ డీలిమిటేషన్ నియోజకవర్గాల బిల్లు ద్వారా చింతపల్లికి నియోజకవర్గం స్థానం .కేంద్ర పార్టీ రాష్ట్ర పార్టీ ద్వారా గుర్తింపు అయ్యిందని బిజెపి నాయకులు చిరంజీవి వెల్లడించారు. డీలిమిటేషన్ కమిటీ కూడా త్వరలో ప్రజాభిప్రాయ సేకరణ చేసే అవకాశం ఉంది కనుక. ఎన్డీఏ మిత్రపక్షాలు. అలాగే వామపక్షాలు చింతపల్లి నియోజకవర్గశీ ఏర్పాటుకు మరింత బలం చేకూర్చే విధంగా వారి వారి హోదాలో అభిప్రాయ వినతులు ప్రభుత్వానికి తెలియజేసి చింతపల్లి నియోజకవర్గం పునర్నిర్మించుకుందామని చిరంజీవి కోరారు. అందరిలాగే ఇక్కడ బిజెపి కృషి కూడా ఉందని మేధావులు పెద్దలు రాజకీయ నాయకులు గుర్తించాలని బిజెపి నాయకులు కోరారు . పనిచేస్తాం కానీ పబ్లిసిటీ చేసుకోలేమన్నట్టు పెద్ద పెద్ద నాయకులం కాకపోయినా మేము మా పార్టీ పెద్దలకు కలిసిన ప్రతిసారి నియోజకవర్గ ఏర్పాటు గురించి చాలాసార్లు తెలియజేశాం అని బిజెపి నాయకులు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో డీలిమిటేషన్కు సంబంధించి కొన్ని గేజిట్లలో జిమాడుగుల పేరు చూపిస్తే త్వరలో జరగబోయే డీలిమిటేషన్ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ విభజనలో చింతపల్లి పేరు గుర్తించబడటానికి బిజెపి స్పందించి గుర్తించిందని. బిజెపి నాయకులు అందరిలాగే బీజేపీ కూడా కృషి చేసిందని బిజెపి నాయకులు బొండ్ల చిరంజీవి తెలియ జేశారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యం

**- 39 మంది విద్యార్థుల ఎంపిక.**
**- ఏప్రిల్ 7లోగా ప్రవేశాలు పొందాలి: జిల్లా అదనపు పథక సంచాలకులు డా. స్వామి నాయుడు**

**పాడేరు రూరల్ , మార్చి 28 (మనసులో మాట) :** జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఉచిత విద్య ( ఆర్ టి ఈ ) కోటా కింద లాటరీ పద్ధతిలో 39 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు జిల్లా సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు డాక్టర్ వి.ఎ. స్వామి నాయుడు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ఎంపికైన విద్యార్థులు తమకు కేటాయించిన పాఠశాలల్లో ఏప్రిల్ 7వ తేదీలోపు తప్పనిసరిగా చేరాలని సూచించారు. సకాలంలో రిపోర్ట్ చేసి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత విద్యా సంవత్సరమైన 2025-26లో ఉచిత విద్య పొందిన 61 మంది విద్యార్థుల ఫీజుల కోసం ప్రభుత్వం రూ. 6,61,000 విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని నేరుగా సంబంధిత ప్రైవేట్ పాఠశాలల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యా హక్కు చట్టం (అర్ టీ ఈ ) ద్వారా నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన, కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు

## స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం లో ఆదికారులు ప్రతిజ్ఞ



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 28 (మనసులో మాట) :** కలెక్టరేట్ ప్రాంగణం లో గల సమాచార శాఖ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత చర్యలు చేపట్టి అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డిస్టిక్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎస్వీ రమణ, డివిజనల్ పీఆర్వో శ్రీనివాస రావు, ఏఐఈ బాలాజీ, పిఆర్ ఓ షణ్ముఖరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## పిసి మరియు పిఎన్‌డిటి చట్టం అమలుపై సమీక్ష




**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చి 28 :** బొబ్బిలి ఆర్డీఓ డివిజనల్ స్థాయి వైద్యాధికారులతో పిసి మరియు పిఎన్‌డిటి చట్టం అమలుపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో చేపట్టవలసిన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కె. రామ్మోహన రావు మాట్లాడుతూ, సమాజంలో ఇంకా కొనసాగుతున్న పురుష సంతాన ప్రాధాన్యత, ఆడపిల్లల పట్ల వివక్షత, మూఢనమ్మకాలు వంటి కారణాల వల్ల గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు ప్రయత్నాలు జరగడం, తద్వారా ఆడ శిశువుల గర్భస్రావాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 0-6 సంవత్సరాల బాలికల లింగ నిష్పత్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం.-1994ను కఠినంగా అమలు చేస్తోందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ప్రచారం చేయడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వైద్యాధికారి చట్టం అమలులో బాధ్యతగా వ్యవహరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే గుర్తించి నివేదించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారి బొబ్బిలి, డా. సంతోషి కుమారి, డా.సంధ్య (చిన్నపిల్లల వైద్య నిపుణులు),పోలీస్ శాఖ నుండి సీఐ బొబ్బిలి, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, డెమో విభాగం నుండి వి. చిన్నతల్లి, హెచఈ చాముండేశ్వరి, మానిటరింగ్ కన్సల్టెంట్ పవన్ ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ దృష్టికి చింతల బెలగాం దళితుల సమస్యలు



**జియ్యమ్మవలన , మార్చి 28 (మనసులో మాట) :** ఎస్.సి కమిషన్ సభ్యులు రావాడ సీతారాం ఆదేశాలు మేరకు శనివారం పాలకొండ సబ్ కలక్టర్ వారికి తమ గ్రామం సందర్శించి తమ గ్రామ సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తు ఇవ్వబడిందని దళిత యువ నాయకులు తామరకండి ప్రవీణ్ కుమార్ తెలిపారు. జియమ్మవలస మండలం. చింతలబెలగాం గ్రామ దళితుల స్మశాన వాటిక / అసెండ్ ల్యాండ్ విషయం నిమిత్తం,ఆ గ్రామంలో దళితులకి జరిగిన అన్యాయం ..ఇటీవల ఎస్.సి కమీషన్ పర్యటన వివరాలు తెలియజేయడం జరిగిందన్నారు. తాము ఇచ్చిన అర్జీని పరిశీలించిన సబ్ కలక్టర్ వారు సానుకూలంగా స్పందించి బుధవారం నాడు చింతలబెలగాం గ్రామానికి క్షేత్ర స్థాయికి వచ్చి పరిశీలిస్తానని అని చెప్పడం చాలా సంతోషం గా ఉందన్నారు. బుధవారం నాడు సబ్ కలెక్టర్ వస్తున్నందున ఇటువంటి సమస్యలు ఉన్న వివిధ గ్రామాల దళిత సోదరులు అంతా కదిలి రావలని కోరారు.

## అలరించిన గాత్ర కచేరి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చి 28 :** స్థానిక మఠం వీధిలో గల శ్రీవేణుగోపాల స్వామి ఉత్తరాది మఠంలో మంత్రిప్రగడ సుబ్రహ్మణ్యం నిర్వహణలో శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా 2వ రోజు శనివారం శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం వేదోక్తప్రకారంగా భక్తిశ్రద్ధలతో జరిగింది. రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి పద్మావతీ శారద దంపతుల గాత్ర యుగళ కచేరి అందరినీ అలరించింది. దీక్షితార్, త్యాగరాజు, భద్రాచల రామదాసు కీర్తనలతో పాటు వివిధ వాగ్గేయకారుల కీర్తనలు ఆలపించారు. వయొలిన్ పై కె. విజయలక్ష్మి, మృదంగంపై మహేశ్వర రావు ధీటుగా సహకరించారు. జమ్మి భీమసేనారావు, జయంతి కామేశ్వర శర్మ యజమానులు గా పట్టాభిషేక ఉత్సవంలో పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

# "బాలల భద్రత - మన సమాజపు బాధ్యత"

### జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 28 :** అనాథ బాలల భద్రత మన అందరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ అధికారి - అల్లు సత్యనారాయణ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ తోట కనకదుర్గ ఆధ్వర్యంలో పార్వతీపురం టౌన్ లో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ లో అవగాహన కార్యక్రమం 140 మంది మొదటి సమత్సరశీ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడము జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ "మిషన్ వాత్సల్య" పథకం కింద స్పాన్సర్‌షిప్ కార్యక్రమంపై విస్తృత ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. స్పాన్సర్ షిప్ కార్యక్రమం కింద ఈ సంవత్సరం 285 మంది అనాథ పిల్లలకు నెలకు 4000 చొప్పున వారి బ్యాంక్ అకౌంట్లోకి జమ చేయడం జరిగింది. ఈ సంవత్సరం 285 మంది అనాథ పిల్లలకు 93 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఎవరైనా తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయి అలాంటి పిల్లలు ఉంటే సంబంధిత సచివాలయం మహిళా పోలీస్ కాని అంగన్ వాడి సెంటర్లో గానీ లేదా 1098 పిల్లల సహాయ వానికి గాని సమాచారం ఇచ్చినట్లయితే ఆ పిల్లలకు స్పాన్షిప్ కింద నెలకు 4 వేల రూపాయలు చొప్పున స్పాన్సర్ షిప్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాలల సంక్షేమం, భద్రత మరియు అభివృద్ధిపై ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి సమగ్ర సమాచారం అందించబడింది. ఈ సందర్భంగా మిషన్ వాత్సల్య పథకం లక్ష్యాలు, అవసరం మరియు ప్రాముఖ్యత వివరించబడింది. ఈ స్పాన్సర్‌షిప్ కార్యక్రమం ద్వారా నెలసరి ఆర్థిక సహాయం, విద్యా సదుపాయాలు, ఆరోగ్య సేవలు, పోషకాహారం మరియు పునరావాస సహాయం అందించబడుతున్నట్లు తెలియజేశారు. అనంతరము ప్రస్తుతం సమాజంలో టీనేజ్ ప్రెగ్నెన్సీ ఒక ఆందోళనకర సమస్యగా మారుతోంది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సులో గర్భధారణ జరగడం ,బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. చిన్న వయస్సులో గర్భధారణ వల్ల తల్లి మరియు శిశువుకు ఆరోగ్యపరమైన ప్రమాదాలు పెరుగుతాయి. అలాగే చదువు మధ్యలో ఆగిపోవడం, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తలెతుతాయి. ప్రభుత్వం బాల్య వివాహాల నివారణకు, బాలల హక్కుల పరిరక్షణకు పలు చట్టాలు అమలు చేస్తోంది. 18 సంవత్సరాల లోపు వివాహం చేయడం చట్టపరంగా నేరం. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే గ్రామ అధికారులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుని బాధ్యత. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ పిల్లలపై శ్రద్ధ వహించి, ప్రతి అమ్మాయి కనీసము డిగ్రీ కంప్లీట్ చెయ్యాలి. యువతక ఆరోగ్యంపై, విద్యపై మరియు జీవిత విలువలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. లీగల్ ప్రొబేషన ఆఫీసర్ పారీసర్ల శ్రీధర్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం చట్టాలు పరిరక్షణగా ఉంటాయని ఆయన మాట్లాడుతూ గ్రహింస చట్టం2005, వరకట్న వేధింపులు చట్టం1986, పని ప్రదేశాల్లో మహిళ పట్ల అసభ్యకర ప్రవర్తన, సెక్సువల్ హెరాస్మెంట్ చట్టం2013, మహిళలు ఫొటోస్ మార్ఫిడి చిత్రాలు చేయడం మరియు పోక్సో చట్టం2012 ప్రకారంగా ఎవరైనా లైంగిక దాడులు చేస్తే వారికి 20 సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని, వేధింపులు చేస్తే ఏడు సంవత్సరాల నుంచి పది సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని అలాగే యువతరం అంతా డ్రగ్స్ మత్తులోకి విద్యార్థిని విద్యార్థులు వెళ్ళరాదని "డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు" డ్రగ్స్ పట్ల సెక్షన్ 77 ప్రకారంగా డ్రగ్స్ ని ప్రోత్సహించడం గాని మరియు అమ్మడం గాని చేస్తే నేరం అని పేర్కొన్నారు. పిఓ ఎన్ఐసి ఎం ఏ నాయుడు మాట్లాడుతూ కుఫ్రీ నెంబర్ చైల్డ్ లైన్ , చైల్డ్ లైన్ నెంబర్ 1098, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 గూర్చి చెప్పడం జరిగింది. మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్య మరియు పౌష్టికాహారం తీసుకోవాలని మరియు ముస్తాబు వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఫ్యామిలీ పరిశుభ్రంగా ఉంచాలని ఆరోగ్యం వంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ జి. తవిటి నాయుడు, సోషల్ వర్కర్ టి.పైడిపి నాయుడు, కాలేజీ ప్రిన్సిపాల్ సిహెచ్. చలపతి రావు,గుప్తా, నాయుడు,సత్యనారాయణ ఉపాధ్యాయులు ఈ శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీల్లో లో సుమారు 140 మంది విద్యార్థులుతో బాల్య వివాహాలు కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

## ఆసుపత్రిలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ పక్కగా ఉండాలి : ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్

**పార్వతీపురం / సీతానగరం , మార్చి 28 (మనసులో మాట) :** ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రిల్లో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ పక్కగా ఉండాలని, పరిశుభ్రతతో వ్యాదులు వ్యాప్తిని అరికట్టవచ్చని జిల్లా ఎన్.సి.డి అధికారి, స్వచ్ఛఆంధ్ర నోడల్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. ఆసుపత్రి లోపల బయట ఆవరణలను , బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ తీరు ను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ ప్రతీ నెలా స్వచ్ఛ ఆంధ్ర థీమ్ (సారాంశం) కు అనుగుణంగా ఆసుపత్రు లు, ఆరోగ్యకేంద్రాల్లో స్వచ్ఛతా కార్యక్ర మాలు నిర్వహించి ఆసుపత్రి ఆవరణలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచుకోవాలన్నారు. మార్చి



నెల థీమ్ 'జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్' అని ఆసుపత్రుల్లో రోగులకు వైద్య పరీక్షలు, చికిత్సా అనంతరం వినియో గించిన కాటన్, సిరంజీలు, వయల్స్, సెలైన్ బాటిల్స్,గ్లోవ్స్ అనటామికల్ వేస్ట్ మొదలగు బయో మెడికల్ వ్యర్థాలను సూచించిన కలర్ కోడ్ ఉన్న బిన్స్ ల్లో వేయాలని, తదుపరి వాటిని పర్యావర ణానికి ఆటంకం కలుగకుండా నిర్దేశిత మాధ్యమాల ద్వారా తొలగిం చాలని సూచించారు. కార్యక్రమ వివరాలు సాసా యాప్ లో నమోదు చేయాలని వైద్యాధికారికి సూచించారు. అనంతరం అందరిచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి. పావని, సిహెచ్ఓ ఎస్వీ. రమణ, సూపర్వైజర్ గోపాల్ నాయుడు, యుడిసి మురళీ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల సంక్షేమం కోసం మెగా పశు వైద్య శిబిరం

**శృంగవరపుకోట , మార్చి 28 (మనసులో మాట) :** శృంగవరపుకోట మండలం ధర్మవరం గ్రామంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆదేశాల మేరకు ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు ఆధ్వర్యంలో శనివారం మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు నాయుడు మాట్లాడుతూ, గత 20 నెలల కాలంలో నియోజకవర్గ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది అని వెల్లడించారు. మార్కెటింగ్ శాఖ ద్వారా పశువులకు అవసరమైన అత్యంత ఖరీదైన మందులను రైతులకు ఉచితంగా అందజేస్తున్నామని, పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పాడి రైతులకు






కూటమి ప్రభుత్వం మరిన్ని ప్రయోజనాలు చేకూర్చి, త్వరలోనే ఒక తీపి కబురు అందించ బోతోందని మల్లు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే లలితకుమారి నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి రైతుకూ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ శిబిరంలో పశువైద్య అధికారులు పశువులకు పరీక్షలు నిర్వహించి, రైతులకు అవసరమైన సూచనలు అందజేశారు. అంతేకాకుండా పశువులకు ఎప్పుడు ఎలాంటి అనారోగ్యం వచ్చినా అన్ని రకాల మందులు మరియు ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, చైర్మన్ గొర్రుపోటు సింహాచలం నాయుడు, ధర్మవరం సర్పంచ్ గాలి సన్యాసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు లగుడు తిరుపతి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్యాడ జగదీష్, వెటర్నరీ రామ చంద్రుడు, మార్కెటింగ్ సిబ్బంది మరియు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు

# చింతవానిపాలెంలో నాలుగు నెలలుగా వెలగని వీధి దీపాలు

- పారిశుధ్య పనులు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందులు
- స్వచ్ఛ్ ఆంధ్ర లక్ష్యాలకు విఘాతం : ఎంపీటీసీ ఆగ్రహం



**కొయ్యూరు , మార్చి 28 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కొయ్యూరు పంచాయతీ పరిధిలోని చింతవానిపాలెం గ్రామంలో గత నాలుగు నెలలుగా వీధి దీపాలు వెలగకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో గ్రామంలో పారిశుధ్య పనులు కూడా సక్రమంగా జరగకపోవడంతో ప్రజారోగ్యంపై ప్రభావం పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కొయ్యూరు ఎంపీటీసీ కూనిశెట్టి మల్లికార్జునరావు అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. గ్రామంలో నెలకు ఒక్కసారి కూడా పర్యటించని పంచాయతీ కార్యదర్శి కేటి నాయుడు పనితీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో జరుగుతున్న సమస్యలను పట్టించుకోకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కొండ ప్రాంతం కావడంతో గ్రామం చుట్టూ అడవి ఉండటం వల్ల రాత్రిపూట మహిళలు అత్యవసర అవసరాల కోసం బయటికి రావడానికి భయపడుతున్నారని తెలిపారు. విష కీటకాలు, అడవి జంతువులు సంచరించే పరిస్థితుల్లో కూడా వీధి దీపాల సమస్యను అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఇక గ్రామంలో ఇంటింటి కుళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా కూడా సక్రమంగా లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో పంచాయతీ విఫలమైందని ఆరోపించారు. ఈ సమస్యలపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేకపోవడం బాధాకరమని ఎంపీటీసీ తెలిపారు. వెంటనే చర్యలు తీసుకుని గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.



# పార్టీ కార్యకర్తలకు ఎం.పి. దిశానిర్దేశం

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 28 :** ప్రజల వద్దకు పాలన దిశగా విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్య అతిథిగా శనివారంఎచ్చెర్ల నియోజకవర్గం,లావేరు మండలం,బుడుమూరు గ్రామ పంచాయతీలోని లావేరు మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు ముప్పిడి సురేష్ అధ్యక్షతన, బుడుమూరు .సర్పంచ్ లోలుగు శ్రీరాముల నాయుడు, బుడుమూరు టీడీపీ గ్రామ నాయకులు లక్ష్మనాయుడు,శ్రీనివాస్ రావు, గోపాలరావు ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో క్యాడర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ సీఎం ఆదేశాల ప్రకారం ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్‌తో పాటు మన పార్టీ క్యాడర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతూ వస్తుంది. కార్యకర్త అధినేత అనే నినాదంతో పార్టీ బలోపేతానికి నిరంతరం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తల సంక్షేమానికై, వారి అభ్యున్నతకై, వారి సమస్యల పరిష్కారానికి అలాగే తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో జరిపే కార్యకలాపాల నిమిత్తం నియోజకవర్గాల స్థాయిలో ప్రతి శుక్రవారం క్యాడర్ మీటింగ్ నిర్వహించబడుతుందని తెలిపి, కార్యకర్తల కష్టం, శ్రమను పార్టీ, అధిష్టానం ఎప్పుడు గుర్తించుకుంటుందని, సమయం వచ్చినప్పుడు నా మాదిరిగా ఫలితాలు వస్తాయని దానికి తగ్గట్టు పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని, కొద్ది రోజుల్లో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో విజయకేతనం ఎగరవేసే దిశగా పనిచేయాలని కోరారు. అందుకు తగ్గట్టుగా గ్రామాలలో కూటమి నాయకులతో సమన్వయం చేసుకొని 100% ఫలితాలు సాధించే విధంగా వ్యూహాలు



అనుసరించి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి కొరకై అమలు పరుస్తున్నటువంటి సూపర్ 6 పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి పనులను ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా పూర్వపు టీడీపీ అధ్యక్షులు చౌదరి బాబ్జి ,ఎచ్చెర్ల మండలం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బెండు మల్లేష్ , కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వర్ , లావేరు చైర్మన్ కూనబిల్లి దామోదర్ , విజయనగరం పార్లమెంటరీ మహిళ అధికార ప్రతినిధి బల్లాడ అరుణారెడ్డి, జనరల్ సెక్రటరీ మండపాక కనకరావు, టిడిపి సీనియర్ నాయకులు పిసిని జగన్నాథం నాయుడు,తోటయ్య దొర,రాజపంతుల ప్రకాష్ రావు,లంక నారాయణ రావు, కలిశెట్టి సూర్య నారాయణ,ఆరెళ్ళ కృష్ణ,ముప్పిడి మురళి,గొర్లె శ్రీను, లంకలపల్లి శ్రీను, ముళ్ళు సాయి, మైలపిల్లి పోలీస్, జగ్గన్న దొర, శంబాన రమేష్, ధన్నాన వంశీ,పార్వోతిరెడ్డి,మజ్జి రామ్మూర్తి, సత్యం అప్పడు, అనకాపల్లి శ్రీరామ్,సూరడ రాముడు,శాంతరెడ్డి, విజయ్,లక్ష్మణరావు బాసిన,పోలరావు, తదితర నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాప్రస్థానం వాహనం ఏర్పాటు చేయాలి

**చింతపల్లి , మార్చి 28 (మనసులో మాట) :** ఏపీ ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగర చిరంజీవి. చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి నుండి మృతదేహాలను తరలించడానికి మహా ప్రస్థానం హవనం ఆసుపత్రికి ఏర్పాటు చేయాలి. ఏపీ ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాధన చిరంజీవి డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం తేదీ 27 .3.2026 నా చింతపల్లి మండలం చౌడు పల్లి పంచాయతీ బయలు కించంగి శివరు ఆనంద వీధి గ్రామానికి చెందిన వంతల మాదేవ్ చింత చెట్టు ఎక్కి ప్రమాదసత్తు కాలుజారి పడి మృతి చెందిన విషయం తెలిసినదే అదే రోజు జీకే వీధి మండలం పెద్దవలస పంచాయతీ చాప రాత్రి పాలెం గ్రామానికి చెందిన. పెద్ద కుడి శ్రీ చైతన్య నిత్యశ్రీ మనస్థాపన చెంది మృతి చెందినది ఈ రెండు మృత దేహాలను తరలించడాని సూపర్డెంట్ వారికి సంప్రదించి తప్పని పరిస్థితుల్లో పేషంట్లను తరలించే వాహనం ఏర్పాటు చేయడమైనది అని అన్నారు .కిజీకే వీధి మండలంలో లోను ఏడు పిహెచ్సిలు చింతపల్లి మండలంలో నాలుగు పిహెచ్సిలో మొత్తం 11 పీహెచ్సీలు పరిధిలోను ప్రజల అనారోగ్యంతో బాధపడుతూ చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో చేరి చనిపో





యిన మృతదేయాలను. రోడ్డు ప్రమాదాలు వంటి కారణాలతో మృతి చెందుతే పోస్టుమార్టం నిమిత్తం. ఈ ఆస్పత్రికి తీసుకొచ్చిన మృత దేహాలను . బాధితుల స్వగ్రామాలకు తరలించడానికి ఆస్పత్రిలో మా ప్రస్తావనం హవనం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నారని పేర్కొన్నారు. అంబులెన్స్ ను కోరితే మా ప్రస్థానం అంబులెన్స్ లేవని చెప్పి ప్రైవేటు వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు సంపాదిస్తే 108 అంబులెన్స్ ను పంపిస్తున్నారని అయితే అత్యవసర రోగుల కోసం వినియోగించవలసిన 108 అంబులెన్స్ మృతదయాలను తరలించడం వల్ల రోగులు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేటు వాహనాలు ద్వారా మృతదేయాలను స్వగ్రామానికి తరలించడానికి అధిక మొత్తంలో ఖర్చవుతుందని నిరుపేద గిరిజనులు ఆ భారాన్ని మోయలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ జిల్లా ఉన్నత అధికారులు తక్షణమే




స్పందించి చింతపల్లి ప్రాంతంలో మా ప్రస్థానం అంబులెన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో మృతదేహాలతో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సాగిన కృష్ణ పడాల్ వంతల చైతన్య వంతల రామారావు జి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం , మార్చి 28 (మనసులో మాట) :** మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రత మనందర బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమదాలవలస మండలంలో అక్కులపేట, దూసి, తొగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆకస్మిక పర్యటన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిసరాల శుభ్రత పై కలెక్టర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ రోజు ఆరోగ్య కేంద్రాల పరిసరాలు శుభ్రంగా ఉండాలని అన్నారు. బయో మెడికలకు సంబందించిన వ్యర్థాలను వేరు చేసి డస్ట్ బిన్ లో వేయాలన్నారు. హాజరు పట్టికను, మెడికల్ లాబ్స్, మెడికల్ వ్యర్థాలను నిల్వ ఉంచే డస్ట్ బిన్ లను పరిశీలించారు. నిల్వ చేసిన వ్యర్థాలను రోజులు తరబడి ఆరోగ్య కేంద్రాల వద్ద నిల్వ చేయరాదన్నారు. ఈ పర్యటనల లో భాగంగా తొగరం స్వర్ణ గ్రామ కార్యాలయం సందర్శించారు. కార్యాలయం పరిసర ప్రాంతంలో పిచ్చిమొక్కలు, చెత్త, వ్యర్థాలను తొలగించడం, పరిసరాల శుభ్రత, పర్యావరణ పరిరక్షణ చర్యలలో ఆయన పాల్గొని సిబ్బంది తో నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని, ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు పరిసరాలను శుభ్రతతో పాటు సమాజ సేవ లక్ష్యంగా ముందుకు విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. సిబ్బంది హాజరు పట్టికను, ఆఫీస్ రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు.

అన్ని ప్రభుత్వ సంస్థలు శూన్య వ్యర్థాలు వేరు చేసి పర్యావరణహితం కోసం అడుగులు వేయాలని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి, ప్లాస్టిక్ వ్యర్థాలను రిసైక్లింగ్ విధా నం అవలంభించడం ద్వారా పర్యావరణ కోసం తో డ్పడవచ్చు అన్నారు. హానికరక వ్యర్థాలను వేరుపరిచి రీసైక్లింగ్ పద్ధతిని అవలంబించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యర్థాల నిర్వహణ వ్యర్థాల నుండి శక్తి ఉత్పాదన, నీటి పరిరక్షణ వంటి సమీకృత చర్యల ద్వారా స్థిరమైన విధానాలను అవలంబించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి కె. అనిత, తదితరులు పాల్గొన్నారు


## "వృద్ధులకు వయసు నిర్ధారణ జరిపి ధృవపత్రాలు ఫింఛన్లు ఇవ్వండి"

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 28 :** వృద్ధులకు వయసు నిర్ధారణ పత్రాలు ఇవ్వటంలో తీవ్రజా ప్యం చేస్తున్న అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జనజాగృతి సంస్థ ఉత్తరాంధ్రా కన్వీనర్ శీరాపు శ్రీనివాసరావు స్థానిక ఎమ్మెల్యే పి. అదితి విజయలక్ష్మి గజపతిని క్యాంప్ ఆఫీస్లో కలిసి వినతిపత్రం ఇచ్చానని పాత్రికేయులతో చెప్పారు. ఈమేరకు అతను వినతిపత్రం నకలును అందజేశారు. జిల్లాలో 3,733మందివృద్ధులు వయసు నిర్ధారణ పత్రాలు అందక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. విజయనగరం ప్రభుత్వ జిల్లా జనరల్ ఆనుపత్రి సూపరింటెండెకు సంబంధిత వృద్దుల జాబితాను కవరింగ్ లెటర్ను స్థానిక.డి. ఆర్. డి. ఎ.కార్యాలయం ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్. సి. నెంబర్. 178/2022.ఎస్.ఏ. ను. 2023 నవంబర్ 17వ తేదీన పంపారని నేటికీ రెండేళ్లు పైబడిన వృద్ధులకు జి. జి. హెచ్. వయసు నిర్ధారణ పత్రాలు ఇచ్చే ప్రక్రియ ప్రారంభించ లేదని అన్నారు.

వయసు నిర్ధారణ పత్రం ఇప్పించ మని కోరుతూ దాసన్న పేట, ప్రశాంత్నగర్ కు చెందిన వృద్దుడు కర్రి సూర్య నారాయణ జిల్లా కలెక్టర్ కర్యాలయంకు వచ్చి స్పందన ప్రో గ్రాంలో అర్జీ ఇచ్చాడు మూడేళ్లు గడిచినా ఫలితం శూన్యం. అతను అనారోగ్యంతో మరణించాడు అధికారుల నిర్లక్ష్యంకు సూర్య నారాయణ బలైపోయాడు. అధికారులు వయసు నిర్ధారణ పత్రాలు ఇచ్చేటప్పటికి 3,733మందిలో ఎంత మంది మరణిస్తారో అని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేసారు. 3,733మంది వృద్ధు ల్లో ఎంతమంది మరణించారో అన్న విషయమై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు తాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక ప్రోగ్రాంలో అర్జీలు ఇచ్చానని చెప్పారు. అన్నిగ్రామ, వార్డు సచివాలయాల్లో వృద్దులకు వయసు నిర్ధారణ పత్రాలు ఇవ్వాలని అర్హత వున్నవారికీ వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

## ప్రజా సమస్యలను సానుకూల రీతిలో పరిష్కరించాలి

**- జిల్లా పరిషత్ ఛైరపర్సన్ జల్లేపల్లి సుభద్ర అధికారులకు సూచన**



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 28 (మనసులో మాట) :** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, నిర్ణీత సమయంలో నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపించి ప్రజలకు భరోసా కల్పించాలని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. అన్నివర్గాల వారికి ప్రభుత్వ సేవలను పారదర్శక రీతిలో అందేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయిలో మౌలిక వసతులను మరింత విస్తరించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. శనివారం విశాఖపట్టణం జడ్పీ మీటింగు హాలులో ఆమె అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశం జరిగింది. ముందుగా జడ్పీ సీఈవో నారాయణమూర్తి అజెండా అంశాలను వివరించారు. గతంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను సభ ముందు ఉంచారు. అనంతరం సభ్యులు వివిధ ప్రజా సమస్యలపై మాట్లాడారు. వేసవి రీత్యా ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేయాలని, వైద్య సేవలను మరింత విస్తరించాలని, వైద్యులను, సిబ్బందిని తగినంత మందిని అందుబాటులో ఉంచాలని, విద్యుత్ కోత సమస్య లు లేకుండా చూడాలని కోరారు. వీటిపై ఆయా విభాగాల అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, అనకాపల్లి, విశాఖపట్టణం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు, విజయ క్రిష్ణన్, ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, దిశేష్ కుమార్, మూడు జిల్లాల అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

## గరుడాద్రి వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నసమారాధన కార్యక్రమం



**గాజువాక , మార్చి 28 (మనసులో మాట) :** వార్డు బానోజీ తోట వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతిశనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఈ రోజు బస అప్పలరాజు, అరుణ, గుజ్జు వెంకటరమణ, వెంకటలక్ష్మి, జయ కృష్ణారెడ్డి, హర్షిణ, ప్రవల్లిక, తియాన్ష వెంకట సాయి వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. మరియు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో ఆరోగ్యమే మహాభాగ్యంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య సేవలు అందించాలని దృక్పథంతో అందరికీ ఉచిత వైద్యం పుష్పగిరి కంటి హాస్పటల్ మేడ్ కోవర్ హాస్పిటల్ వీడెంటల్ వారి సౌజన్యంతో నియోజకవర్గ ప్రజలకు ఉచితముగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉ త్తర ఆంధ్రలో ఉత్తర ముఖముగా వెలసిన గరుడాద్రి వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది రెండవది ఉత్తర ద్వారములో స్వయంభుగా వెలసిన ఆలయం భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామి వెంకటేశ్వర స్వామి. స్వామివారికి ఏడు వారాలు ముడుపులు కట్టి ఎనిమిదవ వారం మొక్కు తీర్చుకున్న వారికి స్వామివారి కరుణ కటాక్షాలు వారిపై ఉంటాయని భక్తులు ప్రగాఢ నమ్మకం. వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించే ఉచిత వైద్య శిబిరం రేపు ఆదివారం కూడా నిర్వహిస్తారని నిర్వాహకులు తెలియజేశారు. వచ్చే ఆదివారం నుండి ఆరు సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు వయసుగల ప్రతి విద్యార్థి ఆధ్యాత్మిక భక్తిపారవసరమైన గీతాలు భగవద్గీత మొదలగున్నవి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వబడినని నిర్వాహకులు తెలియజేశారు కావున ఈ కార్యక్రమంలో ఆసక్తి ఉన్నవారు ఆలయ కమిటీ వారిని సంప్రదించ వలసిందిగా కోరడమైనది. ఈకార్యక్రమంలో విజయకుమార్ నాయక్ నేషనల్ వైస్ చైర్మన్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్,దేవి శ్రీదేవి ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ డిహెచ్ సుధాకర్, గౌరుసు రామలక్ష్మి, తిప్పలస్వాతి, పప్పలఆదిలక్ష్మి, పూడి శాంతి,జీవన్జ్యోతి,పెంటకోటరాజు,జగదీష్,ఉషారాణి మరియు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ మంత్రివర్యులు గుడివాడ గురునాథరావు విగ్రహం ధ్వంసం చేయడం అత్యంత దారుణం



**అచ్యుతాపురం, మార్చి 28 (మనసులో మాట) :** అచ్యుతాపురం మండలం విశాఖ జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో అచ్యుతాపురం కో-జడ్పీటీసీ నార్మల్ కుమార్ కీలకంగా మాట్లాడారు మాజీ మంత్రివర్యులు గుడివాడ గురునాథ రావు విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై వెంటనే స్పందించి, పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని, గౌరవ కలెక్టర్ కి సమాచారం అందించి అసలు నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఇలాంటి దారుణ ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కూడా స్పష్టం చేశారు . న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది అని నర్మల్ కుమార్ స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభించిన బిజేపి నేత కేఎన్ఆర్



**గాజువాక , మార్చి 28 (మనసులో మాట) :** ఏపీ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శులు అండిబోయిన అప్పారావు మరల భాస్కర రావు ఆధ్వర్యంలో పెదగంట్యాడ ఆర్.జి ఇండోర్ స్టేడియంలో ఏపీ స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఐదవ డేడ్ లిఫ్ట్ ఎనిమిదవ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ 2026 పోటీలు ఆదివారం సోమవారం జరుగుతున్నాయి.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజేపి స్టేట్ మీడియా ప్యానలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణం రెడ్డి నరసింగరావు ,హైకోర్టు న్యాయవాది జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అండి బోయిన లక్ష్మి , ఏ ఎస్ ఐ బి.అను రాధ పాల్గొని రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు .ముఖ్య అతిథి కర్ణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ క్రీడలు అంటే ఆరోగ్యం ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువైపోతున్న పొల్యూషన్ లో పేరు తెలియని వ్యాధులు వచ్చే తరుణంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఎంతో అవసరం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక రకమైన స్పోర్ట్స్ లో ఉండి రెగ్యులర్గా ఎక్సర్సైజులు చేస్తూ ప్రాక్టీస్ చేసినవారికి ఏ విధమైన వ్యాధులు రాకుండా ఉంటుందని అదేవిధంగా స్పోర్ట్స్ లో ఉన్న ప్రతి ఒక్కరూ యంగ్గా కనిపిస్తారని అన్నారు. హైకోర్టు న్యాయవాది జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అండి బోయిన లక్ష్మి మాట్లాడుతూ ఏపీ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ జూనియర్స్ సీనియర్స్ మాస్టర్స్ మెన్ అండ్ ఉమెన్ క్యాటగిరిలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి క్యాటగిరీలో అందరికన్నా ఎక్కువ బరువు లు లిఫ్ట్ చేసిన వారు స్ట్రాంగ్ మెన్ టైటిల్ ని గెలుపొందుతారని అన్నారు. వాళ్ళకి క్యాష్ ప్రైజ్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దానితో పాటుగా ప్రతి క్యాటగిరీలో గెలుపొందిన వారికి గోల్డ్ సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ సర్టిఫికెట్స్ అందించడం జరుగుతుంది అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్లసత్యారావు,ప్రధాన కార్యదర్శి గుత్తుల రాంబాబు ,ఆర్కే ఫిట్నెస్ రామకృష్ణ రాము, రామ్ లక్ష్మణ్ ,దొర పలు జిల్లాల నుంచి వచ్చిన రెండు వందల యాభై మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ హయాంలోనే వ్యవసాయానికి పెద్ద పీట

**అనకాపల్లి ఆవకాలవ ఛైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు**



**మునగపాక , మార్చి 28 (మనసులో మాట) :** మండలంలోని మాల పేట పంచాయతీలో మునగపాక మండల, వ్యవసాయ అధికారి అధ్యక్షతన, రైతులకు వ్యవసాయ మెలకువలు సలహాలు సూచనలు గురించి వివరించడానికి వ్యవసాయ ఏడి ,శాస్త్రవేత్తలు, పాల్గొనీ రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనకాపల్లి ఆవకాల వ ఛైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు జే కే బ్రదర్స్ అనకాపల్లి అవకాలవ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సన్న కారు రైతుకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులుసుందరపు విజయ్ కుమార్ చెప్పిన సూపర్ సిక్స్ హామీ పథకంలో భాగంగా రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద సంవత్సరానికి ?20,000 తమ ఎకౌంట్లోకి జమ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీను నిలబెట్టుకుంది అని సభాముఖంగా మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హయాంలోనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేసి రైతాంగాన్ని ఆదుకుంటుందని ఆనంద సన్యాసి నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడారి జనార్దన్ రావు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ ఉపాధ్యక్షుడు, ఆర్ బి కే మేడం సింధుజ. కాండ్రేగుల ఆదినారాయణ, శరగడం నాగేశ్వరరావు, ఎక్స్ పాల సంఘం అధ్యక్షులుఆడారి శంకర్రావు, టిడిపి నాయకులు. రైతులు ఆడారి తాత నాయుడు, ఆడారి నూకరాజు, శరడం శ్రీనివాసరావు ,ఏలా శ్రీనివాసరావు,ఆడారీ జగన్నాథరావు, బొడ్డేడ వీరి నాయుడు, ఆళ్ల సంజీవరావు మొదలగు రైతులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో గంజాయి స్మగ్లర్పై పిట్ ఎన్డిపిఎస్ చట్టం అమలు



**రోలుగుంట , మార్చి 28 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లాలో వరుసగా గంజాయి రవాణా చేస్తున్న రోలుగుంట మండలం బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన ఐతిరెడ్డి అశోక్ (30) పై పోలీసులు పిట్ ఎన్ డి పి ఎస్ చట్టం -1988 కింద ప్రివెంటివ్ డిటెన్షన్ విధించారు.గతంలో రోలుగుంట, ఎస్.రాయవరం స్టేషన్ల పరిధిలో భారీ మొత్తంలో గంజాయి తరలిస్తూ అశోక్ పలుమార్లు పట్టుబడ్డాడు.జైలు శిక్ష అనుభవించిన తర్వాత కూడా అతని నేర ప్రవర్తన కొనసాగడంతో, సమాజానికి ముప్పుగా మారిన అతడిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆదేశాల మేరకు, కొత్తకోట సీఐ కోట్లేశ్వరరావు, ఎన్ డి పి ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పిల్లా రమేష్, రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు బృందం నిందితుడిని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించింది. ఎస్పీ హెచ్చరిస్తూ,"జిల్లాలో గంజాయి వ్యాపారం చేసే వారెవరైనా వదిలేది లేదు. వరుస నేరస్థులపై ఎన్డిపిఎస్ వంటి కఠిన చట్టాలు అమలు చేస్తాం" అని స్పష్టం చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**అచ్యుతాపురం , మార్చి 28 (మనసులో మాట) :** అచ్చుతాపురం మండలం మోసయ్య పేట గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పీపుల్స్ హెల్త్ సొసైటి ప్రజా ఆరోగ్య వేదిక మోసయ్యపేట యూత్ ఆధ్వర్యంలో మేగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. దీనికి విశాఖపట్నం మెడికవర్ హస్పిటల్ డాక్టర్స్ రాజు డాక్టర్ సాయిచరణ్ పుష్పగిరి ఐ ఫౌండేషన్ కంటి వైద్య నిపుణు రాజు మరియు మెడికవర్ ఆసుపత్రికి చేందిన కిరణ్ కూమార్ ప్రజా ఆరోగ్య వేదిక సంస్థ నాయకులు కె వి పి చంద్ర మోలి వైద్య సేవలు అందించారు అనంతరం వారు మాట్లాడారు వైద్య ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి మనిషిని ఉరుకుల పరుగుల తీస్తు జీవితంలో కుటుంబా పోషణ కోసం పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావు. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు వలన తీవ్ర జబ్బుల పాల వుతున్నారు. వైద్యం ఖరీ దైన సరుకుగా మారింది. సామాన్య ప్రజలకు వైద్యం అదని ద్రాక్షలా మారింది. ఈ పరిస్థితుల్లో పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అబినందనీయం బిపి షుగర్ నేత్ర పరీక్ష స్త్రీలకు గర్భాయ ముఖ ద్వారా క్యాన్సర్ ఇ సి జి పరిక్షలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మోసయ్యపేట గ్రామ సర్పంచ్ పంచదారల పైడిరాజు, మోసయ్యపేట యూత్ దేవర శివ, చొప్ప రాము, తాతారావు ,పుర్రె రాజు, పంచదారల ప్రభాకర్, రైతు సంఘం అధ్యక్షులు కర్రి అప్పారావు ,ఐద్వా నాయకులు ఆర్ లక్ష్మి, సిఐటియు నాయకులు ఆర్ రాము, కే సోమునాయుడు, కడారి అప్పారావు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెదబయలు ముచ్చగడ్డ వద్ద విపత్తుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- అవగాహన సదస్సులోఎన్డి ఆర్ఎఫ్ సిబ్బంది**




**పెదబయలు , మార్చి 28 (మనసులో మాట) :** ప్రకృతి విపత్తులు లేదా ప్రమాదాలు సంభవించినప్పుడు సామాజిక బాధ్యతతో స్పందించి, బాధితులకు అండగా నిలవాలని ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ సిబ్బంది పిలుపునిచ్చారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని పెదబయలు వంతెన సమీపంలో ప్రజలకు, విద్యార్థులకు ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాట్లాడుతూ.. వర్షాకాలంలో గెడ్డలు దాటేటప్పుడు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు లేదా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్ర త్తలను



వివరించారు. ముఖ్యంగా ఎవరైనా అపస్మారక స్థితిలోకి వెళ్లినప్పుడు లేదా గుండెపోటుకు గురైనప్పుడు, ప్రాణాలను కాపాడేందుకు సీపీఆర్ ఎలా నిర్వహించాలి, గుండెపై ఒత్తిడి ఇస్తూ శ్వాస ఎలా అందించాలి అనే అంశాలపై ప్రత్యక్షంగా చేసి చూపించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి నిమిషం విలువైనదని, ప్రాథమిక చికిత్సపై అవగాహన ఉంటే ప్రాణనష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ రంగారావు, ఎస్ఐ వెంకటేష్, ఆర్ ఐ. వి.పూర్ణయ్య, ఎన్టీఆర్ ఎఫ్ బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## మూలపేట అభివృద్ధికి సహకరిస్తున్న జనసేన నేత గాంధీకి సత్కారం



**మునగపాక , మార్చి 28 (మనసులో మాట) :** మండలంలోని మూలపేట పంచాయితీ నీ ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆశీస్సులతో దాదాపు 20 లక్షల రూపాయలతో గ్రామంలోని సిసి రోడ్లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసినందుకు జనసేన మూలపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కాండ్రేగుల గాంధీని స్థానిక రామాలయంలో గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాండ్రేగుల గాంధీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మూలపేట గ్రామ పంచాయతీని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో మరింత అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి పనులు విషయంలోగ్రామస్తులు సహకారం నాకు పూర్తిగా అందించాలని సందర్భంగా గ్రామస్తులకు గాంధీ విజ్ఞప్తి చేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## ఘనంగా శ్రీ ముత్యాలమ్మ వార్షికోత్సవం వేడుకలు



**చీడికాడ , మార్చి 28 (మనసులో మాట) :** మండల కేంద్రమైన చీడికాడలో శ్రీ ముత్యాలమ్మ మూడవ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి ఈ వేడుకలు పరువాడ కుటుంబీకుల ఆధ్వర్యంలో జరిగాయి ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రజల పూజలు నిర్వహించారు మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది ఈ అన్న సమాధానంలో ప్రజల పాల్గొని ప్రసాదం స్వీకరించారు ఈ సందర్భంగా జీల్లా స్తాయి ఎడ్ల పోటీలు జరిగాయి ఈ పోటీలను తిలకించడానికి సుధూర ప్రాంతాలకు చెందిన ప్రజల తరలి వచ్చారు

## గ్యాస్ సరఫరాలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



**నెల్లిమర్ల , మార్చి 28 (మనసులో మాట) :** వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు అన్నారు. శనివారం కొండగుంపాంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్యాస్ కొరత వల్ల సామాన్య ప్రజలతో పాటు చిరు వ్యాపారులు తమ జీవనం గడపడం కష్టతరంగా మారిందన్నారు. ఇటు గ్యాస్ దొరక్క అటు కట్టిలు కొనుక్కోలేక అనేక కుటుంబాల్లో పస్తులు ఉంటున్నాయని అన్నారు ప్రభుత్వం తక్షణమే గ్యాస్ బుకింగ్ గడువును 45 రోజుల నుండి 25 రోజులకు తగ్గించాలని డిమాండ్ చేశారు. వినియోగ దారులు గ్యాస్ బుక్ చేసే వారం రోజులు గడుస్తున్నా రావడం లేదన్నారు. అధికారులు గ్యాస్ కొరత లేదని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అన్నారు.

## రోడ్డుపైన వ్యాపార ప్రకటన బోర్డులు..పట్టించుకోని హైవే అధికారులు




**ఎస్. రాయవరం , మార్చి 28 (మనసులో మాట) :** ఎస్. రాయవరం మండలంలోని అడ్డ రోడ్డు జాతీయ రహదారిపై ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి కి ఇరుపక్కల ఉన్న సర్వీస్ రోడ్డుకు అడ్డంగా వ్యాపారులు రోడ్డుపై ప్రచార బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు వాహనాల రోడ్డు పైనే నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదు.రోడ్డుకు అడ్డంగా గోడల మాదిరిగా వ్యాపారులు ప్రచారం బోర్డులు ఏర్పాటు చేయడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. జాతీయ రహదారి ప్రాజెక్టు అధికారులు తూతూ మంత్రంగా బోర్డులు తొలగింపు హెచ్చరికలు చేసినప్ప టికీ యధావిధిగా రోడ్డుపైన వాహనాలు నిలిచి పోవ డంతో పాటు బోర్డులు అడ్డంగా ఏర్పాటు చేసారు. ప్రమా దాలు జరిగే అవకాశం ఉందని, జాతీయ రహదారి అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారుల విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ 44సంవత్సరాల పూర్తయిన సందర్భముగా

## నేడే పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం

**అచ్యుతాపురం , మార్చి 28 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈ నెల 29 వ తేదీ అనగా ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం కావున అచ్యుతాపురం మండల పరిధిలో ఉన్న ప్రతీ గ్రామంలో తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం జరిపించాలి మరియు కార్యక్రమం యొక్క ఫోటోలను పై టిడిపియాప్ లో నమోదు చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజవర్గ నాయకులు, మండల నాయకులు , గ్రామస్థాయి నాయకులు పాల్గొని, కార్యక్రమం విజయవంతం చేయాలని పేలా తులసీరామ్ తెలిపారు.

# చలపతిరావు సమక్షంలో టిడిపి లోకి భారీ చేరికలు

**అచ్యుతాపురం , మార్చి 28 (మనసులో మాట) :** యలమంచిలి నియోజక వర్గంలో అచ్యుతాపురం మండలం మార్టూ రు గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ చేతుల మీదుగా వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి సర్పంచ్ రమేష్ రాజు, మాజీ సర్పంచ్ సీతా రామ చంద్ర రాజు, మాజీ ఎంపీటీసీ గుర్రం అప్పారావు, వైస్ సర్పంచ్ గున్న నారాయణ బాబు, మరియు వార్డు మెంబర్లు కేకే శ్రీనుబాబు, లక్కరాజు నాయుడు వారి అనుచరులు 150 మంది చేరడం జరిగింది. ఆంధ్రప్రదేశ్



ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , యువ నాయకులు నారా లోకేష్ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని చూసి వీరు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.

ల చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పురోగతి సాధిస్తుందని, పారిశ్రామికంగా మరియు వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశు అగ్రగామిగా నిలిపేందుకు నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని , తెలుగుదేశం పార్టీ విధివిధానాలను చూసి తెలుగుదేశం పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, రాజాన నానాజీ, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ,సీనియర్ నాయకులు పుర్రె శ్రీనివాసరావు,వడిసిల శ్రీనివాసరావు ,కుంద్రపు వెంకు నాయుడు,ఎంపీటీసీ పల్లి వెంకటరావు,రెడ్డి నగేష్,కాండ్రేగుల వెంకట రమణ ,గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం గోవింద ,కలం పోతూ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి..అడ్డాకుల టోపీలు, డోలీల్లతో గిరిజనుల ధర్నా

**కంచరపాలెం , మార్చి 28 (మనసులో మాట) :** పశువులు బంద. జీలుగులోవ, నీళ్లు బంధ, సోంపురం బంద పి వి టి జి గిరిజన గ్రామాలకి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ అధ్యక్షుడు కె గోవిందరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విన్నూతంగా నెత్తిమీద అడ్డాకుల టోపీలు, డోలీల్లతో గిరిజనులు ధర్నా చేపట్టారు. ధర్నాలో ఆయన మాట్లాడుతూ అల్లూరి, అనకాపల్లి జిల్లాలలోని మూడు మండలాలలో గల 25 గ్రామాల సుమారు 10 వేలు మంది జనాభాకు ఉపయోగపడే రోడ్డు పనులు నేటికీ ప్రారంభించలేదని తెలిపారు. అనేకమంది గిరిజనులు కొండ శిఖర గ్రామాల్లో జీవనం సాగిస్తూ ఉన్నారని, కనీసం రోడ్డు సౌకర్యం లేవన్నారు. గిరిజనులకు అనారోగ్యం వస్తే డోలు కట్టుకొని కిలోమీటర్ దూరం రావాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. వర్షాకాలం వస్తే గడ్డితో తయారు చేసిన ఇండ్లు ఇండ్లు కారిపోతుం టాయన్నారు. అంగన్వాడి కేంద్రాలకు వెళ్లాలంటే కిలోమీటర్ దూరం వెళ్ళవలసి వస్తుందని వివరించారు. గతంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కి పశువుల బంద గ్రామానికి రోడ్డు సౌకర్యం



కల్పించాలని పిజిఆర్ఎస్‌లో దరఖాస్తు చేస్తే పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధి కారులు పసురు బంద గ్రామాన్ని సందర్శించారని తెలిపారు. రోడ్డు నిర్మాణం కోసం 2 కోట్ల 11 లక్షల రూపాయలు ఎస్టిమేషన్ వేయగా, నేటికీ నిధులు మంజూరు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కోందు ఆదివాసి గిరిజన గ్రామాలకు జన్మన్ పథకం ద్వారా బీ.టీ రోడ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు గాని గిరిజన గ్రామాల్లో ఎక్కడ కూడా రోడ్లు మంజూరు చేయలేదని తెలిపారు. కార్యక్రమంలో పి వి టి జి నాయకులు సెదేరి కామేష్, గిరిజన మత్స్యకారుల నాయకులు శోభ, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మన చుట్టూ ఉన్న పరిసరాల శుభ్రత మన బాధ్యత

- పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పించాలి
- పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్


**సబ్బవరం , మార్చి 28 (మనసులో మాట) :** స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం సబ్బవరం మండలం కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (ఎస్ ఎ ఎస్ ఎ) కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ వ్యక్తిగత పరిశుభ్రత చిన్నతనం నుండే అలవరచుకోవాలని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయడానికి



ప్రతి ఒక్కరు తమ వంతుగా సహకారం అందించాలన్నారు. పర్యావరణం పరిరక్షణ అందరి భాధ్యత అని పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారానే చెత్త లేని వాతావరణాన్ని సాధ్యం చేయగలమని జాయింట్ కలెక్టర్ అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇళ్ల చుట్టూ చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వ్యాధులు నివారించవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛతను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడి సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. వ్యర్థాలను తగ్గించడం మరియు చెత్తా చెదారం లేని పరిసరాలను ఏర్పాటు చేసుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులతో కలిసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమామణి, డిపిఓ సందీప్, ఎంఈఓ లక్ష్మణరావు, పాఠశాల ప్రిన్సిపాల్ మృదుల, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ ప్రసాద్, పంచాయతీ అభివృద్ధి అధికారులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి

**రంపచోడవరం , మార్చి 28 (మనసులో మాట) :** పోలవరం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.దినేష్ కుమార్, ను శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో రంపచోడవరం మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వర రావు, మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా వారిరువురు చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు,



మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్‌ను కోరారు.

కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు, అడబాల బాపిరాజు, మరియు తదితర టిడిపి నేతలు ఉన్నారు.

# మారేపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

- గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచన
- ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి
- మండల ప్రత్యేక అధికారి మంజులవాణి

**దేవరాపల్లి , మార్చి 28 (మనసులో మాట) :** మండలంలోని మారేపల్లి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ డిడిఓ మంజుల వాణి ఆధ్వర్యంలో శనివారం జరిగింది . గ్రామంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో వీధులన్నీ పరిశీలించిన ఆమె గ్రామంలో ఎక్కడా కూడా నీటి నిల్వలు లేకుండా మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామంలో ఇంటి పన్ను కట్టలేని వారి గురించి ఆరా తీశారు. అనంతరం గ్రామంలో ఉన్న మహిళలతో సమావేశమయ్యారు. సకాలంలో ఇంటి పన్నులు కట్టినట్లయితే గ్రామ అభివృద్ధి చేయడానికి మాకు అవకాశం ఉంటుంది అందువల్ల ప్రజలందరూ సహకరించాలని కోరారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, సచివాలయం ఉ




ద్యోగులు అందుబాటులో ఉంటున్నారా, మీకు అవసరమైన పనులు జాప్యం లేకుండా చేస్తున్నారా పెన్షన్ ఇచ్చేటప్పుడు సక్రమంగా ఇస్తున్నారా, ఐసిడిఎస్ సిబ్బంది చిన్న పిల్లలకు,తల్లులకు ఇవ్వవలసిన గుడ్లు, పాలు ఖర్జూరం సక్రమంగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు, గ్రామంలో ఉన్న సంపద కేంద్రమును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో జె ఎస్ డబ్ల్యూ అలివేణమ్మ, వ్యవసాయ అధికారిణి ఎల్. వై కాంతమ్మ, వెటర్నరీ డాక్టర్ గాయత్రీ దేవి, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర కుమార్, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, ఐసిడిఎస్ సూపర్వైజర్, వెలుగు సిసిలు,పి ఎన్ కె నాయుడు, గుణేశ్వరరావు,, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదిత్య విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలి.. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణం

**కంచరపాలెం , మార్చి 28 (మనసులో మాట) :** పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందిస్తామని ఆశ చూపించి విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు లూటీ చేస్తున్న కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్ నాగభూషణం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం అల్లిపురంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగం పొందాలని డిగ్రీ జాయిన్ అయ్యే విద్యార్థుల ను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వ యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజు కన్నా రెట్టింపు ఫీజు వసూలు చేస్తూ విద్యార్థుల ను నిలువెల్లా ఆదిత్య విద్యా సంస్థలు దోచుకుంటున్నాయని




ఆరోపించారు. ఏయూ పరిధిలో యూనివర్సిటీ నిర్ణయించిన అండర్ గ్రాడ్యుయేట్ ఫీజు రూ.8000 నుంచి 14,500 వరకు ఉండగా ఆదిత్య విద్యాసంస్థలు మొదటి సంవత్సరం రూ.41,000, రెండవ సంవత్సరం 42,000 మూడవ సంవత్సరం రూ.43,000 వసూలు చేయడమే కాకుండా కాండేషన్ పేరుతో 75 శాతం హాజరు ఉంటే 500 రూపాయలు 65 శాతం హాజరు ఉంటే 1000 రూపాయలు వసూలు చేస్తూ లక్షలాది రూపాయలు విద్యార్థుల దగ్గర్నుంచి కొల్లగొడుతున్నారన్నారు. వాస్తవంగా యూనివర్సిటీ కి కాండేషన్ కట్టాలంటే చలానా తీసి కట్టాలని, అదేమీ పాటించడం లేదన్నారు. డిగ్రీ చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ఫీజు రూ.18 వేలు అయితే కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల యాజమాన్యం రూ. 40000 పైగా వసూలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం వలన విద్యార్థులు మోసపోతున్నారన్నారు. తక్షణమే కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలపైన దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జె. అభిషేక్, బి. కిరణ్ జిల్లా సహాయ కార్యదర్శి కె. హేమంత్ జిల్లా సమితి సభ్యురాలు కంజీర తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిమర్లలో వైఎస్సార్ టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- వైఎస్ఆర్‌సిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దవల లక్ష్మణరావు ఆధ్వర్యంలో


**నెల్లిమర్ల , మార్చి 28 (మనసులో మాట) :** నెల్లిమర్ల నియోజకవర్గ కేంద్రంలో శనివారం వైఎస్సార్‌టీయూసీ వైసిపి ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇదే సందర్భంలో వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు పి. గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలను కూడా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నిర్వహించాయి. వైఎస్ఆర్‌సిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ధవళ లక్ష్మణ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గౌతమ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా దవళ లక్ష్మణ రావు మాట్లాడుతూ వైఎస్సార్‌టీయూసీ స్థాపించిన నాటి నుండి కార్మికుల పక్షాన నిలబడి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతోందని



కొనియాడారు. కార్మికులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని, ఈ ఆవిర్భావ దినోత్సవం కార్మిక ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆయన విమర్శించారు. కార్మికులకు పూర్తిస్థాయిలో సంక్షేమ ఫలాలు అందాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో వైసిపి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు నడిపేన సత్యం, యువజన విభాగం జిల్లా కమిటీ సభ్యులు నల్లి శివ, వైసీపీ సీనియర్ నాయకులు గేదెల చిరంజీవి, రామానాయుడు, రెడ్డి రాంబాబు, నడుపూరు వెంకట రమణ, తాళ్లపూడి సూరినాయుడు పాల్గొన్నారు.

# రామతీర్థంలో సీతా రామచంద్ర మూర్తికి సామ్రాజ్య పట్టాభిషేకం

**నెల్లిమర్ల , మార్చి 28 (మనసులో మాట) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానంలో సీతారామచంద్రమూర్తికి శనివారం సామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సాయిరాం ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో స్వామివారికి అర్చకులు శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా సీతా రాములు కళ్యాణం జరిపించిన నేపథ్యంలో సీతారామ చంద్ర స్వామికి సామ్రాజ్య పట్టాభిషేకం జరిపించారు .దీనికి ముందుగా ప్రాతఃకళార్చన, బాల భోగం,తర్వాత గత తొమ్మిది రోజుల నుంచి నుంచి యాగశాలలో జరుగుతున్న సుందరకాండ గాయత్రీ రామాయణం సుదర్శన అష్టకము సుదర్శన కవచం హవనములకు పూర్ణాహుతి కార్యక్రమం జరిపించారు.అనంతరం ఆస్థాన



మండపంలో స్వామివారిని శేష వాహనంలో పట్టాభిషేకం జరిపించారు. రామాయణంలో శ్రీరామ పట్టాభిషేక ఘట్టాన్ని విన్నపం చేసి శ్రీరామచంద్ర స్వామికి పంచామృతంలతో అభిషేకం జరిపారు .కాగా పట్టాభిషేకంవివరాలు శ్రీ దీవి హయగ్రీవాచార్యులు వివరించారు .ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్, కార్యనిర్వ హణాధికారి వై శ్రీనివాసరావు, రుత్వికులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## దార్లపూడిలో అవగాహన ర్యాలీ




**ఎస్.రాయవరం , మార్చి 28 (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని మండలంలోని పలుగ్రామాల్లో శనివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామ పంచాయతీలలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకుర్యాలీలు నిర్వహించారు. డిప్యూటీ ఎంపిడిఓ బి. సత్యనారాయణ పర్యవేక్షణలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ కార్యాలయాలను శుభ్రం చేసే పనులలో భాగస్వాములయ్యారు. పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చునని డిప్యూటీ ఎంపిడిఓ పేర్కొన్నారు. దార్ల పూడి గ్రామ పంచాయతీ లో జరిగిన కార్యక్రమం లోసర్పంచ్ ఎం. సుభాషిణి,ఉప సర్పంచ్ పి. శ్రీను, పంచాయతీ కార్య దర్శి వి.గంగరాజు,సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళకు ఢీ కొట్టిన బైకు



**డుంబ్రిగుడ , మార్చి 28 (మనసులో మాట) :** అరకు-పాడేరు రహదారిలోని జాతీయ రహదారిలో రోడ్డు దాటే క్రమంలో గిరిజన మహిళకు బైకు ఢీకొన్న సంఘటన. దీనికి సంబంధించి వివరాలు పాడేరు మండలం మోదపల్లి పంచాయతీ బుర్రగురువు గ్రామానికి చెందిన కొర్రా కాసులమ్మ అనే గిరిజన మహిళ తోటి మహిళలతో అరకులోయ మండలం మాలిసింగరంలో నాంది పౌండేషన్ ఆధ్వర్యాన కాఫీ రైతులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి బయలుదేరారు కురిడిలోని పెదబ్రిడ్జి జాతీయ రహదారిలో వ్యక్తిగత అవసరాలను తీర్చుకునేందుకు తోటి మహిళలతో దిగి రోడ్డు దాటే క్రమంలో అరకు నుంచి వస్తున్న బైకు బలంగా ఢీకొంది. గాయాలతో కొట్టుమిట్టాడుతున్న ఆమెకు అసుపత్రికి తరలించేందుకు 108ను ఆశ్రయించారు అప్పటికి వాహనం అందుబాటులో లేకపోవడంతో డుంబ్రిగుడ పీహెచ్సీ వైద్యాధికారి రాంబాబు స్పందించి 'పీహెచ్సీకు చెందిన అంబులెన్స్లో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి ఆయన తరలించారు.

## పర్యావరణ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**డుంబ్రిగుడ , మార్చి 28 (మనసులో మాట) :** గిరిజన గ్రామాలతోపాటు పర్యాటక కేంద్రాల పరిధిలో పర్యావరణ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పాటుపడి మాన భూముల సంరక్షణకు తోడ్పాటునిద్దామని ఎంపీడీఓ విశ్వనాథ్ అన్నారు. మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో స్వచ్ఛరథాన్ని ఉప ఎంపీపీలు ఆనందరావు, లలిత, సూపర్ ఎంపీపీ సింహచలం, అధికారుల సమక్షంలో ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చాదిద్దడానికి ప్రభుత్వం వాహనం సమకూర్చిందన్నారు స వస్తుమార్పిడి విధానంలో వాహనాన్ని సిద్ధం చేసిందన్నారు. దీనికి ముందు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను చేపట్టారు. ఇనుము, ఇతర ప్లాస్టిక్ వస్తువులు, అట్టపెట్టెలు వంటి సామాగ్రిలు అందజేస్తే ధరను బట్టి వస్తువులు అందజేస్తారని వారన్నారు ఈవో ఆర్డీ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో రోజుకు చేరుకున్న ఫుడ్ కోర్ట్ వ్యాపారుల రిలే నిరాహార దీక్ష

**కంచరపాలెం , మార్చి 28 (మనసులో మాట) :** జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారుల రిలే నిరాహార దీక్ష శనివారానికి నాలుగో రోజుకు చేరుకుంది. నిరాహార దీక్షలో అసోసియేషన్ కార్యదర్శి ఎం లలిత కుమారి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 19న ఫుడ్ కోర్ట్ ను జీవీఎంసీ అధికారులు తొలగించడంతో అనేకమంది స్ట్రీట్ వెండర్స్ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు.

ల దీంతో తామంతా ఉపాధి లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటికే ముగ్గురు చిరు వ్యాపారులు చనిపోయారని జీవీఎంసీ కమిషనర్ స్పందించి తొలగించిన షాపులను తిరిగి యధా స్థానంలో కొనసాగించి ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసి తమకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 28 :** అపార్వతీపురం మన్యం జిల్లా కోమరాడ మండలం దళాయిపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మొక్కజొన్న పంట పొలాలను ఆయన స్వయంగా పరిశీలించి, రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. పంట పొలాల్లో మొక్కజొన్న మొక్కలు ఎండిపోయి, కంకులు ఆశించిన రీతిలో ఏర్పడకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. సాగులో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కున్నారు. పంటలు పేలవంగా ఉండటానికి గల కారణా లను అధికారులతో చర్చించారు. పంటకు సంబంధించి సమస్యలు తలెత్తినప్పుడు వ్యవసాయ శాఖ అధికారులకు గానీ, రైతు సేవా కేంద్రం సహాయకులకు గానీ సమాచారం అందించారా అని కలెక్టర్ రైతులను ప్రశ్నించారు. విత్తనాల కొనుగోలుకు సంబంధించిన బిల్లులు ఉన్నాయా లేదా





అని ఆరా తీశారు. దీనిపై రైతుల నుండి సరైన స్పందన లేకపోవడంతో, క్షేత్రస్థాయిలో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు.

మొక్కజొన్న పంటలో కంకు లు ఏర్పడక నష్టపోయిన రైతుల వివరాలను తక్షణమే సేకరించాలని జిల్లా వ్యవసాయ అధికారిని కలెక్టర్ ఆదేశిం చారు. ఈ సమస్యపై స్పష్టతనిచ్చేందుకు మొక్కజొన్న విత్తన కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ?బాధిత రైతులు మరియు అధికారులు వీరందరితో కలిసి ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, తద్వారా రైతులకు జరిగిన నష్టంపై పూర్తి విచారణ జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ వైశాలి, జిల్లా వ్యవసాయ అధికారి శంకర్, ఏడిఏ ప్రసాద్, ఎంపీటీసీ వామనిమల, గ్రామ సర్పంచ్ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల లో స్వచ్ఛ భారత్

**చోడవరం , మార్చి 28 (మనసులో మాట) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పోలీస్ స్టేషన్ లో శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు . కళాశాల జాతీయ సేవా పథకం మూడు యూనిట్లు విధ్యార్థులచే "మూల విభజన, సున్నా వ్యర్థ జీవనశైలి"(సోర్స్ సెగ్రిగేషన్, జీరో వేస్టేజ్ లైఫ్ స్టైయిల్స్ ) కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ ఐ.వి.వి.సత్యవతి ప్రారంభించారు . ఇదే అంశంపై విధ్యార్థులుకు క్విజ్ పోటీ నిర్వహించారు. కళాశాలలో తరగతి గదులు, ప్రాంగణం,మరుగుదొడ్లు పరిశుభ్రం చేసారు. పీజీ ల్యాబ్స్ గారెడన్లను అందంగా తీర్చిదిద్దారు. ఐక్యుఏసి సమన్వయ కర్త నారాయణ మూర్తి , ఎన్ఎస్ఎస్ పీవోలు రత్న భారతి, డి.మాల్యాద్రి , బి.పిచమ్మ, సీనియర్




అధ్యాపకులు సుధీర్, అప్పలనాయుడు , కృష్ణారావు ,రాధాకృష్ణ ,జ్యోతి ,సంధ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు . అదే విధంగా పోలీస్స్టేషన్లో సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమం పాటించి స్టేషన్ వరానరాలను శుభ్రవరిచారు. అనకాపల్లి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా, చోడవరం ఇన్స్పెక్టర్ అప్పలరాజు ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టామని సబిన్స్పెక్టర్స్ తెలిపారు .

## అబ్కారీ శాఖ దాడుల్లో ఒక వ్యక్తి అరెస్ట్ మద్యం స్వాధీనం

**- కొరడా ఘులిపించిన భోగాపురం ప్రొహిబిషన్ డఎక్సైజ్ శాఖ సిఐ వి.రవికుమార్**

**నెల్లిమర్ల , మార్చి 28 (మనసులో మాట) :** భోగాపురం ప్రొహిబిషన్డ ఎక్సైజ్ శాఖ స్టేషన్ పరిధిలో గల భోగాపురం మండలం రాజాపులోవ గ్రామంలో శనివారం ఎక్సైజ్ శాఖ నిర్వహించిన అనధికార మద్యం దుకాణాలపై (బెల్ట్ షాపులపై) దాడుల్లో భాగంగా ఒక వ్యక్తి వద్ద 07 మద్యం 180 ఎమ్మెల్ పరిమాణం గల బాటిల్స్ తో అరెస్ట్ చేసి కేసు నమోదు చేయబడినదని సిఐ రవికుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ఎవరూ అనధికారి మధ్య దుకాణాలు (బెల్ట్ షాపులు) నిర్వహించ రాదని, అలాంటివారిని ప్రోత్సహించరాదని, అదేవిధంగా అనధికారి మద్యం దుకాణాలు (బెల్ట్ షాపులు) యొక్క సమాచారాన్ని భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్



వారికి తెలియజేయవలెనని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై చంద్రమోహన్,ట్రైనీ ఎస్సై రమణమ్మ కానిస్టేబుల్స్, మహేష్,సూర్యనారాయణ, లు పాల్గొన్నారు.

## అనకాపల్లి లో అకట్టుకున్న కోలాటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు

**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 28 (మనసులో మాట) :** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాల లో భాగంగా శనివారం నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం విశేషం గా అకట్టుకున్నాయి. అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ లో 11 రోజులు గా నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి వాతావరణం నెలకొంది. ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకంబిక అమ్మవారి రాష్ట్ర స్థాయి మహోత్సవాలు అనకాపల్లి లో భక్తి, కళా వైభవంతో ఘనంగా కొనసాగు తున్నాయి. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేనపార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశాఖపట్నానికి చెందిన శ్రీ శ్రీనివాస సంకీర్తన కోలాట మండలి (మంజుల) బృందం ప్రదర్శించిన కోలాటాలు, శ్రీరాముని కీర్తనలతో ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపాయి. అనంతరం గాజువాక కు చెందిన శ్రీ గౌరీ అన్నమయ్య సంస్థ బృందం నిర్వహించిన సంకీర్తనలు, కోలాటాలు భక్తి వాతావరణాన్ని మరింత






పెంచాయి. చివరగా విశాఖ పట్నానికి చెందిన శ్రీ సీతారాముల కళ్యాణం, శ్రీ కృష్ణ కళామందిర్ బృందాల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక శోభను తీసుకువచ్చాయి. వేదికపై నిర్వహించిన సీతారాముల కళ్యాణం భక్తులను విపరీతంగా ఆకర్షించింది. ఈ కళ్యాణం లో జోనల్ కమిషనర్ చక్రవర్తి దంపతులు, ఆలయ చైర్మన్ పీలా నాగ శీను దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నరు. ఈ వేడుకను వీక్షించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఎటు చూసినా జనసంద్రంగా కనిపిస్తూ అనకాపల్లి పట్టణం ఉత్సవ కాంతులతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ, ఆళ్ల రామచంద్రరావు, అప్పికొండ గణేష్, బరినికాన రాము, కసిరెడ్డి వాసు ,ఊడి కుమారి, వరిగంటి నాగమణి,, వియ్యపు నరసింగ యాదవ్, కోన వాసు, బోయిన చిన్ని, రాజన్న, శ్రీను, రాయపు రెడ్డి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాకారులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు దేవస్థాన ఛైర్మెన్ పీలా నాగ శ్రీను అందజేశారు.

## గ్యాస్ బోయ్ సిలిండర్ లతో పరార్

**గాజువాక , మార్చి 28 (మనసులో మాట) :** చిన్న గంట్యాడ మణికంఠ గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ బాయ్ నిర్వాకం. కస్టమర్ దగ్గర ఓటీపీ సంపాదించి గ్యాస్ ఇంకా డెలివరీ చేయకపోవడంతో లబోదిబ్బమంటున్న గ్యాస్ వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ ని సంప్రదించిన వినియోగదారులు వారం రోజులు క్రితమే గ్యాస్ డెలివరీ చేసినట్టు సమాధానం చెప్పిన ఏజెన్సీ నిర్వాకులు. గ్యాస్ బాయ్ అప్పారావు 30 సిలిండర్లతో పరారు. గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసిన మణికంఠ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు.

## రేపాకలో గుడుపమ్మ ఘటాల ఊరేగింపు..30,31న ఉత్సవాలు

**నక్కపల్లి , మార్చి 28 (మనసులో మాట) :** మండలంలోని రేబాక గ్రామం కుడుపమ్మ తల్లి ఘటాల ఊరేగింపుతో సందడి నెలకొంది. ప్రతీ రెండేళ్లకో సారి మాత్రమే జరిగే ఆ గ్రామ దేవత గూడుపమ్మతల్లి జాతర ఈ నెల 30,31 తేదీల్లో జరుగుతుంది. ఒకప్పుడు రేబాక దట్టమైన అటవీ ప్రాంతంగా వున్నప్పుడు వనదేవతగా గూడుపమ్మతల్లి వెలిశారని పూర్వీకులు చెబుతుంటారు. పూర్వం నుంచి ప్రతీ రెండేళ్లకోసారి అమ్మవారి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నెల 30,31 తేదీల్లో గూడుపమ్మ పండుగను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ గ్రామానికి చెందిన అమ్మవారి పూజారులు, గ్రామ పెద్దల సమక్షంలో గత మూడు శతాబ్దాల నుంచి గ్రామ ఆచార, సంప్రదాయల మేరకు పండుగను భక్తి శ్ర ద్దలతో జరుపుకుంటారు. ఈ నెల 23 నుంచే అమ్మవారి ఘటాలకు తొలి పూజ నిర్వహించారు. అప్పటి నుంచి ప్రతీ రోజూ రాత్రి ఘటాల ఊరేగింపును కోలాట ప్రదర్శనలతో చేపడుతున్నారు. రేబాక, మెరక గ్రామాల ప్రజలతో పాటు, అనేక ప్రాంతాలకు చెందిన భక్తులందరికీ గూడుపమ్మతల్లి అంటే ఎంతో నమ్మకం కావడంతో రెండేళ్లకోసారి జరిగే పండుగను చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఇతర ప్రాంతాల నుంచి వస్తారు.మార్చి 30న గ్రామంలో పెద్ద ఎత్తున జాతర, ఊరేగింపు, ఊయల ఉత్సవాలు జరుగుతాయని పూజారులు,గ్రామ పెద్దలు చెప్పారు. 31 మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకూ ఆలయంలో అమ్మవారి దర్శనాలుంటాయన్నారు. అదే రోజూ అన్నదానం,ఇతర సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని చెప్పారు. గ్రామ





పురవీధుల్లో ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకూ కిలో మీటరు పొడవునా లైటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో భక్తులు తరలివస్తారని అంచనావేస్తున్నారు. నక్కపల్లి సీఐ మురళీ ఆధ్వర్యంలో ఎస్ఐలు సన్నిబాబు, మల్లేశ్వర రావు, సాహిబా అంజుమ్ బందో బస్తు ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల ంతా అమ్మవారి జాతరలో పాల్గొ నా లని ఆ గ్రామానికి చెందిన పూ జారులు, గ్రామ పెద్దలు కోరారు.

## ఈనెల 30 వన భోగాపురం గ్రౌండ్స్ లో మ్యాన్ అండ్ ఉమెన్ రగ్బీ పోటీలు

**అచ్యుతాపురం , మార్చి 28 (మనసులో మాట) :** 30 తేదీన భోగాపురం గ్రౌండ్ అచ్యుతాపురం లో మెన్ అండ్ ఉమెన్, సీనియర్ జిల్లా స్థాయి జట్టు ఎంపిక నిర్వహి ంచడం జరుగుతుంది. ఈ సోమ వారం మధ్యాహ్నం 2 గంటలకు అనకాపల్లి జిల్లా స్థాయి రగ్బీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గౌరవ అధ్యక్షులు కూండ్రపు వెంకు నాయుడు , అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎన్ వి జగదీష్ ఒక ప్రకటన లో తెలిపారు..సీనియర్ కేటగిరికి 2009 నుంచి కింద ఏ సంవత్స





రంలో జన్మించిన వారైనా అర్హులు అని అన్నారు.. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా జట్లకు ఎంపిక చేసి కర్నూలు జరగబోయే వచ్చే నెలలో 5 , 6 తేదీన రాష్ట్రస్థాయి రగ్బీ ఛాంపియన్షిప్ లో అనకాపల్లి జిల్లా తరపున ప్రతినిత్యం వ్యవహరిస్తారు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన వారి జాతీయస్థాయి పోటీలుకు ఎంపిక అవుతారు అని, జిల్లా రగ్బీ అసోసియేషన్ సెక్రెటరీ కూండ్రపు నాగ వెంకట రావు తెలియజేశారు.

## మసక బారుతున్న మహారాణిపేట సెంచరీ క్లబ్ ప్రతిష్ట

**- అవినీతి, అసాంఘిక కార్యకలాపాలపై కోర్టుల్లో కేసులు**

**కంచరపాలెం , మార్చి 28 (మనసులో మాట) :** నగరంలోని ఉన్నత వర్గానికి సేద తీరడానికి పేరుగాంచిన మహారాణిపేటలోని నోవటల్ హోటల్ పక్కన గల సెంచరీ క్లబ్ ప్రతిష్ట రోజు రోజుకి దిగజారుతుంది. ఖరీదైన పేకాటకు, మనీ ల్యాండరింగ్, డ్రగ్స్ తదితర వాటికి నేడు సెంచరీ క్లబ్ అడ్డగా మారిపోయిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జూదమాడుట భారతదేశంలోని చట్టాల ప్రకారం నేరం. కాని ఇక్కడ చతుర్మిక పారాయణం నేరం కాదు. ప్రతిరోజు లక్షల రూపాయల పేకాట ఇక్కడ జరుగుతూ ఉంటుంది. దానికి వీరు పెట్టే పేరు కార్డ్స్ ఆట. ఏడాదికి కోటిన్నర రూపాయలకు పైగా ఆదాయపు పన్ను శాఖకు క్లబ్ నిర్వాహకులు అఫీషియల్ గా పేకాట ద్వారా కడుతున్నారు అంటే ఇక్కడ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రతి రోజే జరిగే పేకాట (కార్డ్స్ ఆట)లో జరిగే లావాదేవీల్లో ఒక శాతం క్లబ్బుకు చెల్లించాల్సిందే. తద్వారా క్లబ్బుకు వచ్చే అక్రమ ఆదాయంలో కోటిన్నర రూపాయలకు పైగా ఏడాదికి ఐటీ విభాగానికి నిర్వాహకులు చెల్లిస్తున్నారు. ఇది అఫీషియల్ గా తమ పుస్తకంలో క్లబ్ నిర్వాహకులు వెలువరించడం విశేషం. మనీ లాండరింగ్ ద్వారా వచ్చిన నగదును పేకాటలో పెట్టుబడిగా పెడుతూ ఉంటారని క్లబ్ మాజీ సభ్యులు బహిరంగంగానే చెబుతున్నారు. అంతే కాకుండా క్రికెట్ బెట్టింగ్ కు ప్రస్తుతం నగరంలో సెంచరీ క్లబ్ హబ్ గా మారిపోయిందని కూడా వారు అంటున్నారు. వాస్తవానికి సెంచరీ క్లబ్ 1934లో ఎస్టాబ్లిష్ అయినప్పటికీ బైలా రిజిస్ట్రేషన్, ఎమండమెంట్స్ వంటివి నేటి వరకు నిర్వాహకులు పాటించకపోవడం క్లబ్ తీరుపై పలు అనుమానాలను కలిగిస్తుంది. కోర్టు, పోలీసు నియమ నిబంధనలను క్లబ్ సభ్యులు పాటించరు. ఎవరైనా క్లబ్ నిర్వాహకులను ప్రశ్నిస్తే వారిని దుర్భాషలాడుతూ దాడులు చేస్తామని బెదిరిస్తూ ఉంటారని మాజీ సభ్యులు ఆరోపిస్తున్నారు. క్లబ్ నెంబర్ షిప్ విషయంలో కూడా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారు అంటున్నారు. దీనికి కారణం వీరికి ఎంపీ, ఎమ్మెల్యేల మద్దతుతో పాటు వారిని కూడా అన్ని విధాల క్లబ్ సభ్యులు ప్రసన్నం చేసుకుంటారని వారు పేర్కొంటున్నారు. ఎవరైనా సభ్యులు క్లబ్ నెంబర్ షిప్




తీసుకోవాలంటే బ్లాక్ మనీ రూ. 4 లక్షలు, ఐదు లక్షలను తీసుకొని క్లబ్ నిర్వాహకులు వారికి నెంబర్ షిప్ ఇచ్చి వైట్ మనీ చేస్తుంటా రని వారు ఆరోపిస్తున్నారు. ఈ అన్యా యాన్ని అడిగిన వారిని క్లబ్ నెంబర్ షిప్ నుండి తీసేస్తూ ఉంటారని వారు చెప్తున్నారు. ఈ నేపద్యంలో సెంచరీ క్లబ్ తీరుపై కోర్టుల్లో రెండు కేసులు నడుస్తుండడం ప్రస్తుతం క్లబ్ సభ్యుల్లో చర్చనీయంగా మారింది.

## దేవీపట్నం మండలంలోనే ఉన్న పెద్దపులి

**- మత్తు ఇంజక్షన్ నిపుణులతో పాటు డ్రోన్ కెమెరాతో పరిశీలన**

**రంపచోడవరం , మార్చి 28 (మనసులో మాట) :** పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోనే పులి కదలికలు కొనసాగుతున్నాయి. శనివారం పోతవరం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో పులి కదలికలు ఉన్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. బూరుగు బంద కొత్త వీధి గ్రామాల సమీపంలో పశువులపై దాడి చేసిన తరువాత పోతవరం వైపు పులి వచ్చినట్లు అధికారులు చెప్పారు. ఈ ప్రాంతంలో డ్రోన్ కెమెరా ద్వారా పులి కదలికలను గుర్తించే ప్రయత్నాలు చేపట్టారు. అలాగే పులి అందుబాటులో కనిపించే విధంగా ఉంటే మత్తు ఇంజక్షన్ ఇచ్చే నిపుణులను రప్పించారు. పోతవరం గ్రామ సమీపంలో పులి ఉందని తెలియగానే గ్రామస్తులు, చుట్టుప్రక్కల



ప్రజలు ఆ ప్రాంతానికి భారీగా చేరుకున్నారు. పులి ఉందన్న ప్రదేశానికి అధికారులు, సిబ్బందితో కలిసి వెళ్లారు. ఏదో విధంగా దానిని బంధించి వైజాగ్ జూకు తరలించాలని అధికారులను స్థానికులు కోరారు. పొలాలకు, తోటలకు వెళ్లడానికి భయపడు తున్నామని త్వరగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు అధికారులను కోరారు. పులిని పట్టుకునే ప్రయత్నంలోనే ఉన్నామని అధికారులు తెలిపారు.



- అమరావతి రాజధానికి చట్టబద్ధత
- ఆంధ్రప్రదేశ్ చరిత్రలో గోల్డెన్ డే
- రైతుల పోరాటానికి గౌరవం దక్కింది
- రాజధాని విషయంలో వైసిపి ద్వంద వైఖరి
- వారివి ఎడిటింగ్ రాజకీయాలు...
  ఫేక్ వీడియోల రాజకీయాలు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్


KANCHARLA

మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

ఆదివారం 29 మార్చి 2026



# పోరాడిన రైతుల త్యాగాలకు న్యాయం జరిగింది

### - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, మార్చి , 28 (మనసులో మాట).. :** రాష్ట్ర చరిత్రలో ఈ రోజు ఒక గోల్డెన్ డే అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. అమరావతి రాజధాని కోసం ఎన్నో సంవత్సరాలు పోరాడిన రైతుల త్యాగాలకు గౌరవం దక్కే విధంగా కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో రెజల్యూషన్ పాస్ చేయడం చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. కేంద్రానికి పంపేందుకు అసెంబ్లీలో అమరావతి రాజధానికి చట్టబద్ధత తీర్మానం చేసి అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అసెంబ్లీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు.

అసెంబ్లీలో అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే రెజల్యూషన్ పాస్ కావడం రాష్ట్ర భవిష్యత్తుకు చాలా ముఖ్యమైన రోజు అని అన్నారు. దేవుడి రాతను ఎవరూ మార్చలేరు అన్నదానికి నిదర్శనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో రెజల్యూషన్ పాస్ చేసిన సమయం (11 గంటల 11 నిమిషాలు) కూడా ప్రత్యేకంగా నిలిచిపోతుందని తెలిపారు.

అమరావతి పాదయాత్ర సమయంలో రైతులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొన్న ఇబ్బందులు, దాడులు ఎప్పటికీ మర్చిపోలేమని ఎమ్మెల్యే వాసు అన్నారు. రాజమహేంద్రవరంలో కూడా పాదయాత్ర సమయంలో ఉద్దేశపూర్వకంగా అప్పుడు అధికారంలో ఉన్న వైకాపా వారు దాడులు చేసి, డ్రైనేజ్ నీటిని బాటిళ్లలో నింపి విసరడం, ఐస్‌లా గట్టిపడిన వాటర్ ప్యాకెట్లను మహిళలపై విసరడం వంటి ఘటనలు జరిగాయని గుర్తు చేశారు. తర్వాత అదే వాళ్లు తిరిగి రైతులపైనే కేసులు పెట్టడం దురదృష్టకరమన్నారు. 2014-19 సమయంలో అమరావతి గురించి ఒకలా మాట్లాడి, అధికారంలోకి వచ్చిన తర్వాత వికేంద్రీకరణ పేరుతో అమరావతి మీద కక్ష సాధింపు రాజకీయాలు చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అమరావతిని మళ్లీ గాడిలో పెట్టే పని చేస్తోందన్నారు. ఈ రోజు అసెంబ్లీలో ఉన్న 164 మంది ఎమ్మెల్యేలు చాలా అదృష్టవంతులమని, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాజధానికి చట్టబద్ధత కల్పించిన అసెంబ్లీ సభ్యులుగా చరిత్రలో నిలిచిపోతామని అన్నారు. మొత్తం 175 మంది ఎమ్మెల్యేలు ఉన్నా, మిగిలిన వారు అసెంబ్లీకి రాకపోవడం ప్రజలు గమనించాలన్నారు.

రాజధాని కోసం పోరాడిన ప్రతి రైతుకు, ముఖ్యంగా మహిళలకు ఎమ్మెల్యే వాసు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. చిన్న పిల్లలను ఎత్తుకుని ఎండలో నడిచిన మహిళల త్యాగాలు వృథా కాలేదని, వారి త్యాగాల ఫలితమే ఈ రోజు అమరావతికి చట్టబద్ధత రావడం అన్నారు. కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ఫేక్ ఎడిటింగ్స్ చేసి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఎడిటింగ్స్ రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారారని విమర్శించారు. ప్రతి విషయాన్ని రాజకీయంగా మార్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన విషయాలను కూడా రాజకీయంగా వాడుకోవడం తగదన్నారు.

రాష్ట్ర అభివృద్ధి, రాజధాని అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు.



### రూ.78 లక్షలతో సదనం చిల్డ్రన్ హోమ్ నూతన భవన నిర్మాణానికి

# శంకుస్థాపన

### - అనాథ పిల్లలకు మెరుగైన వసతి కల్పన లక్ష్యం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, మార్చి , 28 (మనసులో మాట).. :** అనాథ పిల్లలకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో తాము చర్యలు చేపట్టామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎస్‌కెఆర్ మహిళ కళాశాల ఎదురుగా రూ. 78 లక్షలతో చేపట్టనున్న సదనం చిల్డ్రన్ హోమ్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సదనం చిల్డ్రన్ హోమ్‌లో అనాథ పిల్లలు నివసిస్తున్నారని, వారికి ఇది ఒక ముఖ్యమైన ఆశ్రయం అని అన్నారు. ప్రస్తుతం ఉన్న భవనం శిధిలావస్థలో ఉండటంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, చాలా కాలంగా కొత్త భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ ద్వారా రూ.78 లక్షల నిధులు మంజూరు చేయించి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జీ ప్లస్ వన్ విధానంలో నిర్మించనున్నట్లు తెలిపారు. భవనం నిర్మాణం పూర్తయితే చిల్డ్రన్ హోమ్ సామర్థ్యం పెరిగి మరింత మంది అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే భవనంలో పిల్లల వసతి, చదువు మరియు ఇతర అవసరాలకు అవసరమైన గదులు ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా చేయాలని అనుకున్న ఈ పనిని ఇప్పుడు ప్రారంభించగలగడం ఆనందంగా ఉందని, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన పిల్లలతో కొద్ది సేపు ముచ్చట్టించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, సదనం చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో అస్తవ్యస్తంగా ట్రాఫిక్..

### - నిబంధనలు గాలికొదిలేసిన వాహనదారులు! - పట్టించుకోని అధికారి యంత్రాంగం

**పిఠాపురం, (మనసులో మాట) మార్చి28:** పిఠాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకూ జటిలమవుతున్నాయి. అధికారులు ఎన్ని ఆంక్షలు విధించినా, క్షేత్రస్థాయిలో అవి అమలు కాకపోవడంతో సామాన్య ప్రజలు, వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు.

**వన్ వే నిబంధన బేఖాతరు..**

పట్టణంలోని ప్రధాన రహదారులపై 'వన్ వే' (ఏకముఖ ప్రయాణం) నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తుండటంతో తరచూ ప్రమాదాలు పొంచి ఉంటున్నాయి. ఉదయం సాయంత్రం సమయాలలో ట్రాఫిక్ వ్యవస్థ మరింత దారుణంగా తయారవుతోంది.

**ఉప్పాడ బస్టాండ్ కూడలిలో ఆటోల అరాచకం..**

ముఖ్యంగా ఉప్పాడ బస్టాండ్ సెంటర్ వద్ద పరిస్థితి అదుపు తప్పుతోంది. ఆటో డ్రైవర్లు తమ వాహనాలను రోడ్డుపైనే నిలుపుతూ ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ఆర్టీసీ బస్సులకు, ఇతర వాహనదారులకు దారి దొరకడం లేదు. దీంతో ఈ కూడలిలో ట్రాఫిక్ నిలిచిపోతోంది.





**మార్కెట్ సెంటర్లోనూ అదే తీరు..**

పట్టణంలోని అతి ముఖ్యమైన మార్కెట్ సెంటర్లోనూ ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. విచ్చలవిడిగా వాహనాల పార్కింగ్, దుకాణదారుల ఆక్రమణలతో పాదచారులు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించిపిఠాపురం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### కాకినాడ జిల్లా ఎస్ పి కార్యాలయం లో...

# పుటపర్తి నారాయణా చార్యుల జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** తెలుగు సాహిత్య జగత్తులో అగ్రగణ్యులు, బహుభాషా కోవిదులు సరస్వతీపుత్ర పుట్టపర్తి నారాయణా చార్యుల 112వ జయంతి (జననం 1914 మార్చి28, మరణం 1990 సెప్టెంబర్ 01) వేడుకలు జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, పుట్టపర్తి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలుగు పద్యానికి నడక నేర్పిన మహాకవి పుట్టపర్తి అని, ఆయన కలం నుండి జాలువారిన శివతాండవం వంటి కావ్యాలు ఆధునిక సాహిత్యానికి దిక్సూచి వంటివని కొనియాడారు. కేవలం కవిగానే కాకుండా 14 భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన ఆయన పాండిత్యం, సంగీత సాహిత్యాల కలబోతగా సాగిన ఆయన జీవన ప్రస్థానం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మహాకవికి నీరాజనాలు అర్పించారు.

### సంక్షేమ వసతి గృహాలలో సేంద్రియ పద్ధతిలో

# పండించిన కూరగాయలు వినియోగం

### - సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగు వేగవంతం చేయాలి - విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం
### - పెదపాడు మండలంలోని పలు సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**పెదపాడు / ఏలూరు, మార్చి , 28 (మనసులో మాట)..** జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగు పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పెదపాడు మండలం వట్లూరు లోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం మరియు బాలుర వసతి గృహం,వట్లూరులోని పిఎం శ్రీ డా.బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతి గృహాల పరిసరాలు, వంట తయారీ ప్రాంతంలో పరిశుభ్రత, ఆహార తయారీ సరుకుల నాణ్యతలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. వట్లూరు గురుకుల పాఠశాలలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రసాయనాలు లేని సేంద్రియ విధానంలో పండించిన కూరగాయలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు



అనుగుణంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో అందుబాటులో ఉన్న స్థలంలో ప్రకృతి సాగు విధానంలో కూరగాయలు పండించేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించి, కూరగాయలు మొక్కలు పెంపకంనకు అనువుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఆహారంలో వండేందుకు అవసరమైన టమాటా, వంగ, బెండ, దొండ, బీర, దోశ , మునగ, బీన్స్, అరటి, ఆనప, తోటకూర, పాలకూర, బచ్చలి, మెంతికూర, తదితర మొక్కలతోపాటు, పండ్ల రకాలైన అరటి, జామ ,బొప్పాయి కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు పెంచేందుకు అవసరమైన విత్తనాలు, మొక్కలను వ్యవసాయ, ఉద్యానవనాలు శాఖ అధికారులు అందించాలని, ఆయా గ్రామంలో ప్రకృతి సేద్యంలో అనుభవమున్న రైతుల సహకారంతో కూరగాయల సాగు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులను కలిసి వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఆహారం నాణ్యత, మెనూ ప్రకారమే ఆహారం అందిస్తున్నారా ? లేదా ? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



### శుభ్రతపై ప్రతి ఒక్కరిలో

# మార్పు రావాలి

### - కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, మార్చి , 28 (మనసులో మాట).. :** శుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలని కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. శనివారం 16వ వార్డు ఆవా రోడ్డు వాంబే కాలనీ గ్రౌండ్ లో "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అందరితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఒక ప్రత్యేక థీమ్ ఆధారిత కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, ఈనెల 'జీరో వేస్ట్ ఇన్‌స్టిట్యూషన్స్' (వ్యర్థ రహిత సంస్థలు) థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించుకోవటం జరిగిందన్నారు. నగరంలోని ప్రతి సంస్థను వ్యర్థ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థను 'జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్'గా తీర్చిదిద్దడం ద్వారా రాజమహేంద్రవరాన్ని రాష్ట్రంలో ఆదర్శ నగరంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అలాగే పారిశుధ్య కార్యక్రమాలలో ప్రజలకు అవగాహన, భాగస్వామ్యాన్ని పెంచడం కోసం నగరపాలక సంస్థ చేస్తున్న నిరంతర ప్రయత్నాలను వివరించారు. పరిశుభ్రమైన మరియు సుస్థిరమైన పర్యావరణాన్ని సాధించడంలో వ్యర్థాలను మూలం వద్దనే వేరు చేయడం ఎంతో కీలకమని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సరియైన వ్యర్థాల నిర్వహణ పద్ధతులపై పౌరులకు అవగాహన కల్పించి.. తడి, పొడి మరియు ప్రమాదకర వ్యర్థాల కోసం వేర్వేరు డబ్బాలను ఉపయోగించవలసిందిగా సూచించారు. పరిసరాల పరిశుభ్రతకు అందరూ కృషి చేయాలని.. ప్రతినెలా మూడవ శనివారం విధిగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ రీటా, స్థానిక ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



## పిఠాపురం పౌరులకు బంపర్ ఆఫర్

### ఆస్తి పన్ను చెల్లిస్తే భారీ రాయితీ, బహుమతులు..

**పిఠాపురం (మనసులో మాట) మార్చి 28:** పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో పన్ను వసూళ్లను వేగవంతం చేసేందుకు మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు ఒక కీలక ప్రకటన చేశారు. 2026 మార్చి 28 నుండి మార్చి 31 మధ్య ఆస్తి పన్ను చెల్లించే పౌరులకు 50 శాతం వడ్డీ రాయితీని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణీత గడువులోగా పన్ను చెల్లించిన వారి కోసం ఏప్రిల్ 1, 2026న మధ్యాహ్నం 3:00 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక లక్కీ డ్రా నిర్వహించబడుతుంది. చెల్లించిన పన్ను మొత్తాన్ని బట్టి విజేతలకు రిఫ్రిజిరేటర్లు, గ్రైండర్లు, మిక్సర్ల వంటి ఆకర్షణీయమైన బహుమతులను అందజేయనున్నారు. పౌరులు తమ పన్నులను పురమిత్రలోని మున్సిపాలిటీ కార్యాలయంలో నేరుగా కానీ లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కానీ తక్షణమే చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## రాజమండ్రి ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్లో రగడ

- మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పై ఫిర్యాదు చేయటానికి వెళ్ళిన వైఎస్ఆర్సిపి నేతలు
- ఫిర్యాదు రశీదు ఇవ్వటానికి నిరాకరించిన సిఐ బాజీలాల్
- సీఐ తీరును నిలదీసిన ఎంపీ భరత్



**(మనసులో మాట) మార్చి 28 :** దళితుల గురించి దళిత సంఘాల గురించి ఆడియోలో ఆదిరెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడారు, నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరగాలని డిమాండ్ చేసాం, ఫిర్యాదు రశీదు ఇవ్వమని సి ఐ వాదించటం దారుణం. ఆడియోలో అప్పారావు ఎస్సీ వర్గాల పట్ల మాట్లాడిన తీరు చూస్తే అత్యంత దారుణంగా ఉంది. ఆదిరెడ్డి అప్పారావు ఆడియోలను నేషనల్ ఫోరెన్సిక్ లాబరేటరీ పంపించాలి. ప్రత్యేకంగా ఈ వ్యవహారంపై ఎంక్వయిరీ వేసి నిజానిజాలు నిర్ధారించాలి లేదంటే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. గంటసేపు వాగ్వాదం చేస్తే అకనాలెడ్జిమెంట్ కాపీ ఇచ్చారు. భరత్ గారితో పాటు రాజమండ్రి యస్ సి విభాగం అధ్యక్షులు తిరగాటి దుర్గారావు, రాష్ట్ర యస్ సి విభాగం అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్, మార్తి నాగేశ్వరరావు, దాసీ వెంకటరావు, గారా చంటి, అల్లు జయరాజ్, సుందర్ సింగ్, శివ, విజయ్, పులి సాగర్, చిన్నా, కొవ్వడ కృష్ణ, దొమ్మేటి రాజు తదితరులు పాల్గొన్నారు..

# కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

- నియోజకవర్గంలో అన్ని రోడ్లు పూర్తి చేసేలా ప్రణాళికలు
- రోడ్లు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం
- తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి - రూ. 2 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**తణుకు (మనసులో మాట)మార్చి 28..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. తణుకు నియోజవర్గంలో దశలవారీగా రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరితగతన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. శనివారం తణుకు పట్టణంలోని కప్పల వెంకన్న సెంటర్ నుంచి వీకే కన్వెన్షన్ హాల్ వరకు సుమారు 500 మీటర్లు మేర రూ. 2 కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణంపై పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. తణుకు నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం త్వరితన పూర్తి చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు చెప్పారు. ముఖ్యంగా తణుకు మున్సిపల్ కార్యాలయం నుంచి ఇరగవరం రోడ్డు కాలనీ కొండాలమ్మ గుడి వరకు రూ. 3 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణంతో పాటు తేతలి వై జంక్షన్ నుంచి మహిళా కాలేజీ వరకు సుమారు మూడు కిలోమీటర్లు మేర రాష్ట్రపతి రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపారని త్వరలోనే వీటి నిర్మాణాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో రైల్వే స్టేషన్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయగా తిరిగి మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశామని గుర్తు చేశారు. తణుకు పట్టణంలోని ప్రధానమైన రోడ్లు సిమెంట్ రోడ్లుగా నిర్మాణం చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. తణుకులో నూతనంగా ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రోడ్ల నిర్మాణంతోపాటు అభివృద్ధి, సంక్షేమాన్ని అన్ని విధాలుగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గుంతల రోడ్లతో ఎన్నో ఇబ్బందులు అవస్థలు పడ్డామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో దాదాపు రూ. 4 వేల కోట్లు వ్యయంతో రోడ్ల నిర్మాణంతోపాటు మరమ్మత్తులు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,తణుకు మున్సిపల్ కమిషనర్ టి, రామ కుమార్ పాల్గొన్నారు.

### ఆకివీడు పెదపేట రామాలయ పునర్నిర్మాణానికి

# అందరూ సహకరించాలి

- కొందరు మతం మారినంత మాత్రాన....ఆలయ చరిత్ర, పవిత్రత మారవు
- త్వరలో వి హెచ్ పి ఆధ్వర్యంలో దివ్యమైన, భవ్యమైన రామాలయ నిర్మాణం
- అధికారుల విజ్ఞప్తి మేరకే రామాలయ సందర్శన విరమణ
- కేంద్ర ఉక్కు భారీపరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



**ఆకివీడు, (మనసులో మాట) మార్చి 28 :** ఆకివీడు పెదపేటలో పవిత్రమైన శ్రీరామనవమి పర్వదినాన రామాలయ సందర్శనకు వెళ్లిన కూటమి కార్యకర్తలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. శనివారం ఆకివీడులోని బిజెపి మండల అధ్యక్షురాలు నాగమణి నివాసంలో కూటమి నేతలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీరామనవమి నాడు ఉండి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు రామాలయాన్ని సందర్శించి వెళ్లిన తర్వాత కూటమి కార్యకర్తలపై భౌతిక దాడులు చేయటం తీవ్ర విచారకరమని ఈ సంఘటన ను సభ్య సమాజం తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉందన్నారు.

పెదపేట రామాలయం స్థలం ఏమాత్రం వివాదాస్పదం కాదని, అక్కడ ఎప్పటి నుంచో ఆలయం, రాముని విగ్రహాలు ఉన్నాయని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో కొందరు మత మార్పిడి చేసుకున్నంత మాత్రాన అక్కడ పూర్వం నుంచి ఉన్న ఆలయ చరిత్ర, పవిత్రత, సంస్కృతి ఏమాత్రం మారవు అనేది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. గతంలో హిందువులుగా ఉండి మత మార్పిడి చేసుకున్న వారు ఇప్పుడు ఆలయ పునర్నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూడటం సమంజసం కాదని, మత మార్పిడి చేసుకున్న వారు ఎస్సీ రిజర్వేషన్లు అనుభవించడానికి అనర్హులని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను స్వయంగా రామాలయాన్ని సందర్శించాలని భావించినప్పటికీ, జిల్లా కలెక్టర్, ఎస్పీలు శాంతిభద్రతల దృష్ట్యా సహకరించాలని కోరడంతో ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధి గా వారి విజ్ఞప్తిని మన్నించి పర్యటన విరమించుకున్నట్లు శ్రీనివాస వర్మ తెలిపారు. పెదపేటలో రామాలయం ఉన్న విషయాన్ని అందరూ అంగీకరిస్తున్నారని, కేవలం మతం మారామనే సాకుతో పునర్నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూడటం సమంజసం కాదన్నారు. మతమార్పిడులకు తాము వ్యతిరేకం అని స్పష్టం చేశారు. అభ్యంతరాలు వ్యక్తం చేసే వారి మూలాలు హిందూయిజంలో ఉన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కచ్చితంగా రామాలయాన్ని పునర్నిర్మిస్తామని, ఈ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తి లేదని శ్రీనివాస వర్మ తేల్చి చెప్పారు.

**రాజకీయాలకు తావులేకుండా వి హెచ్ పి ఆధ్వర్యంలో నిర్మాణం:**

పెదపేట రామాలయ అభివృద్ధి విషయంలో ఎటువంటి రాజకీయాలకు తావు లేదని, కేవలం స్థానిక హిందూ సమాజం విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వివరించారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, హిందూ జాతి జాగృతం కోసం పనిచేసే విశ్వహిందూ పరిషత్ ( వి హెచ్ పి) ఆధ్వర్యంలో స్థానిక ప్రముఖులు, ప్రజాసంఘాలతో కలిసి భవ్యమైన రామాలయాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. దాడి చేసిన వర్గం నుండి కూడా కొందరు పెద్దలు తనకు ఫోన్ చేసి ఆలయ నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారని, అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పోలీసు అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఈ దాడి వెనుక ఉన్న అసలు కారణాలు, ఎవరి ప్రోత్సాహం ఉందనేది విచారణలో బయటపడుతుందని, తాను కూడా ఉన్నతాధికారుల నుండి నివేదిక తెప్పించుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ జుత్తిగ నాగరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ వర్మ, ఆకివీడు సహకార సంఘం త్రిసభ్య కమిటీ చైర్మన్ ముత్యాల రత్నం, టిడిపి నాయకులు మోటుపల్లి ప్రసాద్, కూటమికి కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాకినాడ కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

### కలెక్టరేట్ లోని పరిసరాలను శుభ్రం చేసిన డీఆర్ఓ డాక్టర్ తిప్పేనాయక్, కలెక్టరేట్ సిబ్బందితో ...

**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మూడవ శనివారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో డీఆర్ఓ డా.టి.తిప్పేనాయక్ ఆధ్వర్యంలో పౌరసరఫరాలు, వికాస సంస్థ అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులతో కలసి నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని పరిసరాలను, రోడ్లను శుభ్రం చేశారు. జిల్లా రెవిన్యూ అధికారి డాక్టర్. టీ. తిప్పే నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా మూడవ శనివారం సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మార్చి నెల జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్ అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.అనంతరం డీ. ఆర్. ఓ. తో పాటుగా సిబ్బంది మానవహారం గా ఏర్పడి అందిరిచే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం



**పిఠాపురం, ( మనసులో మాట) మార్చి 28:** పిఠాపురం పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ దంపతులు తెలుగుదేశం శ్రేణులు ఘనంగా శనివారం ప్రారంభించారు. స్థానిక ఉప్పాడ గేటు సమీపంలో నిర్మించిన నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శ్రేయసుకు, ప్రజల యొక్క అభివృద్ధి సంక్షేమాలకు కృషి చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో రాష్ట్ర ప్రజానీకానికి తెదేపా సేవలు మరింత విస్తృతం చేస్తామన్నట్లు తెలిపారు.

## "తలాష్" రాష్ట్రస్థాయి ఫెస్ట్ ను విజయవంతం చేయండి

### - బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ప్రసన్నశ్రీ



**రాజమహేంద్రవరం, మార్చి , 28 (మనసులో మాట).. :** కాకినాడలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీ నిర్వహిస్తున్న తలాష్ స్టేట్ లెవెల్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఫెస్ట్ ను విజయవంతం చేయాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ పిలుపునిచ్చారు. విద్యార్థుల్లోని సృజనాత్మక అంశాలను వెలికితీయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలతో పాటు రాష్ట్రంలోని కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విద్యార్థులందరూ ఈ ఫెస్టివల్ లో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ ను లేదా 9492431067 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ ప్రశాంతిశ్రీ, ప్రోగ్రాం కన్వీనర్ డా ఎల్ మధు కుమార్ మరియు విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన నిధులు

# వివిధ అభివృద్ధి పనులు పూర్తిచెయ్యాలి

- మిగిలి ఉన్న నిధులు వెచ్చించకపోతే, వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధులు సక్రమంగా మంజూరు కావు.
- ఏప్రిల్ 02 తేదీన జరిగే డిఆర్ సి సమావేశమునకు నియోజక వర్గాలు,శాఖలు వారీగా పూర్తిస్థాయి నివేదికలు 30 వ తేదీకి అందించాలి - జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి





**ఏలూరు, మార్చి 28(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం కేంద్ర ప్రభుత్వ ద్వారా మంజూరు అయిన 30 స్కీములుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖలు వారీగా కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన నిధులు, ఇప్పుడు వరకు చేసిన ఖర్చు, మిగిలి ఉన్న నిధులు అడిగి తెలుసుకుని అవి పూర్తిస్థాయిలో పనులు పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టరు సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతం చేసి, మిగిలి ఉన్న నిధులకు సంబంధించి పనులను పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 02 తేదీన జరిగే డిఆర్ సి సమావేశమునకు నియోజక వర్గాలు, శాఖలు వారీగా పూర్తిస్థాయి నివేదికలు 30 వ తేదీ నాటికి అందించాలని ఆదేశించారు. సిఎస్ఎస్ మిగిలి ఉన్న నిధులకు సంబంధించి పనులు పూర్తి చేయలేకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధులు సక్రమంగా మంజూరు కావని స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రజలకు నేరుగా లాభం చేకూర్చే కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏవి పెండింగులో ఉండకూడదని, ప్రతి శాఖ తమకు వచ్చిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించాలని అన్నారు. కేటాయించిన అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేసి, అభివృద్ధి పనులు ప్రజలకు వాడుకలోకి తేవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, ఉపాధి, గృహ నిర్మాణం, తాగునీరు, విద్య, ఆరోగ్యం, ఐసిడియస్, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, తదితర శాఖలు సంబంధించిన పథకాలు అమలుపై అధికార్లు ప్రత్యేక దృష్టి సారించాలని, గడువు లోగా లక్ష్యాలు పూర్తిచెయ్యని అధికారులుపై శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు.

## జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన నేపాల్ ప్రతినిధి బృందం



**ఏలూరు, మార్చి , 28 (మనసులో మాట)..** ఏలూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విధానాలను అధ్యయణం చేయడానికి నేపాల్ దేశానికీ చెందిన 8 మంది ప్రతినిధుల బృందం ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలంలో శనివారం పర్యటించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు రామగోపాల్ తోటను సందర్శించి, నిమ్మ మరియు కొబ్బరి పంటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఎలా సాగు చేస్తున్నారో పరిశీలించారు. రుచికరమైన, పోషకవంతమైన ఆహారం మరియు నేల ఆరోగ్యం మెరుగుపడటానికి ప్రకృతి వ్యవసాయానికి మారిన తన అనుభవాలను రైతు వివరించారు. అలాగే పాకలపాటి శరత్ కోకో మరియు కొబ్బరి తోటల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల అమలు గురించి వివరించి, తోటల పంటల్లో వీటి ప్రయోజనాలను తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వెంకటేష్ సమన్వయం చేసి, వ్యవసాయ శాఖ మరియు రైతు సాధికార సంస్థ (=ఞూ) కలిసి ప్రకృతి వ్యవసాయాన్ని ఎలా ప్రోత్సహిస్తున్నాయో వివరించారు. ఐసీఆర్పీలు, యూనిట్ ఇన్చార్జ్లు, ఎఫ్ఎమ్టీల పాత్రతో రైతులను రసాయన వ్యవసాయం నుండి ప్రకృతి వ్యవసాయానికి మార్చే విధానంపై చర్చించారు.

తదుపరి బృందం వెంకటకృష్ణాపురం గ్రామంలో కె. నవీన్ కుమార్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అక్కడ డ్రాగన్ ఫ్రూట్, అరెకనట్, ఆయిల్ పామ్, కూరగాయలు వంటి పంటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ప్రస్తుత కాలంలో మార్కెట్లో లభిస్తున్న పంటల్లో నాణ్యత తగ్గిపోవడంతో ప్రజలు రసాయనాలను ఎక్కువగా తీసుకుంటున్నారని, అయితే సహజ పద్ధతుల్లో పండించిన పంటలను ఒకసారి రుచి చూసిన తర్వాత వినియోగదారులు నేరుగా రైతుల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారని రైతు తెలిపారు. తదుపరి గుండుగోలాను కుంటలోని ఒబిలిసెట్టి గోపాలకృష్ణ గారి బయో రిసోర్స్ సెంటర్ను సందర్శించి, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, అగ్నాస్త్రం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి కషాయాల తయారీ మరియు వినియోగ విధానాలను తెలుసుకున్నారు. అలాగే "ఎనీ టైమ్ మనీ (ఏటీఎం)" మోడల్ను పరిశీలించి, వివిధ రకాల కూరగాయల సాగుతో రోజువారీ ఆదాయం ఎలా పొందవచ్చో అవగాహన పొందారు.

అదనంగా, మెంటర్ ఇంటర్న్ జంగ గణేష్ పొలంలో అరెకనట్, కోకో, కొబ్బరి, పసుపు, ఆయిల్ పామ్ మరియు కూరగాయలతో కూడిన 5-లేయర్ మోడల్ను ప్రదర్శించారు. ఈ సందర్శనలో ప్రతినిధులు అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి సహజ ఇన్పుట్ల వినియోగాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి,వాటి ప్రాముఖ్యతను అభినందించారు.నేల నాణ్యతను స్వయంగా చేతులతో పరిశీలించి ప్రకృతి వ్యవసాయం ప్రభావాన్ని గుర్తించారు.

రసాయన రహితంగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్న రైతుల కృషిని ప్రతినిధి బృందం ప్రశంసిస్తూ, రైతుల ఆదాయం, నేల ఆరోగ్యం మరియు ప్రజల శ్రేయస్సు పెంపుకు ప్రకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని అభిప్రాయపడ్డారు. ప్రకృతి వ్యవసాయం విధివిధానాలు అంత చాలా కొత్తగా ఉంది అని బృందం తెలియజేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైలా సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు...

**ఏలేశ్వరం (మనసులో మాట మార్చి) 28..** ఏలేశ్వరం నగర పంచాయతీలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పైలా సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యం లో భారతీయ జనతా పార్టీ ఆఫీసులో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమం లో శుక్రవారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ కార్యాలయం లో కలుసుకొని రాత్రి అక్కడే బస చేసి శనివారం ఉదయం తెల్లవారుజామునే లేచి యోగా ఆసనాలు వేసి ఆ తదుపరి అల్పాహారం భుజించిన తర్వాత భారతీయ జనతా పార్టీ జిల్లా నుంచి వచ్చిన పెద్దలతో వివిధ కాలాంశముల గురించి మాట్లాడు కున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ విశిష్టత గురించి సవివరంగా అందరికి అవగాహన అయ్యే విధంగా వివరించడం జరిగింది. తదనంతరం అందరూ భోజనాలు చేసి మరి కొంతసేపు తిరిగి కార్యక్రమం నిర్వహించుకుని అనంతరం ముగించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఏలేశ్వరం అర్బన్ మండలాధ్యక్షుడు పైల అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షుడు నీలి సురేష్, జిల్లా నుంచి వచ్చిన కుండల సాయికుమార్, సింగిలీదేవి సత్తిరాజు, ఉమ్మడి వెంకట్రావు, డి,వీఎస్ రాజు, గంగాధర్, లా తోపాటు చింతల పాండవులు, కర్రోదు గణేష్, పొన్నాడ సత్తిబాబు, రౌతు వెంకన్న బాబు, సామంతుల భక్తాంజనేయ, పొట్లూరి అప్పారావు, గండేటి వేణు, కూరాకుల రాజా, నీరుకొండ సత్యనారాయణ, తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజలకు అండగా మోదీ ప్రభుత్వం

## పెట్రోల్, డీజిల్ ధరలపై సుంకం తగ్గింపు పై హర్షం



**మండపేట (మనసులో మాట ) మార్చి 28..** ప్రజలకు అండగా మోదీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలపై సుంకం తగ్గింపు పై సీనియర్ బీజేపీ నేత కోన సత్యనారాయణ శనివారం ఒక ప్రకటన లో హర్షం వ్యక్తంచేశారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచమంతా ఇందన సంక్షోభంతో అల్లాడుతుంటే మనదేశంలో మాత్రం సామాన్య, మధ్య తరగతి ప్రజలపై భారం పడకుండా పెట్రోల్, డీజిల్ పై సుంకం భారీగా తగ్గించి ఇంధన బారం,కొరత లేకుండా చేయడంతో ప్రధానమంత్రి మోదీ ఆర్థిక భారం లేకుండా చేశారన్నారు. పెట్రోల్, డీజిల్ సుంకం తగ్గింపు వల్ల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర వస్తువులు ధరలు అదుపులో ఉంటాయని అన్నారు. మోదీ పాలనలో దేశాభివృద్ధి ప్రజలు రెండు కళ్లుగా పాలనచేస్తూ ప్రజలపై భారం పడకుండా సుంకం తగ్గిచారని అన్నారు..

# కాజులూరు పర్యటించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాజులూరు (మనసులో మాట) మార్చి 28..** మండలం లోని చేదువాడ అంగన్వాడి కేంద్రం, కాజులూరు సచివాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ . జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం కాజులూరు మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కాజులూరు మండలం చేదువాడ అంగన్వాడి కేంద్రం, కాజులూరు సచివాలయం స్థానిక సబ్ సెంటర్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ కాజులూరు మండలం చేదువాడ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని వసతులు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్ల నాణ్యత, తాగు నీరు, పరిసరాల శుభ్రత వంటి అంశాలను పరిశీలించి, చిన్నారుల హాజరు, ఆరోగ్యం, పౌష్టికాహార పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముచ్చటించి వారి అభ్యసించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ, తాగునీరు సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ జిల్లా కలెక్టర్ ను కోరారు. కాజులూరు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ అకాస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. హాజరు, మూమెంట్ రిజిస్టర్లును తనిఖీ చేశారు. రీ సర్వే, సచివాలయం ద్వారా గ్రామస్తులకు అందిస్తున్న సేవలు వివరాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. సచివాలయం సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. స్థానిక సబ్ సెంటర్ ను పరిశీలించి ఏఎన్ఎం ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి స్థానిక రెవిన్యూ అధికారి శివకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో కార్మికులకు తగిన ఏర్పాట్లు చేయాలి

## - అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుధా మాధవి



**రాజోలు మార్చి 28 మనసులోమాట:** వేసవిలో కార్మికులకు పనిచేసే ప్రదేశంలో వడదెబ్బ తగలకుండా తగిన ఏర్పాట్లు చేయాలని లేబర్ అసిస్టెంట్ ఆఫీసర్ ఎ.సుధా మాధవి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం లక్కవరం గ్రామంలో చాంబర్ కామర్స్ అధ్యక్షుడు రుద్రరాజు గోపాలకృష్ణరాజు అధ్యక్షతన శనివారం జరిగిన కార్యక్రమానికి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుధా మాది పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులందరికీ పని ప్రదేశంలో చల్లని తాగునీరు అందించాలినీ, కార్మికులు నేరుగా సూర్యరష్మికి గురికాకుండా జాగ్రత్త వహించాలని, వడగాల్పులు ఎక్కువగా ఉంటే 12 గంటల నుండి 4 గంటల వరకు పనులు నివారించేలాగ చర్యలు చేపట్టాలని అన్నారు. దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీలు మరియు భవన మరియు ఇతర నిర్మాణ కట్టడాలలో పనిచేసే కార్మికులు మరియు కర్మగారాలలో పనిచేసే కార్మికులకు వారి యాజమాన్యం పైన తెలిపిన విధంగా సూచనలు పాటించి, కార్మికులందరినీ అధిక ఉష్ణోగ్రత భారీ నుండి తమ ఆరోగ్యలను యజమాన్యం కాపాడేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అధ్యక్షులు గోపాలకృష్ణరాజు మాట్లాడుతూ కార్మికులకు ఏ విధమైనటువంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు పలచోళ్ళ రాంబాబు, కార్యదర్శి యాతం కృష్ణ, కోశాధికారి బొడ్డపాటి రవి, పలచోళ్ళ నారాయణరావు, ముదునూరి హరి రామలింగ రాజు, అప్పారి సత్తిబాబు, కడియాల సూర్యప్రకాశ రావు, అరిగెల సూర్యప్రకాశ్రావు, బొడ్డపాటి బుజ్జి, తోట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఛాంబర్ తరపున సుధా మాధవిని సాలువ కప్పి అభినందించారు.

## సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈఎస్) 2024

# జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

## ఏప్రిల్ 20 వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** కాకినాడ జిల్లా పరిధిలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (ఎం ఎస్ ఎం ఈ ఎస్ ) 2024 జాతీయ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరారు.

యం ఎస్ యం ఈ లలో వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించడం, నాణ్యమైన అభివృద్ధికి తోడ్పడే పారిశ్రామికవేత్తల సేవలను గుర్తించి గౌరవించడం లక్ష్యంగా భారత ప్రభుత్వం యంఎస్ యంఈ మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో అవార్డులను ప్రదానం చేస్తోందన్నారు. ఏప్రిల్ 20 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అవార్డు విభాగాలుత యా రీ పారిశ్రామికవేత్తలు సాంకేతికంగా సమర్థవంతమైన తయారీ యూనిట్లు సేవా రంగం మధ్య తరహా సంస్థలు (మొత్తం పనితీరు) ఎగుమతులపై దృష్టి పెట్టిన సేవా సంస్థలు మహిళా పారిశ్రామికవేత్తలు సూక్ష్మ సేవా సంస్థలు మహిళా పారిశ్రామికవేత్తలు చిన్న సేవా సంస్థలు ఎస్ సి/ ఎస్టీ (ఎస్ సి /ఎస్ టీ ) వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలు చిన్న తయారీ సంస్థలు. ఎస్ సి/ ఎస్టీ(ఎస్ సి /ఎస్ టీ ) వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలు సూక్ష్మ సేవా సంస్థలు. ఎస్ సి/ ఎస్టీ(ర్స్ సి /ఎస్ టీ ) వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలు చిన్న సేవా సంస్థలు దివ్యాంగుల వర్గానికి చెంది న పారిశ్రామికవేత్తలు తయారీ సంస్థలు, దివ్యాంగుల వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలు సేవా సంస్థలు అర్హత గల యం ఎస్ యం ఈ (ఎం ఎస్ ఎం ఈ )యజమానులు క్రింది వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి సహాయం కొరకు, జనరల్ మేనేజర్,జిల్లా పరిశ్రమల కేంద్రం, కాకినాడను సంప్రదించగలరని, జిల్లాలోని అన్ని అర్హత గల ఎం ఎస్ఎం ఈ యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి కోరారు.

# గురు భవాని పాలిక సత్యనారాయణ ఆశీస్సులతో చలివేంద్రం ప్రారంభం

- పంద్రవాడ జంక్షన్‌లోని శ్రీ దుర్గా మల్లేశ్వర జగన్మాత - సదాశివ ప్రశాంత మందిరం కేంద్రంగా ఏర్పాటు
- శ్రీ సద్గురు సాయిబాబా ట్రస్ట్ నిర్వాహకులు - సాయిరాం, మీనాక్షి దంపతుల ఆధ్వర్యంలో వరుసగా రెండో ఏట కార్యక్రమం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త - డా.చప్పిడి వెంకటేశ్వరరావు, పంచాయితీ సెక్రటరీ కసరపు చంటి





**సామర్లకోట (మనసులో మాట) మార్చి 28..** సామర్లకోట మండలం పంద్రవాడ జంక్షన్‌లోని శ్రీ దుర్గా మల్లేశ్వర జగన్మాత సదాశివ ప్రశాంత మందిరం వద్ద ఆలయ వ్యవస్థాపకులు పాలిక సత్యనారాయణ గురు భవాని ఆశీస్సులతో శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీ సద్గురు సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది. ఆలయ వ్యవస్థాపకులు సత్యనారాయణ,గురుభవాని వరలక్ష్మి దంపతులు చలివేంద్రాన్ని ప్రారంభించగా, ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ సామాజికవేత్త,డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి కసరపు చంటి రిబ్బన్ కత్తిరించారు. ఈ సందర్భంగా బాటసారులకు మజ్జిగ, రస్నా పంపిణీ చేయగా సుమారు 1000 మందికి పైగా దాహార్తిని తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు సత్యనారాయణ గురుభవాని మాట్లాడుతూ ఈరోజు నుండి ప్రారంభమైన ఈ చలివేంద్రం మూడు నెలల పాటు కొనసాగుతుందని అదే విధంగా అమ్మవారి పేరు మీద తాము మజ్జిగ ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. వేసవిలో దాహార్తి నివారణకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అవసరమని గురు భవాని అభిప్రాయపడ్డారు. ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండు వేసవిలో ఈ చలివేంద్రాల ద్వారా అందించే మంచినీరును సైతం దాహార్తితో ఉన్న బాటసారులు అమృతంగా భావిస్తారని అభిప్రాయపడ్డారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సద్గురు ట్రస్ట్ వారు ప్రజల్లో మంచి ఆదరణ పొందారని, భవిష్యత్తులో వారు చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సద్గురు సాయిరాం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు సాయిరాం మీనాక్షి దంపతులు మాట్లాడుతూ కొంతమంది దాతల సహకారంతో ఎన్నో ఏళ్లుగా ఈ చలి వేంద్రాల నిర్వహణ జరుగుతుందని అలాగే ఈ పంద్రవాడ జంక్షన్లో వరుసగా రెండవ సంవత్సరం చలివేంద్రం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు దాతలు మజ్జిగ,రసనా,చల్లని నీరు అందించడానికి ఇప్పటికే ముందుకు వచ్చారని వారందరి సహకారంతో ఈ ఏడాది చలివేంద్రాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. పంద్రవాడ గ్రామపంచాయతీ కార్యదర్శి కసరపు చంటి మాట్లాడుతూ ఇలాంటి మహత్తర కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు సద్గురు సాయిరాం ట్రస్ట్ వారికి, జగన్మాత ప్రశాంత మందిరం వ్యవస్థాపకులు సత్యనారాయణ గురు భవానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాకినాడ పిఠాపురం ప్రధాన రహదారి కావడం వల్ల నిత్యం వేలాదిమంది బాటసారిలు ఈ వేసవిలో చలివేంద్రాన్ని వినియోగించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. తాము కూడా సామాజిక బాధ్యతగా ఈ చలివేంద్రాన్ని భావించి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలిక రోజ్ కుమార్ రామలక్ష్మి దంపతులు, పాలిక మోహన్ కుమార్ ఉషాదేవి దంపతులు,పెంకె సత్యనారాయణ,జి.శ్రీను గీసాల శ్రీను, కాకి విజయ్ కుమార్, కొప్పిశెట్టి మణేశ్వరరావు, వి. ఆదినారాయణ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.




## జగ్గంపేట హైస్కూల్ లో

# అటల్ టింకరింగ్ ల్యాబ్ బూట్ క్యాంప్

**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 28..** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జిల్లా విద్యాశాఖ అధికారి కాకినాడ మరియు డీఎస్ఓ ఎంఎస్ శ్రీనివాస్ వినీల్ సూచనలు మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ టీవీఎస్ రంగారావు అధ్యక్షతన మూడు రోజుల పాటు అటల్ టింకరింగ్ ల్యాబ్ బూట్ క్యాంప్ నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు రాయి స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర రావు హాజరయ్యారు. ఏటీఎల్ బూట్ క్యాంపులో మూడు రోజులపాటు 22 మంది బాలురు 24 మంది బాలికలు పాల్గొనడం జరిగింది. విద్యార్థులు ఈ క్యాంప్ నందు తొమ్మిది ప్రాజెక్టులు తయారు చేశారు. త్రీడి ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ సిములేషన్, ఆటోమేటిక్ వాటర్ టాప్, పెడల్ బోట్, పేపకుర క్రాఫ్టింగ్, వాటర్ ల్యాంప్, టచ్ సెన్సార్ ప్రాజెక్ట్, హైఫై ప్రాజెక్టు, రీడ్ స్విచ్ ప్రాజెక్టులు మూడు రోజులపాటు విద్యార్థులు ప్రదర్శించినారు. స్టార్ ఫెచ్ ఇన్నోవేషన్ నుండి కృష్ణవేణి మెంటార్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎటిఎల్ హబ్ స్కూల్ ఇన్చార్జ్ ఎం కళ్యాణ చక్రవర్తి, ఏటీఎల్ ఇన్చార్జ్ కె. బంగారయ్య, సీనియర్ ఉపాధ్యాయులు డి బాబురావు, మూర్తి, సైన్స్ ఉపాధ్యాయులు హుస్నారా బేగం, వెన్న శ్రీనివాస్ రావు, ప్రసాద్, వి. చిన్న పాల్గొన్నారు.

# మహారాణి బ్రాస్ స్టాల్ ప్రదర్శన ప్రారంభం



**భీమవరం, మనసులో మాట మార్చి 28 :** మహారాణి బ్రాస్ స్టూడియో ప్రత్యేక బ్రాస్ హ్యాండ్ క్రాఫ్స్ స్టాల్ ను భీమవరం ఆనంద ఇన్ లో జరుగుతున్న ఫన్ ల్యాండ్ సమ్మర్ స్ప్లాష్ లో శనివారం ప్రారంభించారు. స్టాల్ హెడ్ స్వర్ణశ్రీ మాట్లాడుతూ ఎవరికైనా గిఫ్ట్ ఇవ్వాలంటే బంగారం,వెండి ఐటమ్స్ తరువాత నెక్స్ట్ బెస్ట్ బ్రాస్ ఐటెం అని మన అందరికి తెలిసిందేనని, అందుబాటులో ఉండే ధరలతో ఎన్నో రకాలు ఐటెమ్స్ మా ఈ స్టాల్ లో లభ్యమవుతాయన్నారు. శనివారం, ఆదివారం రెండు రోజులపాటు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆన్ లైన్ లో కూడా సప్లై చేస్తామని లలిత, సుస్మిత, తన్మయ్ తెలిపారు చైతన్య భారతి అధ్యక్షులు రాయప్రోలు భగవాన్, పద్మావతి వెంకటేశ్వరస్వామి వంశపారంపర్య ధర్మకర్త, చైర్మెన్ మంతెన రామ్ కుమార్ రాజు, మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొండా రాంబాబు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, తదితరులు పాలుగొన్నారు.

# ఘనంగా సర్పంచ్ లకు సత్కారం



**అనపర్తి (మనసులో మాట) మార్చి 28:** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద, మండలంలోని వివిధ గ్రామ సర్పంచులను ఎంపీపీ తేతలి సుమ సూర్యచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులను ఘనంగా సత్కరించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సర్వసభ సమావేశం ఎంపీపీ తేతలి సుమ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఇటీవల మృతి చెందిన బలబద్రపురం గ్రామ సర్పంచ్ బుంగ రామారావు రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులు అర్పించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జరుగుతున్న నివేదికలను వివరించారు. సభ్యులు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం ఎంపీపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమలను తెలియజేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులు చెప్పే సమస్యలను పరిష్కరించే దిశగా తీసుకువెళ్లాలన్నారు. అనంతరం వచ్చే నెల రెండో తేదీతో ముగిస్తున్న సర్పంచులను బిక్కవోలు సర్పంచ్ సుమలత, పందలపాక సర్పంచ్ సబ్బారపు పద్మావతి, పూలపల్లి సర్పంచ్ బండారు రమ్య, ఆరికరేవుల రెడ్డి నాగ వేణి, తోస్సిపూడి కొవ్వూరు సీతారత్నం, కొమరిపాలెం సర్పంచ్ వాసంశెట్టి రవికుమార్ తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీమతి జుత్తుక సూర్య కుమారి, బిక్కవోలు మండల ప్రత్యేక అధికారి శ్రీమతి తోట శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శ్రీమతి కర్రీ సత్య గౌరీ,రాష్ట్ర ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి బేర వేణమ్మ ,శ్రీ పల్లి వాసు,చౌదరి,శ్రీ గొర్రెల త్రిమూర్తులు, రెడ్డి శ్రీనివాస్, తేతలి సూర్యచంద్ర రెడ్డి, కర్రీ శ్రీనివాసరావు, ఎన్డీఏ నాయకులు ప్రజాప్రతినిధులు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రానిక్స్ నైపుణ్యాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందంజ

**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎలక్ట్రానిక్స్ వ్యవస్థ రూపకల్పన తయారీ రంగానికి సంబంధించిన నైపుణ్యాభివృద్ధిలో ప్రధాన కేంద్రంగా అవతరించి, శ్రామిక శక్తి సామర్థ్యానికి సాంకేతిక పరిసర వ్యవస్థకు గణనీయమైన ఊతాన్ని అందిస్తోంది అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య పెంపు అంశాలను ఆయన ప్రాధాన్యంగా ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న విస్తృత అవకాశాలను వివరించారు. రాష్ట్రంలోని యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కల్పించడం ద్వారా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శ్రామిక శక్తిని తీర్చిదిద్దడం అత్యవసరం అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం మరియు దూరదృష్టితో రాష్ట్రం సాంకేతికత ఆధారిత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ, ఉన్నత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ఏర్పాటైన శిక్షణా మౌలిక వసతులు, లక్ష్యబద్ధంగా కేటాయిస్తున్న నిధులు, పరిశ్రమలతో అనుసంధానంగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు కలిసి ఆంధ్రప్రదేశ్‌ను ఈ రంగంలో అగ్రస్థానంలో నిలబెడుతున్నాయని సానా సతీష్ బాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 408 ప్రధాన మంత్రి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, 6 జన శిక్షణ సంస్థలు, జాతీయ శిక్షణార్థి ప్రోత్సాహక పథకం కింద 1,147 సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వీటితో పాటు 85 ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలు, 434 ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలు ఎలక్ట్రానిక్స్ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసే కార్యక్రమాలను చురుకుగా అమలు చేస్తున్నాయి. ఈ విస్తృత శిక్షణా వలయం రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల స్థాయిని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. గత ఐదేళ్లలో ప్రధాన మంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం కింద మాత్రమే ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ సంబంధిత కోర్సుల్లో 8,07,016 మందికి శిక్షణ అందించబడింది. దీనివల్ల ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి అవసరమైన నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి లభ్యత గణనీయంగా పెరిగింది. అదనంగా, కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న నైపుణ్యాభివృద్ధి పథకాల కింద రాష్ట్రంలో 22,370 మంది లబ్ధిదారులకు శిక్షణ ఇవ్వగా, 17,215 మందికి ధృవీకరణ పత్రాలు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమాల కోసం మొత్తం రూ. 14.43 కోట్లు వినియోగించబడినట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ రంగ నైపుణ్య మండలి ఆధ్వర్యంలో రాష్ట్రంలో 211 శిక్షణా కేంద్రాలు గుర్తింపు పొందాయి. ఇవి ఎలక్ట్రానిక్స్ సంబంధిత ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అదనంగా దేశంలోనే తొలి ప్రత్యేక క్వాంటం మరియు కృత్రిమ మేధస్సు విశ్వవిద్యాలయాన్ని అమరావతిలో స్థాపించేందుకు 2026 ఫిబ్రవరి 20న జాతీయ ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇది రాష్ట్రాన్ని ఆధునిక సాంకేతిక విద్య మరియు పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు. మొత్తంగా విస్తరిస్తున్న శిక్షణా మౌలిక వసతులు, భారీ స్థాయిలో జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యబద్ధ నిధుల వినియోగం, ఆధునిక సాంకేతిక విద్యాసంస్థల ఏర్పాటు ఇవి కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోని ఎలక్ట్రానిక్స్ తయారీ మరియు సెమీకండక్టర్ రంగాలకు ముఖ్య కేంద్రంగా నిలబెడుతున్నాయని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు.

## పాడా పీడీ గా డాక్టర్ ఎన్.వి. శివరాం ప్రసాద్ బాధ్యతల స్వీకరణ..




పిఠాపురం,( మనసులో మాట)మార్చి 28:
పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ నూతన ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా డాక్టర్ ఎన్.వి. శివరాం ప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన ఉప అటవీ సంరక్షణాధికారిగా, పి.ఆర్, ఆర్.డి కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ ప్లాంటేషన్స్ విభాగం లో పనిచేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పిఠాపురంలోని పాడా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం, ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్, పాడా చైర్మన్ సగిలి షాన్ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రచారం లేక మరుగునపడిన ఆలయం

- నేడు శ్రీ వెంకటేశ్వర స్వామి తీర్థ మహోత్సవం - పళ్ళవారిపాలెం లో తీర్థ ఏర్పాట్లు
- ప్రచారం లేక మరుగునపడిన 200 యేళ్ల క్రితం ఆలయం
- శిధిలావస్థలో ఉండడం కారణం గా పునః నిర్మాణం కు సన్నాహాలు





**ఐ. పోలవరం (మనసు లో మాట) మార్చి 28..** చరిత్ర ప్రసిద్ధి గాంచిన స్వయంభూ క్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం జరిగినప్పుడే ముమ్మిడివరం మండలం అప్పటి తాణేలంక పంచాయతీ పరిధిలో పళ్ళవారిపాలెం లో కూడా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించారు. ఈ ఆలయం తీర్థ మహోత్సవం అప్పట్లో నెల రోజులు పాటు అంగరంగ వైభవంగా సాగేది. ఈ తీర్థం కి కుండల తీర్థం గా ప్రసిద్ధి చెందింది. చిన్న పిల్లలకు తలనీలాలు ఇవ్వడానికి కోనసీమ నలు వైపులు నుండి ఎందరో చిన్నారులను ఆలయం కి తీసుకొని వొచ్చేవారు. ఈ ఆలయం లో ఎందరో వివాహాలు జరిగేవి, జరుగుతున్నాయి. కాల క్రమం లో కోనసీమ లో అప్పనపల్లి, అమలాపురం లో ఆలయాలు నిర్మించడం మరియు ఈ ఆలయం ప్రచారం నోచుకోక ఆలయం గురించి ప్రస్తుత తరానికి దీని ప్రసిద్ధి తెలియడం లేదు.



వేద పండితులు పాణంగపల్లి గోపాలకృష్ణమాచార్యులు, అర్చకులు వేద పండితులు భక్తజనం నడుమ స్వామి వారి కల్యాణాన్ని వాడపల్లి వెంకన్న కల్యాణం రోజునే ఈ కళ్యాణం కూడా నిర్వహిస్తారు . స్వామివారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పిస్తారు . ఉదయం స్వామి వారికి మేలుకొలుపు, పంచామృత అభిషేకాలు, నిత్యోపాసన, బలిహరణ, నీరాజనం మంత్రపుష్పం, వేద పారాయణ నిర్వహిస్తారు. తొలుత స్వామి వారిని పెండ్లి కుమారునిగా, అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగా పట్టు వస్త్రాలతో అలంకరిస్తారు. అత్యంత వేడుకగా తలంబ్రాలు పోయిస్తారు. సాయంత్రం గరుడ వాహనంపై స్వామికి సన్నాయి, మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకు వచ్చి వైభవంగా కల్యాణం నిర్వహిస్తారు . కంకణధారణ కన్యాదానం, సూత్రధారణ, యజ్ఞోపవీత ధారణ, వరపూజ, తలంబ్రాలు తదితర తంతులు కన్నుల పండుగగా నిర్వహిస్తారు. పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని తిలకిస్తారు . కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తారు

**ఆలయ చరిత్ర ఎంతో విశిష్టం:**

ఈ ఆలయంలో ప్రత్యేకతలకు తగినట్లే ఆ దైవం అవతరించిన విధానానికి కూడా ఓ అద్భుత చరిత్ర ఉంది. ఈ ఆలయం సమీపంలో ఒక భక్తుడు నిత్యం వెంకటేశ్వర స్వామి నామస్మరణ చేస్తూ ఉండేవాడట ఒకరోజు స్వామి కలలో కనిపించి పక్కనే ఉన్న గౌతమీ గోదావరి లో నేను కొలువై ఉన్నాను. నువ్వు నన్ను వెలికి తీయి అనడం తో ఆ వ్యక్తి గోదావరి లో దూకి విగ్రహాలను తీయడం తో పక్కనే ఉన్న కొబ్బరి తోటలో ఒక గుడిసె వేసి ఆ విగ్రహాలను ఉంచారు. తర్వాత కాలంలో ఆలయం నిర్మాణం చేశారు. ఆలయం కి కోనసీమ లో అధిక సంఖ్యలో భక్తులు రావడం తో దేవదాయ శాఖ ఆధినంలోకి వెళ్ళింది.

**కల్యాణ మహోత్సవాలు ఇలా..**

పళ్ళ స్వామి జానికమ్మ దంపతులు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కి 10 ఎకరాలు దీప దూప నైవేద్యం నిమిత్తం రాసారు. అప్పటి నుండి పళ్ళస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు అంగరంగ వైభవం గా జరుగుతాయి. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాలు జరిగేవి. క్రమేపి 5 లక్షలు లోపు ఆదాయం ఉండే దేవాలయాలు అన్నీ కూడా సింగిల్ ట్రస్ట్ చేయడం తో ప్రస్తుతం ఆలయ అర్చకులు పాణంగపల్లి గోపాలకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాలు ఆదివారం ఘనంగా జరుగుతాయి

**ఆలయం పునః నిర్మాణం :**

ఎంతో చారిత్రిక నేపథ్యం ఉన్న ఈ ఆలయం నేడు శిధిలావస్థలోకి రావడం తో గ్రామస్తులు, దాతలు, భక్తులు విరాళాలతో స్థానిక ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు సహకారం తో ప్రభుత్వం కి సి. జీ. ఎఫ్ అమౌంట్ కట్టడం తో కోటి రూపాయల నిధులు శాంక్షన్ అయ్యాయి. గ్రామస్తులు ఆలయ అభివృద్ధి కోసం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకుని గా అభివృద్ధి కమిటీ చైర్మన్ గా చిక్కం శ్రీనివాసరావు ని ఎన్నుకుని ఆలయం ను పునః నిర్మాణం చేయదలచికున్నారు

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే వరకు పోరాటం ఆగదు...

- సుప్రీం కోర్టు తీర్పుపై పార్లమెంట్ లో చర్చ జరగాలి...
- 31 న విజయవాడ లో రౌండ్ టేబుల్ సమావేశం...
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు...
- దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని మానవహారం...



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 28..** భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కును దళిత క్రైస్తవులకు వర్తింపజేయడంలో జరుగుతున్న చారిత్రక అన్యాయం పై సుప్రీం కోర్టు తీర్పు పై పార్లమెంట్ లో చర్చ జరగాలి అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక జగన్నాథపురం బ్రిడ్జి వద్ద సామాజిక హక్కుల వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల తో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష రాత్రికి రాత్రే మాయం కాదని, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా కేవలం హిందూ దళితులకు మాత్రమే ఎస్సీ హోదాను పరిమితం చేశారు అని ఆ తర్వాత 1956లో సిక్కులకు, 1990 బౌద్ధులకు సవరణలు చేసి హోదా కల్పించిన ప్రభుత్వం క్రైస్తవ దళితులను విస్మరించడం ఆర్టికల్ 14 (సమానత్వం) మరియు ఆర్టికల్ 15 (వివక్ష రహితం) ఉల్లంఘనే అన్నారు. ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ) ప్రకారం ఒక వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించినందుకు గాను, అతనికి రాజ్యాంగపరంగా అందాల్సిన సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. జి ఓ యం ఎస్ నం . 341 (సాంఘిక సంక్షేమ శాఖ) ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దళిత క్రైస్తవులను 'బిసి-సి' (బి సి -సి ) వర్గంగా గుర్తించారు. అయితే, వీరికి అందుతున్న ఒక్క శాతం రిజర్వేషన్ వారి జనాభా ప్రాతిపదికన ఏమాత్రం సరిపోదని, వీరికి పూర్తిస్థాయి ఎస్సీ (రాజ) హోదా కల్పించాల్సిన అవసరం ఉందని మధు గుర్తుచేశారు. రాష్ట్రం లో అనేక ప్రాంతాల్లో ఉన్న వేలాది దళిత క్రైస్తవ కుటుంబాలు నేటికీ సామాజికంగా వెలివేతకు గురవుతున్నాయి. వీరికి ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (ఎస్ సి/ఎస్ టి అట్రాసిటీ చట్టం) రక్షణ లేకపోవడం వల్ల దాడులు జరిగినప్పుడు న్యాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికలో దేశవ్యాప్తంగా దళిత క్రైస్తవుల పరిస్థితి ఇతర ఎస్సీల కంటే హీనంగా ఉందని, మతంతో సంబంధం లేకుండా వారికి ఎస్సీ హోదా ఇవ్వాలని సిఫార్సు చేసింది అన్నారు. కుమారప్ప కమిటీ & సచార్ కమిటీ నివేదిక ప్రకారం క్రైస్తవ దళితులలో 75% పైగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. వీరు విద్య, ఉపాధి రంగాల్లో తీవ్రంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను సవరించి, దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవుల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి, విద్యార్థులకు ఎస్సీలతో సమానంగా స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సదుపాయాలు కల్పించాలి. మతం మారిన దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ఎస్ సి/ఎస్ టి అట్రాసిటీ చట్టంను వారికి కూడా వర్తింపజేయాలి అన్నారు. న్యాయం అనేది మతానికి బందీ కాకూడదు. సామాజిక వెనుకబాటుతనం ప్రాతిపదికన దళిత క్రైస్తవులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు అని మధు స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పు ఆదినారాయణ, జిల్లా కన్వీనర్ ఎం నాని, భవాని తదితరులు పాల్గొన్నారు.

# సామర్లకోటలో పట్ట పగలే చోరీ... దొంగలకు షాక్.



**సామర్లకోట ( మనసులో మాట) మార్చి 28;** సామర్లకోట కొత్తూరు వీధిలో శనివారం మధ్యాహ్నం మలిరెడ్డి సూర్యకాంతం అనే మహిళ ఇంటిలో దొంగలు పడి చోరీకి పాల్పడ్డారు. మహిళ మెడలో ఉన్న నగలు, చేతికి ఉన్న గాజులు లాక్కొని పారిపోయారు. మహిళ చోరీ విషయాన్ని తమ కుటుంబ సభ్యులకు వివరించారు. స్థానిక కౌన్సిలర్ బలుసు వాసు, స్థానికులు చోరీ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. చోరీ ఘటనపై వృద్ధురాలు మలిరెడ్డి సూర్యకాంతం మాట్లాడుతూ చోరీకి గురైన నగలు రోల్డ్ గోల్డ్ నగలంటూ వివరించారు. చోరీకి పాల్పడిన దొంగలకు బిగ్ షాక్ తగిలింది. చోరీ సమాచారం తెలుసుకున్న సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ ఘటన స్థలానికి చేరుకున్నారు. పట్టపగలే చోరీ ఘటనలు జరగటం పట్ల పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఒక విశ్రాంత ఉపాధ్యాయురాలు ఇంటిలో భారీ చోరీ జరిగింది. ఇలా వరుస దొంగతనాలు జరగటం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు



### ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ

# యూ.కొత్తపల్లిలో 'స్వచ్ఛ రథాలు' ప్రారంభం

### చెత్త ఇస్తే కిరాణా సరుకులు.. వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

**పిఠాపురం/ యూ. కొత్తపల్లి (మనసులో మాట) మార్చి 28:** గ్రామాలు పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కొత్తపల్లి మండలంలో శనివారం 'స్వచ్ఛ రథం' ఆటోలు, ట్రాక్టర్లను జనసేన నాయకులు ప్రారంభించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఓదూరి కిషోర్ తదితరులు పచ్చజెండా ఊపి వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, పిఠాపురం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే క్రమంలో పవన్ కళ్యాణ్ గారు ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇంటింటికీ వచ్చే స్వచ్ఛ రథాలకు మహిళలు చెత్తను అందజేస్తే, అందుకు ప్రతిఫలంగా కిరాణా సరుకులు ఇచ్చే వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామాల్లోని చెత్తను సేకరించి నేరుగా డంపింగ్ యార్డులకు తరలించేలా ఈ వాహనాలను రూపొందించారు. కార్యక్రమానికి ముందు నేతలు అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి శ్రీనివాస్, మండల అధ్యక్షులు రావు అక్షయ్ కుమార్, నాయకులు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### తొలి తిరుపతిలో స్వామి కళ్యాణానికి

# భారీ ఏర్పాట్లు





పెద్దాపురం (మనసులో మాట) మార్చి 28; యావత్ భారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రంలో 29 నుండి ఏప్రిల్ 3 వరకు శ్రీ భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామి దివ్య కళ్యాణ వేడుకలను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేపట్టినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. దేశంలోనే ప్రసిద్ధి చెందిన స్వయంభూ క్షేత్రమైన తొలి తిరుపతిలో స్వామి కళ్యాణ వేడుకలకు యావన్మంది భక్తులు తరలి రావాలని ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, రవి ఆచార్యులు కోరారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాల మేరకు స్వామివారి కల్యాణాన్ని పురస్కరించుకుని గ్రామంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని గ్రామ సర్పంచ్ మొయ్యిళ్ల కృష్ణమూర్తి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో యాత్రికులు భక్తుల కోసం చలువ పందిళ్లు, భోజన ఏర్పాట్లు కూడా చేపట్టడం జరిగిందని శ్రీనివాసరావు తెలిపారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్ప కాకినాడ ఎంపీ తంగిళ్ళ ఉదయ శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ తుమ్మ రామస్వామి బాబు తదితర ప్రజాప్రతినిధులు నేతలు భక్తులు స్వామి కళ్యాణానికి తరలి వస్తారని ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. స్వామి కళ్యాణ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరు సహకారం అందించాలని శ్రీనివాసరావు కోరారు

# పిఠాపురంలో భారీ అగ్నిప్రమాదం..

### - పుస్తకాల దుకాణం దగ్ధం





పిఠాపురం, (మనసులో మాట) మార్చి 28: స్థానిక కోటగుమ్మం సెంటర్ సమీపంలో గల 'గణేష్ ఎంపోరియం' పుస్తకాల దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో దుకాణంలోని పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు, తదితర స్టేషనరీ వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అర్ధరాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక అధికారి రామకృష్ణ వివరాల ప్రకారం.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటనలో సుమారు పది లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు.

# ప్రధాని మోడీ దౌత్య సంబంధాలు అభినందనీయం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** వివిధ దేశాలతో పరస్పర గుర్తింపు, శాంతియుత చర్చలు, ఒప్పందాలు, సహకారం పెంపొందించుకోవడంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలు అమోఘమని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక రమణయ్య పేటలో శనివారం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ లక్ష్యాలను సాధించడం లో ప్రధాని మోడీ అనుసరించిన తీరు ఇంటా, బయట ఆయన ప్రతిష్టను అమాంతంగా పెంచిందన్నారు. అత్యంత శక్తివంతమైన మోడీ ఉన్నారన్న ధీమా దేశ ప్రజలకు ఏర్పడిందన్నారు. మన దేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ప్రధాని మోడీ తీసుకొస్తున్న సంస్కరణలు కారణమని అన్నారు. అంతర్జాతీయంగా మన దేశ ప్రతిష్ట రోజురోజుకు పెరుగుతుందన్నారు. ప్రపంచానికి దిశా నిర్దేశం చేసే స్థాయికి భారత్ ను తీసుకువెళుతున్నారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గత కొంతకాలంగా ప్రధాని మోడీని ఎంత రెచ్చగొట్టినా, కవ్వించినా స్పందించకుండా దేశ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిగ్రహాన్ని పాటిస్తూ తటస్థ వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు. విదేశాంగ విధానంలో ప్రధాని మోడీ అనుసరిస్తున్న వైఖరితో వాణిజ్యం, రక్షణ, సాంస్కృతిక సంబంధాలు బలోపేతం అవుతున్నాయని అన్నారు. దీనికి నిదర్శనం తీవ్ర యుద్ధ సమయంలో హోర్మోజు జల సంధి ద్వారా మన నౌకలకు మార్గాన్ని సుగమం చేయడమని అన్నారు. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైంది హోర్మోజ్ జలసందని మన దేశం దాదాపుగా 55 శాతం మేర చమురును ఈ జలసంది ద్వారా గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుందన్నారు. ఈ జలసందిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు పెట్రోలు, డీజిల్, గ్యాస్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. ఆఖరికి అమెరికాలో కూడా పెట్రోల్ ధరలు 40 శాతం పెరిగాయి అని అన్నారు. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎదుర్కొంటున్న భారీ నష్టాలను భర్తీ చేసేందుకు కేంద్రం పెట్రోల్, డీజిల్ పై పది రూపాయలు చొప్పున ఎక్సైజ్ సుఖాన్ని తగ్గించిందన్నారు .వాస్తవంగా చమురు కంపెనీల నష్టాన్ని వినియోగదారులపై భారం పడేది దానిని తొలగించడం కోసం చమురు కంపెనీలకు ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించిందన్నారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న విదేశాంగ విధానం వలన ఇరాన్ మన నౌకల రాకపోకలకు పచ్చ జండా ఊపిందన్నారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న దౌత్య సంబంధాల కారణంగా పెట్రోలు, డీజిల్, ఎల్పిజి సిలిండర్ కొరత లేకుండా దేశ ప్రజల దయానండిన దిన కార్యకలాపాలు సాఫీగా కొనసాగ తున్నాయని అడబాల తెలిపారు.



## అల్లూరి విగ్రహాన్ని పునరుస్తాపితం చేసిన మాజీ ఎమ్మెల్యే వరుపుల



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 28..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామం లో నినంది సెంటర్ లో అల్లూరి సీతా రామరాజు విగ్రహం పునర్ స్థాపితం శనివారం చేశారు. సీపీఐ (ఎం ఎల్) వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా పునర్నిర్మానం చేపట్టిన అనంతరం అల్లూరి సీతా రామరాజు విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు స్థానిక ప్రజల సమక్షంలో జెండా ఆవిష్కరణ చేశారు. జోహార్ అల్లూరి అంటూ నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమం లో మన్యం లో గొప్ప చరిత్ర సృష్టించిన మహనీయుడు అల్లూరి సీతా రామరాజు అని అన్నారు. అతి చిన్న వయసులో అల్లూరి సీతారామరాజు రాజీలేని పోరాటం చేసి మన్యం ప్రజలకు స్వేచ్ఛ హక్కుల కోసం ఉద్యమం చేసిన గొప్ప విప్లవ వీరుడని కొనియాడ బడ్డాడు అన్నారు. అనంతరం కోసిరెడ్డిగణేష్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్యం అగ్గి పిడుగు అని వ్యాఖ్యనించారు. విప్లవ జ్యోతి అని మన్యంలో ఉద్యమం చేస్తున్న సమయంలో బ్రిటిష్ పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన గొప్ప మన్యం వీరుడన్నారు. అలాంటి ఉద్యమకారున్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమంలో జై భీమ్రావు భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గండేటి నాగమణి, సహాయ కార్యదర్శి కందులప్రసాద్, కందుల,క్రాంతికుమార్ గిరిజన సంఘం నాయకులు సోమల కుశల. బేడుగు రాఘవ, నాగులపల్లి సంక్రు, మసిరపు రాజారావు, వల్లి కొండలరావు, మాడెం బాబురావు. కమిటీ నాయకులు.పితాని శ్రీను. ఆలమూరి సుబ్బారావు, గోళ్ల శ్రీనివాసరావు, పితాని బాబ్జి, కురువేళ్ల వెంకట పద్మరాజు, కర్రీ వీర రాఘవులు, నక్క రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## రచయిత కు సత్కారం



**మండపేట (మనసులో మాట )మార్చి 28..** రచయిత,దర్శకుడు పనసకర్ల ప్రకాష్ నాయుడు ని మాజీ ఎంపీపీ,మండపేట వైసిపి రూరల్ కన్వీనర్ అడబాల సూర్యనారాయణ (బాబ్జి) ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. "నాన్న ఎందుకో వెనక పడ్డాడు" అనే పుస్తకం రచించి సినీ నటుడు తనికెళ్ళ భరణి చే ప్రసంశలు పొందిన ఆయనను ఆయన స్వగ్రామం బీమవరం మండలం యనమదుర్రు గ్రామం లో కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి అడబాల బాబ్జీ కేదార్లంక మాజీ సర్పంచ్ రంకిరెడ్డి వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి మూల్యాంకనానికి సంబంధించి

# ట్యాబ్యులేషన్ పద్ధతిని ముందుగా ట్రయల్ నిర్వహించాలి


### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు చెవ్వూరి రవి...

**కాకినాడ (మనసులో మాట) మార్చి, 28..** పదవ తరగతి మూల్యాంకనానికి సంబంధించి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ట్యాబులేషన్ పద్ధతిని ముందుగా ట్రయల్ నిర్వహించి అందులో మంచి చెడులను పరిగణలోకి తీసుకొని తర్వాత మాత్రమే పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఎటువంటి ట్రైయల్ నిర్వహించకుండా డైరెక్ట్ గా అమలు చేస్తే లక్షలాది విద్యార్థులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు చెవ్వూరి రవి ప్రకటనలో శనివారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మూల్యాంకనానికి సంబంధించి విద్యాశాఖ ట్యాబ్యులేషన్ పద్ధతిలో మార్కులు వెంట వెంటనే నమోదు చేయాలని, విద్యార్థుల మార్కుల విషయంలో ఏ విధంగానూ తప్పులు దొర్లకూడదని, ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తుందన్నారు.

ఈ విధానంలో ఏర్పడబోయే ఇబ్బందులు, సమస్యలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా, ప్రాథమికంగా ఎటువంటి ట్రయల్ నిర్వహించకుండా ఒకేసారి ఎన్నో లక్షల పేపర్లు, వేలాదిమంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో చేసే ప్రయోగంలో ఇబ్బందులు వస్తే పదవ తరగతి ఫలితాలు మీద దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం సేకరిస్తున్న ట్యాబులు 3-4 సంవత్సరాల క్రితం ఇచ్చినవని ప్రస్తుతం అవి ఏమాత్రం వాడుకలో లేవని ఎంతవరకు ఉపయోగపడతాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. స్పెషల్ అసిస్టెంట్లు, పేపర్లు దిద్దే ఉపాధ్యాయులు ఎంతవరకు టెక్నికల్ గా సంసిద్ధులుగా ఉంటారో చెప్పలేమన్నారు. వీరికి టెక్నికల్ గా సహాయం చేయడానికి తగిన సిబ్బందిని సమకూర్చడం కష్టసాధ్యమన్నారు. దీనికి తోడు ఇన్ని వేల మందికి నెట్వర్క్ సమకూర్చడంలో కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే జి ఎఫ్ ఎల్ ఎన్ సర్వే నే పూర్తి స్థాయిలో ప్రారంభించడానికి టెక్నికల్ గా ఇబ్బందులు ఉన్నాయన్నారు. మూల్యాంకనంలో సమస్యలన్నీ పరిష్కరించే పరిస్థితి మన విద్యాశాఖ లోని ఐ టి విభాగానికి ఉందా అనేది అనుమానమేన న్నారం ఈ నిజాలు, విషయాలన్ని టిని పరిగణలోకి తీసుకొని ప్రయోగాత్మకంగా ఒక చిన్న సబ్జెక్టును వీలైతే మైనర్ సబ్జెక్టును తీసుకొని ఈ సంవత్సరానికి అనుకున్న విధంగా చేసి వచ్చిన ఇబ్బందులను అధిగమించి మార్చి-2027 పరీక్షలను పూర్తిస్థాయిలో అనుకున్న విధంగా ట్యాబులేషన్ పద్ధతిలో నిర్వహించడం సులభంగా, ఆమోద యోగ్యంగా ఉంటుందన్నారు. ఇప్పటికే ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయులు పదో తరగతి మూల్యాంకనం విషయమై మానసికంగా తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రయోగాలు, కొత్త విధానాలు, ఆధునిక టెక్నాలజిని ఆహ్వానించాలని అయితే ఒకేసారి లక్షలమంది విద్యార్థుల విషయంలో నిర్ణయాలు తీసుకొనేట పుడు చాలా జాగ్రత్త గా ఉండాలన్నారు. లేకపోతే విద్యాశాఖకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆంధ్ర ప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం అధ్యక్షులు చెవ్వూరి రవి ఆ ప్రకటనలో తెలిపారు.

# సర్పంచ్ దంపతులకు ఆత్మీయ సన్మానం





**ముమ్మిడివరం (మనసులో మాట) మార్చి 29..** విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే అభివృద్ధి ఎలా ఉంటాదో చేసి చూపించిన యువ సర్పంచ్ దంపతులకు ఆ గ్రామ ప్రజలు ఘనంగా ఆత్మీయ సత్కారాలు చేశారు. ముమ్మిడివరం మండలం కర్రివాని రేవు గ్రామ సర్పంచ్ శ్రీమతి కాశి భాగ్యలక్ష్మి జగపతిరావు దంపతులకు స్వగ్రామం బూరుగు పేటలో శ్రీరామనవమి సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువత ఆత్మీయ సత్కారాలు ఘనంగా చేశారు. గ్రామం నుండి మొట్టమొదటిసారిగా సర్పంచ్ పదవిని చేపట్టి గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సర్పంచ్ కాశీ భాగ్యలక్ష్మి జగపతిరావు సేవలు మరువలేనివని గ్రామ పెద్దలు కొనియాడారు. ముఖ్యంగా పూర్వీకులు నిర్మించిన శిథిలావస్థలో ఉన్న రామాలయాన్ని జీర్ణోదన్న చేసి 10 లక్షల రూపాయలు టీటీడీ నిధులు ద్వారా నూతన ఆలయాన్ని నిర్మించడంతో పాటు, ఏళ్ల తరబడి ప్రారంభోత్సవానికి నోచుకోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని మండల పరిషత్తు నిధులతో మౌలిక వసతులు కల్పించి ప్రస్తుత శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో ప్రారంభించి గ్రామానికి అంకితం చేశారు అన్నారు. అంతే కాకుండా బూరుగుపేట గ్రామంలో సీసీ రోడ్డులు, లింక్ గ్రావెల్ రోడ్డులు నిర్మించడం,త్రాగునీటి సమస్య లేకుండా జగనన్న కాలనీలో మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధులు ద్వారా మంచినీటి ట్యాంకు నిర్మించడం జరిగిందన్నారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసిన సర్పంచ్ కాశి భాగ్యలక్ష్మి జగపతిరావు సేవలను గ్రామంలోని మహిళలు, యువకులు పెద్ద ఆత్మీయ సన్మానాలు చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని గ్రామ ప్రజలు దీవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉంవుట్లా ఆనందరావు, నక్కా గణేశ్వరరావు, ఎచ్చివ్వాల బీ. వరారావు, చీకరంగవల్లి వెంకట్రావు, కాశి రామతులసి, పచ్చిమాల సోమనాథం, కాశి నాగేశ్వరావు, జగడం అశోకుమార్, పండు సుబ్బారావు, పశ్చిమల బాలకృష్ణ తో పాటు గ్రామ మహిళలు, యూవజన సంఘ సభ్యులు పాల్గున్నారు.



## ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయండి

### - జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

**పెద్దాపురం (మనసులో మాట) మార్చ్ 28;** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కోరారు. పెద్దాపురం మండలం జి.రాగంపేట గ్రామంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛత మహోత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించారు. వ్యర్థాలను తీసుకుని సరుకులు అందిస్తున్న స్వచ్ఛ రథం వాహనాన్ని కూడా జెసి భరత్ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కోరారు. జిల్లా పరిషత్ ముఖ్య పరిపాలన అధికారి లక్ష్మణరావు తో కలిసి తడి చెత్త పొడి చెత్త కేంద్రాన్ని కూడా పరిశీలించారు. గ్రామ సర్పంచ్ రాజశేఖర్, పెద్దాపురం ఎంపీడీవో సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో శేఖర్ రెడ్డి. వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలతో సమీక్షా సమావేశం



**పిఠాపురం,( మనసులో మాట) మార్చి 28 :** పిఠాపురం పురపాలక సంఘం మెప్మా కార్యాలయంలో కాకినాడ జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. కనకరాజు రిసోర్స్ పర్సన్లతో సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ పేదరిక నిర్మూలనలో భాగంగా మహిళా సంఘాల బలోపేతానికి మొబైల్ బుక్ కీపింగ్, 'మన డబ్బులు - మన లెక్కలు' వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే జీవనోపాధి యూనిట్ల ఏర్పాటుపై ఆర్పీలతో ఆయన చర్చించారు. అనంతరం స్థానిక 'డిజీ లక్ష్మీ' యూనిట్‌ను స్వయంగా వెరిఫై చేసి, దాని పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీవనోపాధుల స్పెషలిస్ట్ రవిశంకర్, సిటీ మిషన్ మేనేజర్ కె. వెంకటలక్ష్మి, సీవోలు శైలజ, ఎం.డి. ఉమే సల్మా, డిబ్బిడి వీరలక్ష్మి, ఎస్.ఎల్.ఎఫ్ టి.ఎల్.ఎఫ్ ఆర్పీలు పాల్గొన్నారు.

## జగ్గంపేట మండలంలో విత్తన గుళికల తయారీ



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 28..** కాకినాడ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ జె ఎలియాజర్ ఆదేశాల మేరకు గొల్లలగుంట క్లస్టర్ లో గుర్రంపాలెం గ్రామంలో పడాల రాజేష్ ఆధ్వర్యంలో సీడ్ పెలటైజేషన్ లో భాగంగా సీడ్ బాల్స్ (విత్తన గుళికలు ) తయారు చేయడం జరిగింది. రైతులందరూ ఈ సీడ్ బాల్స్ పద్ధతిని ఉపయోగించుకుని తమ పొలాలలో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పి ఎమ్ డి యస్ )వేసుకోవాలని చెప్పడం జరిగింది. దీనివలన భూమిని 365 రోజులు పచ్చదనంతో కప్పి ఉంచవచ్చని చెప్పడం జరిగింది.బీజామృతం, బంక మట్టి, ఘనజీవామృతం, పిడకల బూడిద, నీరు ఉపయోగించి మినుము పెసర, బొబ్బర్లు, తెల్ల జొన్నలు, చిక్కుడు, ఆవాలు, జనుము, జీలుగా,పిల్లి పెసర, మొదలైన విత్తనాలను సీడ్ బాల్స్ చేయడం జరిగింది. గొల్లలగుంట క్లస్టర్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగింది.

## కాకినాడ జిల్లాలో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ప్రారంభం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** కాకినాడ జిల్లా కలెక్టర్ అనుమతి మేరకు మార్చి 30 సోమవారం నుండి కాకినాడ జిల్లా కలెక్టర్ ఆఫీస్ స్పందన పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వినియోగదారుల సహాయక కేంద్రం అందుబాటులో ఉంటుంది. సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ సందర్భంగా కాకినాడ జిల్లా డీసీపీసీ మెంబర్ గవర్నమెంట్ అఫ్ ఏపీ రెడ్డి విజయ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, వినియోగదారులకు తమ హక్కులపై అవగాహన కల్పించేందుకు, సమస్యల పరిష్కారానికి ఈ వేదిక ఎంత గానో దోహదపడుతుందని తెలిపారు. మార్కెట్‌లో వస్తువుల కొనుగోలులో మోసపోయినా లేదా సేవలలో లోపాలు ఉన్నా, ఎం ఆర్ పి కన్నా ఎక్కువ అమ్ముతున్నా తూకా లు కొలతలు తేడా ఉన్నా ఆహార పదార్థాలు కల్తీ ఉన్నా వినియోగదారులు నేరుగా ఈ కేంద్రంలో ఫిర్యాదు చేయ వచ్చన్నారు. జిల్లా యంత్రాంగం పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ సేవా కేంద్రాన్ని జిల్లాలోని వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు సమాచారం కోసం రెడ్డి విజయ రాజేంద్రప్రసాద్ జిల్లా వినియోదారుల పరిరక్షణ కౌన్సిల్ (డీసీపీసీ) సభ్యులు కాకినాడ జిల్లా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్. మొబైల్ 7095512912 కాల్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

### శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన

# యూలెర్న్ ప్లేస్‌మెంట్ డ్రైవ్




**భీమవరం, (మనసులో మాట) మార్చి 28 :** శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యూలెర్న్ (యూలెర్న్ ) ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా పూర్తయ్యింది. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో కళాశాలకు చెందిన మొత్తం 61 మంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది.

ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. ఎన్. శేషారెడ్డి విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, "కష్టపడితే విజయమే మీ వెంటే ఉంటుంది" అని ప్రోత్సాహకరంగా అన్నారు. అలాగే సెక్రటరీ డా. ఎన్. సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్. నాయుడు, డైరెక్టర్ ఎం. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎ. అనురాధ, విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు.

కళాశాల విద్యార్థులు తమ ప్రతిభ, నైపుణ్యాలు, మరియు క్రమశిక్షణతో ఈ విజయాన్ని సాధించారని, ఇది కళాశాల అందిస్తున్న నాణ్యమైన విద్యా విధానం మరియు ప్లేస్‌మెంట్ శిక్షణకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.

ఈ విజయానికి సహకరించిన అధ్యాపక వర్గం మరియు ప్లేస్‌మెంట్ టీమ్‌కు కూడా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు మంచి సంస్థల్లో ఉద్యోగాలు సాధించేలా కళాశాల కట్టుబడి ఉందని వెల్లడించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## హెల్పింగ్ హాండ్స్ సహకారంతో చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స

### ప్రియా హోటల్ మేనేజ్మెంట్ కళాశాల అధినేత నరేంద్ర కుమార్ నుంచి రూ 1.25 లక్షలు సహకారం

**కాజులూరు (మనసులో మాట) మార్చి 28..** మండంలోని ఆర్యావటంకు చెందిన హెల్పింగే హేండ్స్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పాదాలు వెనుకకు మెలితిరిగి నడవలేని స్థితిలో ఉన్న ఒక చిన్నారి అరుదైన శస్త్రచికిత్సకు కాకినాడ శ్రీ కైరా ఎమర్జెన్సీ, ట్రూమా సెంటర్ వైద్యులు సిద్ధమౌతున్నారు. కరవ మండలం ఉప్పలంకకు చెందిన తొమ్మిదేళ్ళ చిన్నారి కర్రి దుర్గాబవాని పుట్టుకతోనే పాదాలు వెనుకకు మెలితిరిగి ఉండటంతో నడచేందుకు వీలులేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న హెల్పింగ్హాండ్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి అనసూరి శ్రావని హైద్రాబాద్కు చెందిన పారిశ్రామికవేత్త, సంస్థ చైర్మన్ జి విఠల్ రెడ్డిని సంప్రదించగా రూ లక్ష ఆర్థిక సహకారం అందజేసారు. హెల్ఫింగ్ హేండ్స్ సంస్థ సభ్యులు మరో రూ.40 వేలు సమకూర్చారు. సంస్థ సభ్యులు కాకినాడ. వైజాగ్, హైద్రాబాద్లలో పలు ఆసుపత్రులను సంప్రదించగా చిన్నారి ఆపరేషన్కు రూ 4.5 లక్షలు వరకూ ఖర్చువుతుందని తెలిపారు. అయితే చిన్నారి కుటుంభ ఆర్థిక పరిస్థితి. హెల్ఫింగ్హాండ్స్ స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న ప్రోత్సాహాన్ని గమనించిన కాకినాడ శ్రీ కైరా ఎమర్జెన్సీ, ట్రూమా సెంటర్ వైద్యులు డాక్టర్ వెంకటభార్గవ్ రూ 2.5 లక్షలకే ఆపరేషన్ చేసేందుకు ముందుకు వచ్చారు. సంస్థ సభ్యులు సమకూర్చిన రూ లక్షా 40 వేలకు తోడు మరో లక్షా 10 వేలు. ఖర్చుల నిమిత్తం మరో 15 వేలు కాకినాడ ప్రియా హోటల్ మెనేజ్మెంట్ కళాశాల అధినేత తాడి నరేంద్రకుమార్ శనివారం అందజేసారు. దీంతో బాలికకు ఆదివారం. ఆపరేషన్ చేయనున్నట్టు శ్రీ కైరా ఎమర్జెన్సీ, ట్రూమా సెంటర్ వైద్యులు డాక్టర్ వెంకటభార్గవ్ తెలిపారు.

## బాలల హక్కుల కమిషన్ సభ్యురాలిగా నాగ మానస



**అమలాపురం (మనసులోమాట) మార్చి 28:** అమలాపురం నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు డాక్టర్ నాగ మానస బాలల హక్కుల కమీషన్ సభ్యురాలుగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆమె నియామకం పట్ల బిజెపి సీనియర్ నాయకులు మోకా వెంకట సుబ్బారావు హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆమె చేసిన సేవలు రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కమిషన్ సభ్యురాలిగా నియమితులైన డాక్టర్ నాగ మానసకు అమలాపురం లో జనసేన నాయకులు వీరమహిళలు అభినందనలు తెలిపారు.

## వడ్డీ రాయితీతో పన్ను చెల్లించడానికి 3 రోజులే గడువు

### పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం ఆదివారం కౌంటర్ల ఏర్పాటు - కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, మార్చి , 28(మనసులో మాట)..** ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడంతో నగరపాలక సంస్థ పరిధిలో పన్నుల వసూలు ప్రక్రియను ముమ్మరం చేసినట్లు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు 50 శాతం వడ్డీ రాయితీతో చెల్లించడానికి మిగిలింది మూడు రోజులే కావడంతో ప్రజలు ఆలస్యం చేయకుండా అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. అలాగే సకాలంలో లక్ష్యాన్ని చేరుకోవాలనే ఉద్దేశంతో నగరంలోని పలు వార్డుల్లో పన్నులు చెల్లించని వారికి జుణ & ఖ నోటీసులు జారీ చేయడంతో పాటు, మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ చట్టములోని నిబంధనల మేరకు పన్ను బకాయి వున్న ఇండ్ల యొక్క అత్యవసర సర్వీసులు అయిన కుళాయి మరియు విద్యుత్ కనెక్షన్లు నిలుపుదల చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే పన్నులు చెల్లించేందుకు నగరపాలక కార్యాలయానికే రావాల్సిన అవసరం లేదని, నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

1. గాంధీ ప్రకాష్ నగర్ రౌండు పార్కు వద్ద గల 14 మరియు 15 వసచివాలయములు
2. కోటిపల్లి బస్టాండు వద్ద గల 36వ సచివాలయము
3. రైల్వే స్టేషన్ వద్ద గల కన్నమ్మ గుడి సమీపమున గల పాత మీ సేవా కేంద్రములోని 47వ సచివాలయము
4. నారాయణపురంలోని వాంబే కాలనీ వద్ద గల 3వ సచివాలయము
5. వి.ఎల్.పురం రైతు బజారు ప్రక్కన గల 20వ సచివాలయము
6. 47వ వార్డు బర్మాకాలనీలో వాటర్ ట్యాంకు వద్ద గల 89వ సచివాలయము
7. 38వ వార్డు సీతంపేట రిజర్వాయరు ప్రక్కన గల 81వ సచివాలయము
8. లాలాచెరువు సచివాలయము నెం.2

కావున చివరి తేదీ వరకు వేచి ఉండకుండా సత్వరమే పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కౌంటర్ల నందు నగరపరిధిలోని ఏ ప్రాంతం వారైనా వారికి సంబంధించిన ఇంటిపన్ను, ఖాళీస్థలము పన్ను మరియు నీటిచార్జీలు చెల్లించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. ఉదయం గం.9:00 నుండి సాయంత్రం గం.4:00 వరకు ఈ కౌంటర్లు పనిచేస్తాయన్నారు. అలాగే పన్ను చెల్లింపుదారులు ఆన్ లైన్ ద్వారా గాని చెక్కుల ద్వారా గాని CDMA.AP.GOV.IN పోర్టల్ ద్వారా కూడా పన్ను చెల్లించవచ్చని తెలియజేశారు.

## యానాంలో నియంత పాలనకు చరమగీతం పాడాలి

# మల్లాడి 30 ఏళ్లలో చేసింది ఏమిటి..

- ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోలేదు... - యానాంలో అందని ద్రాక్షగా విద్య, వైద్యం
- ఓ ఎన్ జి సి బాధితులను విస్మరించిన రంగస్వామి, - రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...
- స్వేచ్ఛ, స్వాతంత్రాల కోసం కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస అశోక్



**యానాం (మనసులో మాట) మార్చి 28:** యానాంలో నియంత పాలనకు చరమగీతం పాడాలని, ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్రాలతో సుఖంగా ఉండాలని, యానం ప్రాంత అభివృద్దే లక్ష్యంగా తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు సిట్టింగ్ ఎమ్మెల్యే జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు. శనివారం స్థానిక బెజవాడ గార్డెన్ లో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ రాజకీయ సన్యాసం తీసుకుంటున్నానని చెప్పిన మల్లాడి రాజ్యసభ సీటు అవకాశాలు గల్లంతు కావడంతో చేసేది లేక పోటీలో దిగారా అని ప్రశ్నించారు. తాను గెలిస్తే అద్భుతాలు సృష్టిస్తానని చెప్తున్న మల్లాడి గత 30 ఏళ్ల పాటు యానంకు ఏం చేశారో చెప్పాలన్నారు. గత ఐదేళ్లలో కూడా ఎన్డీఏ ప్రభుత్వంలో ఉంటూ యానాంకు ఎటువంటి మంచి చేయని మల్లాడి, ఇప్పుడు ఎన్నికలలో లాభపడేందుకు, గెలిస్తే ఏదో చేస్తానని హామీలిస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. గత ఐదేళ్లలో కేంద్రంలో ఎన్డీఏ అలాగే రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రతినిధిగా ఉండి ఏమీ చేయని మల్లాడి, ప్రజలు ఓట్లు వేస్తే గెలిస్తే ఏదో చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల మద్దతుతో గెలిచిన తనకు ఏ పని చేయకుండా అనేక అడ్డంకులు సృష్టించారని, దానివల్ల యానం ప్రజలే నష్టపోయారన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టిన అవమానాలకు గురిచేసిన ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేశానని తెలిపారు. తన పదవీకాలంలో ప్రజలు ఉద్యోగులు స్వేచ్ఛ స్వాతంత్రాలతో ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని మల్లాడి నిలబెట్టిన యానాం ప్రజలు ఓడించారని, అయినప్పటికీ తన విధులకు అడ్డు తగులుతూ నియంతలా వ్యవహరించారని ఆరోపించారు. మల్లాడి 30 ఏళ్లలో యానాం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు తనను గెలిపించే వారే కాదన్నారు. కనీసం ప్రజలకు ప్రాణాలు పోసే స్థితిలో కూడా యానంలో వైద్య సేవలు లేవని ఈ పరిస్థితికి మల్లాడి కారణం కాదా అని ప్రశ్నించారు. ఎంతోమందికి ఉపాధి కల్పించే రీజెన్సీ పరిశ్రమను తెరిపిస్తే మూడు నెలల్లో మూసివేసే విధంగా చేశారన్నారు. ఆయన 30 ఏళ్ల పాలనలో ప్రభుత్వ ఉద్యోగాలు లేవని పరిశ్రమలు రాలేదని, కనీసం పూర్తిస్థాయిలో విద్యా వైద్యం కూడా అందడం లేదన్నారు. మత్స్యకారులకైతే నష్టపరిహారాన్ని డైరెక్ట్ గా వాళ్ళ అకౌంట్లోనే జం చేసామన్నారు. గతంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు అన్నారు. మల్లాడి చేసే పనులకు రంగస్వామి వంతపాడుతారని, కనీసం యానం ప్రజల ప్రాణాలు కాపాడలేకపోయారని విమర్శించారు. ఓఎన్జిసి పైప్లైన్ లీకేజీ కారణంగా నష్టపోయిన బాధితులు న్యాయం కోసం పోరాడితే పట్టించుకోని రంగస్వామి, యానంలో కేబిరే డాన్సులు చూడ్డానికి, ఉయ్యాల ఊపటానికి రావడం సిగ్గుచేటు అన్నారు. మాజీ ముఖ్యమంత్రులు వైద్య లింగం, నారాయణసామీలు స్వయంగా మద్దతు పలకడానికి వెళితే మల్లాడి అనుచరులచే గో బ్యాక్ అనిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పుదుచ్చేరిలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని వైద్య లింగం ముఖ్యమంత్రి కాబోతున్నారన్నారు. తాము ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని ముఖ్యంగా యానంలో విద్య వైద్యాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఏప్రిల్ 9న జరిగే ఎన్నికలలో యానం ప్రజలు విజ్ఞతతో ఆలోచించి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అశోక్ కోరారు.

## బ్రహ్మపురిలో ఘనంగా ముగిసిన సప్త సప్తాహ అఖండ నామ సంకీర్తన



**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 28:** శ్రీరామావధూత యోగి సీతారామ్ బాబా ఆశీస్సులతో, సాయిబాబా మాస్టారు ఆధ్వర్యంలో మహామంత్ర "సప్త సప్తాహ" మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. గత నెల 7వ తేదీన ప్రారంభమైన ఈ ఉత్సవాలు నిరాటంకంగా 49 రోజులపాటు జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి అనేకమంది భక్తులు తరలివచ్చి సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాస్టారు మాట్లాడుతూ పరమ శివుడు పార్వతీదేవితో రామనామం, విష్ణు సహస్ర నామంతో సమానమని, రామా రామా రామా అని ఈ ప్రకారము మనోహరమగు రామనామము నందే సదా రమించుచు ఆనందమును పొందుచున్నట్లు తెలిపాడన్నారు. సకల మతాల సారమైన శ్రీ శిరిడీసాయి నాధుని తత్త్వంలో రామనామానికి ప్రత్యేక ప్రాధాన్యత కనిపిస్తుందన్నారు. రామ నామం రామమంత్ర సాధన, రామ నామ జపం మనిషిని ముక్తికి చేరువ చేస్తాయని తెలిపారు. 'రామ నామ' జపంతో సమర్ధ రామదాస స్వామి, భద్రాచల రామదాసు, శ్రీ రాఘవేంద్రస్వామి, శ్రీరంగన్నబాబు, శ్రీ చివటం అమ్మ, శ్రీ త్యాగరాజస్వామి, ఇంకా ఎందరో మహాత్ములు ముక్తిని సాధించవచ్చని నిరూపించారన్నారు. సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపులైన శ్రీ శిరిడీ సాయినాధుడు, రామవధూతయోగి శ్రీశ్రీశ్రీ సీతారాంబాబా వారి ఆశీస్సులతో శ్రీ సాయిబాబా మాష్టారు గారి ఆధ్వర్యంలో మనందరి అభ్యున్నతి కోసం, ఎన్ని జన్మల నుండో మనలో పేరుకుపోయిన దుష్కర్మలు, దుష్ట వాసనలు, పాపములు పోవడం కోసం, మనకు సమస్త శుభాలు జరుగుట కోసం, మన ప్రాంత అభ్యున్నతి కోసం "ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి", "శ్రీ రామ జయ రామ జయ జయ రామ" మహామంత్రాన్ని 49 రోజుల పాటు" అహోరాత్రములు నిరంతర నామ సంకీర్తనగా నిరంతరం అఖండ నామ సంకీర్తనగా శ్రీ శిరిడీ సాయి బాబా సత్సంగ ఆశ్రమం, బ్రహ్మపురిలో ఘనంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు రాష్ట్రం నలు మూలల నుంచి సుమారు 200 మంది భక్తులు ఈ సంకీర్తనలో పాల్గొని తరించారన్నారు. శనివారం ఉదయం 6 గంటలకు ముగింపు సందర్భంగా కలశ ఉద్వాసన చేసి ఊరేగింపుగా గౌతమి గోదావరి చెంతన గల గోసాల వద్ద నిమజ్జనం చేశారు. అనంతరం పవిత్ర స్నానాలు ఆచరించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. అఖండ నామ సంకీర్తన కార్యక్రమం ఘనంగా ముగిసిన నేపథ్యంలో 29వ తేదీ ఆదివారం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సాయిబాబా మాస్టారు తెలిపారు. భక్తులందరూ తరలివచ్చి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

## కాకినాడ వరుణ్ మోటార్స్, శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్ లో ఉద్యోగ అవకాశాలు

**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** ప్రముఖ ప్రైవేటు కంపెనీలు అయిన వరుణ్ మోటార్స్, శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్ యందు సేల్స్ ఎగ్జిక్యూటివ్ సేల్స్ రెప్రజెంటేటివ్, సీనియర్ టెక్నీషియన్, పెయింటర్డెంటిర్, వాషింగ్ బాడీ గా పనిచేయుటకు గాను మార్చి 30 వ తేదీన ఉదయం 10:30 గంటల నుండి జిల్లా ఉపాధి కార్యాలయం, కాకినాడ నందు జాబ్ మేళా నిర్వహించబడును. పదవ తరగతి,ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ,డీసెల్ మెకానిక్, డిప్లొమా మెకానిక్ విద్యార్హత కలిగి ఆసక్తి గల పురుషులు తమ సర్టిఫికెట్లు, బయోడేటా జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కార్యాలయంకు హాజరుకావలసినదిగా జిల్లా ఉపాధి అధికారి జి. శ్రీనివాసరావు తెలిపారు. ఇతర సమాచారం, సహాయం కొరకు 8639846568 నెంబర్ను సంప్రదించగలరన్నారు.



## తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కు ఆశ్రమ్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

**మండపేట (మనసులో మాట ) మార్చి 28..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం శ్రీ పోతంశెట్టి పార్కు లో నిర్వహిస్తున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కుమండపేట ఆశ్రమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కె నిహారిక శివాని గ్రీన్ బెల్ట్ సాధించారు. సిహెచ్.నవ్య గ్రీన్ బెల్ట్ జి.మీనాక్షి గ్రీన్ బెల్ట్ కె కౌశిక్ ఎల్లో బెల్ట్ కె మాధవి ఎల్లో బెల్ట్ సాధించారు. డి.సాత్విక్ గ్రీన్ బెల్ట్ సిహెచ్.హర్ష ఎల్లో బెల్ట్ సాధించారు. టీ.నేహశ్రీరెడ్డి గ్రీన్ బెల్ట్ ఎం.పరిమళ గ్రీన్ బెల్ట్ ఎం. కెవిన్ గ్రీన్ బెల్ట్, కె తేజ గ్రీన్ టి తరుణ్ గ్రీన్ బెల్ట్ సాధించారు. కె అఖిల్ ఎల్లోబెల్ట్, వి.వర్షిత ఎల్లో బెల్ట్ డి.వైష్ణవి గ్రీన్ బెల్ట్ సిహెచ్.మోక్ష ఎల్లో బెల్ట్ జి. షణ్ముఖి ఎల్లో బెల్ట్ సాధించారు. పి.ప్రావ్య శ్రీ ఎల్లో బెల్ట్ ఎం. హర్షిత ఎల్లో బెల్ట్, షేక్. లాల్ ససాహిద్ గ్రీన్ బెల్ట్ అందించారు.షేక్ ఖాలీద్ హుస్సేన్ గ్రీన్ బెల్ట్ ఎంపికైనట్టు ఆ స్కూల్ తైక్వాండో మాస్టర్ టి అబ్బులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను స్కూల్ కరెస్పాండెంట్ యాండ్ర భాస్కర పద్మావతి ప్రిన్సిపాల్ యాండ్ర అవినాష్ స్కూల్ టీచర్స్ అభినందించారు.

## అవయవ దానం చేసే గొప్ప దాతృత్వం అందరికీ ఉండాలి

### కాకినాడ అపోలో హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఏ. గణేష్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** అపోలో హాస్పిటల్స్, కాకినాడలో మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచే గొప్ప అవయవ దానం జరిగిందని అపోలో ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎ.గణేష్ శనివారం తెలిపారు. భూపతి రాజు వెంకట నారాయణ రాజు తీవ్రమైన మెదడు స్ట్రోక్ కారణంగా బ్రెయిన్ డెడ్గా ప్రకటించబడ్డారు. ఈ క్లిష్ట సమయంలో, వారి కుటుంబ సభ్యులు మహోన్నత మనసుతో అవయవ దానానికి ముందుకు రావడం అభినందనీయమైనదని ఆయన తెలిపారు.. ఆయన భార్య భూపతిరాజు శ్రీ మమత, కుమార్తె భూపతి విజయ శ్రీ సోదరుడు భూపతిరాజు సుబ్బారాజు లు హృదయ పూర్వకంగా అవయవ దానానికి అంగీకరించారని వివరించారు.ఇతరులకు ప్రాణదానం చేసే గొప్ప నిర్ణయం తీసుకున్నారు. దానం చేసిన కాలేయం (లివర్) ను విశాఖపట్నం లోని హాస్పిటల్కు తరలిస్తున్నారు.కళ్లను (ఐస్) బాదం ఐ బ్యాంక్ కు దానం చేయడం ద్వారా మరికొందరికి చూపు ప్రసాదించనున్నారు.ఇంకా 30 నిమిషాల్లో అపోలో హాస్పిటల్స్, కాకినాడ నుండి లివర్ను గ్రీన్ చానల్ ద్వారా తరలించడం ప్రారంభించబడుతుంది.

కాలేయాన్ని సమయానికి చేరవేయడానికి గ్రీన్ చానల్ ఏర్పాటు చేయబడింది. ఈ ఏర్పాటుకు సహకరించిన పోలీస్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కి అపోలో హాస్పిటల్స్, కాకినాడ తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ మహోన్నత అవయవ దానం గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి మీడియా ప్రతినిధులు ఈ ఘటనను ప్రముఖంగా ప్రచారం చేయాలని మనవి చేస్తున్నాము.ఈ కుటుంబం చూపిన ఉదాత్త సేవాభావం సమాజానికి ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుందని అపోలో హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఏ గణేష్ చెప్పారు.

## భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమం వద్ద ఘనంగా అన్న సమారాధన




**అనపర్తి ( మనసులో మాట)మార్చి 28 :** అనపర్తి మండలం అనపర్తి నల్ల కాలువ బ్రాహ్మణ రేవు భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమం వద్ద ప్రతి శనివారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదానం ఘనంగా జరిగినది. ఈ వారం దాతలు తేతల సంగేశ్వర్ రెడ్డి సతీమణి సూర్య ప్రభావతి కుమారుడు తేతల అను సుదర్శన్ రెడ్డి, సతీమణి శ్రీ సాయి అమృత వల్లిక, కుమారుడు కార్తికేయ విష్ణువర్ధన్ రెడ్డి, సౌజన్యంతో శనివారం ఘనంగా అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి గురువు సూర్యచంద్రరావు ఆలయ కమిటీ గొలుగూరు వెంకటరెడ్డి లక్ష్మి మాత, మాగాపు సతీష్, తాతారెడ్డి , గోసి బాబా, విశ్వశాంతి సనాతన సత్సంగం వ్యవస్థాపకులు టెలిఫోన్ గురూజీ సత్యనారాయణ స్వామి తదితరులు భక్తులు పాల్గొన్నారు.

### కాకినాడ డి.ఎం.హెచ్.ఓ కార్యాలయంలో

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణంధ్ర




**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో సిబ్బందితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జె. నరశింహా నాయక్ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగినది. రాష్ట అధికారుల ఆదేశానుసారం ఈనెల స్వచ్ఛాశీంద్రా థిమ్ చెత్త రహిత కార్యాలయాలు అని ఇవ్వడం జరిగినదని సిబ్బందికి తెలియజేయడంతో పాటు వేసవికాలం మొదలైన దృష్యా, వచ్చే వ్యాధులు నుండి మరియు కీటక జనిత వ్యాధులు రక్షణ పొందుటకు మరియు ఆరోగ్యంగా ఉండుటకు, పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత, నిల్వ ఉన్న వ్యర్థ పదార్థాలు తొలగించుట వలన అందరూ ఆరోగ్యంగా వుందురని కాబట్టి, జిల్లాలోని ప్రతీ ఆరోగ్య ఉప కేంద్రములలో పారిశుధ్యం మరియు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ప్రతీ శుక్రవారం క్రమం తప్పకుండా అమలు చేయుట వలన సత్ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జె.నరసింహా నాయక్ తెలియజేసినారు. అదేవిధంగా సిబ్బంది వారు పనిచేసే పరిసరాలు, ఫైల్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.జిల్లాలో అన్ని ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలు ,పట్టణ ఆరోగ్య కేంద్రాలలో స్వచ్ఛ ఆంద్ర ,స్వర్ణ ఆంద్ర కార్యక్రమం నిర్వహించాదమైనది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.ఎ.టి.ఒ. డా.యస్.చలమయ్య, డిస్ట్రిక్ట్ ఇమ్మునైజెషన్ ఆఫీసర్ డా. కె.వి.సుబ్బరాజు, డి.పి.ఎం.ఒ.డా.జి.లక్ష్మి, డి.ఎం.ఒ ఐ/సి డా.ఐ.ప్రభాకర్, ఫైలేరియా మెడికల్ ఆఫీసర్ డా. ఎం. రవి, డా. మౌనిక, హెచ్.ఇ.ఇ.ఒ.జి.నరేంద్ర శేషు,డిప్యూటీ డెమో. కె. సూర్య చంద్ర రావు, డి.పి.హెచ్.ఎన్.ఒ శ టి. నీల వేణి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జెండా పండుగకు సమాయత్తమవుతున్న తెదేపా శ్రేణులు

**కాజులూరు (మనసులో మాట) మార్చి 28..** జెండా పండగ అనేది తెలుగు దేశం పార్టీ (తెదేపా)కి ఎంతో ప్రతిష్టాత్మకమైన సందర్భంగా నిలుస్తుంది. పార్టీ ఆవిర్భావాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వేడుకలు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపు ఉన్నాయి. ఈ సంవత్సరం 44వ జెండా పండగను ఘనంగా నిర్వహించేందుకు కాజులూరు మండలంలోని 26 గ్రామాల తెదేపా శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి.

ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు చవ్వాకుల నారాయణమూర్తి , మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ గ్రామ స్థాయిలోనే కార్యాచరణలు ప్రారంభించారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండాలను ఎగురవేయడం, నాయకుల చిత్రాలకు నివాళులు అర్పించడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి అనేక కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా చేపడుతున్నారు. ముఖ్యంగా యువతలో కనిపిస్తున్న ఉత్సాహం విశేషంగా నిలుస్తోంది. వారు సోషల్ మీడియా ద్వారా కూడా ఈ పండగకు మరింత ప్రచారం కల్పిస్తున్నారు.

కాజులూరు మండలంలోని కార్యకర్తలు ఈ జెండా పండగను ఒక ఉత్సవంలా జరపాలని సంకల్పించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం కూడా ఈ సందర్భంగా ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నారు.

ముఖ్య నాయకుల పర్యటనలు, సమావేశాలు కూడా ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. గ్రామస్థాయి నాయకుల నుంచి మండల నాయకుల వరకు అందరూ సమన్వయంతో పనిచేస్తూ ఈ జెండా పండగను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు.

మొత్తంగా, 44వ జెండా పండగను కాజులూరు మండలంలోని 26 గ్రామాల్లో భారీ ఎత్తున జరపాలనే సంకల్పంతో తెదేపా శ్రేణులు ముందుకు సాగుతున్నాయి.

## సూరంపూడి ను పరామర్శించిన తోట త్రిమూర్తులు



**కపిలేశ్వరపురం (మనసులో మాట) మార్చి 28..** మండపేట దేవస్థానం మాజీ చైర్మన్ సూరంపూడి సత్యప్రసాద్ మావయ్య ఇటీవల మృతి చెందారు. దీంతో మండపేట వైస్సార్సీపీ ఇన్ ఛార్జ్ , ఎమ్మెల్సీ,రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు సత్య ప్రసాద్ ను పరామర్శించారు. ఇటీవల రాజమహేంద్రవరం చౌడేశ్వరనగర్ లో పెద్ద కుమార్తె ఇంటికి మహా శివ రాత్రి కి వెళ్లి అక్కడ కల్తీ పాలు తాగి కిమ్స్ ఆసుపత్రి మృత్యువు తో పోరాడి మృతి చెందిన అంగర కు చెందిన రిటైర్డ్ ఏ ఎస్ ఐ కడలి కృష్ణరావుకుమార్తె లను, కుటుంబ సభ్యులు అంగర వెళ్ళి త్రిమూర్తులు పరామర్శించారు. సంఘటన వివరాలు తెలిసికొని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కపిలేశ్వరపురం మండలం వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

### పుట్టపర్తి నారాయణాచార్యులు జీవితాన్ని

# యువత ఆదర్శంగా తీసుకోవాలి - కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) మార్చి 28:** పుట్టపర్తి నారాయణాచార్యులు జీవితం మనకు కష్టపడి చదవడం, జ్ఞానం సంపాదించడం సమాజానికి సేవ చేయడం అనే గొప్ప సందేశాన్ని ఇస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శనివారం పుట్టపర్తి నారాయణాచార్యులు 112 వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా అధికారికంగా స్థానిక కలెక్టరేట్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు కూడా ఆయనను ఆదర్శంగా తీసుకుని, మంచి విద్యను అభ్యసించి, మన దేశానికి ఉపయోగపడే పౌరులుగా మారాలన్నారు.మహాకవి, సరస్వతీ పుత్ర బిరుదాంకితులు పుట్టపర్తి నారాయణాచార్యుల వారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. అద్భుతమైన సాహితీ మూర్తి, 14 భాషల్లో పండితుడు, పదకవితా పితా మహుడు అన్నమయ్యను మనకు పునః పరిచయం చేసిన మహనీయుడు పుట్టపర్తి నారా యణాచార్యులేనన్నారు. పుట్టపర్తి వారు కేవలం తెలుగు కవి మాత్రమే కాదని,ఆయనకు సంస్కృతం, ప్రాకృతం, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో పాటు ఇంగ్లీష్, ఫ్రెంచ్ వంటి విదేశీ భాషల్లో కూడా అపారమైన ప్రవేశం ఉందన్నారు. అందుకే ఆయనను చతుర్దశ భాషా పరభాషా చతురానన అని పిలుస్తారన్నారు ఆయన కలం నుండి జాలు వారిన అద్భుత కావ్యం శివతాండవం అని అక్ష ఈ కావ్యంలో శివుడి నాట్యాన్ని అక్షర బద్ధం చేసిన తీరు అద్వితీయమన్నారు. ఆయన పదాల లయ, ఛందస్సు వింటుంటే సాక్షాత్తు పరమశివుడు మన కళ్ళముందే తాండవం చేస్తు న్నాడా అన్నట్లు ఉంటుందన్నా రు .ఆడెనమ్మా శివుడు పాడె నమ్మా భవుడు అన్న పంక్తులు తెలుగు సాహిత్యంలో చిరస్థా యిగా నిలుస్తాయన్నారు.

అన్నమయ్య సంకీర్తనల పునరుద్ధరణ తాళ్లపాక అన్నమాచార్యుల కీర్తనలకు సరైన అర్థ తాత్పర్యాలు రాసి, వాటిని లోకానికి చాటిచెప్పడంలో పుట్టపర్తి వారి కృషి వెలకట్టలేనిదన్నారు. వారు చేసిన పరిశోధన వల్లే నేడు మనం అన్నమయ్య పదాల్లోని లోతును అర్థం చేసుకోగ లుగు తున్నామన్నారు. జిల్లా జా యింట్ కలెక్టర్ టీ నిశాంతి ప్రసంగిస్తూ పాండిత్యం పెరిగే కొద్దీ వినయం పెరగాలన్న అన్నదానికి పుట్టపర్తి వారు ఒక గొప్ప నిదర్శనమన్నారు ఎంతటి గొప్ప మేధావి అయిన చాలా సాదాసీదాగా ఉండేవారనీ. వారికి మాతృ భాష పట్ల మక్కువనీ సంప్ర దాయం పట్ల గౌరవం నేటి తరానికి ఆదర్శమన్నారు

పుట్టపర్తి నారాయణాచార్యుల వంటి మహాకవి మన తెలుగు నేలపై జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు.వారి రచనలను చదవడం, వారి సాహితీ వారసత్వాన్ని భావి తరాలకు అందించడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు 1914 మార్చి 28 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలో జన్మించారన్నారు. ఆయన తెలుగు, సంస్కృతం, కన్నడ, తమిళం వంటి అనేక భాషలలో ప్రావీణ్యం సంపాదించారన్నా రు. అందువల్ల ఆయనను సరస్వతీ పుత్రుడని కూడా పిలిచేవారన్నారు.ఆయన గొప్ప కవి మాత్రమే కాకుండా, అనేక గ్రంథాలను రచించిన ప్రముఖ పండితుడు. ఆయన రచనలు తెలుగు సాహిత్యానికి ఎంతో గొప్ప సేవ చేశాయన్నారు. ముఖ్యంగా ఆయన రచించిన కవితలు, వ్యాసాలు, అను వాదాలు తెలుగు భాషను సమృద్ధిగా బలోపేతం చేసా యన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినే షన్ సెక్షన్ సూపరింటెం డెంట్ రమణకుమారి, నాగ లక్ష్మమ్మ, వికాస జిల్లా మేనేజర్ గోల రమేష్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### గ్యాస్ డీజిల్ పెట్రోల్ స్టాక్ విషయంలో

# ఆందోళన చెందవలసిన అవసరం లేదు

### - కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** పౌర సరఫరా శాఖ కమిషనర్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ వారు జిల్లా జాయింట్ కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరా అధికారులతో వీడియో సమీక్ష శనివారం నిర్వహించారు.

ఇందు విషయమై జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, ఐఏఎస్ మాట్లాడుతూ, ప్రతిరోజు గ్యాస్, పెట్రోల్, డీజిల్ వినియోగదారులు స్టాక్ విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆయిల్ కంపెనీలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్ ), హిందుస్థాన్ పెట్రోలియం ( హెచ్పిసిఎల్ ), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్ ), నయారా ఎనర్జీ, రిలయన్స్ జియో సేల్స్ ఆఫీసర్లతో మాట్లాడి సరైన నిల్వలు అందుబాటులో ఉంచడం జరిగిందని చెప్పారు.

గ్యాస్ వినియోగ దారులకు డోర్ డెలివరీ చేయాలని అన్ని గ్యాస్ ఏజెన్సీలకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశామని, వినియోగదారులను గ్యాస్ గోడౌన్‌లో సిలిండర్ తీసుకోవడానికి అనుమతించ వద్దని తెలిపారు.గ్యాస్ బుకింగ్ నిబంధనల ప్రకారం ఎఫ్ ఐ ఎఫ్ ఓ (ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ ) విధానం అమలు చేస్తూ, ముందు బుక్ చేసుకున్నవారికి ప్రాధాన్యతాంశంగా డోర్ డెలివరీ ఇవ్వడం జరుగుతుందని, సిలిండర్ ఉన్నవారు కొత్తగా బుక్ చేసుకోకుండా ఉండాలని సూచించారు.

భాగ్యనగర్ పి ఎన్ జి (పైప్ నేచురల్ గ్యాస్) విషయంలో, ఇప్పటికే 24500 మంది వినియోగ దారులు కాకినాడ అర్బన్, రూరల్, పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట, పెదవేగి మండలాల్లో వాడుతున్నారని, పైపులైన్ పూర్తయిన ప్రాంతాల్లో కొత్త కనెక్షన్లు అందుబాటులో ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. భాగ్యనగర్ గ్యాస్ కంపెనీ 30 వేల మందికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటోందని, జిల్లా వ్యాప్తంగా లక్షలాది వినియోగదారులకు లబ్ధి పొందేలా వారికి సబ్సిడీ మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

అనధికారికంగా డొమెస్టిక్ 14.2 కేజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు (హోటల్స్, రెస్టారెంట్లు, ధాబాలు మొదలైనవి) వాడుతున్నవారిపై నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం సెక్షన్ 6-ఏ అనుసరించి 130 కేసులు నమోదు చేసి, 220 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని, కృత్రిమ కొరత సృష్టించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ప్రస్తుతం ఆరు మాసాల సగటు విక్రయాల్లో 70 శాతం కమర్షియల్ సిలిండర్లను గ్యాస్ ఏజెన్సీల నుండి సరఫరా చేస్తున్నామని, అందరూ సక్రమంగా వినియోగించుకోవచ్చని సూచించారు.జిల్లాలో ప్రతి గ్యాస్ ఏజెన్సీ వద్ద తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ కేడర్ నుండి స్పెషల్ ఆఫీసర్లను నియమించామని, ప్రతి 6 గంటలకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ చేస్తున్నామని, వచ్చిన ఫిర్యాదులను తక్షణం పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు గ్యాస్ కంపెనీల స్టాక్, బుకింగ్ వివరాలు సేకరించి, వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, పెండింగ్ బుకింగ్‌ల విషయంలో వినియోగదారులు ఆందోళన చెందకూడదని, ప్రతిరోజు పత్రికా ప్రకటనలు లేదా స్వయంగా తెలియజేస్తామని చెప్పారు.

పెట్రోల్, డీజిల్ విషయానికి వస్తే, జిల్లాలో హెచ్పిసిఎల్ , బీపీసీఎల్ , ఐఓసీఎల్ కు చెందిన 171పెట్రోల్ బంకుల్లో స్టాకులు పూర్తిగా ఉంచేలా ప్రతిరోజు ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నామని తెలిపారు. కొన్ని చోట్ల క్రెడిట్ బేసిస్‌పై స్టాకు ఇచ్చేవారు, ప్రస్తుతం క్రెడిట్ ఆపడంతో 11 పెట్రోల్ బంకుల్లో స్టాకు లేకపోవడం గమనించామని, వెంటనే స్టేట్ లెవల్ కోఆర్డినేటర్‌తో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజలకు అసౌకర్యం కలగకుండా, అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ కంపెనీలు ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని, జిల్లా పౌర సరఫరా అధికారి, కాకినాడకు రోజువారీగా నివేదికలు సమర్పించాలని సూచించారు.

### జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ సమస్యల పరిష్కారానికి...

# జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

### - సిఐటియు విజ్ఞప్తి... - 4 వ రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్ష...

### దీక్షలు ప్రారంభించిన మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్




**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మరియు రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద బుదవారం ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 4 వ రోజైన శనివారం కూడా నిర్వహించారు.

మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిజిహెచ్ లో సెక్యూరిటీ గార్డ్స్ కి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. కాంట్రాక్టర్ దిగి వచ్చే వరకు ఆందోళన కొనసాగించాలన్నారు.

సిఐటియు అనుబంధ సంఘాలతో పాటు ఇతర ట్రేడ్ యూనియన్స్ కూడా సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యమానికి అండగా నిలబడతాయన్నారు.

సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ యాజమాన్యాన్ని పిలిపించి కార్మికులతో చర్చలు జరిపించి పరిష్కారం చేయాల్సిన బాధ్యత సూపరింటెండెంట్ దేనన్నారు. జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని కోరుతున్న సిఐటియు సభ్యులను అక్రమంగా విధులకు దూరం చేశారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఆసుపత్రి అభివృద్ధి మండలి ఛైర్మన్ గా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సెక్యూరిటీ గార్డ్స్ కి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. సిఐటియు కాకినాడ రూరల్ మండల కన్వీనర్ టి. రాజా, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు ఎ.ఆర్.సి. వర్మ, జిజిహెచ్ మెస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి అనపర్తి ఏడుకొండలు, పోర్ట్ యూనియన్ నాయకులు ఆవుల కాశీ తదితరులు సంఘీభావం తెలిపారు.

4 వ రోజు దీక్షల్లో మలక వెంకటరమణ తో పాటు సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె. భాగ్యలక్ష్మి, శేరి దుర్గ, పోతుల దేవి, శేరి శివగంగ లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ లతో పాటు చెక్కా ధర్మారావు, అప్పన్న, బాలరాజు, శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, సోమరాజు, ఆదినారాయణ, భాస్కరరావు, షఫీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆకివీడు పెద్దపేట రామాలయం ఘటనను తీవ్రంగా ఖండించిన పాలకోడేరు కూటమి నాయకులు

**భీమవరం, (మనసులో మాట) మార్చి 28 :** పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం పాలకోడేరు మండలంలో కూటమి నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఉండి శాసనసభ్యులు ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు ఆకివీడు పెద్దపేటలో రామాలయాన్ని సందర్శించడానికి వెళ్ళినప్పుడు మతం పేరుతో కొందరు ముందుగానే మారణాయుధాలను బయట వ్యక్తులను పురమయించి అరాచకాలను సృష్టించడానికి కొనుక్కుని వారిని వారితో పాటు వచ్చిన కూటమి నాయకులను అడ్డుకోవడమే కాక కొందరి కూటమి నాయకులను తీవ్రంగా గాయపరిచి హత్యాయత్నం చేయడం గోరమని, మన హిందూ దేశంలో హిందువులకే రక్షణ లేకుండా పోయిందని అధికారులు ప్రభుత్వం ఎవరైతే హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, రామాలయ నిర్మాణానికి మేమంతా కృషి చేస్తామని ప్రోగ్రాం కృష్ణంరాజు వెంటే మేము ఉంటామని ఇంకోసారి ఇలాంటి ఘటన చోటు చేసుకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# చలో విజయవాడ

### మండపేట నుండి తరలివెళ్లిన జర్నలిస్ట్ లు



**మండపేట (మనసులో మాట ) మార్చి 28..** ఉద్యమ సంస్థ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐ జె యు) జాతీయ సభలు విజయవాడ లో నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండపేట నియోజక వర్గం ఏ పి యూ డబ్ల్యూ జె యూనిట్ ఆధ్వర్యంలో మండపేట యూనియన్ నాయకులు విజయవాడ శనివారం ఉదయం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఐ జె యు మాజీ కార్యవర్గ సభ్యుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల యూనియన్ ప్రతినిధులు ఈ మహాసభ లకు హాజరు కానున్నారని తెలిపారు.శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రం లో జరిగే సభల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు పాల్గొంటారని తెలిపారు. తూర్పుగోదావరి, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లా నుండి పెద్ద ఎత్తున ఏపీ యూ డబ్ల్యూ జె ప్రతినిధులు సభల్లో పాల్గొంటారని తెలిపారు. మండపేట కలువ పువ్వు సెంటర్ నుండి మూడు మండల లు, టౌన్ నుండి జర్నలిస్ట్ లు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమం లో ఏపీ యూ డబ్ల్యూ జె జిల్లా ఉపాధ్యక్షులు కోసూరి అప్పారావు, ఏపీ యూ జె డబ్ల్యూ జె ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సంయుక్త కార్యదర్శి ఉండమట్ల దుర్గా ప్రసాద్, ఏపీయూ జె డబ్ల్యూ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిల్లే లక్ష్మీనారాయణ, నాయకులు సి హెచ్ సతీష్, మేకా వినోద్ కుమార్, కోటి రాజ్ కుమార్,పలివెల వీర్రాజు, డి.పాపారావు, మట్టా ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

### అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రిలో

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**రంపచోడవరం మనసులో మాట మార్చి 28..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం అడ్డతీగల



ప్రభుత్వ ఆసుపత్రిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నందు ఈరోజు డాక్టర్ పి. మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతు దిని యొక్క ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్రాన్ని అన్ని హాస్పిటల్స్ లో మరియు అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూనే, పారిశుధ్యం మరియు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అని అలాగే, సంపూర్ణ పారిశుధ్యం ప్రజారోగ్యం మరియు పరిశుభ్రత హాస్పిటల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టడం సాధ్యమని మహేష్ అన్నారు. అలాగే ముఖ్యంగా తాగునీటిని గురించి పరిశుభ్రతను గురించి , ప్రజలకు సురక్షితమైన ఆరోగ్యాన్ని అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని డాక్టర్ ప్రసన్న దేవి అన్నారు. అలాగే వ్యర్థాల నిర్వహణ తడి చెత్త - పొడి చెత్త గురించి ప్లాస్టిక్ రహితం గురించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించలని ,పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం స్వచ్ఛతతో ప్రజా భాగస్వామ్యం పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా గుర్తించేలా ప్రజల్లో అవగాహన కల్పించడం. 'జన భాగస్వామ్యం ఆర్థికాభివృద్ధి పారిశుధ్యంతో పాటుగా "స్వర్ణాంధ్ర" అంటే రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు పౌరుల జీవన ప్రమాణాలను పెంచడం దీని అంతిమ ఉద్దేశ్యం అని డాక్టర్ రేష్మ అన్నారు. ఇ కార్యక్రమం లో హాస్పిటల్ స్టాఫ్,ఇతరులు పాల్గొన్నారు.



## కాకినాడలో కొబ్బరి బొండాల వ్యర్థాల పారవేతపై కఠిన హెచ్చరిక

**- కాకినాడ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ హెచ్చరిక**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** కాకినాడ నగర పరిశుభ్రతను కాపాడేందుకు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కఠిన చర్యలకు సిద్ధమైంది. నగరంలో కొబ్బరి బొండాలు విక్రయించే వ్యాపారులు బొండాల వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారవేయరాదని అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ హెచ్చరించారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, కొబ్బరి బొండాల వ్యాపారులతో నేరుగా మాట్లాడి సమస్యలను వివరించారు. బొండాలను పగలగొట్టి రోడ్లపై లేదా ఖాళీ ప్రదేశాల్లో పారవేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఈ వ్యర్థాలలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారులు బొండాలను నాలుగు ముక్కలుగా చేసి కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బందికి అందించాలని సూచించారు. సామర్లకోట రోడ్, యానం రోడ్ సహా కార్పొరేషన్ పరిధిలో ఎక్కడైనా కొబ్బరి బొండాల చెత్తను నిర్లక్ష్యంగా పారవేయడం పూర్తిగా నిషేధించబడిందని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కొబ్బరి బొండాల వ్యర్థాల పారవేతకు ప్రత్యేక స్థలాలను కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే దీనిపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని అమలు చేస్తామని చెప్పారు. కాకినాడ నగర పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, వ్యాపారులు సహకరించి కాకినాడను స్వచ్ఛంగా ఉంచాలని అదనపు కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## చెరువులు, కాలువలు, డ్రైన్స్ గట్లపై ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగించాలి..

**- జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం, (మనసులో మాట) మార్చి 28 :** జిల్లాలో చెరువులు, కాలువలు, డ్రైన్స్ గట్లపై ఉన్న ప్రభుత్వ భూముల ఆక్రమణలను వెంటనే తొలగించేందుకు సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు (వాచ్ డాగ్ కమిటీ), పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల పరిధిలోని వాటర్ బాడీస్‌పై ఉన్న ఆక్రమణలను గుర్తించి, తొలగించేందుకు సమన్వయంతో పని చేయాలని సూచించారు. చెరువులు, కాలువలు, డ్రైన్స్ వంటి ప్రజా వనరుల పరిరక్షణకు ఇది అత్యంత అవసరమని తెలిపారు. మండలాల వారీగా ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన ఆక్రమణల విస్తీర్ణం, ఇప్పటివరకు చేపట్టిన తొలగింపు చర్యలపై సమీక్ష నిర్వహించారు. డివిజనల్ మరియు మండల స్థాయిలలో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, ప్రతి వారం ఆక్రమణల తొలగింపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఆక్రమణ ప్రాంతాలలో పట్టాలు మంజూరై శాశ్వత నిర్మాణాలు ఉన్న వాటి వివరాలను సమగ్ర నివేదికగా సమర్పించాలని సూచించారు. ఈ అంశంపై జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా చర్చించి తదుపరి చర్యలు నిర్ణయించబడతాయని తెలిపారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఆక్రమణదారులకు తహసిల్దార్ల ద్వారా నోటీసులు జారీ చేసి, చట్టపరమైన చర్యలతో తొలగింపును చేపట్టి, ప్రగతి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆక్రమణల తొలగింపుపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.

### కాకినాడ ప్రభుత్వ సామాన్య హాస్పిటల్ లో

## సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య విస్తృత వార్డు ల సందర్శన



**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి శనివారం విస్తృతంగా వార్డులను సందర్శించారు. ఆర్థోపీడిక్ అవుట్‌పేషెంట్ (ఓపీ), శస్త్రచికిత్స ఓపీ విభాగాలను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించారు. జనరల్ మెడిసిన్ వార్డులను సందర్శించిన ఆమె, పడకల వినియోగం, రోగుల సంరక్షణ, మందుల పంపిణీ విధానంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి రోగి వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవడం, అందుతున్న చికిత్సపై సంతృప్తి ఉన్నదా అనే విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. రోగులు కూడా వైద్య సేవలపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు సమయానికి పరిశీలించి తగిన చికిత్స అందిస్తున్నారని, నర్సింగ్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయం అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది వేగంగా స్పందిస్తున్న తీరుప్రశంసనీయమని కొందరు రోగులు పేర్కొన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత మెరుగ్గా ఉందని, వార్డుల్లో శుభ్రపరిచే పనులు క్రమం తప్పకుండా జరుగుతున్నాయని రోగులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న ఆహార సదుపాయాలపై కూడా ఆమె ప్రత్యేకంగా విచారణ చేశారు. రోగులకు సమయానికి ఆహారం అందుతున్నదా, ఆహారం నాణ్యత ఎలా ఉంది వంటి అంశాలను పరిశీలించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కలెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్ , డా కోమల , నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1 కల్పన మౌళి ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఘనంగా తెలుగు సాహితీకారుల్లో అగ్రగణ్యుడు సరస్వతి పుత్ర

## పుట్టపర్తి నారాయణచార్యుల జయంతి మహోత్సవం

**- పుట్టపర్తి నారాయణచార్యుల చిత్రపటానికి నివాళులర్పించిన....**

**-కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్వో తిప్పే నాయక్..**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** తెలుగు పదాలతో శివతాండవం ఆడించి, తెలుగు సాహితీకారుల్లో అగ్రగణ్యుడిగా నిలిచిన మహాకవి పుట్టపర్తి నారాయణచార్యులని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. సరస్వతీ పుత్ర బిరుదాంకితులు పుట్టపర్తి నారాయణచారులు జయంతి సందర్భంగా సెట్రాజ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ డీఆర్వో తిప్పే నాయక్ ఇతర అధికారులతో కలిసి ఆయన పుట్టపర్తి నారాయణాచార్యులు చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ 1914, మార్చి 28న అనంతపురం మండలంలోని చియ్యేడు గ్రామంలో జన్మించిన పుట్టపర్తి నారాయణచార్యులు తన చిన్న వయసులోనే భారతం, భాగవతం, పురాణాలతో పాటు సంగీతం, సాహిత్యం, నాట్యం అతనులో త్రివేణీ సంగమంలా మిళితమయ్యాయన్నారు. సాహిత్యం, రచనలపై ముక్కుతో వ్యాకరణం, ఛందస్సు తదితర అంశాలపై పట్టు సాధించారన్నారు. శివతాండవం, పుండరీ భాగవతం, జనప్రియ రామాయణం, మేఘ దూతం వంటి ప్రసిద్ధ రచనలు చేసి ప్రాచీన - నవ్య కవిత్వాలకు వారధిగా నిలిచారని ఆయనను కొనియాడారు. 1974లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందుకున్న పుట్టపర్తి నారాయణచారు తెలుగు సాహిత్య వినీలాకాశంలో ధ్రువ తారగా వెలుగొందారని జెసి తెలిపారు. డీఆర్ఓ డా.టి.తిప్పేనాయక్ మాట్లాడుతూ..14 భాషల్లో పాండిత్యం కలిగి కవిగా, విమర్శకుడిగా, గొప్ప ఉపన్యాసకుడిగా వెలుగొందిన విలక్షణ ప్రతిభామూర్తి సరస్వతీపుత్ర డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేశ్వరావు, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామ పంచాయతీ పాలకవర్గ పదవీ విరమణ

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి**



**అనపర్తి (మనసులో మాట) మార్చి 28:** రాజకీయాల్లో విలువలు మరియు విశ్వసనీయత అత్యంత విలువైన ఆస్తులని, మాజీ శాసనసభ్యులు మరియు అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులుగా విజయం సాధించిన సర్పంచులు, పంచాయతీ పాలకమండలి సభ్యుల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగియనున్న తరుణంలో, పార్టీ పట్ల మరియు ప్రజల పట్ల చూపిన అంకితభావానికి గుర్తుగా "విశ్వసనీయతకు కృతజ్ఞతాభివందనం" పేరుతో నిన్న శుక్రవారం వెంకటాపురం గ్రామంలో, సర్పంచ్ ముంగి గంగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తి సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో మారిన రాజకీయ పరిస్థితుల్లో అనేక ఒత్తిడులు, ప్రలోభాలు మరియు బెదిరింపులు ఎదురైనప్పటికీ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ వెంటే నడిచిన ప్రజాప్రతినిధుల ధైర్యాన్ని అభినందించారు. అలాగే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎంతో సహకారం అందించిన సచివాలయ సిబ్బందికి మరియు వాలంటీర్లకు ధన్యవాదాలు తెలుపుతూ, వీరందరి విశ్వసనీయతను గౌరవించుకోవడం తమ బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ముందుగా రంగంపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులను ఈ వేదికపై ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.

## ఘనంగా కార్పెంటర్స్ దినోత్సవం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** జాతీయ కార్పెం టర్ల దినోత్సవం సందర్భంగా కాకినాడ రూరల్ రామేశ్వరం గ్రామంలోని మంగతాయారు ఫర్నిచర్ షాప్ వద్ద శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం, కాకినాడ రూరల్ నియోజకవర్గం కార్పెంటర్ వడ్రంగి అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంగులూరి ధర్మారావు అధ్యక్షతన కార్పెంటర్ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ కర్రి అప్పలస్వామి హాజరు కాగా మరో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్పెంటర్ వడ్రంగి అసోసియేషన్ క్రమశిక్షణ కమిటీ కో చైర్మన్ ఆవుపాటి ఉమాశంకర్ పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ కార్పెంటర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్పెంటర్స్ ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం సంఘ పెద్దలకు సత్కారం చేసి ప్రజలకు కార్పెంటర్స్ డే సందర్భంగావేసవి దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేసారు. . అంతేకాక రహదారి భద్రత అభినందనలతో పోలీసువారి కోసం కాదు మన ప్రాణ రక్షణ కోసం మన కుటుంబ సంరక్షణ కోసం హెల్మెట్ వాడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ రైతే రాష్ట్రానికి వెన్నెముక అని అంటాం అయితే ఆ రైతు పొలం దున్నడానికి నాగలి తయారుచేసింది కార్పెంటర్స్ అని గుర్తు చేశారు . కార్పెంటర్లు ఎదుర్కొం టున్న సమస్యలు రాష్ట్ర నాయకులు, ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపకులు వేముల కన్నా ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రంగబాబు ఆదేశాలు మేరకు హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడిపే వారికి పెన్నులు చాక్లెట్స్ పంపిణీ చేశారు. కాకినాడ జిల్లా కార్పెంటర్ వడ్రంగి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆలమంపల్లి బ్రహ్మాజీ, జిల్లా గౌరవ సలహాదారులు షేక్ బాషా, పట్నాల సత్యనారాయణ, కోశాధికారి వేముల బాలాజీ, చలపాక బ్రహ్మాజీ, వేముల మంగపతి, గుండెపల్లి వెంకటేష్, సంఘ ప్రధాన కార్యదర్శి శివనారాయణ, బాలాజీ ప్లే వుడ్ నవీన్ కృష్ణ, కార్పెంటర్ సంఘ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్మీ కంపోస్టింగ్ పై అవగాహన

**- కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కాకినాడ నగరాన్ని స్వచ్ఛ కాకినాడ గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. శనివారం నిర్వహించిన సాస కార్యక్రమంలో భాగంగా నగరంలోని సిద్ధార్ధనగర్ పార్కు వద్ద సిద్ధార్ధనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఉపయోగించి వర్మీకంపోస్టు తయారీ విధానంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ సిద్ధార్ధనగర్ కాలనీని కాకినాడలో రోల్ మోడల్ కాలనీగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నగరంలోని ప్రతి ఇంటికి వర్మీకంపోస్టింగ్‌పై అవగాహన కల్పించేందుకు డ్వాక్రా సంఘాల సభ్యుల ద్వారా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇంటి వద్దనే చెత్త నిర్వహణ చేయడం ద్వారా పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదం అవుతుందని వివరించారు. అనంతరం పార్కులో కమిషనర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు, సిద్ధార్థనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సుబ్రహ్మణ్యం, కార్యదర్శి రాజా, జాయింట్ సెక్రటరీలు సత్తిరవి రెడ్డి, వెంకటేష్, సభ్యులు సలాది సత్యనారాయణ, రంగారావు, సుబ్బారావు, మూర్తి, మదన్ గోపాల్, వెంకట్రావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### పారిశుద్ధ్య నిర్వహణపై నగరపాలక అధికారులపై

## కలెక్టర్ ఆగ్రహం

**ఏలూరు, మార్చి , 28(మనసులో మాట)..** ఏలూరు నగరంలో అపరిశుభ్ర పరిస్థితులు కనపడితే సంబంధిత పారిశుద్ధ్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక శాంతినగర్ లో రోడ్లను, డ్రైన్లను శనివారం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, డ్రైన్లలో మురుగునీరు నిలిచి ఉండడంతో నగరపాలక సంస్థ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించకుండా ఉదయం, సాయంత్రం శుభ్రం చేస్తుండాలని , అదేవిధంగా డ్రైన్లలో మురుగునీరు నిల్వ లేకుండా డ్రైన్లలో పూడికతీసి, మురుగునీరు పారేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డులపై చెత్త, డ్రైన్లలో మురుగు నిల్వ ఉంటె దోమలు వ్యాప్తి చెంది, ప్రజలకు అంటువ్యాధులు ప్రబలుతాయన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమం ద్వారా సంపూర్ణ పారిశుద్ధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని అందుకు తగినవిధంగా ఏలూరు నగరాన్ని సంపూర్ణ పారిశుద్ధ్య నగరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది పనిచేయాలన్నారు. పారిశుద్ధ్య పనులను తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని,పారిశుద్ధ్య విధులలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు.

## నిర్మాణ రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం గ్రంధి బాబ్జి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** నిర్మాణరంగం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అనేక రాయితీలతో పాటు సదుపాయాలను కల్పిస్తుందని గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గ్రంధి బాబ్జి అన్నారు. శనివారం ఉదయం వెంకట్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపాన ప్రముఖ యువ ఇంజనీర్ శ్రీకాకుళపు కృష్ణ ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న కాసా బొనిట ( మంచి ఇల్లు ) నూతన అపార్ట్మెంట్ శంకుస్థాపన కార్యక్రమాల్లో బాబ్జి పాల్గొన్నారు. కాకినాడ వంటి ప్రణాళిక బద్దనగరంలో అనేక కొత్త నిర్మాణాలు ఇటీవల కాలంలో జరుగుతున్నాయని వీటి ద్వారా పలు రంగాల అభివృద్ధితోపాటు ఉపాధి కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉందన్నారు. నిర్మాణ రంగానికి అనుసంధానమైన ఇతర రంగాలతో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు అనుసంధానం చేసుకుంటూ ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా అనేక నిర్ణయాలు తీసుకుంటున్నాయని గ్రంధి బాబ్జి గుర్తు చేశారు. గృహ వినియోగదారులకు ,ఇంజనీర్లకు మరియు బిల్డర్స్ కు ప్రయోజనం చేకూర్చే విధంగా అనేక రక్షణ చట్టాలను ప్రవేశపెట్టి అమలు దిశగా ఆయా సంస్థలను భాగస్వామ్యం చేస్తోందని గ్రంధి బాబ్జి చెప్పారు .నిర్మాణరంగంలో యువ ఇంజనీర్ అయిన కృష్ణ ప్రశాంత్ స్వశక్తితో ఎదగడమే కాక ఎంతో మందికి ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఉపాధి కల్పించడంలో చేస్తున్న కృషి సత్ఫలితాలు ఇస్తున్నాయని ప్రశంసించారు. అది తక్కువ కాలంలోనే ఐదవ వెంచర్ నిర్మాణాన్ని చేపట్టడం శుభపరీ ణామంగా గ్రంధి బాబ్జి అభినందించారు. కాకినాడ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్ మాట్లాడుతూ మంచి పరిణితి సాధించడమే కాక నిర్మాణ రంగంలోనూ తన ప్రతిభను చాటుకోవడం గొప్ప విషయం గా కృష్ణ ప్రశాంతును అభినందించారు .

ఆర్ఆర్ ప్రాపర్టీస్ భాగస్వామి శ్రీనివాసరావు, సైట్ డెవలపర్ పలకా శేఖర్ లు కూడా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత శ్రీకాకుళపు సాయిరాం దంపతులు వేదమంత్రాలు మధ్య శంకుస్థాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల తొ నిర్వహించారు. ప్రముఖ సాఫ్ట్వేర్ ఇంజనీర్ సికాగోళపు రవి కిరణ్ (హైదరాబాద్) క్రెడయా రాష్ట్ర కమిటీ ప్రతినిధి నెక్కంటి శ్రీనివాస్, చిట్టూరి సుబ్రహ్మణ్యం నగర ప్రముఖులు ప్రముఖ వ్యాపారస్తులు వాసవి సుబ్రహ్మణ్యం తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆదరణ కోసం వృద్ధురాలు ఆక్రందన

**- ఒక్కగానొక్క కుమారుడు పట్టించుకోకపోవడంతో బోరున విలపిస్తున్న వైనం**

**- న్యాయం చేయాలని అధికారులకు వేడుకోలు**



**తాళ్ళరేవు, (మనసులో మాట) మార్చి 28:** లక్షలాది రూపాయల ఆస్తి ఉన్నప్పటికీ కొడుకు మాటలు నమ్మి మోసపోయిన వృద్ధురాలి ఆక్రందన ఇది. తొమ్మిది నెలల పాటు మోసి కని పెంచిన కుమారుడు అవసాన దశలో ఉన్న తనను పట్టించుకోక పోవడంతో బోరున విలపిస్తూ తన గోడును విలేకరుల వద్ద వాపోయింది. కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం సుంకరపాలెం గ్రామానికి చెందిన గుత్తుల వెంకాయమ్మ స్థానిక అంబేద్కర్ నగర్ సమీపంలో నివాసం ఉంటుంది. వెంకయ్యమ్మకు ఒక కొడుకు, కూతురు ఉన్నారు. తనకు గల ఎకరం పొలంలో నాలుగు కుంచాలు కుమార్తెకు ఇచ్చి వివాహం జరిపించారు. అనంతరం మిగిలిన పొలంతో పాటు ఇల్లు, సుమారు కోటి రూపాయలకు పైగా విలువచేసే 1500 గజాల స్థలాన్ని కుమారుడైన నాగేశ్వరరావు మాయ మాటలు చెప్పి వ్రాయించుకుని ఇప్పుడు చూడకుండా వదిలేశాడని బోరున విలపిస్తుంది. సొంత ఇల్లు ఉన్నప్పటికీ, అద్దె ఇంట్లో ఉంటూ అనారోగ్యం పాలై వెంకాయమ్మ పడరాని పాట్లు పడుతుంది. స్థలం రాయించుకున్నప్పుడు డబ్బులు ఇస్తామని చెప్పి పూర్తిగా ఇవ్వకుండా వేధిస్తున్నారని వాపోయింది. కుమారుడు ఇచ్చిన డబ్బులు తన వైద్యానికే సరిపోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే పింఛను డబ్బులతో కాలం వెల్లదీస్తున్నానని వాపోయింది. లక్షల విలువైన ఆస్తిని కాజేసి తనకు తీరని అన్యాయం చేశారని బోరున విలపిస్తుంది. అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయానని, ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని వెంకాయమ్మ కోరుకుంటుంది.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



## జిల్లాలో మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా చేసేవారిపై

# కేసులు నమోదు చేయాలి

- ఇరిగేషన్, రెవిన్యూ, పోలీసు సిబ్బందితో బృందాలను ఏర్పాటుచేసి పటిష్టమైన నిఘా పెట్టాలి
- మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**ఏలూరు, మార్చి , 28(మనసులో మాట)..** జిల్లాలో మట్టి అక్రమ తవ్వకాలు,రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేయాలనీ జిల్లా కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శనివారం జిల్లాలో మట్టి అక్రమ త్రవ్వకాలు, రవాణా నియంత్రణపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిలాల్లో కాలువలు, చెరువు గట్లు, తదితరాల నుండి అనుమతి లేకుండా మట్టిని అక్రమంగా తవ్వి, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, ఆలా చేసేవారిని ఉపేక్షించేది లేదన్నారు.అక్రమంగా మట్టి తవ్వకాలు కారణంగా కాలువలు, చెరువుల గట్లు బలహీనమవుతాయన్నారు. జిల్లాలో మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు ఇరిగేషన్, రెవిన్యూ, పోలీసు అధికారులతో ప్రత్యక బృందాలను ఏర్పాటుచేసి, గట్టి నిఘా పెట్టాలని, ఎవరైనా అనుమతి లేకుండా మట్టిని తవ్వి, రవాణా చేస్తే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయాలన్నారు. రైతులు వారి పొలాలలో అవసరాలకుగాను సంబంధిత తహసీల్దార్ల వద్ద నుండి మే నెలాఖరులోగా అనుమతి తీసుకుని మట్టిని తరలించుకోవచ్చున్నారు.

## ఆలమూరు ఏఎస్ఐగా డి. సుబ్రహ్మణ్యస్వామి బాధ్యతలు స్వీకరణ



**ఆలమూరు, మార్చి , 28(మనసులో మాట) :** ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ)గా డి. సుబ్రహ్మణ్యస్వామి (స్వామి) శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల హెడ్ కానిస్టేబుళ్లకు పదోన్నతులు కల్పించే క్రమంలో స్వామికి ఏఎస్ఐగా పదోన్నతి లభించింది.ఆలమూరు ఏఎస్ఐ పోస్టు ఖాళీగా ఉండటంతో ఆయనను ఇక్కడే నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు స్వామి శుక్రవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన స్వామిని రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి నరేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది అభినందించారు.

# ఆయుర్వేద ఆసుపత్రి పక్కనే మెడికల్ కాలేజీ నిర్మాణం జరగాలి...

- కళాశాల ను పిఠాపురం తరలింపు ఆపాలి
- ఎస్వీఎస్ ఎన్ కల్యాణ మండపం మరో ప్రాంతం లో ఏర్పాటు చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు
- జిల్లా కలెక్టర్ ను కలిసిన సీపీఐ జిల్లా బృందం
- ఆసుపత్రి ను పరిశీలించిన సీపీఐ నాయకత్వం





**కాకినాడ (మనసులో మాట) మార్చి 28..** కాకినాడ నుండి పిఠాపురానికి ఆయుర్వేద కళాశాల తరలింపుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయుర్వేద ఆసుపత్రి పక్కనే మెడికల్ కళాశాల నిర్మాణశీ జరగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు
శనివారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కి సీపీఐ జిల్లా సమితి బృందం వినతి పత్రం అంద జేసింది.అంతకు ముందు గర్ల్స్ పాలిటెక్నికె
ప్రాంగణంలో ఉన్న ఆసుపత్రి ను పరిశీలించారు

అనంతరం మీడియా తో మధు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అల్లోపతి వైద్యం కన్నా ఆయుర్వేద వైద్యానికే ఆధరణ ఎక్కువగా ఉంటుందిని
ఆయుర్వేద హాస్పటల్ ఎంత దూరంలో ఉన్న రోగులు పరుగులు తీస్తున్నారని అలాంటిది మన కాకినాడ జిల్లా కాకినాడ చీడీల పొర, గర్ల్స్ పాలిటెక్నిక్ ప్రాంగణానికి చేర్చిన స్తలంలో సుమారు 15 కోట్లతో 50 పడకల చక్కటి ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణం కూడా పూర్తై ఏడాది దాటినా ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదని మధు అవేదన వ్యక్తంచేశారు
విద్యా సంస్థలకు నిలయం అయిన కాకినాడ ప్రాంతంలో ఆయుర్వేద హాస్పటల్, కళాశాల తీసుకురావలన్న ఉద్దేశంతో ప్రజల కోరికకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు పర్మిషన్ ఇచ్చిందిని నేషనల్ ఆయూష్ ఆధ్వర్యంలో 45 కోట్లతో కళాశాలకు పర్మిషన్ కూడా వచ్చిందిని ఆయన అన్నారు.

కాకినాడ చీడీల పొర, బిపిటి కాలజీ ప్రాంగణానికి చేర్చిన కొన్ని ఎకరాలలో ఈ నిర్మాణం పూర్తయ్యి ఏదాడి దాటేస్తుంది అయినా ఈ హాస్పటల్ ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోకపోవడానికి కారణం కొందరి భూ బడాబాబుల కన్ను ఆసుపత్రి చుట్టూ ఉన్న స్థలంపై పడిందిని పిఠాపురం మహారాజు విద్యా సంస్థలకు దానం చేసిన ఈ స్థలం కబ్జా చేయాలనే ఉద్దేశ్యంతో పావులు కదిపి ఆసుపత్రి నిర్మాణం పూర్తయినప్పటికి ప్రారంభం కాకుండా అడ్డుపుల్ల వేస్తున్నారని మధు ఆరోపించారు

దీనికి కారణం ఈ ఆసుపత్రి పూర్తయిన తర్వాత ఇక్కడ 5 ఎకరాలలో ఆయుర్వేద వైద్య కళాశాల నిర్మాణానికి కూడా పర్మిషన్ వచ్చిందిని అయితే కొందరు రాజకీయ బడాబాబులు అధికారులు ఎవరికీ తెలియకుండా పైరవీలు చేసి వారి వ్యాపారం పెంచుకునే నిమిత్తం ఎస్ వివిఎస్ కన్స్టక్షన్స్ వారికి డెవలెప్మెంట్ ఆఫ్ కన్వెక్షన్ సెంటర్ మరియు తాజ్ బ్రాండ్ ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించుకోవడడానికి టూరిజం డెవలెప్మెంట్ పేరుతో వారికి అనుకూలంగా ఉన్న కూటమి ప్రభుత్వం ద్వారా జిఓ ఎంఎస్ నెంబర్ 17 పేరుతో. 16-03-2026 3.5 ఎకరాలు స్థలానికి లీజుకి పర్మిషన్ కూడా తెచ్చుకోవడం జరిగిందిని దీనిని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని మధు కోరారు ఈ ఫైవ్ స్టార్ హోటల్ కోసం నిర్మాణం పూర్తయిన ఆయుర్వేద హాస్పటల్ కూడా వృద్ధాగా పోయే పరిస్థితి ఉందని ఈ హాస్పటల్ వాడుకలోకి రాకపోవడం వల్ల పాడైపోయే పరిస్థితి నెలకొందిని పిఠాపురంలో ఆయుర్వేద కాలేజీ రాబోతుందని ఒక కుట్రతో ప్రకటనలు కూడా చేస్తున్నారని మధు అన్నారు.

రూల్ ప్రకారం హాస్పటల్ ఎక్కడ ఉంటుందో అక్కడే వైద్య కళాశాల కూడా ఉండాలని కాకినాడలో ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే రంగారాయ మెడికల్ కాలేజీ వుందని కాకినాడలో కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ గారు నివాసం సామర్లకోట లో వుంటే ఎలా వుంటుందో కూటమి నాయకులు అధికారులు ఆలోచించాలని మధు కోరారు

చుట్టు పక్కల మహీళా కళాశాల, మహిళల హాస్టల్, విద్యా సంస్థలు, గృహ నిర్మాణాలు ఉన్న చోటో సామాన్యుడికి ఉపయోగం లేని హోటల్సు ఎలా పెడతారు. అవేమీ ఆలోచించకుండా రాజకీయనాయకుల స్వార్థానికి వారి వ్యాపారాలకోసం కూటమి ప్రభుత్వం లీజుకి స్థలం కేటాయించిందిని ప్రజల అభివృద్ధికి విద్య ప్రధానమని ఆనాటి మహనీయులు పిఠాపురం మహారాజులు తమ ఆస్తులను విధ్యా సంస్థలకు ఇస్తే వారి ఆశయాలకు కూటమి ప్రభుత్వం ఈ నాయకులు తూట్లు పొడుస్తూ ఆస్తులను కబ్జా చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని మధు విమర్శించారు నిజంగా టూరిజం అభివృద్ధి కోసము అయితే బీచ్ రోడ్ లో, ఏడీబీ రోడ్ లో పెట్టుకోవాలని మధు కోరారు అలా కాకుండా ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా ముందుకు వెళితే ఆ స్థలంలో నిరాహార దీక్షలు చేస్తామని మధు తెలిపారు

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కేత అరుణ సునీల్ కుమార్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినిగా మారి ఆకతాయిలకు

# చెక్ పెట్టిన మహిళా ఎస్సై

### విద్యార్థినుల భద్రత కోసం వినూత్న చర్యలు - పోలీసులపై ప్రజల్లో పెరిగిన నమ్మకం

**భూపాలపల్లిం, మార్చి , 28 (మనసులో మాట).. :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యార్థినుల భద్రత కోసం పోలీసులు తీసుకున్న వినూత్న చర్య ప్రజల్లో విశేషంగా చర్చనీయాంశమైంది. టేకుమట్ల మహిళా ఎస్సై అమూల్య, విద్యార్థిని వేషధారణలో పరీక్షా కేంద్రం వద్ద ప్రత్యక్షమై ఆకతాయిల ఆటకు చెక్ పెట్టారు.
పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థినులను వేధిస్తున్నారనే సమాచారం అందుకున్న వెంటనే, పరిస్థితిని స్వయంగా తెలుసుకుని చర్యలు తీసుకోవాలని ఆమె నిర్ణయించారు. ఖాకీ యూనిఫాం వదిలి, సాధారణ విద్యార్థినిలా ఎరుపు రంగు డ్రెస్సులో చేతిలో పుస్తకాలు పట్టుకుని పరీక్షా కేంద్రానికి వెళ్లారు.
విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన



పోలీసులు, పరీక్షా కేంద్రాల వద్ద పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ చర్యతో అక్కడి పరిసరాల్లో శాంతి నెలకొనడంతో పాటు, విద్యార్థినులు ధైర్యంగా పరీక్షలకు హాజరయ్యే పరిస్థితి ఏర్పడింది. మహిళల భద్రతకు పోలీసులు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది. అవసరమైతే ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రజల రక్షణ కోసం పోలీసులు ముందుండి పనిచేస్తారని మహిళా ఎస్సై అమూల్య చర్య ద్వారా స్పష్టమైంది. స్థానికులు ఆమె ధైర్యాన్ని, సమయస్ఫూర్తిని అభినందిస్తూ, ఇటువంటి చర్యలు సమాజంలో భద్రతను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ సంఘటన ఆకతాయిలకు గట్టి హెచ్చరికగా నిలిచిందని, ఇకపై ఇలాంటి వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



# అనిగేరులో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద

### - ఎంపీడీవో జీ వి వి కుమార్

**రంపచోడవరం (మనసులో మాట) మార్చి 28..** రంపచోడవరం జిల్లా అడ్డతీగల మండలం అనిగేరు గ్రామంలో స్వర్ణాంధ్ర- స్వచ్చంద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చెత్తను తగ్గించడం పునర్వినియోగం రీసైక్లింగ్ ద్వారా భూమిని రక్షించడంకార్యక్రమం జరిగింది. ప్లాస్టిక్ నిరాకరించడం క్లాత్ బ్యాగ్ లు వాడటం, ఇంటి తడిచెత్త కంపోస్ట్ చెయ్యడం, వ్యర్థాలు ఉత్పన్నం అయ్యే దగ్గర వేరు చేయడం పొడి వ్యర్థాలను శాస్త్రీయ విధానంలో హరిత రాయబారుల ద్వారా సేకరించి గ్రామ పంచాయతీ కి అందించేలా తగు చర్యలు తీసుకొంటుంట్లు ఎం పి డి ఓ జి వి కుమార్ తెలిపారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తగ్గింపు, పర్యావరణహిత చర్యలను పారిశుధ్య అవగాహనా కార్యక్రమాలను, శుభ్రతా కార్యక్రమాలను నిర్వహించ వలసినదిగా గ్రామ ప్రజలకు వివరించడమైనది. తదనంతరం వారిచే ఎంపీడీవో జివివి కుమార్ ప్రతిజ్ఞ చేయించారు.

# క్లిష్టమైన గుండె శస్త్రచికిత్స విజయవంతం

### - యువకుడికి రిస్క్ రీడో బెంటాల్ సర్జరీ యశోద వైద్యుల ప్రతిభ




**రాజమహేంద్రవరం, మార్చి , 28 (మనసులో మాట).. :** రాజమండ్రికి చెందిన పాతికేళ్ల యువకుడికి అత్యంత క్లిష్టమైన రిస్క్ రీడో బెంటాల్ గుండె శస్త్రచికిత్సను యశోద హాస్పిటల్స్-సికింద్రాబాద్ యూనిట్ లో విజయవంతంగా నిర్వహించామని ఈరోజు రాజమండ్రి లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో విరించిన ప్రముఖ కార్డియాక్ సర్జన్ డా. సుధీర్ వల్లూరి. గతంలో హృదయ శస్త్రచికిత్స చేయించుకున్న రోగి, ఆఒర్టిక్ రూట్, వాల్వ్ సమస్యలతో ఆసుపత్రికి చేరారని,పరిస్థితి విషమంగా ఉండటంతో రీడో బెంటాల్ సర్జరీ అవసరమైందని, ఇలాంటి శస్త్రచికిత్సలు గాయ మచ్చలు, అధిక రక్తస్రావం వంటి కారణాలతో అత్యంత ప్రమాదకరంగా ఉంటాయని డాక్టర్ సుధీర్ ఈసందర్భంగా తెలిపారు. డాక్టర్ సుధీర్ మరియు వారి నిపుణుల బృందం సమగ్ర ప్రణాళికతో శస్త్రచికిత్స నిర్వహించి, దెబ్బతిన్న ఆఒర్టిక్ రూట్, వాల్వ్‌ను మార్చి, కొరోనరీ ఆర్టరీలను పునఃస్థాపించామని, శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తై రోగి పూర్తిగా కోలుకుని సాధారణ జీవితాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డా. సుధీర్ వల్లూరి మాట్లాడుతూ.. రీడో బెంటాల్ శస్త్రచికిత్సలు అత్యంత సవాలుతో కూడుకున్నవని, ఖచ్చితమైన ప్రణాళిక, నైపుణ్యం, బృంద సమన్వయం ఉంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ యూనిట్ క్లిష్టమైన గుండె శస్త్రచికిత్సల్లో ప్రత్యేక నైపుణ్యం సాధించి, ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందుబాటులో కార్డియాక్ వైద్య సేవలు అందించేందుకు ప్రతి నెల వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కార్డియాక్ సర్జరీ ఓపిడీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు..ప్రతి నెల మొదటి శనివారం జంగారెడ్డిగూడెం, రెండోవ శనివారం తణుకు, నాలుగో శనివారం రాజమండ్రిలో ఈ ఓపిడీలు నిర్వహించబడుతున్నాయని ఉభయగోదావరి ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ నల్లం బాల వీరభద్ర, & ఎక్సిక్యూటివ్ రాఘవ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# సిడిసి డీన్ గా ప్రొఫెసర్ కె శ్రీరమేష్



**రాజమహేంద్రవరం, మార్చి , 28 (మనసులో మాట).. :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ గా ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ కె శ్రీరమేష్ ను నియమిస్తూ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు కాపీని ఆయనకు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ సిడిసి డీన్ గా ఆచార్య కె. శ్రీరమేష్ ను నియమించామని, గతంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా, ప్రిన్సిపాల్ గా, అకాడమిక్ అఫైర్స్ డీన్ గా మరియు సిడిసి డిన్ గా కూడా సేవలందించిన అనుభవం ఆయనకు ఉందన్నారు. ఈ అనుభవంతో ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల వ్యవహారాలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆయనకు సూచించారు. ఇప్పటివరకు డీన్ గా సేవలందించిన డా. ఎ. మట్టారెడ్డికి శుభాభినందనలు తెలిపారు.

KANCHARLA

మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప

ఆదివారం 29 మార్చి 2026



# నెల్లూరులో ఘనంగా వైయస్సార్ టియుసి ఆవిర్భావ దినోత్సవం






**సర్వేపల్లి మనసులో మాట (మార్చి 28)..** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ టీయూసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పి.జయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 14 వ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు, పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి
మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించి అంతరం వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలియజేసినారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, లోకేశ్‌లకు దమ్ముంటే ఉద్యోగాల జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను, కార్మికులను దారుణంగా వంచిస్తుందని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు మొండిచేయి చూపించి, మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు మెగా డీఎస్సీపై మొదటి సంతకం అని చెప్పిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సంతకం చేసి, చాలా రోజుల పాటు వాయిదా వేయడం, చంద్రబాబు మొదటి సంతకానికి విలువ లేకుండా పోవడమే నన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం చెబుతున్నవన్నీ 'కాకి లెక్కలే' అని తెలిపారు.
చంద్రబాబు, లోకేశ్‌లకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఏ సచివాలయ పరిధిలో, ఎంతమందికి ఉద్యోగాలిచ్చారో జాబితాను ధైర్యంగా ప్రకటించగలరా అని ప్రశ్నించారు.
గ్రామ, వార్డు సచివాలయాల వారీగా వివరాలు బయటపెట్టే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న కూటమి ప్రభుత్వం, వాస్తవానికి పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను కారుచౌకగా (99 పైసలకే) తమ అనుయాయులు కట్టబెడుతూ దోపిడీకి ప్రయత్నిస్తుందని తెలిపారు.
మేము పరిశ్రమలకు వ్యతిరేకం కాదు, కానీ పరిశ్రమల పేరిట మీరు చేస్తున్న దోపిడీకి, ప్రచార ఆర్భాటాలకు మాత్రమే వ్యతిరేకం అన్నారు.
కార్మికులకు ఎప్పుడూ అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు.గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కార్మికుల భద్రతకు, సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు .కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే స్పందించి అండగా నిలిచే సంప్రదాయం జగన్ మోహన్ రెడ్డిది, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కార్మికుల భద్రత గాలిలో కలిసి పోయిందన్నారు .ఎన్నికలకు ముందు ఒక మాట చెప్పి, అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలతో పాటు కార్మిక వర్గాన్ని కూడా చంద్రబాబు మోసం చేశాడన్నారు .
విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అని గతంలో నినదించిన చంద్రబాబు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కార్మికుల పట్ల అగౌరవంగా మాట్లాడుతున్నాడు
రాష్ట్రంలోని యూనిట్లు ఒక్కొక్కటిగా మూతపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, కార్మికుల భద్రత గాలిలో కలిసిపోతుందన్నారు .
వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఉండేది ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే స్పందించి, సమీక్షలు నిర్వహించి, బాధితులకు అండగా నిలిచేవారని తెలిపారు.
ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సమీక్షలు గానీ, కార్మికుల భద్రత పట్ల శ్రద్ధ గానీ లేదన్నారు.రాష్ట్రంలో జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా, ప్రభుత్వం నాటకాలు ఆడుతోందన్నారు ., కంపెనీల వారీగా ఎక్కడెక్కడ ఎంతమందికి ఉద్యోగాలిచ్చారో జాబితా బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అధికారంలో ఉన్నా లేకపోయినా, కార్మికుల పక్షాన నిలబడతాం ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా ఉపేక్షించం, అండగా నిలుస్తామ ని స్పష్టం చేశారు. వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్మికుల కోరికల సాధన కోసం, వారి కష్టాలు తీర్చడం కోసం ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి , ట్రేడ్ యూనియన్ నాయకులు, వైఎస్ఆర్ సీపీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు...

## - తమ్మిన్న పట్నం ఆలయ చైర్మన్ సతీష్ యాదవ్



**నెల్లూరు ప్రతినిధి, మనసులో మాట (మార్చి 28):** తన ఎదుగుదలని చూసి ఓర్చుకోలేక కక్షపూరితంగా తన పై ఇటువంటి మార్ఫింగ్ వీడియోలు చేయడం సరికాదని తమ్మిన పట్నం కోదండరామి ఆలయ చైర్మన్ సతీష్ యాదవ్ ఖండించారు.
తెలుగుదేశం పార్టీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు పెద్ద పీఠం వేసి మమ్మల్ని ముందుకు నడిపించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు లోకేష్ బాబు కి గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ కు ఎంతో రుణపడి ఉంటాము అని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. గత 14 సంవత్సరాలుగా ఆలయ చైర్మన్ పదవి కనివిని ఎరుగని రీతిలో ఒక బీసీ కులానికి చెందినటువంటి నాకు ఇవ్వడం ఇదే మొట్టమొదటిసారి అని ఆయన తెలియజేశారు.
గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ కూడా తమ గ్రామ ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన తెలియజేశాడు.
తమ్మిన పట్నం గ్రామంలో టిడిపి పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి తట్టుకోలేక తమిళ పట్నం గ్రామంలో ప్రజలలో తమ పార్టీ కి ఉన్న మంచి పేరు ను ఎలాగైనా భంగం చేసేందుకు కావాలని ప్రతిపక్ష పార్టీ బురద జల్లుతుంది అని ఆయన తెలియజేశారు.
కోదండ రామస్వామి కళ్యాణ ఉత్సవం గత ప్రభుత్వంలో ఎన్నడూ కూడా ఇంత వైభవంగా చేయలేకపోయారు కానీ మేము ఈ యొక్క కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా చేస్తున్నామని ఇది చూసి ఓర్చుకోలేక ప్రజలలో మాపై తప్పుడు సంకేతాలను కలిగించాలని మా మనోభావాలను దెబ్బతీయాలని ప్రతిపక్ష పార్టీ చేస్తున్న కుట్ర అని ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కుట్రకు వెనకున్న వ్యక్తులకు చట్టపరంగా తగిన బుద్ధి చెప్తామని సతీష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.



# ఎమ్మెల్సీ నాగబాబు సమక్షంలో జనసేన పార్టీలో చేరిన డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్

పలమనేరు మార్చి 28 (మనసులో మాట): జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు సమక్షంలో జనసేన పార్టీలో చేరిన అన్నదాన ధర్మకర్త, డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ కు పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం జనసేన పార్టీకి మీ సేవలు చాలా అవసరమని తెలిపారు. అనంతరం డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... జనసేన పార్టీలో చేరడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా తాను పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ప్రతిభావంతులకు ప్రోత్సాహం



**నెల్లూరు బ్యూరో, మనసులో మాట (మార్చి28) :** ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి ఉన్నత విద్యను అందించడమే కాకుండా వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఆదిశంకర యూనివర్సిటీ, కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తుందని యూనివర్సిటీ చాన్సర్ వంకీ అరవిందా వెల్లడించారు గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర యూనివర్సిటీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర యూనివర్సిటీలో జరిగిన విలేకరుల సమావేశంలో చాన్సర్ వంకీ అరవింద మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏప్రిల్ రెండో వారంలో ఆదిశంకర కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తుందని తెలిపారు దీనిలో ఒకటి నుండి 10వ ర్యాంకు వరకు సాధించిన వారికి వారు ఎంచుకున్న కోర్స్ లో 100% ట్యూషన్ ఫీజు మాఫీ చేయడం జరుగుతుందని 11 నుంచి 20వ ర్యాంకు సాధించిన వారికి 50 శాతం 21 నుండి 30 ర్యాంకు సాధించిన వారికి 25 శాతం 51వ ర్యాంక్ నుండి 100 లోపు సాధించిన వారికి పది శాతం ఫీజు రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు పూర్తి వివరాలకు యూనివర్సిటీలో కానీ లేదా ఆన్లైన్ లో ఉన్న వెబ్ సైట్ లో తెలుసుకోవచ్చని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ సమావేశంలో మోహన్ ,రాజయ్య ,రామయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేయరాదు..

## - ఎంఈఓ రాజేశ్వరి దేవి

**ధర్మవరం మార్చి 28 (మనసులో మాట)..** పట్టణములోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు ముందస్తు అడ్మిషన్లు చేయరాదని ఎంఈఓ రాజేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్లెక్సీలు వేయడం గాని, వాట్సాప్ గ్రూపులలో గాని, ఇంస్టాగ్రాములో గాని ప్రచారం చేయరాదని వారు తెలిపారు. అలా చేసినచో పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోబడునని వారు హెచ్చరించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బుక్కులు కూడా అమ్మడం చేయరాదని తెలిపారు. సెలవులలో పాఠశాలలు నిర్వహించకూడదు అని తెలిపారు. ఈ నియమాలు ఉల్లంఘించిన పాఠశాలలపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని తెలిపారు. కావున ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు ఈ సూచనలు తప్పక పాటించాలని తెలిపారు.

# ఆసుపత్రిలో అంతిమ వ్యర్థాల ఉత్పత్తి తగ్గించేలా చూడడమే జీరో టు వేస్ట్ లక్ష్యం

## - సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మల్లీశ్వరి




**అనంతపురం, మనసులో మాట (మార్చి 28):** ఆసుపత్రిలో అంతిమ వ్యర్థాల ఉత్పత్తి తగ్గించేలా చూడడమే జీరో టు వేస్ట్ లక్ష్యమని సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మల్లీశ్వరి తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మార్చ్ నెల కార్యక్రమం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అనంతపురంలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ జీరో వేస్ట్ యొక్క ప్రధాన సూత్రాలైన చెత్త కు కారణం అయ్యేవాటిని నిరాకరించడం (రిఫ్యూజ్), వ్యర్థాల ఉత్పత్తిని మూలంలోనే తగ్గించడం(రెడ్యూస్), వస్తువులను మళ్లీ మళ్లీ ఉపయోగించడం (రీ యూస్), పునర్వినియోగపరచగల వ్యర్థాలను (రీసైక్లింగ్), వ్యర్థాల నుంచి ఇతర ఉపయోగాలు పొందడం లేదా కొత్త ఉత్పత్తులుగా పునరుద్ధరించడం( రీకవర్), సేంద్రీయ వ్యర్థాలను రాట్ కంపోస్ట్‌గా మార్చి ఎరువుగా ఉపయోగించడం వంటి 6 ఆర్ ల అమలుకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో శుభ్రత అభియాన్, వ్యర్థాల సేకరణ, అవగాహన బ్యానర్లు, పోస్టర్లు ప్రదర్శన, పాల్గొన్నవారం దరికీ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున రెడ్డి, ఆర్ ఎం ఓ డా. హేమలత, నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మలా బాయి, శానిటేషన్ సెక్యూరిటీ నోడల్ ఆఫీసర్ డా నారాయణ స్వామి, డైటిషియన్ బాలనరసింహులు, హెడ్ సిస్టర్స్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ సిస్టర్స్, మినిస్టీరియల్ సిబ్బంది ట్రైనింగ్ నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేద్దాం

## నాయుడుపేటలో టిడ్కో గృహాల ప్రారంభోత్సవం - కొండేపాటి గంగాప్రసాద్

**నాయుడుపేట, మనసులో మాట (మార్చి 28):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదవానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి గంగాప్రసాద్ పిలుపునిచ్చారు.
ఈ నెల 30న నాయుడుపేట మండలం బిరదవాడలో నిర్వహించనున్న టిడ్కో గృహాల ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల అధ్యక్షులు, కార్యకర్తలతో శనివారం నాయుడుపేట లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. నెలవల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొండేపాటి గంగాప్రసాద్ హాజరై పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కొండేపాటి గంగాప్రసాద్ మాట్లాడుతూ, టిడ్కో గృహాల ప్రారంభోత్సవం రాష్ట్ర స్థాయి ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, ముఖ్యమంత్రి మన ప్రాంతానికి రావడం గర్వకారణమని తెలిపారు. ఈ సభను ఘనంగా నిర్వహించి ప్రభుత్వ సంకల్పాన్ని ప్రజల్లో మరింత బలంగా చాటాలని ఆయన పిలుపు నిచ్చారు. పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఇదే సమావేశంలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా పార్టీకి సేవలందిస్తున్న కొండేపాటి గంగాప్రసాద్ చట్టసభలోకి అడుగుపెట్టాలనే నాయకులు, అభిమానుల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. దీనికి స్పందించిన కొండేపాటి గంగాప్రసాద్, తెలుగుదేశం పార్టీపై తనకు అపారమైన అభిమానం ఉందని, పార్టీకి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని, అయితే ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.



# మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కు పూర్ణకుంభంతో స్వాగతం

**పలమనేరు మార్చి 28 (మనసులో మాట):** గంటవూరు బీసీ కాలనీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ తిరుపతి గంగమ్మ తల్లికి పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆ గంగమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే దర్శించుకోవడం జరిగింది. అర్చకులు ఆయనకు శాలవా కప్పి పూలమాలలు వేసి మెమొంటోను అందించి సన్మానించారు. అనంతరం ప్రక్కనే ఉన్న ముత్యాలమ్మ తల్లిని కూడా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... శ్రీ తిరుపతి గంగమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ఈ సంవత్సరం బాగా వర్షాలు పడి రైతులు ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆయన కోరుకున్నారు. అనంతరం చేపల బాబు, వారి నివాసానికి వెళ్లి కొద్దిసేపు వారితో మాట్లాడడం జరిగింది.అనంతరం ఆలయం ముందర బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి, మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహల్లాద, కౌన్సిలర్లు మురళీకృష్ణ, నాగరాజా, శ్యామ్ సుందర్ రాజ్, శ్యామ్, ఎస్ కే ఎస్ జాఫర్, నవీన్, మాజీ సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, సతీష్, హేమంత్, రెడ్డప్ప రెడ్డి, హైదర్, సోమచంద్రారెడ్డి, బాబు, హేమంత్ యాదవ్, మహేష్, కమల్, రహీం ఖాన్, ప్రసాద్ రెడ్డి, శశి, సేటు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మహిళా సర్పంచ్ కు ఘన సన్మానం



పలమనేరు మార్చి 28( మనసులో మాట): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం పలమనేరు రూరల్ మండలంలోని పెం గరగుంట పంచాయతీకి చెందిన భువనేశ్వరి నక్షత్రయ్య, వైస్ సర్పంచ్ ఈశ్వరమ్మ, వార్డు మెంబర్ పవిత్ర లకు రూరల్ మండల అధ్యక్షులు నాగరాజు రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు జగదీష్ నాయుడు వీరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ... పెంగరగుంట పంచాయతీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులు గురించి కొనియాడారు. అనంతరం టిడిపి నాయకులు పలువురు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, జగదీష్ నాయుడు, నాగరాజు రెడ్డి, మల్లీశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ గృహ అవసరాలకు ప్రత్యామ్నాయ

# ఇంధన వనరుల పంపిణీ

## - ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి




**ధర్మవరం మార్చి 28(మనసులో మాట)..** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో విద్యుత్ గృహ అవసరాలకు ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన ఇండక్షన్ స్టవ్ లను ఆర్డిఓ సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా వినియోగదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లకు బదులుగా ఈ ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగమును ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ ఇండక్షన్ స్టవ్ లను పంపిణీ చేశామని తెలిపారు. ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతున్నందున ఎల్పిజి గ్యాస్ దిగుమతులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఇటువంటి అంతరాయం ఉన్నందువలన ఈ ప్రత్యామ్నాయ మార్గమును చేపట్టడం జరిగిందని తెలిపారు. వీటి ధర 2000 రూపాయల నుంచి 5000 రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. వీటిని కొనుగోలు చేయడం వల్ల ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అంతేకాక విద్యుత్ ద్వారా గృహ అవసరాలకు వినియోగించుకోవచ్చు అని వారు తెలియజేశారు. తక్కువ విద్యుత్ ద్వారా గృహ అవసరాలకు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు స్థానిక ఎమ్మార్వో సురేష్ బాబు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు 26 మంది విద్యార్థులు గైర్హాజర్

**సర్వేపల్లి మనసులో మాట( మార్చి28)..** వెంకటాచలం మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లో శనివారం 26 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు వెంకటాచల మండల విద్యాశాఖ అధికారి పి.సుధీర్ ప్రేమ్ కుమార్ తెలియజేశారు.

వెంకటాచల మండలంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రంలో ఏడు సెంటర్లలో 959 మంది విద్యార్థులకు గాను 933 మంది విద్యార్థులు హాజరైనారు. 26 మంది విద్యార్థులు గైరాహారు పదోతరగతి పరీక్షలు జరుగుతున్నా సెంటర్లలో 144 సెక్షన్ విధించడం జరిగింది. కట్టుదిట్టమైన భద్రతాచార్యుల మధ్య 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు ఆయన తెలియజేశారు.

## కొత్తచెరువు మండలంలో దళిత కుటుంబంపై దాడి

**- ఎస్సీ కులాన్ని దూషిస్తూ దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలి:**
**- ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్**



**కొత్తచెరువు మార్చి 28 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి కాలనీలో నివాసం ఉంటున్న ఎస్సీ మాదిగ కుటుంబానికి చెందిన మొండి పెద్దన్న వారి కుటుంబంపై జరిగిన దాడిని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోచర్ల నరసింహులు, రాయలసీమ జిల్లాల కార్యదర్శి వెంకటరాముడు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు బాధితుడు మొండి పెద్దన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు అనంతరం వారు మాట్లాడుతూ, బాధిత కుటుంబంపై కులం పేరుతో దూషిస్తూ, అసభ్యకరమైన పదజాలంతో అవమానకరంగా ప్రవర్తించి కర్రలతో రాడ్లతో రాళ్లతో దాడి చేసిన బీసీ వడ్డెర లక్ష్మీనారాయణ వారి కుటుంబ సభ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, 27-03-2026 రాత్రి సుమారు 8 గంటల సమయంలో గ్రామంలో జరిగిన వాగ్వాదం అనంతరం కొందరు వ్యక్తులు బాధితుల ఇంటి వద్దకు చేరుకుని కుల దూషణలకు పాల్పడటంతో పాటు దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో కుటుంబ సభ్యులకు గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. దళితులపై ఇటువంటి దాడులు జరుగుతుండటం అత్యంత బాధాకరం మరియు ఆందోళనకరమని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులపై పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టాలని వారు కోరారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.

## మహిళపై పెట్రోల్ పోసిన వడ్డీ వ్యాపారి



**నెల్లూరు బ్యూరో, మనసులో మాట (మార్చి 28):** అల్లూరు మండలంలోని హిందూపూర్ గ్రామంలో రాయవరపు లలితమ్మ పై బెల్లంకొండ నరసింహులు అనే వడ్డీ వ్యాపారి పెట్రోల్ పోసి అంటించిన విషయం స్థానిక మహిళలతో మాట్లాడి విషయం తెలుసుకుంటున్న ఐద్వ మహిళా సంఘం జిల్లా కమిటీ నాయకులు.

# ధర్మవరం రూరల్ సర్కిల్ ఆఫీస్ వార్షిక తనిఖీ

**- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచనలు**



**ధర్మవరం, మార్చి 28 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం రూరల్ సర్కిల్ పరిధిలోని బత్తలపల్లి పోలీసు కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సర్కిల్‌లో నమోదైన కేసుల రికార్డులను ఆయన సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి వంటి అంశాలపై కేసు ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రంకెన్ డ్రైవింగ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి తరచూ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాపర్టీ కేసులను త్వరితగతిన ఛేధించి రికవరీలు చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని తెలిపారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలకు త్వరిత పరిష్కారం చూపాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, మహిళల రక్షణ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో గస్తీని పెంచి నైట్ విజన్ డ్రోన్ ద్వారా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతిరోజూ వాహనాల తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలని, గ్యాంబ్లింగ్, మట్కా, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది సంక్షేమంపై ఆరా తీశారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, సీసీ చిరంజీవి, ఎస్సై రాజశేఖర్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### న్యూఢిల్లీ లో స్కోచ్ అవార్డు ను జిల్లా కలెక్టర్ తరుపున అందుకున్న డి ఈ ఓ, స్టెప్ సిఇఓ

# జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన స్మార్ట్ కిచెన్ ప్రాజెక్ట్




**కడప, మనసులో మాట (మార్చి28)..** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనమును అందించేందుకు జిల్లాలో వినూత్నంగా చేపట్టిన స్మార్ట్ కిచెన్ విధానము ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు..

ఈ స్మార్ట్ కిచెన్ విధానం ఒక మోడల్ గా ఉంటూ.. మన్ననలు పొందుతోంది.

ఈ నేపథ్యంలో జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ ప్రాజెక్ట్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించి...ఈ ప్రాజెక్ట్ కు గాను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు కు ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం,ఆహార భద్రతను పరిరక్షించడం, ఆధునిక యంత్రాలతో వంటశాల మరియు ఆటోమేషన్ వినియోగం, సాంకేతికత సమర్థ వినియోగం, సరైన నిధుల వినియోగం, పంపిణీలో పారదర్శకత వంటి అంశాల్లో ఈ ప్రాజెక్ట్ విశేష ప్రతిభను చూపింది. ఈ కృషి ని గుర్తించిన స్కోచ్ సంస్థ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ను ప్రశంసించింది.

శనివారం న్యూ ఢిల్లీ లోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో జరిగిన 106 వ స్కోచ్ సమ్మిట్ అవార్డు ప్రదాన కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారి తరపున స్కోచ్ అవార్డును అందుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్, స్టెప్ సి ఈ ఓ విజయ్ కుమార్..

# ఉద్యోగాలు పోతే వీధిని పడతారు - డోమ పిడి






**బాలాయపల్లి (మనుస్సులో మాట)** :ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే ఉద్యోగాలు పోతాయి వీధిని పడతారని తిరుపతి జిల్లా డోమ పిడి శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం 17 విడత ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ మండలంలో రూ 15 కోట్లు ఉపాధి పనులకు సంబంధించి ఖర్చు పెట్టడం జరిగిందని తెలిపారు. ఉపాధి సిబ్బంది చిన్న పొరపా టు చేసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉద్యోగాలు పోయి వీధిని పడే ప్రమాదం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు ప్రజాధనం ఈ నిధులను వృధా చేసిన అక్రమాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకుం టామని మండిపడ్డారు. అలిమిలి ఫీల్డ్ అసిస్టెంట్ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అందరూ మారుతు న్నారు నువ్వు మారటం లేదని మండిపడ్డారు కూలీలను పెంచకపోతే వెయిటు తప్పదని హెచ్చరించారు. ఇక నిండలి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా మస్టర్ వేసి డబ్బులు డ్రా చేశారని సామాజిక తనిఖీ బృందం వెల్లడించారు. 43 మంది పేర్లను అక్రమంగా నమోదు చేశారని తెలిపారు. 11 మంది పనికి రాకపోయినా పనులకు వచ్చినట్లు మాస్టర్లో నమోదు చేయడం జరిగిందని పిడి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం గ్రామస్తులు వినత పత్రం అందజేశారు. దీంతో ఆయన మాట్లాడుతూ నిండల గ్రామములో ఎంపీడీవో,ఏపీ డి లు ఇద్దరు కలిసి ప్రజా వేదిక ఏర్పాటు చేసి వారం రోజుల్లో క్లియరెన్స్ ఇవ్వాలని ఆదేశించారు. విగిలాం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేదు సీనియర్ మేటును గుర్తించి పనులు చేయించండి నెలకి రూ 3000 ఇస్తాము అతను పెర్ఫార్మన్స్ బాగుంటే ఫీల్డ్ చుట్టూ ఉద్యోగం ఇస్తామని తెలియజేయాలని ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్ కి ఆదేశించారు.

**భూమన యాప్ తో అక్రమాలకు చెక్ :-**

ఉపాధి పనుల్లో ఇకనుంచి అక్రమాలు జరిగేందుకు తోవ లేకుండా భూమన యాప్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది ఈ యాప్ లో కూలీలకు సంబంధించి ఈ కేవైసీ తప్పనిసరిగా ఉండాలి. తే కాకుండా ఉపాధి హామీ పథకం జరుగుతున్న పని ప్రదేశము నుంచి నాలుగు స్టెప్పులలో ఫోటోలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు గ్రామపంచాయతీలో ఎక్కడ పని జరుగుతుం దో జిల్లా కేంద్రం నుంచి తెలుసుకునే ఎసులుబాటు భూమన యాప్ ద్వారా ఉంటుందన్నారు. ఇకనుంచి ఉపాధి పనుల్లో అక్రమాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం మంచి యాప్ను ప్రవేశపెట్టిందని తెలియజేశారు. అలాయిపల్లి మండలంలో 80% అక్రమాలు జరగకుండా కంట్రోల్ చేయడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న నీటి కుంటలు గేదులు అందులో పడి మృతి చెందకుండా ఉండేందుకు ఆ గొంతులు స్లోపుగా లోడే విధంగా ప్రతిపాదనలు చేశామని చెప్పారు. రూ 15 కోట్లు గాను రూ 2 లక్షల 1230 రూపాయలు రికవరీ తెలిసిందని తెలియజేశారు.

**పంచాయితీ పేరు.... రికవరీ ..... పెనాల్టీ**

| పంచాయితీ పేరు | రికవరీ | పెనాల్టీ |
|---|---|---|
| జయంపు | రూ1695 | రూ7,70 |
| ఊట్లపల్లి | రూ 6648 | రూ8000 |
| గొట్టికాడు | -- | రూ 2.189 |
| బాలాయ పల్లి | -- | రూ 3000 |
| నిండలి | -- | రూ 7000 |
| పిగిలాం | -- | రూ 8000 |
| కడగుంట | రూ4693 | రూ 6000 |
| నిడిగల్లు | -- | రూ 3000 |
| పాక పూడి | -- | రూ 3000 |
| కయ్యూరు | -- | రూ 10,000 |
| కామకూరు | -- | రూ 11000 |
| మన్నూరు | -- | రూ 3000 |
| అలిమిలి | రూ2,531 | రూ3000 |
| కాట్రగుంట | -- | రూ 5000 |
| హస్త కావేరి | -- | రూ4000 |
| చిలమనూరు | -- | రూ 7000 |
| భైరవరం | -- | రూ 4000 |
| పెరిమిడి | రూ 3166 | -- |
| పల్లిపాడు | -- | రూ3000 |
| వెంగమాంబపురం | రూ4315 | రూ1000 |
| సిద్ధాగుంట | -- | రూ4000 |
| కోటంబేడు | -- | రూ10,000 |
| సంగవరం | -- | రూ 5000 |


డోమ పిడి వేసిన రిక్వరు కు ఆదేసింది రూ 2 లక్షల 1230 రూపాయలు.

సామాజిక తనిఖీ బృందం తేల్చింది రూ కోటి 26 లక్షలు. పై పూర్తి వివరాలు రేపటి సంచికలో ప్రచురించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏపీ డి వరప్రసాద్ ఎంపీడీవో నారాయణ ఏపీవో జ్యోతి డి విఓ గణేష్,సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పి లోకేష్ అంకయ్యలు డిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

### ఎండోమెంట్ మున్సిపల్ అధికారుల ఆధిపత్య పోరులో

# వీధిన పడ్డ దుకాణదారులు

**- ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యంతో దుకాణాల మూత**





**నెల్లూరు బ్యూరో, మనసులో మాట (మార్చి 28):** గూడూరు ధర్మరాజు స్వామి దేవస్థానం అధికారులు మున్సిపల్ అధికారుల ఆధిపత్య పోరులో గూడూరు శ్రీశ్రీ ధర్మరాజు స్వామి దేవస్థానం దుకాణదారులు వీధిన పడ్డామని వ్యాపారస్తులు గగ్గోలు పెడుతున్నారు. గూడూరు మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీ శ్రీ ధర్మరాజు స్వామి దేవస్థాన దుకాణాలు నిర్వహించుకునే వ్యాపారస్తులు ప్రతినెల ఆలయ అధికారులు నిర్ణయించిన బాడుగలను చెల్లిస్తున్నారు. అయితే ఆ బాడుగలను మున్సిపాలిటీకి చెల్లించలేదని మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది దుకాణదారులపై దౌర్జన్యం చేస్తూ కొంత వసూలు చేశారని మరి కొంతమంది దుకాణాలకు తాళాలు వేశారన్నారు.. దీంతో వ్యాపారస్తులు ఈవో కు చెల్లించామని కమిషనర్ వివరించినా పట్టించుకోకుండా తాళాలు వేయడంతో వారు రోదన వేదనగా మారింది. గూడూరు శ్రీ ధర్మరాజు స్వామి దేవస్థానం ఈవో నిర్లక్ష్యంతో మున్సిపల్ అధికారులు మాపై దౌర్జన్యం చేసి దుకాణాలు మూయించారని దీంతో మా బతుకులు వీధిని పడ్డాయని వ్యాపారస్తులు తెలిపారు. ఈవోను మనసులో మాట ప్రతినిధి ఫోన్ లో వివరణ అడుగగా బాడుగలు మాత్రం చెల్లించారని అయితే సుప్రీంకోర్టు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన అవసరం లేదని ఉత్తర్వులు ఉన్నాయని వాటిని ధిక్కరించి మున్సిపల్ అధికారులు దుకాణాలకు తాళాలు వేయడం చట్టరీత్యా నేరమని వారిపై శాఖా పరంగా పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## ఎమ్మెల్యే సమక్షంలో గిరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

పలమనేరు మార్చ్ 28( మనసులో మాట):గంటవూరు బీసీ కాలనీ శ్రీ తిరుపతి గంగమ్మ గుడి ముందర పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకయ్య గౌడ సమక్షంలో గిరీష్ రెడ్డి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి గిరీష్ రెడ్డికి తినిపించారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి, చెంగారెడ్డి, మురళీకృష్ణ, రఘునాథ్, ప్రహల్లాద, సోమచంద్రారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, హేమంత్, సతీష్, నరేష్, శ్యామ్, రహీం ఖాన్, ముజ్జు, సేటు, కమల్, మూర్తి, నాగరాజా, శశి, హైదర్, ఎస్ కే ఎస్ జాఫర్, మహేష్, సుంద రేష్, హేమంత్ యాదవ్, బాబు, గిరీష్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆకట్టుకున్న మానస సత్య కళా కేంద్రం వారి భరతనాట్య నృత్య ప్రదర్శన.. గురువు మానస



**ధర్మవరం మార్చి 28 (మనసులో మాట)..** పట్టణంలోని ఎర్రగుంటలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో మానస నృత్య కళాకేంద్రం గురువు మానస వారి శిష్య బృందంతో కూడిన కూచిపూడి భరతనాట్య నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శన భక్తాదులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గురువు మానస మాట్లాడుతూ ఇటువంటి అవకాశాన్ని ఆలయంలో కల్పించిన గుడి కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గుడి కమిటీ సభ్యులు ప్రసాద్ రమేష్ బాబు చేతుల మీదుగా గురువు మానసను సత్కరించారు. తదుపరి శిష్య బృందం చిన్నారులకు బహుమతులను ప్రదానం చేశారు.

## రాజనేని రామానాయుడు ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు



**గూడూరు, మనసులో మాట (మార్చి 28):** చిల్లకూరు మండల కేంద్రంలోని వరగలి క్రాస్ రోడ్డు, పోలీస్ స్టేషన్, గూడూరు పట్టణంలోని పాత బస్టాండు వంటి ప్రధాన సెంటర్లు వద్ద శనివారం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేసి వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత 8. సంవత్సరాలుగా రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఏ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రాజనేని రామానాయుడు, ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్, రైటర్ కస్తూరి అయ్య, స్వామి పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర



పలమనేరు మార్చి 28( మనసులో మాట) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి నెల ప్రతి మూడవ శనివారం పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం నిర్వహించవలెనని ఆదేశించి ఉన్నారు. మూడవ శనివారం రంజాన్ పండుగ కారణంగా నాలుగవ శనివారం జీరో వేస్ట్ ఇన్స్టిట్యూటేషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పలమనేరు పురపాలక సంఘం కార్యాలయము నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ.... పురపాలక సంఘ పరిధిలో ప్రజలందరూ100 శాతం తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే అందించాలని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పార వేయకూడదని తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో వార్డు సెక్రటరీలచే శుభ్రపరిచే స్పెషల్ డ్రైవర్లను నిర్వహించారు. ఇంటి కంపోస్టింగ్ కమ్యూనిటీ కంపోస్టింగ్ టెర్రస్ గార్డెనింగ్ వంటి వాటిని పట్టణ ప్రజలంతా ప్రోత్సహించాలని వాటిపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంక్ ఉన్న మెరుగైన ర్యాంకు కై కృషి చేస్తున్నామని దానికి పట్టణ ప్రజలంతా తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించవలసినదిగా తెలిపారు. పురపాలక సంఘం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రజలచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ శిరీష కుమారి, మెప్మా సి ఎం ఎం బాబా, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు కార్యదర్శి గిరి, అధ్యక్షులు కుట్టి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజ్, చైర్మన్ నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 29 మార్చి 2026


# నిమ్స్ ఆస్పత్రిలో విమలను పరామర్శించిన మంత్రి

**గద్దర్ సతీమణి ఆరోగ్య పరిస్థితిపై ఆరా**

**మెరుగైన వైద్యం అందించాలని దామోదర్ రాజనర్సింహ ఆదేశం**



**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దివంగత ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ సతీమణి విమలను పరామర్శించారు. శనివారం ఆస్పత్రికి వెళ్లిన ఆయన విమల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విమలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పను మంత్రి ఆదేశించారు. చికిత్సలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



# పౌష్టికాహారంతోనే ప్రగతి!

**అంగన్వాడీల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రారంభించిన రేవంత్ రెడ్డి**

**మానసిక ఎదుగుదలకు పోషక విలువలే ప్రధాన ఆధారం**

**టీచర్ల సమస్యల పరిష్కారానికి సర్కార్ కట్టుబడి ఉందన్న సీఎం**

**అద్దె భవనాలు వద్దు.. సొంత నిర్మాణాలే లక్ష్యం**

**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** ఆరేళ్ల లోపు చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంగన్వాడీ చిన్నారుల కోసం ఉద్దేశించిన బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ పథకం వెనుక ఉన్న నేపథ్యాన్ని వివరించారు. దేశంలో గతంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయాభివృద్ధి కోసం తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుతం దేశంలో ఆహార భద్రత ఉన్నప్పటికీ.. పౌష్టికాహారం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగానే ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రారంభించామని తెలిపారు.

## అంగన్వాడీలది గురుతర బాధ్యత

ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు రూపొందించినా వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టిందని, చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుంటూ వారికి పౌష్టికాహారం అందించాలని కోరారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం తన కుటుంబ సభ్యుల్లా భావిస్తోందని, వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రానికి ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా అంగన్వాడీల సమస్యలనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని, వాటికి సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## పోషక లోపంతోనే ఆరోగ్య సమస్యలు

చిన్నారుల్లో పౌష్టికాహార లోపం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని, అవి భవిష్యత్తులో తీవ్రమైన అనారోగ్యాలకు దారితీస్తున్నాయని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆరేళ్ల లోపు పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందకపోతే మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులు రాకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మూసీ ప్రక్షాళన ఆగదు!

**ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం**

- 8 ఎకరాల్లో 700 కోట్లతో పురాతన ఆలయాల పునర్నిర్మాణం
- మత సామరస్య వేదికగా తీరంలో మసీదు, చర్చి నిర్మాణాలు
- గోదావరి నుంచి 20 టీఎంసీల జలాల తరలింపు
- సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** ఎవరెన్ని విమర్శలు చేసినా, అడ్డంకులు సృష్టించినా మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మానవ తప్పిదాల వల్ల గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరం కనుమరుగయ్యే ప్రమాదం నుంచి కాపాడి, భవిష్యత్ తరాలకు అత్యద్భుతమైన నగరాన్ని అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా మూసీ తీరం గండిపేట మంచిరేవులలోని చారిత్రక వీరభద్రస్వామి ప్రాంగణంలో మచిలేశ్వర స్వామి, ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గోపూజ చేసి గోశాలను ప్రారంభించడంతో పాటు స్వామికి ప్రత్యేక అభిషేకం చేశారు. 1400 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయాన్ని 8 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 700 కోట్లతో పునర్నిర్మించే అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేశారు.

## నిత్యావసరాల కన్నా అత్యవసరం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నిత్యావసర వస్తువుల కన్నా మూసీ ప్రక్షాళన చేయడమే అత్యవసరమని వ్యాఖ్యానించారు. నదీ పరీవాహక ప్రాంతాన్ని మన సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా మారుస్తూ, ప్రత్యేకమైన ధ్యానమందిరాలతో ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ప్రకటించారు. అక్కడి సూర్యుడు ఇక్కడ పొడిచినా ప్రాజెక్టును పూర్తి చేస్తామని, ఇది తమ దీక్ష అని ఆయన ఉద్ఘాటించారు. మూసీ నది ప్రక్షాళనతో పాటు దక్షిణ కాశీగా రాణించే విధంగా ఈ పుణ్యక్షేత్రాన్ని రామప్ప ఆలయ నమూనాలో పునర్నిర్మించాలని సంకల్పించామని వివరించారు. ఇది యథాలాపంగా చేస్తున్నది కాదని, దైవేచ్ఛతో సాగుతున్న కార్యక్రమంగా భావిస్తూ అందరూ ఆశీర్వదించి సహకరించాలని కోరారు. చరిత్రను గమనించినప్పుడు నదీ పరీవాహక ప్రాంతాలు, సముద్ర తీరాల్లోని ప్రాంతాలు మాత్రమే గొప్ప అభివృద్ధిని సాధించాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణకు సముద్రతీరం లేదని, రాష్ట్రంలో కృష్ణా, గోదావరి, ఈసా నదులున్నా ఆ జలాలను సరిగా వినియోగించుకోకపోవడం వల్ల కొన్ని తరాలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్యంతో జనజీవనం స్తంభించిపోయిందని, రాష్ట్రపతి, ప్రధానమంత్రులు ఉండే ఢిల్లీలో యమునా నది పూర్తిగా కాలుష్యమై పారుతోందని ఉదహరించారు. కాలుష్యం కారణంగా సెలవులు ప్రకటించడం, పెట్టుబడులు తరలిపోవడం లాంటి పరిస్థితుల నుంచి మనం నేర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని హెచ్చరించారు.

## మత సామరస్య వేదికగా తీరం

హైదరాబాద్ నగరం మత సామరస్యానికి ఒక అద్భుతమైన వేదిక అని ముఖ్యమంత్రి కొనియాడారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా అత్యధిక ప్రాధాన్యత కలిగిన చార్మినార్ మక్కా మసీదు ప్రాంతంలో విశాలమైన మసీదును, గౌలిగూడ ప్రాంతంలో సిక్కు చరిత్ర ఉట్టిపడేలా స్వర్ణ దేవాలయం తరహా నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉప్పల్ నాగోల్ ప్రాంతంలో ఒక అద్భుతమైన చర్చి నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వర్షాకాలంలోనే కాకుండా మూసీలో నిరంతర నీటి ప్రవాహం ఉండేలా, నగర ప్రజల తాగునీరు, పరిశ్రమల అవసరాలను తీర్చడానికి గోదావరి నుంచి 20 టీఎంసీల నీటిని తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ పరీవాహక ప్రాంత ప్రజాప్రతినిధులందరూ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని బలంగా కోరుతున్నారని, ఇది ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అయినప్పటికీ మంత్రివర్గ సహచరుల సహకారంతో ధైర్యంగా ముందుకు వెళుతున్నామని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని కొందరు ఉద్దేశపూర్వకంగా ఎన్జీటీలో కేసు వేశారని మండిపడ్డారు. ప్రాంత ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నం చేయవద్దని, వెంటనే ఆ కేసును ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు టీ ప్రకాష్ గౌడ్, కాలె యాదయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సీఎస్ కే రామకృష్ణా రావు, డీజీపీ, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖపై సర్కార్ నిర్లక్ష్యం!

- నియామకాల్లో జాప్యం, పెండింగ్ బిల్లులపై హరీష్ రావు ధ్వజం
- పోలీసు, ఆర్టీసీ, బీసీల సమస్యలపై అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** పోలీసు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీష్ రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడున్నా లడ్డూ వస్తుందని అంటారు.. కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రింబవళ్లు కష్టపడే పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పోలీసులను ఎంతగానో గౌరవించారని, కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేసి వేలాది పోస్టులను భర్తీ చేశారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం పోలీసుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు.

## పోలీస్ సంక్షేమం గాలికి

కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తూ వివక్ష చూపుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. ప్రస్తుతం 7 టీఏ బిల్లులు, 3 సరెండర్ లీవులు, 5 డీఏలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత పథకాన్ని కేవలం 1 లక్షకు మాత్రమే పరిమితం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని, ఈహెచ్ఎస్ అమలు చేయడం లేదని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్ మెంట్ చేపట్టలేదని, 17000 ఖాళీలు ఉన్నా నోటిఫికేషన్ కోసం అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని విమర్శించారు. గత సంవత్సరం కంటే పోలీస్ బడ్జెట్ ను 400 కోట్లు ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. పెంచాల్సిన బడ్జెట్ ను తగ్గించడంపై ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ రాకపోవడం దారుణమన్నారు.

## హామీల అమలులో వైఫల్యం

ఆర్టీసీ ఉద్యోగులకు, కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని హరీష్ రావు మండిపడ్డారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ అపాయింటెడ్ డేట్ ప్రకటించకపోవడాన్ని తప్పుబట్టారు. అలాగే బీసీల ఆత్మగౌరవ భవనాల విషయంలో స్పష్టత లేదని, బీసీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపుపై ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పోలీసుల పెండింగ్ బిల్లులు విడుదల చేయనందుకు, ఖాళీలను భర్తీ చేయనందుకు, ఆర్టీసీ కార్మికులకు అన్యాయం చేస్తున్నందుకు నిరసనగా తాము సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# రెండేళ్లలోనే 7800 కోట్లు ఇచ్చాం!

- గత సర్కార్ ఆర్టీసీని ముంచేయాలని చూసింది
- పదేళ్లలో 7 వేల కోట్లు కూడా ఇవ్వని బీఆర్ఎస్
- మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం
- రెండేళ్లలో 2800 ఈవీ బస్సులు నడుపుతాం
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** గత ప్రభుత్వం ఆర్టీసీని మూసివేసి, ఆ సంస్థను పూర్తిగా నిర్వీర్యం చేసేలా కుట్రలు చేసిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. పదేళ్ల కాలంలో సంవత్సరానికి 1500 కోట్లు ప్రకటిస్తూ వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం, కనీసం 7000 కోట్లు కూడా సంస్థకు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. కానీ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే ఏకంగా 7800 కోట్లు ఆర్టీసీకి చెల్లించిందని అసెంబ్లీలో జరిగిన చర్చలో స్పష్టం చేశారు. పేద వర్గాలకు ఆర్టీసీ ఒక లైఫ్ లైన్ లాంటిదని, అందుకే తమ ప్రభుత్వం ఉద్యోగులను అక్కున చేర్చుకుని సంస్థను బలోపేతం చేస్తోందని వివరించారు.

## మహాలక్ష్మి పథకంతో మహిళలకు అండ

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ వారి ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ పథకానికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని పేర్కొన్నారు. కేవలం సంక్షేమమే కాకుండా పర్యావరణ పరిరక్షణపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. హైదరాబాద్ లో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇప్పటికే ఈవీ బస్సులను ప్రవేశపెట్టామని, రాబోయే రెండు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా మరో 2800 ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.

## ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సంస్థ కుదేలైనప్పటికీ, ఇప్పుడు ఆర్థికంగా అండగా నిలుస్తూ సంస్థను మళ్లీ లాభాల బాటలోకి తీసుకువస్తున్నామని వివరించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న ప్రయోజనాలను అందించడంతో పాటు, వారికి అన్ని విధాలా భరోసా కల్పిస్తున్నామని అసెంబ్లీ వేదికగా పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# బడ్జెట్ పుస్తకాల్లో బండారం!

**డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ రెండూ ఒక్కటే**

**ప్రభుత్వ తీరుపై జగదీష్ రెడ్డి నిప్పులు**

**అధికారుల బాధ్యతారాహిత్యంపై ఆగ్రహం**

**సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. బడ్జెట్ కు సంబంధించి డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ బుక్ ఒకేలా ఉండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారో లేక సర్కస్ నడిపిస్తున్నారో అర్థం కావడం లేదని విమర్శించారు. మీడియా ప్రతినిధులతో



చిట్ చాట్ లో మాట్లాడుతూ.. డిమాండ్ పుస్తకాల్లో అవుట్ కమ్ బడ్జెట్ ను ముద్రించారని వెల్లడించారు. అధికారులు అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఆర్థిక మంత్రి తన సొంత ఆర్థిక కారణాలతో బిజీగా ఉన్నట్లు అనిపిస్తోందని ఎద్దేవా చేశారు.

### అధికారుల నిర్లక్ష్యం ముమ్మాటికీ నేరమే

తప్పు చేసి సరిదిద్దుకోని అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. అవుట్ కమ్ బడ్జెట్, ఈ ఏడాది గ్రాంట్స్ బుక్ లు ఒకేలా ఉన్నాయని విమర్శించారు. గతంలో సాధించిన ఫలితాలు, ఈ ఏడాది కేటాయింపులపై ప్రభుత్వానికి కనీస స్పష్టత లేదని ధ్వజమెత్తారు. డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ బుక్ లను ఉన్నదున్నట్లుగా కాపీ పేస్ట్ చేశారని ఆరోపించారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రవేశపెట్టే పత్రాలపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పొరపాటు కాదని, ఇది నేరమే అని స్పష్టం చేశారు. తక్షణమే ఈ తప్పును సరిదిద్దుకుని సభకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సభలో ఇదే విషయమై నిలదీస్తానని ఆయన స్పష్టం చేశారు.

# నిజామాబాద్ అభివృద్ధికి పెద్దపీట!

**కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్**

**మౌలిక వసతుల మెరుగుదలపై అధికారులకు ఆదేశం**

**వార్డులన్నింటికీ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచన**

**నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని స్పష్టీకరణ**



**నిజామాబాద్, మార్చి 28 (మనసులో మాట):** నిజామాబాద్ నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై కీలక సూచనలు చేశారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే సేవలను వేగవంతం చేయాలని, ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

### సంక్షేమానికి కట్టుబడిన సర్కార్

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నగరస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా నిజామాబాద్ ను ప్రగతి దిశగా ముందుకు తీసుకెళ్లాలని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, బడ్జెట్ లో ప్రతిబింబించే విధంగా ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. నగర అభివృద్ధికి అవసరమైన నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పూర్తి పారదర్శకతతో పనులు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ఖజానాకు పైసా నష్టం కలగలేదు!

**అన్ని ఫీజులు సక్రమంగా చెల్లించిన రాఘవ కన్ స్ట్రక్షన్స్**

**కేంద్ర పర్యావరణ అనుమతుల కోసం ఎదురుచూపు**

**అసెంబ్లీలో వెల్లడించిన మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్**

**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** రాఘవ కన్ స్ట్రక్షన్స్ సంస్థ అన్ని రకాల ఫీజులను ప్రభుత్వానికి సక్రమంగా చెల్లించిందని రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ అసెంబ్లీలో స్పష్టం చేశారు. ఆ కంపెనీ ద్వారా రాష్ట్ర ఖజానాకు ఎక్కడా ఎటువంటి నష్టం కలగలేదని ఆయన వివరించారు. ఈ సంస్థ గతేడాది డిసెంబర్ నాటికి 1,22,25,446 రూపాయల పర్మిట్ ఫీజును చెల్లించినట్లు పేర్కొన్నారు. దీనితో పాటు 1,52,97,825 రూపాయల సినరేజ్ ఫీజును కూడా ఇప్పటికే ప్రభుత్వానికి కట్టిందని ఆయన సభకు వెల్లడించారు.



### కేంద్ర అనుమతుల కోసం దరఖాస్తు

సాధారణంగా మైనింగ్ సంస్థలు కేంద్ర ప్రభుత్వం నుంచి అందవలసిన పర్యావరణ అనుమతుల కోసం ఎదురుచూస్తుంటాయని మంత్రి గడ్డం వివేక్ తెలిపారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ కూడా నిబంధనల ప్రకారం కేంద్ర అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుందని ఆయన వివరించారు. విపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని, అన్ని రకాల చెల్లింపులు పారదర్శకంగా జరిగాయని ఆయన ఉద్ఘాటించారు. ఈ నిధులతో రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన రాబడి సక్రమంగానే అందిందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# సీఎం రేవంత్‌కు డిప్రెషన్!

- పునర్విభజన, మహిళా రిజర్వేషన్లతో మొదలైన వణుకు
- ప్రధానిపై దిగజారి మాట్లాడుతున్నారని బండి సంజయ్ ఫైర్
- దక్షిణాది పేరుతో ప్రాంతీయ విద్వేషాలకు కుట్ర
- ఆరు గ్యారంటీల నుంచి దృష్టి మళ్లించేందుకే డ్రామాలు
- కాళేశ్వరం డిజైన్ లోపం పాపం కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ నేతలతో రాష్ట్ర సర్కార్ కుమ్మక్కు






**కరీంనగర్, మార్చి 28 (మనసులో మాట):** నియోజకవర్గాల పునర్విభజన, ముప్పై మూడు శాతం మహిళా రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధమవ్వడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో డిప్రెషన్ మొదలైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. అందుకే ప్రధానమంత్రి స్థాయి వ్యక్తిపై దిగజారి మాట్లాడుతున్నారని, దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం కరీంనగర్ లోని తన నివాసంలో సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి వాటి పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరు గ్యారంటీల అమలు నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే రేవంత్ రెడ్డి అనేక డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.

### కాళేశ్వరం పాపం కేసీఆర్ దే

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లోపానికి ప్రధాన బాధ్యత కేసీఆర్ వహించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆయనే స్వయంగా ఇంజనీర్ అవతారమెత్తి అనేక వేషాలు వేసి డిజైన్లు తయారు చేశారని ఎద్దేవా చేశారు. ఇంత జరుగుతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కాళేశ్వరం డిజైన్ కు కారకులైన వారిని, అవినీతిపరులను అరెస్ట్ చేయడం లేదని ఆక్షేపించారు. కేసీఆర్ తో రేవంత్ రెడ్డి కుమ్మక్కవడం వల్లే బీఆర్ఎస్ నేతలపై, వారి కుటుంబ సభ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అవినీతికి పాల్పడినా, డిజైన్ లో లోపముందని తేలినా చర్యలు తీసుకోకుండా కేంద్రంపై నెపం మోపి తప్పించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. సీబీఐకి రాసిన లేఖలోనూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో వాస్తవాలను పొందుపరచలేదని ఆయన స్పష్టం చేశారు.

### ప్రాంతీయ విద్వేషాలతో డ్రామాలు

నియోజకవర్గాల డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే నష్టం ఏమిటో ముఖ్యమంత్రి ఇప్పటి వరకు చెప్పలేదని బండి సంజయ్ నిలదీశారు. ఏ ప్రాంతానికి అన్యాయం జరగదని, అన్ని రాష్ట్రాలకు యాభై శాతం సీట్లు పెంచుతున్నప్పుడు దక్షిణాదికి నష్టం ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఓట్ల కోసం ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలకు నెలకు రెండు వేల ఐదు వందల రూపాయలు, వృద్ధులకు నాలుగు వేల పెన్షన్, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డు, తులం బంగారం, స్కూటీ హామీలను ఎందుకు అమలు చేయడం లేదో ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయడం చేతగాక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఉత్తరాది దక్షిణాది అంటూ ప్రాంతీయ విద్వేషాలు రగిలించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలను పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధిపైన, గ్యారంటీల అమలుపైన దృష్టి సారించాలని హితవు పలికారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

### కవిత కొత్త పార్టీకి స్వాగతం

కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారన్న వార్తలపై బండి సంజయ్ సానుకూలంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ పెట్టుకోవచ్చని, ఆ నిర్ణయాన్ని తాము స్వాగతిస్తామని ఆయన వెల్లడించారు. అయితే ప్రజల కోసం, పేదల కోసం ఏ పార్టీ చిత్తశుద్ధితో పనిచేసినా ఆ పార్టీకే భవిష్యత్తులో మనుగడ ఉంటుందనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.

# తెలంగాణ జాగృతిలోకి భారీ చేరికలు!

- రాజకీయ శూన్యతను పూరిస్తున్న కవిత నాయకత్వం
- చేవెళ్ల, కల్వకుర్తి నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తల రాక
- బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదుగుతామన్న కప్పాటి పాండురంగా రెడ్డి




**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** తెలంగాణ జాగృతి పార్టీ బలోపేతమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లాలో భారీగా చేరికలు జరిగాయి. శనివారం నగరంలోని జాగృతి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రూపసింగ్, జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి సమక్షంలో, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కే శివశంకర్ ఆధ్వర్యంలో చేవెళ్ల, కల్వకుర్తి నియోజకవర్గాలకు చెందిన వివిధ పార్టీల నుంచి సుమారు 100 మందికి పైగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు తెలంగాణ జాగృతిలో చేరారు. తెలంగాణ జాగృతి కార్య నిర్వాహక అధ్యక్షుడు రూపసింగ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లమల్ల శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు దూకుంట్ల నరేష్, వరలక్ష్మి, శ్రీనివాస్ తదితర నేతలు కొత్తగా చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

### రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదుగుదల

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఒక కీలకమైన సంధి దశలో ఉందని, ప్రజలు ఆశిస్తున్న అభ్యుదయకరమైన నాయకత్వాన్ని అందించేందుకు కల్వకుంట్ల కవిత నాయకత్వంలోని 'తెలంగాణ జాగృతి' సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని ప్రపంచవ్యాప్తం చేయడంలో కవితమ్మ పోషించిన పాత్ర అసామాన్యమైనదని, ఇప్పుడు అదే స్ఫూర్తితో ఒక బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఈ పార్టీ ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని, యువత, మహిళలు, బడుగు బలహీన వర్గాలకు ఈ ప్రయాణం ఒక పెద్ద భరోసా అని ఆయన అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత రాజకీయ గందరగోళానికి తెరదించి, ప్రగతిశీల మార్గంలో తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా అడుగులు వేయబోతున్నట్లు వెల్లడించారు. పార్టీలో చేరిన వారిలో సంగేరి నగేష్, పుట్నాల పరమేష్ గౌడ్, గుణాల మాధవ రెడ్డి, గౌరవ్ కుమార్, గౌరవ్ మల్లేష్, తుమ్మలూరు అంజయ్య, గోల రాజు, వీరేష్, సంజీవ రెడ్డి, నగేష్, షణ్ముఖ్ కుమార్, విశాల్, శివరామకృష్ణా రెడ్డి, కార్తీక్ రెడ్డి, ఆనంద్ తదితర ముఖ్య నేతలు ఉన్నారు.

# బోయినపల్లి మార్కెట్ లో ఈటల ధర్నా!

- సమస్య పరిష్కారమయ్యే వరకు ఇక్కడే ఉంటా: ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ ను ప్రభుత్వం డంప్ యార్డుగా మార్చిందని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. శనివారం ఆయన మార్కెట్ ను సందర్శించి రైతులు, కార్మికులు, వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటా 15 కోట్ల రూపాయల ఆదాయం వచ్చే ఈ మార్కెట్ ను 24 ఏళ్ల తర్వాత చెత్తాచెదారంతో నింపేయడం దారుణమన్నారు. గత 9 నెలలుగా చెత్తను తరలించే కాంట్రాక్టర్లకు, టాయిలెట్లు కడిగే కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం వల్లే వందల లారీల చెత్త పేరుకుపోయిందని ఆరోపించారు. కుళ్లిపోయిన కూరగాయల నుంచి వచ్చే దుర్వాసనతో కష్టమర్లు రావడం లేదని, వ్యాపారం పూర్తిగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### రోగాల నిలయంగా మార్కెట్ యార్డు

మార్కెట్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, మురుగు నీరు రోడ్లపైకి రావడంతో కార్మికుల కాళ్లు పుండ్లమయమవుతున్నాయని ఈటల రాజేందర్ ఆరోపించారు. మహిళా టాయిలెట్లకు నీళ్లు, తలుపులు లేవని, ఒక మహిళ లోపలికి వెళ్తే మరొకరు కాపలా కాయాల్సిన దుస్థితి ఉందని మహిళలు వాపోతున్నారని తెలిపారు. వాటర్ ట్యాంక్ ఉన్నా నీళ్లు లేవని, బయో గ్యాస్ ప్లాంట్ పనిచేయడం లేదని విమర్శించారు. తాను వస్తున్నానని తెలిసి అధికారులు బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని మండిపడ్డారు. మార్కెట్ ను పూర్తిగా శుభ్రం చేసి, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే రెండు రోజులు మార్కెట్ బంద్ పెట్టి అయినా సరే మొత్తం సాఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి

ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన అంటూ లక్షల కోట్లు ఖర్చు చేస్తామంటున్న రేవంత్ రెడ్డి.. మార్కెట్ లో చెత్త తీసే కాంట్రాక్టర్లకు నెలకు 7 లక్షల రూపాయలు ఇవ్వలేకపోవడం సిగ్గుచేటని ఈటల విమర్శించారు. కాంట్రాక్టర్లు బిల్లుల కోసం వెళ్తే 10 శాతం కమిషన్ అడుగుతున్నారని, అప్పుడే సంతకాలు పెడతామని అధికారులు చెబుతున్నారంటే ప్రభుత్వం ఎంత



దిగజారిందో అర్థమవుతోందని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సంపాదన, ఆ డబ్బును ఢిల్లీకి పంపే ఆలోచన తప్ప ప్రజలపై ధ్యాస లేదని నిప్పులు చెరిగారు. ఇంతమంది శాపనార్థాల మధ్య మంత్రిగా కొనసాగడం కంటే రాజీనామా చేయడం మేలని హితవు పలికారు. కమిషనర్ ను పంపిస్తారో లేక సెక్రటరీని పంపిస్తారో పంపించి వెంటనే సమస్యను పరిష్కరించాలని, లేకపోతే వేలాది మంది కార్మికులతో ధర్నా కొనసాగిస్తానని హెచ్చరించారు.

# బెట్టింగ్ ఊబిలో పడొద్దు!

- బేతుకును ఛిద్రం చేసుకోవద్దని యువతకు పిలుపు
- క్రికెట్ ను క్రీడగానే ఆస్వాదించాలన్న సీపీ సజ్జన్నార్

**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** ఐపీఎల్ సీజన్ మొదలవుతున్న తరుణంలో క్రికెట్ ను కేవలం క్రీడగా ఆస్వాదించాలని, బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జన్నార్ ట్విట్టర్ వేదికగా యువతను హెచ్చరించారు. వందలాది యాప్ లను ప్రభుత్వం నిషేధించినప్పటికీ, ఇప్పుడు టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియా వేదికగా ఈ దందా కొత్త రూపం దాల్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం డబ్బు కోసం ఇటువంటి ప్రమాదకరమైన యాప్ లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



### రహస్య ప్రాంతాలపై పోలీసుల నిఘా

ఆన్ లైన్ మాత్రమే కాకుండా ఫామ్ హౌస్ లు, రహస్య ప్రాంతాల్లో సాగే ఆఫ్ లైన్ బెట్టింగ్ లపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని సజ్జన్నార్ హెచ్చరించారు. బెట్టింగ్ వల్ల అప్పులపాలై కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తెచ్చుకోవద్దని హితవు పలికారు. పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్ కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీసుల వాట్సాప్ నంబర్ 94906 16555 కు సమాచారం ఇవ్వాలని కోరుతూ శనివారం ఒక వీడియోను షేర్ చేశారు.

### నేటి నుంచే ఐపీఎల్ సందడి

క్రికెట్ అభిమానులకు ఐపీఎల్ 2026 పండుగ శనివారం నుంచి మొదలైంది. రాత్రి 7:30 గంటలకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. ఐపీఎల్ 19వ సీజన్ మే 31 వరకు కొనసాగుతుంది. ఈ లీగ్ లో మొత్తం 10 జట్లు తలపడనుండగా 74 మ్యాచ్ లు జరగనున్నాయి. ఐపీఎల్ అంటేనే బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతుంటారని, అమాయక యువతను లక్ష్యంగా చేసుకుని కోట్లు దండుకుంటారని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఐపీఎల్ వేళ వందల కోట్ల రూపాయలు చేతులు మారుతుంటాయని, యువత వీటి జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# బడి బాగుకు 26 వేల కోట్లు!

- యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లతో విద్యార్థులకు మహర్దశ
- ప్రైవేట్ బడుల దోపిడీకి ఇక చెక్
- వచ్చే ఐదేళ్లలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు
- ఫోన్లకు దూరంగా ఉండి లక్ష్యాలను చేరాలన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** హ్యాన్స్ ఇండియా, హెచ్ ఎం టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్యుకేషన్ అవార్డ్స్ కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం విద్యాశాఖ కోసం 26 వేల కోట్ల భారీ బడ్జెట్ ను కేటాయించిందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లను నిర్మిస్తూ ఒకే చోట వెయ్యి మంది విద్యార్థులకు అత్యాధునిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

### చదువుపైనే దృష్టి పెట్టాలి

ఎనిమిదవ తరగతి నుంచి పన్నెండవ తరగతి వరకు విద్యార్థుల కెరీర్ లో అత్యంత కీలకమని.. ఈ సమయంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా ఆకర్షణలకు దూరంగా ఉండి చదువుపైనే దృష్టి పెట్టాలని సూచించారు. కార్పొరేట్ విద్యా సంస్థల ఒత్తిడి వల్ల విద్యార్థులు ఆత్మహత్యలకు గురికావడం బాధాకరమన్నారు. ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

### బడుల్లో ఏఐ తరగతులు ప్రారంభం

కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ పాఠశాలలో ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తరగతులను ప్రారంభించినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఐఏఎస్ లు, డాక్టర్లు కావాలనేదే తమ ఆకాంక్ష అని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో తెలంగాణ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# బడ్జెట్ పద్దుల చర్చ పూర్తి!

**వాయిదా పడ్డ శాసనసభ సమావేశాలు..నేటితో ముగిసిన మంత్రుల వివరణలు**



**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** తెలంగాణ శాసనసభ సమావేశాలు శనివారం ఆసక్తికరమైన చర్చల మధ్య కొనసాగాయి. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన బడ్జెట్ పద్దులపై సభలో జరిగిన చర్చ శనివారంతో ముగిసింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు, లేవనెత్తిన అంశాలకు సంబంధిత మంత్రులు వివరణలు ఇచ్చారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ప్రతిపాదించిన వివిధ శాఖల బడ్జెట్ కేటాయింపులపై అధికార ప్రతిపక్ష సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు కేటాయించిన నిధుల వినియోగంపై ప్రధానంగా ఈ చర్చ సాగింది.

### రేపు అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చ

పద్దులపై చర్చ పూర్తి కావడంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ సభను ఆదివారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం రేపు సభలో అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చ జరగనుంది. ఈ బిల్లు ఆమోదం పొందితేనే ప్రభుత్వం బడ్జెట్ నిధులను వెచ్చించేందుకు పూర్తిస్థాయిలో అనుమతి లభిస్తుంది. దీనివల్ల ఆర్థిక లావాదేవీలకు చట్టబద్ధత చేకూరుతుంది.

### ముగింపు దశకు సమావేశాలు

మార్చి 30తో ఈ బడ్జెట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో చివరి రెండు రోజులు అత్యంత కీలకం కానున్నాయి. ప్రభుత్వం ముందున్న పెండింగ్ బిల్లులు, ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రజా సమస్యలపై సభలో మరిన్ని వేడివేడి చర్చలు జరిగే అవకాశం ఉంది. బడ్జెట్ కేటాయింపులు క్షేత్రస్థాయిలో ఎలా అమలు కావాలన్న దానిపై అధికార ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది.

# దివ్యాంగుల సంక్షేమానికి అండగా నిలవాలి!

**ముద్దాయి పేటలో జహూర్ హుస్సేన్ కు ట్రై సైకిల్ పంపిణీ**

**యాలాల, మార్చి 28 (మనసులో మాట):** తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా యాలాల మండలం ముద్దాయి పేట గ్రామానికి చెందిన నడవలేని స్థితిలో ఉన్న జహూర్ హుస్సేన్ కు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల సమక్షంలో ఎంతో హృద్యంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక నాయకులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని నేతలు తెలిపారు. సమాజంలోని ప్రతి వ్యక్తి సహకారంతోనే సేవా కార్యక్రమాలు విజయవంతం అవుతాయని స్పష్టం చేశారు. జహూర్ హుస్సేన్ కు ట్రై సైకిల్ అందించడం ద్వారా ఆయన జీవన విధానంలో మార్పు తీసుకురావడం ఆనందంగా ఉందని ఇతర ప్రముఖులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సహాయం వల్ల ఆయన కదలికలు సులభతరం కావడంతో పాటు స్వయం ఆధారిత జీవనం సాగించే అవకాశం కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్, మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పరమేశ్వరి, మహేశ్వరప్ప, దుద్యాల మండల ప్రధానోపాధ్యాయులు మల్లప్ప, ఉపాధ్యాయులు సుధాకర్, బొంరస్ పేట మండలానికి చెందిన ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, యూటీఎఫ్ నాయకులు సర్దార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నార్మ్‌లో వరుస మరణాల కలకలం

**వారం రోజుల్లో ఇద్దరు ఉద్యోగుల మృతి**
**ఆకస్మిక గుండెపోటుతో కుప్పకూలిన వైనం**
**ట్రైనింగ్‌కు వచ్చిన అనిల్ కుమార్ మరణం**
**సైంటిస్ట్ దామోదర్ మృతితో మొదలైన విషాదం**
**జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలో భయాందోళన**

**రాజేంద్రనగర్, మార్చి 28 (మనసులో మాట):** హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ స్థాయి వ్యవసాయ పరిశోధన విద్యా నిర్వహణ సంస్థ (నార్మ్)లో వరుస గుండెపోటు మరణాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం 7 రోజుల వ్యవధిలోనే ఇద్దరు ఉద్యోగులు మరణించడం అక్కడి సిబ్బందిని దిగ్భ్రాంతికి గురిచేసింది. తాజాగా శుక్రవారం రాత్రి అనిల్ కుమార్ అనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మరణించాడు. బిహార్‌కు చెందిన అనిల్ కుమార్ ట్రైనింగ్ నిమిత్తం హైదరాబాద్‌లోని నార్మ్‌కు వచ్చాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆకస్మికంగా ఛాతిలో నొప్పి అంటూ కుప్పకూలాడు. అతనికి చికిత్స అందించేలోపే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గత ఆదివారం కూడా నార్మ్‌లో విషాదం చోటుచేసుకుంది. సైంటిస్ట్ దామోదర్ రాత్రి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటుతో మరణించాడు. ఇలా వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు ఉద్యోగులు గుండెపోటుతో మరణించడంతో నార్మ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. వరుసగా జరుగుతున్న ఈ సంఘటనలతో తోటి ఉద్యోగులు భయాందోళనలకు గురవుతున్నారు.

# గోదావరిలో తల్లీబిడ్డల ఆత్మహత్యాయత్నం!

**వంతెనపై నుంచి నదిలోకి దూకిన మహిళ**
**సమయస్ఫూర్తితో కాపాడిన మత్స్యకారులు**
**సురక్షితంగా బయటపడ్డ చిన్నారి, తల్లి**

**భద్రాచలం, మార్చి 28 (మనసులో మాట):** భద్రాచలం గోదావరి వంతెనపై శనివారం మధ్యాహ్నం తీవ్ర కలకలం రేగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఓ మహిళ తన చిన్నారితో సహా వంతెనపై నుంచి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికుల కథనం ప్రకారం పాల్వంచకు చెందిన ఆ మహిళ శనివారం మధ్యాహ్నం తన బిడ్డతో కలిసి భద్రాచలం గోదావరి వంతెన వద్దకు చేరుకుని, ఒక్కసారిగా చిన్నారితో సహా నదిలోకి దూకేసింది. మహిళ నదిలోకి దూకడం గమనించిన ప్రయాణికులు, స్థానికులు ఒక్కసారిగా కేకలు వేయడంతో అక్కడ ఉన్న మత్స్యకారులు వెంటనే స్పందించారు. ప్రాణాలకు తెగించి నదిలోకి దూకి వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం తల్లీబిడ్డల పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అయితే వారి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# మంటల్లో కారు దగ్ధం!

**వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ప్రమాదం**
**సమయస్ఫూర్తితో తప్పిన ప్రాణాపాయం**

**భువనగిరి, మార్చి 28 (మనసులో మాట):** బీబీనగర్ మండలం పరిధిలోని జైన్ కంపెనీ సమీపంలో కేపాల్ వద్ద ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కారు ఇంజిన్ నుంచి మంటలు రావడాన్ని గమనించిన యజమాని వెంటనే అప్రమత్తమయ్యారు. వాహనాన్ని పక్కకు ఆపి వెంటనే కిందికి దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మంటలు అత్యంత వేగంగా వ్యాపించడంతో కారు పూర్తిగా కాలి బూడిదైంది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించినప్పటికీ.. వారు వచ్చేలోపే వాహనం అగ్నికి ఆహుతైంది.

# వల్లంపల్లి బడుల్లో కలెక్టర్ తనిఖీ!

**పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల పరిశీలన**
**పోషకాహారం, వసతులపై అధికారులకు ఆదేశం**
**భవన పనులు త్వరగా పూర్తి చేయాలి**
**తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**వల్లంపల్లి, మార్చి 28 (మనసులో మాట):** శనివారం మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

### మౌలిక వసతులపై ఆరా

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న పోషకాహారం, భోజన నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, సమతుల ఆహారం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### భవన నిర్మాణం వేగవంతం చేయాలి

అనంతరం నిర్మాణ దశలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నారులకు మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పొంగులేటి కంపెనీకి ఒక న్యాయం.. పేదల ఇళ్లకు ఒక న్యాయమా?

**అక్రమ క్రషర్లతో మూసీ, గండిపేట కలుషితం**

**నిబంధనలు ఉల్లంఘించి వేల కోట్ల దోపిడీ**

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని హరీష్ రావు డిమాండ్**



**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ అక్రమ క్రషర్ల వల్ల మూసీ నది, గండిపేట కలుషితం అవుతున్నాయని మైనింగ్ అధికారులే తేల్చారని ఎమ్మెల్యే హరీష్ రావు అసెంబ్లీలో ధ్వజమెత్తారు. మూసీ పక్కన ఉన్న పేదల ఇళ్లకు ఒక న్యాయం, పొంగులేటి కంపెనీకి మరొక న్యాయమా అని ఆయన నిలదీశారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ అక్రమాలపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ కు నిజంగా ధైర్యం ఉంటే ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని లేదా హౌస్ కమిటీ వేయాలని హరీష్ రావు సవాల్ విసిరారు.

### నిబంధనల ఉల్లంఘన.. వేల కోట్ల దోపిడీ

కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ దందాను ఆధారాలతో సహా హరీష్ రావు అసెంబ్లీలో బయటపెట్టారు. కంచే చేను మేసినట్లుగా కాంగ్రెస్ మంత్రుల తీరు ఉందని, రాష్ట్ర ఖజానాకు భారీగా గండి కొడుతూ వేల కోట్లు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. శంషాబాద్ కోత్వాల్ గూడలో ఎలాంటి పర్మిషన్లు, లైసెన్సులు లేకుండా, జీవో 111ను బరితెగించి ఉల్లంఘిస్తూ రాఘవ కన్ స్ట్రక్షన్స్ దర్జాగా స్టోన్ క్రషర్ దందా సాగిస్తోందని మండిపడ్డారు. అధికారులు రెండుసార్లు ఈ అక్రమాలను పట్టుకుని నోటీసులు ఇచ్చినప్పటికీ, రాఘవ కన్ స్ట్రక్షన్స్ పై ఇప్పటి వరకు ఎలాంటి యాక్షన్ తీసుకోలేదని ఆయన విమర్శించారు.

### చర్యలు ఏవి? శిక్షలు ఎందుకు లేవు?

నిబంధనల ప్రకారం అక్రమ మైనింగ్ కు పాల్పడినందుకు జరిమానా విధించడంతో పాటు, ఏడాది జైలు శిక్ష ఎందుకు వేయలేదని హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదలు మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉంటే వారి ఇళ్లను కూల్చివేస్తామంటున్న ప్రభుత్వం, మంత్రికి చెందిన కంపెనీ నదులను కలుషితం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు. ఈ అక్రమ దందా వల్ల ప్రకృతి వనరులు నాశనం కావడమే కాకుండా ప్రభుత్వానికి రావలసిన ఆదాయం కూడా గల్లంతవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి అండ చూసుకునే అధికారులు కళ్లు మూసుకున్నారని, ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# పేదల ఇళ్లు కూల్చితే ఢిల్లీ దాకా పోరాడుతాం!

**రైల్వే అధికారుల అనాలోచిత నిర్ణయాలతో బాధితులకు కష్టాలు**

**ఒకవైపు ఎక్కువ.. మరోవైపు తక్కువ స్థలం తీసుకోవడంపై ఆగ్రహం**

**డబుల్ లైన్ బాధితులను పరామర్శించిన శ్రీనివాస్ గౌడ్**



**మహబూబ్ నగర్, మార్చి 28 (మనసులో మాట):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రైల్వే లైన్ పనుల కారణంగా ఇళ్లు కోల్పోతున్న బాధితులను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. పట్టణం మధ్యలో నుంచి వెళ్లే రైల్వే లైన్ కు సంబంధించి అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు అనాలోచితంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలోనే డబుల్ లైన్ ప్రతిపాదన తీసుకువచ్చారని, అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అయితే అధికారులు అనుసరిస్తున్న తీరు వల్ల సామాన్యులు వీధిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### వివక్షతో కూడిన స్థల సేకరణ

రైల్వే అధికారులు చేపడుతున్న పనుల్లో తీవ్ర వివక్ష కనిపిస్తోందని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఒకవైపు ఎక్కువ స్థలం, మరోవైపు తక్కువ స్థలం సేకరించడం వల్ల పేదలు, చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రెండు వైపులా 9 అడుగుల చొప్పున స్థలం తీసుకుంటే ఎవరికీ ఇబ్బంది ఉండదని, రైళ్లు వెళ్లడానికి కూడా ఎటువంటి సమస్య ఉండదని వివరించారు. పేదల ఇళ్ల దారులు మూసివేసి, కరెంటు కనెక్షన్లు కట్ చేస్తూ ఇబ్బందులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ప్రజల సహకారం లేకుండా అధికారులు పనులు ఎలా పూర్తి చేస్తారని ఆయన ప్రశ్నించారు.

### న్యాయం జరిగే వరకు వెనకడుగు వేయం

పేదలకు ఎవరూ లేరని, వారి ఆస్తులు కూలగొట్టినా అడిగే వారుండరని అధికారులు భావిస్తే పొరపాటేనని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే ఈ అంశంపై ఢిల్లీకి వెళ్లి నిరసన తెలుపుతామని స్పష్టం చేశారు. 2002లో కూడా ఇలాంటి సమస్య తలెత్తినప్పుడు ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరించామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా బాధితుల పక్షాన నిలబడి వారికి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



# లండన్ లో గులాబీ జోరు!

- బీఆర్ఎస్ లో చేరిన వందలాది ఎన్నారైలు
- కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష
- కాంగ్రెస్ వైఫల్యాలపై యూకే వేదికగా పోరాటం
- సర్కార్ అరాచకాలను ఎండగడతాం: నవీన్ రెడ్డి

**లండన్, మార్చి 28:** యూకేలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఎందరో తెలంగాణ ఎన్నారైలు ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం వారందరికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారీగా తెలంగాణ ఎన్నారైలు పార్టీలో చేరినట్లు మాజీ అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో పనిచేయాలనే సంకల్పంతో పార్టీలో చేరుతున్నామని, తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని భావిస్తున్నట్లు ఎన్నారైలు వెల్లడించారు.

### కాంగ్రెస్ సర్కార్ పై పోరాటం

అనంతరం ఎన్నారై బీఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షుడు హరిబాబు నవాపేట్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులంతా పాల్గొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి స్వాగతం పలుకుతూ.. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎంతో పోరాటం చేస్తోందని నవీన్ రెడ్డి పేర్కొన్నారు. వారికి సంఘీభావంగా పార్టీ కార్యకర్తలుగా రానున్న రోజుల్లో సోషల్ మీడియాలోనే కాకుండా లండన్ లో ప్రత్యేక నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత 15 సంవత్సరాలుగా లండన్ లో పార్టీ చేస్తున్న కార్యక్రమాలను, ఎన్నారైలు పార్టీకి అండగా ఉంటూ చేస్తున్న సేవలను అనిల్ కూర్మాచలం నూతన సభ్యులకు వివరించి దిశా నిర్దేశం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తో పాటు పార్టీ నాయకత్వం ఎన్నారైలను ఎంతో ప్రోత్సహిస్తుందని, కష్టపడి పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని చెప్పారు.

### 420 హామీలపై నిలదీస్తాం

ఎన్నారై బీఆర్ఎస్ యూకే సలహామండలి చైర్మన్ సిక్కా చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యమ సమయం నుంచి నేటి వరకు ప్రపంచంలో అందరికీ ఆదర్శంగా నిలిచామని, అదే స్ఫూర్తి, క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఉపాధ్యక్షుడు సత్యమూర్తి చిలుముల మాట్లాడుతూ కేవలం రాజకీయ పార్టీ వేదికలా కాకుండా ఎలాంటి సమస్యలున్నా కుటుంబంలా అందరం కలిసి ఉంటామని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అంటే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటం చేయాలని ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల పిలుపునిచ్చారు. కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రి చేసే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షంగా అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని విశ్లేషణాత్మక గణాంకాలతో వివరిస్తున్నామని కార్యదర్శి రవి ప్రదీప్ గౌడ్ పులుసు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత ఉధృతంగా ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎఫ్డీసీ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, అడ్వైసరీ బోర్డు చైర్మన్ సీక చంద్ర శేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ శ్రీకాంత్ జెల్ల, సభ్యులు దొంతుల వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు సత్యమూర్తి చిలుముల, ఐటీ, మీడియా, పీఆర్ కార్యదర్శి రవి ప్రదీప్ పులుసు పాల్గొన్నారు. అలాగే కార్యదర్శులు అబూ జాఫర్, సురేష్ గోపతి, కోశాధికారి సురేష్ బుడగం, లండన్ ఇంచార్జ్ సత్యపాల్ రెడ్డి పింగలి, కమ్యూనిటీ అఫైర్స్ చైర్మన్ రమేష్ ఇసెంపల్లి, సంయుక్త కార్యదర్శులు నవీన్ మాదిరెడ్డి, ప్రశాంత్ రావు కటికనేని, రామకృష్ణ కలకుంట్ల, యూత్ వింగ్ కార్యదర్శి ప్రశాంత్ మామిడాల, మెంబర్ షిప్ కో ఆర్డినేటర్ అంజన్ రావు, పవన్ కుమార్ గౌడ్, తరుణ్ లునావత్ తో పాటు ఇతర ముఖ్య సభ్యులు హాజరయ్యారు.

# హాస్టళ్ల నిర్వహణపై కలెక్టర్ సీరియస్

- భోజనం, స్టడీ అవర్స్ లో వార్డెన్ల ఉనికి తప్పనిసరి
- నెలాఖరులోపు బడ్జెట్ నిధులు పూర్తిగా వినియోగించాలి
- ఏప్రిల్ 23 వరకు విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్
- సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లతో కోయ శ్రీ హర్ష సమావేశం



**పెద్దపల్లి, మార్చి 28 (మనసులో మాట):** సంక్షేమ హాస్టళ్ల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హాస్టల్ వార్డెన్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్లు తప్పనిసరిగా పిల్లలు భోజనం చేసే సమయంలో, సాయంత్రం స్టడీ అవర్స్ లో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. వార్డెన్లు తప్పనిసరిగా హాస్టళ్లలోనే బస చేయాలని కలెక్టర్ కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.

### మార్చిలోపు బడ్జెట్ వినియోగం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో మార్చి నెలాఖరులోపు హాస్టళ్లకు కేటాయించిన బడ్జెట్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. నిధుల వినియోగంలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ముగిసే వరకు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించాలని ఆదేశించారు. మిగిలిన తరగతుల పిల్లలకు కూడా ఏప్రిల్ 23వ తేదీ వరకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఏసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, హాస్టల్ వార్డెన్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు దిగజారుడు రాజకీయం!

**ఉద్యోగులకు 'క్యాష్ లెస్' భరోసా..**

**పదేళ్లు ఉద్యోగులను పట్టించుకోని గత ప్రభుత్వం**

**తొలిసారిగా బడ్జెట్‌లో హెల్త్ కార్డ్ నిధులు**

**చర్చకు భయపడి పారిపోయిన బిఆర్ఎస్**

**అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధ్వజం**

**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** తెలంగాణ సాకారం కోసం సకల జనుల సమ్మెలో తమ ఉద్యోగాలను, కుటుంబాలను ఫణంగా పెట్టి పోరాడిన ఉద్యోగులను గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం నిలువునా వంచించిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో ఉద్యోగుల కష్టాలు తీరుస్తామని చెప్పి, వారి కనీస అవసరమైన క్యాష్ లెస్ హెల్త్ కార్డ్ డిమాండ్‌ను పదేళ్లపాటు పట్టించుకోలేదని విమర్శించారు. అడిగినప్పుడల్లా కాలయాపన చేయడం తప్ప, ఉద్యోగుల సంక్షేమం గురించి ఆ ప్రభుత్వం ఆలోచించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ఉద్యోగుల కోసం క్యాష్ లెస్ హెల్త్ కార్డ్ విధానాన్ని అమలు చేస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించిందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తాము రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్ ప్రవేశపెడుతుంటే.. అది చూసి ఓర్వలేక, చర్చకు నిలబడలేక బడ్జెట్ పత్రాలను చింపి సభ నుండి పారిపోవడం బిఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ఉద్యోగుల పట్ల, విద్యార్థుల పట్ల కనీస బాధ్యత లేని బిఆర్ఎస్ నేతలకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని డిప్యూటీ సీఎం తేల్చి చెప్పారు. అభివృద్ధిని చూసి తట్టుకోలేక సభలో ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా హామీలను నెరవేరుస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణ!

**ఇసుక, గ్రానైట్ మాఫియాపై ఎంక్వైరీకి సిద్ధం**

**సంతోష్ రావు, గంగుల, వద్దిరాజు కంపెనీల అక్రమాలపై నిఘా**

**రాఘవ కన్ స్ట్రక్షన్స్ పైనా విచారణకు ఆదేశం**

**విచారణలో నిజాలు నిగ్గు తేలుస్తామన్న రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 28 (మనసులో మాట):** రాష్ట్రంలో జరిగిన అక్రమ మైనింగ్ పై సీబీసీఐడీ విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా ఆదేశించారు. ఇసుక, గ్రానైట్ మాఫియా ఆగడాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. సిరిసిల్ల ఇసుక మాఫియాపై సంతోష్ రావు, అతని తండ్రి రవీందర్ రావుపై విచారణకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అదేవిధంగా గంగుల కమలాకర్ కు సంబంధించిన ఇల్లీగల్ గ్రానైట్ మైనింగ్ పైనా విచారణ జరుపుతామని వెల్లడించారు.



### అక్రమ దందాలపై ఉక్కుపాదం

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్ తో పాటు రాఘవ కన్ స్ట్రక్షన్స్ పై కూడా సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటకు తీస్తామని చెప్పారు. అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనింగ్ లో జరిగిన దోపిడీని అరికట్టి రాష్ట్ర ఖజానాకు రావలసిన ప్రతి పైసాను కాపాడుతామని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# 12,576 సెన్సెక్స్ | 3,521 నిఫ్టీ డౌన్

## శిఖరాగ్రం నుంచి పాతాళానికి!

### ఆల్ టైమ్ హై నుంచి సెన్సెక్స్ 12,576 పాయింట్ల పతనం

**నిఫ్టీ ఖాతాలో 3521 పాయింట్ల గల్లంతు**

**14 శాతం మేర కరిగిపోయిన సూచీల విలువ**




- లక్షల కోట్లు నష్టపోయిన మదుపరులు
- కోలుకోవడానికి సుదీర్ఘ సమయం పట్టే అవకాశం

**బిజినెస్ డెస్క్ - మనసులో మాట:**

దేశీయ స్టాక్ మార్కెట్లు మునుపెన్నడూ లేని విధంగా ఒక చారిత్రక పతనాన్ని చవిచూస్తున్నాయి. గతంలో ఎవరూ ఊహించని రీతిలో ఆల్ టైమ్ హై రికార్డులను తాకిన సూచీలు, ఇప్పుడు అదే వేగంతో పాతాళానికి పడిపోతున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో బీఎస్ఈ సెన్సెక్స్ 86159 పాయింట్ల వద్ద చారిత్రక గరిష్టాన్ని నమోదు చేసింది. అప్పట్లో మార్కెట్ ఉత్సాహం చూసి సెన్సెక్స్ లక్ష పాయింట్లకు చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేశారు. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా అదే సమయంలో 26340 పాయింట్ల ఆల్ టైమ్ హైని తాకింది. ఆ ఉత్సాహం ఎంతోకాలం నిలవలేదు. అక్కడి నుంచి మొదలైన పతనం ఏకధాటిగా కొనసాగుతూనే ఉంది. ప్రస్తుత గణాంకాలను పరిశీలిస్తే సెన్సెక్స్ తన జీవితకాల గరిష్ట స్థాయి నుంచి ఏకంగా 12576 పాయింట్లు పతనమై 73583 స్థాయికి పడిపోయింది. నిఫ్టీ సైతం తన అత్యున్నత స్థాయి నుంచి 3521 పాయింట్లు కోల్పోయి 22819 వద్ద ముగిసింది. శాతాల పరంగా చూస్తే రెండు సూచీలు తమ ఆల్ టైమ్ హై నుంచి దాదాపు 14 శాతానికి పైగా నష్టాలను మూటగట్టుకున్నాయి.

#### కరిగిపోయిన మార్కెట్ క్యాపిటలైజేషన్

ఈ పతనం వల్ల ఇన్వెస్టర్ల సంపద భారీగా ఆవిరైపోయింది. ఆల్ టైమ్ హై సమయంలో బీఎస్ఈలో నమోదైన మొత్తం కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రికార్డు స్థాయిలో ఉండేది. కొద్ది నెలల వ్యవధిలోనే అందులోంచి ఏకంగా 35 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోయింది. కేవలం నిన్న ఒక్కరోజే మార్కెట్ పతనంతో 9 లక్షల కోట్ల రూపాయలు గల్లంతయ్యాయి. రిటైల్ ఇన్వెస్టర్లు మొదలుకొని భారీ సంస్థాగత పెట్టుబడిదారుల వరకు అందరూ ఈ నష్టాల బారిన పడ్డారు. ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్ల ద్వారా మార్కెట్లోకి వచ్చిన చిన్న మదుపరులు తమ పోర్ట్‌ఫోలియోలు ఎర్రబడటంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

#### కుదేలైన ప్రధాన రంగాలు

మార్కెట్ పతనంలో అన్ని రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, కొన్ని రంగాలు ఆల్ టైమ్ హై నుంచి అత్యధికంగా నష్టపోయాయి. ఐటీ రంగం తన గరిష్ట స్థాయి నుంచి 20 శాతం మేర పడిపోయింది. విదేశీ ఆర్డర్లు తగ్గడం, డాలర్ మారకం విలువలో ఒడిదుడుకులు ఐటీ కంపెనీల లాభాలపై తీవ్ర ప్రభావం చూపాయి. బ్యాంకింగ్ రంగం సైతం 18 శాతం వరకు కరెక్షన్‌కు గురైంది. ద్రవ్యోల్బణం పెరగడం, వడ్డీ రేట్ల తగ్గింపుపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. రియల్టీ, ఆటోమొబైల్ రంగాలు కూడా తమ గరిష్ట స్థాయిల నుంచి 15 శాతం మేర పడిపోయాయి. బ్లూచిప్ కంపెనీలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు సైతం తమ ఆల్ టైమ్ హై నుంచి 15 నుంచి 25 శాతం వరకు నష్టపోయాయి.

#### పతనానికి ప్రధాన కారణాలు

ఈ స్థాయిలో మార్కెట్లు పడిపోవడానికి అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితులే ప్రధాన కారణం. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 109 డాలర్లు దాటాయి. ముడి చమురు ధరలు పెరిగితే భారతదేశ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం పడుతుంది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐ) భారీ ఎత్తున తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. ఒకే రోజులో 10414 కోట్ల రూపాయల విలువైన షేర్లను వారు విక్రయించారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 94.82 స్థాయికి పడిపోవడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దారుణంగా దెబ్బతీసింది.

#### కోలుకునేందుకు సుదీర్ఘ సమయం

మార్కెట్లు తమ ఆల్ టైమ్ హై స్థాయిని మళ్లీ చేరుకోవడానికి చాలా సమయం పట్టే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు చక్కబడకుండా మార్కెట్లలో సానుకూల వాతావరణం ఏర్పడదు. ద్రవ్యోల్బణం అదుపులోకి రావడం, ముడి చమురు ధరలు దిగిరావడం, భౌగోళిక ఉద్రిక్తతలు సద్దుమణగడం వంటి పరిణామాలు జరిగితేనే సూచీలు తిరిగి కోలుకుంటాయి. అప్పటివరకు ఈ ఒడిదుడుకులు కొనసాగే అవకాశం ఉంది. రాబోయే 2 లేదా 3 త్రైమాసికాల పాటు ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు కూడా మందగించే ప్రమాదం ఉంది. ఇన్వెస్టర్లు ఇప్పుడు ఆచితూచి అడుగువేయాలని, నాణ్యమైన వ్యాపార నమూనా ఉన్న కంపెనీల్లో మాత్రమే పెట్టుబడులు కొనసాగించాలని నిపుణులు సూచిస్తున్నారు.



## ఎక్సైజ్ కోత.. లాభం ఎవరికి?

### కేంద్రం తాజా నిర్ణయంతో చమురు సంస్థలకు ఊరట

- వినియోగదారులకు దక్కని ప్రయోజనం
- తగ్గిన భారాన్ని తమ ఖాతాలో వేసుకుంటున్న కంపెనీలు
- ధరల తగ్గింపు ఇప్పట్లో సాధ్యం కాదంటున్న నిపుణులు

**బిజినెస్ డెస్క్ - మనసులో మాట:**

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై విధించే అదనపు ఎక్సైజ్ సుంకాన్ని ఇటీవల తగ్గించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో తీవ్రమైన ఒడిదుడుకులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో దేశీయంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ సుంకం తగ్గింపు వల్ల నిజంగా లాభపడేది ఎవరు అనే దానిపై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. ప్రభుత్వం తన ఆదాయాన్ని వదులుకుని పన్ను భారాన్ని తగ్గించినప్పటికీ రిటైల్ మార్కెట్లో వాహనదారులకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం చేకూరడం లేదు. దీని వెనుక చమురు మార్కెటింగ్ కంపెనీల ఆర్థిక వ్యూహాలు దాగి ఉన్నాయి.

#### కంపెనీలకు బదలాయిస్తే లాభమెంత?

ప్రభుత్వం తగ్గించిన పన్ను ప్రయోజనాన్ని పూర్తిగా చమురు మార్కెటింగ్ కంపెనీలకు బదలాయిస్తే వాటికి వేల కోట్ల రూపాయల మేర లాభం చేకూరుతుంది. గత కొద్ది నెలలుగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 90 డాలర్ల పైనే పలుకుతున్నా దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలను ఆయా కంపెనీలు పెంచలేదు. దీనివల్ల లీటరుపై సుమారు 4 నుంచి 6 రూపాయల వరకు నష్టాలను భరించాయి. ఇప్పుడు కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడంతో, రిటైల్ ధరలను తగ్గించకుండా ఆ పన్ను రాయితీని తమ పాత నష్టాలను పూడ్చుకునేందుకు ఈ సంస్థలు వాడుకుంటున్నాయి. ఓఎంసీలు అనగా ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం లాంటి దిగ్గజ సంస్థల బ్యాలెన్స్ షీట్లు ఈ నిర్ణయంతో ఒక్కసారిగా లాభాల్లోకి మళ్లే అవకాశం ఉంది. పన్ను తగ్గింపు ద్వారా వచ్చే ప్రతి రూపాయి నేరుగా వారి నిర్వహణ లాభాల్లో కలుస్తుంది.

#### వినియోగదారులకు ఇస్తే.. ?

ఒకవేళ ఈ ఎక్సైజ్ పన్ను కోతను పూర్తిగా వినియోగదారులకే బదలాయించాలని ప్రభుత్వం, చమురు సంస్థలు నిర్ణయిస్తే పంప్ వద్ద ఇంధన ధరలు గణనీయంగా తగ్గుతాయి. కేంద్రం సగటున లీటరుకు 2 రూపాయల పన్ను తగ్గిస్తే అదే మొత్తంలో బంకుల్లో ధరలు కిందికి వస్తాయి. స్థానిక వ్యాట్‌తో కలుపుకుంటే ఈ తగ్గింపు ప్రభావం దాదాపు 2.50 రూపాయల వరకు ఉంటుంది. దీనివల్ల సామాన్యులకు రవాణా ఖర్చులు కలిసివస్తాయి. ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుంది. నిత్యావసర వస్తువుల ధరలు స్థిరపడతాయి. లక్షలాది మంది వాహనదారులకు నెలవారీ బడ్జెట్లో ఊరట లభిస్తుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీలు పాత నష్టాలను చూపిస్తున్నందున ఈ ప్రయోజనం నేరుగా సామాన్యుడికి చేరడం లేదు.

#### అసలు లాభపడేది ఎవరు?

తాజా పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే ఈ ఎక్సైజ్ కోత వల్ల అంతిమంగా లాభపడేది చమురు సంస్థలే అని స్పష్టమవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరిగినప్పుడు సామాన్యులపై భారం పడకుండా ప్రభుత్వాలు కంపెనీలను ధరలు పెంచవద్దని ఆదేశిస్తాయి. ఆ సమయంలో అండర్ రికవరీల పేరుతో కంపెనీలు నష్టాలను నమోదు చేస్తాయి. ఆ తర్వాత ముడి చమురు ధరలు తగ్గినప్పుడో లేక ఇలా ప్రభుత్వం పన్నులు తగ్గించినప్పుడో ఆ లాభాన్ని తమ ఖాతాలో వేసుకుని నష్టాలను సరిచేసుకుంటాయి. అంటే ప్రభుత్వం తన పన్ను ఆదాయాన్ని కోల్పోతోంది, సామాన్యుడికి ధరలు తగ్గడం లేదు. మధ్యలో చమురు కంపెనీలు మాత్రమే తమ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకుంటున్నాయి.

#### ముందున్న మార్గం

రాబోయే 6 నెలల పాటు చమురు కంపెనీలు ఇదే వ్యూహాన్ని అమలు చేసే అవకాశం ఉంది. తమ పాత నష్టాలన్నీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయి, బ్యాలెన్స్ షీట్లు తిరిగి అత్యధిక లాభాల్లోకి వచ్చాక మాత్రమే రిటైల్ మార్కెట్లో ధరల తగ్గింపు గురించి ఆలోచిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు 80 డాలర్ల దిగువకు స్థిరంగా పడిపోతే అప్పుడు వినియోగదారులకు లీటరుకు కనీసం 2 రూపాయల చొప్పున తగ్గింపు లభించే అవకాశం ఉంది. అప్పటివరకు ఈ పన్ను కోతల ప్రయోజనాలన్నీ నేరుగా ఓఎంసీల ఖజానాకే చేరుతాయి.

## బంగారం, వెండి బేజారు!

- ఆల్ టైమ్ హై నుంచి పాతాళానికి పసిడి
- భారీగా పతనమైన వెండి ధరలు
- లక్షల కోట్లు నష్టపోయిన మదుపరులు
- అంతర్జాతీయ పరిణామాలే ప్రధాన కారణం
- కోలుకోవడానికి పట్టొచ్చు సుదీర్ఘ సమయం



**బిజినెస్ డెస్క్ - మనసులో మాట:**

స్టాక్ మార్కెట్ల పతనం దెబ్బకు విలవిల్లాడుతున్న మదుపరులకు బులియన్ మార్కెట్ సైతం భారీ షాక్ ఇస్తోంది. సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండి ధరలు మునుపెన్నడూ లేని స్థాయిలో పతనమవుతున్నాయి. కొద్ది నెలల క్రితం వరకు ఎవరికీ అందనంత ఎత్తులో ఆల్ టైమ్ హై రికార్డులను నమోదు చేసిన పసిడి, వెండి ధరలు ఇప్పుడు అనూహ్యంగా నేలచూపులు చూస్తున్నాయి. ఈ భారీ కుదింపుతో బులియన్ మార్కెట్‌ను నమ్ముకున్న పెట్టుబడిదారులు లక్షల కోట్ల రూపాయల మేర నష్టాలను చవిచూడాల్సి వస్తోంది.

#### శిఖరాగ్రం నుంచి భారీ పతనం

గణాంకాలను పరిశీలిస్తే బంగారం, వెండి ధరల పతనం తీవ్రత అర్థమవుతుంది. ఈ ఏడాది ఆరంభంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాముల ధర ఏకంగా 1,69,000 రూపాయల రికార్డు స్థాయికి చేరుకుంది. అదే సమయంలో కిలో వెండి ధర చరిత్రలోనే తొలిసారిగా 4,20,000 రూపాయల వద్ద ఆల్ టైమ్ హై నమోదు చేసింది. ఆ ఉత్సాహం ఎంతోకాలం నిలవలేదు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో 10 గ్రాముల బంగారం ధర సుమారు 25,000 రూపాయలు పతనమై 1,44,000 రూపాయల స్థాయికి పడిపోయింది. అటు వెండి సైతం కిలోపై ఏకంగా 1,80,000 రూపాయలకు పైగా కోల్పోయి 2,40,000 రూపాయల దరిదాపుల్లో ట్రేడ్ అవుతోంది. శాతాల పరంగా చూస్తే బంగారం 15 శాతం పడిపోగా, వెండి ఏకంగా 40 శాతానికి పైగా పతనమైంది.

#### పతనానికి ప్రధాన కారణాలు

ఈ భారీ పతనానికి అంతర్జాతీయ పరిణామాలే ప్రధాన కారణమని ఆర్థిక విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచే యోచనలో ఉందన్న వార్తలు డాలర్ విలువను బలపరిచాయి. డాలర్ బలపడిన ప్రతిసారీ బంగారం ధరలు పడిపోవడం సహజం. బాండ్ ఈల్డ్స్ ఆకర్షణీయంగా మారడంతో అంతర్జాతీయ సంస్థాగత పెట్టుబడిదారులు బులియన్ మార్కెట్ నుంచి తమ నిధులను వెనక్కి తీసుకుని బాండ్ల వైపు మళ్లిస్తున్నారు. పశ్చిమాసియాలో భౌగోళిక ఉద్రిక్తతలు నెమ్మదిగా సద్దుమణుగుతుండటంతో పెట్టుబడిదారుల్లో భయాలు తగ్గాయి. పరిశ్రమల నుంచి వెండికి డిమాండ్ ఒక్కసారిగా పడిపోవడం కూడా ఈ పతనానికి మరో కారణం.

#### మదుపరులకు లక్షల కోట్ల నష్టం

సాధారణంగా స్టాక్ మార్కెట్లు పతనమైనప్పుడు పెట్టుబడిదారులు బంగారాన్ని ఆశ్రయిస్తారు. ఈసారి రెండు మార్కెట్లు ఒకేసారి కుప్పకూలడం మదుపరులను తీవ్ర గందరగోళానికి గురిచేసింది. ఆల్ టైమ్ హై వద్ద బంగారం, వెండి కొనుగోలు చేసిన రిటైల్ ఇన్వెస్టర్లు, జువెలరీ వ్యాపారులు ఇప్పుడు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈటీఎఫ్, సావరిన్ గోల్డ్ బాండ్ల ద్వారా పెట్టుబడులు పెట్టిన వారు సైతం తమ పోర్ట్‌ఫోలియోలు భారీ నష్టాల్లో ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. దేశవ్యాప్తంగా బులియన్ మార్కెట్ విలువ పరంగా చూస్తే ఈ పతనం వల్ల ఇన్వెస్టర్లకు లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోయింది.

#### ఆర్థిక వ్యవస్థపై పర్యవసనాలు

బంగారం ధరల పతనం సామాన్య కొనుగోలుదారులకు కొంత ఊరటనిచ్చినా, స్థూల ఆర్థిక వ్యవస్థపై మిశ్రమ ప్రభావం చూపుతుంది. దేశీయంగా పసిడి దిగుమతులు తగ్గితే కరెంట్ అకౌంట్ లోటు భారం తగ్గుతుంది. ఇప్పటికే అధిక ధరలకు నిల్వలు చేసుకున్న నగల వ్యాపారుల లాభాలు పడిపోయి, ఆ రంగంలో ఉపాధి అవకాశాలపై దెబ్బ పడుతుంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే బులియన్ మార్కెట్ ఇప్పట్లో కోలుకునే అవకాశాలు కనిపించడం లేదు. అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ బలహీనపడి, ద్రవ్యోల్బణం మళ్లీ పెరిగితే తప్ప పసిడికి పాత రోజులు రావు. పెట్టుబడిదారులు ప్రస్తుత పతనాన్ని కొనుగోలు అవకాశంగా మలచుకోవాలంటే, ఒకేసారి కాకుండా సిప్ విధానంలో కొద్దికొద్దిగా కొనుగోలు చేయడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.



# సంగీత రారాజు.. పియానో!

నేడు ప్రపంచ పియానో దినోత్సవం

## 88 కీలు.. అంతులేని రాగాలు

**ఏటా 88వ రోజునే వేడుక.. నలుపు తెలుపుల మేళవింపు**

## మానసిక ప్రశాంతతకు చిరునామా

**సంగీత ప్రపంచంలో వాయిద్యాల రారాజుగా వెలుగొందుతున్న అద్భుత సృష్టి పియానో. నలుపు, తెలుపు రంగుల్లో ఉండే 88 కీల మీదుగా జాలువారే మధురమైన నాదాలు శ్రోతల మనసులను ఇట్టే దోచేస్తాయి. సుమారు మూడు శతాబ్దాలకు పైగా సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ వాయిద్యం నేటికీ తన ఆదరణను ఏమాత్రం కోల్పోలేదు. ఆధునిక ఉరుకులు పరుగుల జీవితంలో ఒత్తిడిని జయించి, మానసిక ప్రశాంతతను పంచే దివ్యౌషధంగా నిలుస్తోంది. అంతులేని రాగాలను పలికించే ఈ అద్భుత వాయిద్యాన్ని గౌరవిస్తూ ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ప్రపంచ పియానో దినోత్సవం' నేపథ్యంలోని విశేషాలపై ప్రత్యేక కథనం..**

ఫీచర్స్ డెస్క్ - మనసులో మాట:

పియానో దినోత్సవాన్ని ప్రతి ఏడాదీ 88వ రోజున జరుపుకుంటారు. పియానో కీబోర్డుపై ఉండే మొత్తం కీల సంఖ్య ఎనభై ఎనిమిది కావడమే ఇందుకు కారణం. ఈ ప్రత్యేకతను చాటేందుకే మార్చి నెలాఖరులో ఈ వేడుక నిర్వహిస్తారు. జర్మనీకి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసుడు నిల్స్ ఫ్రామ్ దీనికి శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఈ రోజు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### మూడు శతాబ్దాల చరిత్ర

సుమారు మూడు వందల ఏళ్ల క్రితం ఇటలీకి చెందిన బార్టోలోమియో క్రిస్టోఫోరి ఈ అద్భుతమైన వాయిద్యాన్ని కనుగొన్నారు. అప్పట్లో దీనిని 'పియానోఫోర్టే' అని పిలిచేవారు. కాలక్రమేణా ఆ పేరు కాస్తా పియానోగా స్థిరపడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో మార్పులు సంతరించుకుంటూ సంగీత ప్రపంచాన్ని శాసిస్తోంది. ఆధునిక కాలంలో డిజిటల్ వాయిద్యాలు అందుబాటులోకి వచ్చినా, పాతకాలపు గ్రాండ్ పియానోలకు ఉండే ఆదరణ ఏమాత్రం తగ్గలేదు.

### సంగీత పరికరాల రారాజు

పాశ్చాత్య సంగీతంలో దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. దీనిని వాయిద్యాల రారాజుగా కీర్తిస్తారు. నలుపు, తెలుపు రంగుల్లో ఉండే కీలు ఎన్నో అద్భుతమైన స్వరాలను పలికిస్తాయి. ఏ కళాకారుడికైనా ఇది ఒక సవాలుతో కూడిన, అద్భుతమైన వాయిద్యం. కళ్లు మూసుకుని దీని తీగలను మీటుతుంటే మనసు వేరే లోకంలో విహరిస్తుంది. ఎన్ని కొత్త పరికరాలు వచ్చినా దీని స్థానం పదిలమే.

### ఒత్తిడికి దివ్యౌషధం

ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో ఒత్తిడి సర్వసాధారణంగా మారింది. ఇలాంటి సమయంలో సంగీతం ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది. అందులోనూ ఈ వాయిద్యం నుంచి వెలువడే నాదాలు మనసుకు అంతులేని ప్రశాంతతను ఇస్తాయి. దీనిని నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, మెదడు చురుగ్గా పనిచేస్తుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. చిన్న వయసు నుంచే పిల్లలకు దీనిపై శిక్షణ ఇప్పిస్తే వారిలో సృజనాత్మకత అద్భుతంగా పెరుగుతుంది.

### విశ్వవ్యాప్తంగా వేడుకలు

ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా కళాకారులు ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వీధుల్లో, పార్కుల్లో, రైల్వే స్టేషన్లలో ఉచితంగా కచేరీలు ఏర్పాటు చేస్తారు. యువతలో సంగీతం పట్ల ఆసక్తిని పెంచేందుకు పలు సంస్థలు ఉచిత శిక్షణా శిబిరాలు కూడా నిర్వహిస్తాయి. ఈ మధురమైన వాయిద్యాన్ని కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.



# స్వాతంత్ర్య సముపార్జనకు తొలి అడుగు!



## బ్రిటిష్ వలస పాలనపై సిపాయిల గర్జన

## మంగల్ పాండే తిరుగుబాటుకు నేటితో 169 ఏళ్లు

## తూటాలకు ఆవు, పంది కొవ్వు రాయడమే ప్రధాన కారణం



● తొలి స్వాతంత్ర్య సంగ్రామానికి ఆ రోజే బీజం

**భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో 1857 మార్చి 29వ తేదీకి సుస్థిర స్థానం ఉంది. బ్రిటిష్ వలస పాలనపై తొలిసారిగా భారతీయ సిపాయి మంగల్ పాండే తిరుగుబాటు బావుటా ఎగరవేసిన చారిత్రక దినం ఇది. తూటాలకు ఆవు, పంది కొవ్వు రాయడాన్ని నిరసిస్తూ ఆయన చేసిన సాయుధ పోరాటం యావత్ దేశంలో స్వాతంత్ర్య జ్వాలలను రగిలించింది. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి నాంది పలికిన ఈ ఘట్టానికి నేటితో 169 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆ యోధుని పోరాట పటిమను స్మరించుకుంటూ ప్రత్యేక కథనం..**

ఫీచర్స్ డెస్క్ - మనసులో మాట:

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో 1857 మార్చి 29వ తేదీకి ఒక సువర్ణాక్షరాల అధ్యాయం ఉంది. వందల ఏళ్ల పాటు దేశాన్ని పట్టి పీడించిన బ్రిటిష్ వలస పాలనపై తొలిసారిగా ఒక భారతీయ సిపాయి ఉక్కుపాదం మోపిన రోజు అది. ఆ సిపాయి పేరే మంగల్ పాండే. తన మత విశ్వాసాలను దెబ్బతీసేలా ప్రవర్తించిన ఆంగ్లేయ అధికారులపై ఆయన చేసిన సాయుధ తిరుగుబాటు యావత్ దేశాన్ని మేల్కొల్పింది. అదే ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి, సిపాయిల తిరుగుబాటుకు బలమైన పునాది వేసింది. ఈ చారిత్రక ఘట్టానికి నేటితో సరిగ్గా 169 సంవత్సరాలు పూర్తయ్యాయి.

### కార్ట్రిడ్జ్‌ల వివాదంతో రాజుకున్న ఆగ్రహం

బెంగాల్‌లోని బ్యారక్‌పూర్ కంటోన్మెంట్‌లో 34వ బెంగాల్ నేటివ్ ఇన్‌ఫాంట్రీ దళంలో మంగల్ పాండే సిపాయిగా పనిచేసేవారు. ఆ సమయంలో బ్రిటిష్ సైన్యం కొత్తగా ఎన్‌ఫీల్డ్ రైఫిల్స్‌ను ప్రవేశపెట్టింది. వీటికి ఉపయోగించే తూటాలకు ఆవు, పంది కొవ్వును పూశారనే వార్త సైనికుల్లో తీవ్ర కలకలం రేపింది. ఆ తూటాలను నోటితో కొరికి బందూకులో లోడ్ చేయాల్సి రావడం హిందూ, ముస్లిం సైనికుల మత విశ్వాసాలను తీవ్రంగా గాయపరిచింది. ఇది కేవలం మతపరమైన అంశం మాత్రమే కాకుండా, భారతీయులను అణిచివేసే ఆంగ్లేయుల కుట్రగా సైనికులు భావించారు. ఈ నేపథ్యంలోనే బ్రిటిష్ అధికారుల ఆదేశాలను ధిక్కరిస్తూ మంగల్ పాండే బహిరంగంగా తిరుగుబాటు బావుటా ఎగరవేశారు.

### అధికారులపై కాల్పులు

సరిగ్గా మార్చి 29వ తేదీ మధ్యాహ్నం సమయంలో పరేడ్ గ్రౌండ్‌లో మంగల్ పాండే తన రైఫిల్‌తో ఆంగ్లేయ అధికారుల పాలిట సింహస్వప్నంగా మారారు. తనను నిలువరించేందుకు వచ్చిన లెఫ్టినెంట్ బాగ్, సార్జెంట్ మేజర్ హ్యూసన్‌లపై ఆయన కాల్పులు జరిపారు. ఆ అధికారులను కత్తితో తీవ్రంగా గాయపరిచారు. తన తోటి సైనికులను కూడా ఈ పోరాటంలో చేరాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ దళాలు ఆయనను చుట్టుముట్టడంతో, శత్రువుల చేతిలో చిక్కకూడదనే ఉద్దేశంతో తనను తాను కాల్చుకుని ఆత్మహత్యకు యత్నించారు. ఆ ప్రయత్నంలో తీవ్రంగా గాయపడిన ఆయనను ఆంగ్లేయ సైన్యం అరెస్టు చేసింది.

### ఉరితీయడంతో వెల్లువెత్తిన జ్వాల

గాయాలకు చికిత్స అందించిన అనంతరం బ్రిటిష్ ప్రభుత్వం మంగల్ పాండేపై సైనిక కోర్టులో విచారణ జరిపింది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఆయనకు ఉరిశిక్ష ఖరారు చేశారు. వాస్తవానికి ఏప్రిల్ 18వ తేదీన ఉరితీయాలని నిర్ణయించినా, సిపాయిల్లో పెరుగుతున్న ఆగ్రహాన్ని గమనించి ఆందోళన చెందిన అధికారులు ఏప్రిల్ 8వ తేదీనే రహస్యంగా ఉరితీశారు. మంగల్ పాండే మరణవార్త దేశవ్యాప్తంగా దావానలంలా వ్యాపించింది. మీరట్, ఢిల్లీ, లక్నో, కాన్పూర్ సహా ఉత్తర భారతదేశమంతటా సిపాయిలు, సామాన్య ప్రజలు బ్రిటిష్ పాలనపై సాయుధ పోరాటానికి దిగారు.

### స్ఫూర్తిదాయకమైన బలిదానం

మంగల్ పాండే తిరుగుబాటు కేవలం ఒక ఆవేశపూరిత చర్య కాదు, అది భారతీయుల ఆత్మగౌరవ ప్రతీక. పరాయి పాలన నుంచి విముక్తి పొందాలనే ఆకాంక్షకు ఆయన ప్రాణత్యాగం ఒక బలమైన ప్రేరణగా నిలిచింది. ఆయన రగిలించిన స్ఫూర్తితోనే తదుపరి 90 ఏళ్ల పాటు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశమాత దాస్య శృంఖలాలు తెంచేందుకు పోరాడారు. నేటి తరానికి ఆ వీరుని త్యాగనిరతిని, పోరాట పటిమను తెలియజేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# జలకన్యల మాయాజాలం

## సముద్ర గర్భంలో దాగిన రహస్యాలెన్నో.. వేలాది ఏళ్లుగా మత్స్య కన్యల కథలు

- నేడు ప్రపంచ మత్స్య కన్య దినోత్సవం
- తొలి జలకన్యగా సిరియన్ దేవత అటార్గటిస్
- సముద్ర సంరక్షణపై అవగాహనకు వేదిక




**సముద్రపు లోతుల్లో దాగిన అద్భుత రహస్యాలకు, మానవ ఊహాజనిత సృష్టికి నిలువెత్తు రూపం మత్స్య కన్యలు. సగం మనిషి, సగం చేప ఆకారంతో వేలాది ఏళ్లుగా ఇవి కథల్లో, పురాణాల్లో, వెండితెరపై మనల్ని అలరిస్తూనే ఉన్నాయి. ఈ జలకన్యల మాయాజాలాన్ని గుర్తుచేసుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఏటా మార్చి 29న 'ప్రపంచ మత్స్య కన్య దినోత్సవం' జరుపుకుంటారు. రేపు (ఆదివారం) ఈ దినోత్సవం జరుపుకోనున్న నేపథ్యంలో ఆ జలకన్యల ఆసక్తికరమైన విశేషాలతో మీకోసం ఈ ప్రత్యేక కథనం..**

ఫీచర్స్ డెస్క్ - మనసులో మాట

మానవ ఊహాజనిత సృష్టిలో మత్స్య కన్యలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. సగం మనిషి, సగం చేప రూపంలో ఉండే ఈ జలకన్యల కథలు ఎన్నో శతాబ్దాలుగా ప్రజలను అలరిస్తూనే ఉన్నాయి. ఇలాంటి ఊహాత్మక, అద్భుత ప్రాణులను గౌరవిస్తూ ప్రతి ఏడాదీ మార్చి 29న ప్రపంచ మత్స్య కన్య దినోత్సవం జరుపుకుంటారు. సముద్రపు లోతుల్లో దాగి ఉండే అందమైన రహస్యాలకు ప్రతీకగా వీటిని భావిస్తారు. ఇవి నిజంగా ఉన్నాయా లేక కేవలం కట్టుకథలా అన్నది పక్కన పెడితే, కళలు, సాహిత్యం, సినిమాల్లో వీటికి ఉన్న ఆదరణ అంతా ఇంతా కాదు.

### చరిత్రలో తొలి జలకన్య

మత్స్య కన్యల ప్రస్తావన ఈనాటిది కాదు. సుమారు 3000 ఏళ్ల క్రితమే ప్రాచీన అస్సిరియన్ (సిరియా) పురాణాల్లో వీటి గురించి రాశారు. అటార్గటిస్ అనే దేవతను తొలి జలకన్యగా చరిత్రకారులు చెబుతుంటారు. తన ప్రియుడి మరణానికి తానే కారణమనే అపరాధ భావంతో ఆ దేవత నీటిలో దూకిందని, అప్పుడు ఆమె శరీర పైభాగం మనిషిలాగా, కింది భాగం చేపలాగా మారిపోయిందని పురాణాలు చెబుతున్నాయి. కాలక్రమేణా గ్రీకు, హిందూ, ఇతర అనేక దేశాల సంస్కృతుల్లోనూ ఇలాంటి జలకన్యల కథలు ప్రాచుర్యంలోకి వచ్చాయి.

### భారతీయ పురాణాల్లోనూ..


కేవలం పాశ్చాత్య దేశాల్లోనే కాకుండా భారతీయ పురాణాల్లో, జానపద కథల్లోనూ జలకన్యల ప్రస్తావన కనిపిస్తుంది. హిందూ, బౌద్ధ పురాణాల్లో కనిపించే అప్సరసలు నీటిలో నివసించే దేవకన్యలుగా వర్ణిస్తారు. కర్ణాటక తీరప్రాంతాల్లో 'మత్స్య గంధి' కథలు బహుళ ప్రజాదరణ పొందాయి. నదులు, సరస్సుల్లో నివసించే 'జలపరీ', 'మీనాక్షి' లాంటి పేర్లతో గిరిజన తెగల్లో ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. ఇవన్నీ పాశ్చాత్య మత్స్య కన్యలను పోలి ఉంటాయి.

### వెండితెరపై సృష్టించిన సంచలనం

సాహిత్యం, చిత్రకళతో పాటు వెండితెరపై మత్స్య కన్యలు సృష్టించిన సంచలనం అంతాఇంతా కాదు. హాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు ఎన్నో సినిమాలు ఈ ఇతివృత్తంతో వచ్చాయి. డిస్నీ సంస్థ రూపొందించిన 'ది లిటిల్ మెర్మైడ్' ఆబాలగోపాలాన్ని ఎంతగానో అలరించింది. ఏరియల్ పాత్ర పిల్లల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. పెద్దలకు సైతం ఈ పాత్రలంటే ఎంతో ఇష్టం. ఇలాంటి సినిమాల వల్లే మత్స్య కన్యలంటే ఒక అందమైన రూపం మన కళ్ల ముందు మెదులుతుంది.

### పర్యావరణ స్పృహకు ప్రతీక

ఈ దినోత్సవం కేవలం కథలు చెప్పుకోవడానికే పరిమితం కాదు. సముద్రాల సంరక్షణ, జలచరాల రక్షణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి కూడా దీనిని ఒక వేదికగా వాడుకుంటారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రాలు కలుషితమవుతున్న తీరును వివరిస్తూ, పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించాలని పర్యావరణవేత్తలు పిలుపునిస్తారు. ఆసక్తి ఉన్నవారు ఈ రోజున థీమ్ పార్టీలు, కాస్ప్లే కార్యక్రమాలు నిర్వహిస్తారు. యువత రకరకాల వేషధారణలతో సందడి చేస్తారు. భవిష్యత్ తరాలకు ఈ అందమైన సముద్రపు అద్భుతాలను సురక్షితంగా అందించాలన్నదే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం.




# తొక్కిసలాట మృతులకు నివాళి..

## స్మారకార్థం 11 సీట్లు కేటాయింపు

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ ఆరంభ పోరులో చిన్నస్వామి తొక్కిసలాట మృతులకు నివాళులు అర్పించారు. టాస్ అనంతరం ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లతో పాటు స్టాండ్స్‌లోని అభిమానులందరూ లేచి నిల్చొని మౌనం పాటించారు. ఇదివరకూ చెప్పినట్టుగానే ఆ పదకొండు మంది జ్ఞాపకార్థం కర్నాటక క్రికెట్ సంఘం ప్రత్యేకంగా 11 సీట్లను కేటాయించింది. జాతీయ గీతం ఆలాపన అనంతరం మ్యాచ్ ప్రారంభమైంది. ఐపీఎల్ ఫ్రాంచైజీ ఆర్సీబీ , కర్నాటక క్రికెట్ సంఘం మాట నిలబెట్టుకున్నాయి. నిరుడు జూన్ 4వ తేదీన మరణించిన 11 మంది జ్ఞాపకార్థం చిన్నస్వామి స్టేడియంలో స్మారకం ఏర్పాటు చేయడంతో పాటు పదకొండు ప్రత్యేక సీట్లను కేటాయించాయి. ఇదివరకే మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన ఆర్సీబీ.. ఇప్పుడు వారిని ప్రత్యేకంగా స్మరించుకుంది.

# పాక్ క్రికెట్‌కు ఘోర అవమానం

## ప్లేయర్లతో పాటు షాక్ ఇస్తున్న కామెంటేటర్లు..

**ఢిల్లీ:** పాకిస్తాన్ క్రికెట్ రోజురోజుకు దిగజారిపోతుంది. వరసగా అవమానాలు ఎదురవుతూనే ఉన్నాయి. పాకిస్తాన్ సూపర్ లీగ్ నుంచి విదేశీ క్రికెటర్లు బయటకు వస్తున్నారు. వీరంతా ఇండియన్ ప్రీమియర్ లీగ్లో ఆడేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఐపీఎల్‌లో అమ్ముడుపోని క్రికెటర్లు మాత్రమే పీఎస్ఎల్‌లో ఆడుతున్నారనే ప్రచారం ఉంది. ఇక ఇప్పుడు, కామెంటేటర్లు కూడా పీఎస్ఎల్ వీడి ఐపీఎల్ కోసం వస్తున్నారు. పీఎస్ఎల్ కామెంటేటర్స్ ప్యానెల్‌లో ఉన్న మాజీ ఇంగ్లాండ్ స్టార్ నిక్ నైట్, ఇప్పుడు ఐపీఎల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీనికి ముందు ప్లేయర్లు దాసున్ శనక, స్పెన్సర్ జాన్సన్, బ్లెస్సింగ్ ముజరబాని వంటి ఆటగాళ్లు పీఎస్ఎల్ వీడి ఐపీఎల్‌లో చేరారు. పాక్ క్రికెట్ బోర్డ్(పీసీబీ) చీఫ్ మోహ్సిన్ నఖ్వీకి ఈ పరిణామాలు తీవ్ర అవమానంగా మిగిలిపోతున్నాయి. వెళ్లిపోయిన ఆటగాళ్లపై చర్యలు తీసుకుంటామని నఖ్వీ హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉంటే, శుక్రవారం పీఎస్ఎల్ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. లాహోర్‌లో లాహోర్ ఖలందర్స్, హైదరాబాద్ కింగ్స్ మెన్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ కూడా చాలా నిశ్శబ్ధంగా జరిగింది. ప్రేక్షకులు ఎవరూ మ్యాచ్‌కు హాజరుకాలేదు. ఎలాంటి హడావుడి లేకుండా, ప్రారంభ కార్యక్రమాలు లేకుండా టోర్నీ ప్రారంభమైంది. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రజలు పెట్రోల్, డిజల్ ఆదా చేసే పనిలో ఉన్నారు. దీంతోనే ప్రేక్షకులు ఎవరూ మ్యాచ్‌కు రాలేదు. దీనికి తోడు తాలిబాన్‌తో జరుగుతున్న యుద్ధం కూడా పీఎస్ఎల్ భద్రతపై ప్రభావం చూపుతున్నాయి.



# ఇదేం బ్యాటింగ్ భయ్యా..

## భారీ హిట్టింగ్ చేస్తారనుకుంటే పెవిలియన్‌కి క్యూ కట్టారు..

### షాక్‌లో ఎస్ఆర్‌హెచ్





**బెంగళూరు:** క్రికెట్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ గ్రాండ్‌గా మొదలైంది. చిన్నస్వామి స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగుతున్న ఈ తొలి మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లు తేలిపోయారు. టాస్ గెలిచిన ఆర్సీబీ మొదట ఫిల్డింగ్ తీసుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ కి వచ్చిన ఆరెంజ్ ఆర్మీ బ్యాటర్లు చెలరేగిపోతారని అనుకుంటే తుస్సుమనిపించారు. మొదటి ఓవర్లు ఓ సిక్సు కొట్టిన అభిషేక్ శర్మ మంచి ఊపు మీద కనిపించాడు.. ఫస్ట్ రెండు ఓవర్లలో 17 పరుగులు చేసిన ఎస్ ఆర్ హెచ్.. మూడో ఓవర్ లో బౌలింగ్ కి వచ్చిన జాకబ్ డఫీ బౌలింగ్ లోనే భారీ షాట్ ఆడబోయిన అభిషేక్ వికెట్ కీపర్ జితేష్ శర్మకి క్యాచ్ ఇచ్చిన అభి పెవిలియన్ కు చేరుకున్నాడు. కేవలం 8 బంతుల్లో 7 పరుగులు చేశాడు. అనంతరం మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ సైతం ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. 9 బంతుల్లో రెండు ఫోర్లు కొట్టి అదే ఓవర్లో జాకబ్ బౌలింగ్ లో ఔట్ అయ్యాడు. బౌండరీ లైన్ వద్ద ఫిల్ సాల్ట్‌కి క్యాచ్ ఇచ్చిన హెడ్ డకౌట్ కి వెళ్లిపోయాడు. అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన లోకల్ బాయ్ నితిశ్ కుమార్ రెడ్డి మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. దాదాపు 6 బంతులు కేవలం 1 పరుగు మాత్రమే చేసి అభినందన్ సింగ్ కి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కి వెళ్లిపోయాడు. దీంతో బ్యాటింగ్ భారం మొత్త కెప్టెన్ ఇషన్ కిషన్ పై పడింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో భారీ హిట్టర్లకు పెట్టింది పేరు.. అలాంటి హిట్టర్లు ఈ మ్యాచులో ఘోరంగా విఫలమయ్యారు. ఎస్ఆర్ హెచ్ కోల్పోయిన మూడు వికెట్లను ఆర్సీబీ బౌలర్ జాకబ్ డఫీ ఒక్కడే తీసుకోవడం గమనార్హం. కీలకమైన వికెట్లు కోల్పోయిన ఆరెంజ్ ఆర్మీ కష్టాల్లో పడింది. ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ ఇషాన్ (33బి), హెన్రీచ్ క్లాసెన్ (4బి) ఉన్నారు.



# గంభీర్ పేరుతో ఉన్న ఏఐ వీడియోలు 36 గంటల్లో తొలగించాలి

## ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఢిల్లీ హైకోర్టు ఊరట లభించింది. తన పేరును వాడుకుంటూ ఏఐ జనరేటెడ్ వీడియోలు తీశారని గంభీర్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. శనివారం ఢిల్లీ హైకోర్టు ఈ అంశంపై విచారణ జరిపి కీలక తీర్పు వెలువరించింది. గంభీర్ పేరు, ఫొటో, వాయిస్ లేదా ఏఐ జనరేటెడ్‌తో కూడిన వీడియోలను 36 గంటల్లో తొలగించాలని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను కోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ జ్యోతి సింగ్ ధర్మాసనం తీర్పునిచ్చింది.గంభీర్ తరఫున న్యాయవాదులు పలు సోషల్ మీడియా ఖాతాలను కోర్టు ముందుంచారు. ఆన్‌లైన్ అతడి గుర్తింపును దుర్వినియోగం చేసినట్లు వాదనలు వినిపించారు. దీంతో ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌తో పాటు ఇతర సోషల్ మీడియా ఖాతాల్లోని కంటెంట్‌ను 36 గంటల్లో తొలగించాలని కోర్టు స్పష్టం చేసింది. మున్ముందు ఇలాంటి అవాంఛిత కంటెంట్ ఆయా ఖాతాల్లో రాకుండా చూడాలని హెచ్చరించింది. ఉల్లంఘనకు పాల్పడిన బాధ్యుల వివరాలను వెల్లడించాలని ఆదేశించింది. భారత క్రికెట్‌కు ప్రధాన కోచ్‌గా ఉన్న గంభీర్ తన వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదించే హక్కును కాలరాయడం తగదని హైకోర్టు పేర్కొంది.



# ఐపీఎల్‌కు ధోనీ దూరం..

## శాంసన్‌కు భలే ఛాన్స్!

**ఢిల్లీ:** పంతొమ్మిదో సీజన్ ఆరంభానికి ముందే చెన్నై సూపర్ కింగ్స్ కు పెద్ద షాక్. తొలి ఎడిషన్ నుంచి సీఎస్కేకు ఆడుతున్న మహేంద్ర సింగ్ ధోనీ మెగా టోర్నీకి దూరం కానున్నాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకోని ధోనీ తొలి రెండు వారాలు ఐపీఎల్‌కు అందుబాటులో ఉండడం లేదు. తమ వెటరన్ ఆటగాడు మెగా ఈవెంట్‌కు కొన్ని రోజులు దూరం అవుతున్నాడని శనివారం సీఎస్కే యాజమాన్యం వెల్లడించింది. ధోనీ లేకుండా చెన్నై జట్టు ఐపీఎల్ ఆడనుండడం ఇదే మొదటిసారి కానుంది. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటి నుంచి పూర్తిగా ఐపీఎల్‌కే అంకితమైన మహేంద్ర సింగ్ ధోనీ తొలిసారి టోర్నీకి దూరమవుతున్నాడు. ఆరంభ సీజన్ నుంచి బ్రేక్ లేకుండా ఆడుతున్న తాలా ఈసారి కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు. గత సీజన్ ఫైనల్లో మోకాలి గాయంతోనే ఆడిన ధోనీ అనంతరం సర్జరీ చేయించుకున్నాడు. ఈ గాయం నుంచి కోలుకున్నా.. కండరాల గాయం ధోనీని వెంటాడింది. దాంతో, అతడికి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. అందుకే రెండు వారాలు సీఎస్కే మ్యాచ్‌లకు ధోనీ దూరం కానున్నాడు. పంతొమ్మిదో ఎడిషన్ తొలి మ్యాచ్‌లో మార్చి 30న రాజస్థాన్ రాయల్స్‌తో సీఎస్కే తలపడనుంది. రికార్డు స్థాయిలో 278 మ్యాచ్‌లు ఆడిన ధోనీ గౌర్హాజరీలో సంజూ శాంసన్ కు వికెట్ కీపింగ్ అప్పగించే అవకాశముంది. ఇటీవలే ట్రేడ్ పద్ధతిన సీఎస్కే గూటికి చేరిన శాంసన్



ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా తన ముద్ర వేసేందుకు ఇంతకుమించిన సమయం ఉండదేమో.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# చెల్లి నిర్మాత.. అన్న హీరోగా బరిలోకి

## వరుణ్‌తేజ్ కొత్త సినిమాకు పవన్ క్లాప్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు యదువంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మెగా ఫ్యామిలీ మె-ంత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని దర్శకుడు యదువంశీ స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# అక్షయ్‌ఖన్నాకు ప్రశాంత్ గ్రీటింగ్స్

## మహాకాళిపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటన

బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా కేవలం తన నటనతోనే మాట్లాడతారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన గౌరవమని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ వర్మ ప్రత్యేక పోస్ట్‌ను పంచుకున్నాడు. నిజమైన టాలెంట్‌కు అరుపులు అవసరం లేదని నిరూపించే నటుడు అక్షయ్ ఖన్నా. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన క్లాస్‌ను చాటుతాయని ప్రశాంత్ వర్మ కొనియాడారు. అలాగే ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న 'మహాకాళి', 'అధీర', మరియు 'జై హనుమాన్' చిత్రాల గురించి త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు. అక్షయ్ ఖన్నా ప్రస్తుతం ప్రశాంత్ వర్మ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రంలో అసుర గురువు 'శుక్రాచార్యుడి' పాత్రలో నటిస్తున్నారు. ఇది ఆయనకు తెలుగులో తొలి చిత్రం కావడం విశేషం. ప్రస్తుతం అక్షయ్ ఖన్నాకు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయిందని, అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ వర్మ క్రియేట్ చేస్తున్న ఈ మైథలాజికల్ యూనివర్స్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.




# దురంధర్-2 ఓ చెత్త సినిమా

## అక్కసు వెళ్లగక్కిన ఓవైసీ

ధురంధర్ 2' సినిమాపై హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ 'తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తున్నప్పటికీ, ఒవైసీ మాత్రం దీనిని ఒక చెత్త సినిమాగా అభివర్ణించారు. ఒక మీడియా సదస్సులో ఒవైసీ మాట్లాడుతూ.. 'ధురంధర్ 2' వంటి మూడు గంటల పనికిరాని సినిమాలను చూసే సమయం తనకు లేదని అన్నారు. ఈ చిత్రం పూర్తిగా హింసను ప్రేరేపించేలా ఉందంటూ ఆయన మండిపడ్డారు. అసలు అది ఒక సినిమానా? అందులో మూడు గంటల పాటు కేవలం బూతులు, హింస తప్ప మరేమీ లేదు' అని ఆయన కొట్టిపారేశారు. ఈ సినిమాలో ముస్లింలను చిత్రీకరించిన విధానంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేయగా.. ఆయన తనదైన శైలిలో హైదరాబాదీ యాసలో స్పందిస్తూ, ఇలాంటి విషయాలను తాను పట్టించుకోనని తేల్చి చెప్పారు.





# సినిమాలన్నీ అట్టర్ ప్లాప్.. కానీ లైఫ్ సెటిల్డ్!

వెండితెరపై మెరిసిపోవాలని, స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకోవాలని ఎందరో ముద్దుగుమ్మలు కలలు కంటారు. కానీ అందం, అభినయం ఉన్నా అందరికీ అదృష్టం కలిసిరాదు. సరిగ్గా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంది అందాల భామ ఆదితి ఆర్య. టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ చేతుల మీదుగా హీరోయిన్‌గా పరిచయమైనా.. కెరీర్ పరంగా ఆశించిన సక్సెస్ అందుకోలేకపోయింది. అయితే, రీల్ లైఫ్‌లో ప్లాపులు ఎదురైనా, రియల్ లైఫ్‌లో మాత్రం ఏకంగా రూ. 12 వేల కోట్ల సామ్రాజ్యానికి కోడలై అందరినీ ఆశ్చర్యపరిచింది. చండీగఢ్‌లో జన్మించిన ఆదితి ఆర్య చదువులో టాపర్. ఫైనాన్స్, బిజినెస్ స్టడీస్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఈమె, మోడలింగ్‌పై ఆసక్తితో 'ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ 2015' కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఆ గుర్తింపుతోనే నందమూరి కల్యాణ్‌రామ్ సరసన 'ఇజం' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో గ్లామర్ పరంగా మంచి మార్కులు కొట్టేసినా, సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. ఆ తర్వాత కన్నడలో 'తంత్ర', హిందీలో రణవీర్ సింగ్ నటించిన '83' వంటి చిత్రాల్లో నటించినా అవేవీ ఆమె కెరీర్‌ను మలుపు తిప్పలేకపోయాయి. సినిమాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో, ఆదితి ఆర్య తన కెరీర్ బాట మార్చుకుంది. భారతదేశంలోని అత్యంత ధనవంతులైన బ్యాంకర్లలో ఒకరైన ఉదయ్ కోటక్ కుమారుడు జై కోటక్ తో ప్రేమలో పడింది. వీరిద్దరూ కొన్నాళ్ల పాటు డేటింగ్ చేసి, గత ఏడాది ఘనంగా వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం జై కోటక్ తన తండ్రి వ్యాపార సామ్రాజ్యాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. తాజా నివేదికల ప్రకారం జై కోటక్ ఆస్తుల విలువ దాదాపు రూ.12 వేల కోట్లకు పైగానే ఉంటుందని సమాచారం. సినిమాల్లో సక్సెస్ కాకపోయినా, తన చదువు, సంస్కారంతో ఏకంగా ఒక బిలియనీర్ ఫ్యామిలీకి కోడలిగా వెళ్లి, ఇప్పుడు వైవాహిక జీవితంలో ఎంతో సంతోషంగా గడుపుతోంది ఈ మాజీ మిస్ ఇండియా.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861